
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

తూర్పుగోదావరి
శనివారం 19 ఆగస్టు 2017 • 16

ఒక్క క్లిక్ కాదు.. ఒక హృదయావిష్కరణ



చిత్రం : మేరెటి

నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

(9వ పేజీలో వివిధ చిత్రాల దృశ్య మాలిక)



ప్రచార సిత్రం : కాకినాడ మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారం నిర్వహిస్తూ టీడీపీ, వైసీపీ మహిళా కార్యకర్తలు ఎదురుపడిన దృశ్యం

వ్యూహం మారింది!

కాకినాడ ఎన్నికలపై నేతలకు చంద్రబాబు క్లాస్

మంత్రి పుల్లారావుకు ఎన్నికల బాధ్యతలు.. సామాజిక సమీకరణల ఇబ్బందులపై ఆరా

సమన్వయం చేయలేకపోయారంటూ ఆగ్రహం.. 35 వార్డులు గెలవాలని ఆదేశం

ఆంధ్రజ్యోతి ప్రతినిధి-కాకినాడ : ఎన్నికలన్నాక అన్ని సామాజిక వర్గాలను సమన్వయం చేసుకోవాలన్న స్పృహ లేకపోతే ఎలా? చిన్న చిన్న ఇబ్బందులు తలెత్తినప్పుడు అందరితో మాట్లాడి లౌక్యంగా పరిష్కరించాల్సిన నాయకుడు... ఆ గొడవలకు మరింత ఆజ్యం పోస్తే ఎలా?.. అంటూ టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు ఒక మంత్రి వ్యవహారశైలిపై మండిపడ్డారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలలో సామాజిక సమతూకం పాటించలేదని.. టికెట్లు ఇవ్వలేకపోయినా ఆ విషయాన్ని కనీసం చర్చించకపోవడం, ఇష్టానుసారం కామెంట్ చేయడం వంటివాటిపై ఇటీవల ఒక సామాజిక వర్గం వారు టీడీపీ నేతలపై అలిగారు. ఎన్నికలలో టీడీపీకి వ్యతిరేకంగా పనిచేయాలని - మిగతా 15లో



103 సంవత్సరాల 'పుర' పాలన

- 8వ పేజీలో

నగరపాలక సంస్థ ఎన్నికలకు స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌ల నియామకం -మెయిన్ లో



స్మార్ట్ గ్రామాల నియోజకవర్గంగా రాజోలు


మోరి స్మార్ట్ విలేజ్ స్ఫూర్తితో ముందడుగు

నియోజకవర్గంలో 65 స్మార్ట్ విలేజ్‌లు

ప్రభుత్వంతో బర్కిలీ ఇన్నోవేషన్ ఫారమ్ ఎంవోయూ

త్వరలో ప్రతినిధి బృందం రాక

- 15లో



అంతా స్పీడే..

రూ.1046 కోట్లతో పోలవరం పునరావాసం ఏర్పాట్లు

ప్రాజెక్టు నిర్మాణ పనులతో సమాంతరంగా పునరావాస చర్యలు

ఐదు మండలాలలో తొలిదశ 50 గ్రామాలను ఖాళీ చేయించే ప్రయత్నం

ప్రజా భాగస్వామ్యంతోనే పునరావాస ప్రణాళికలు

- 15లో

మరో ఐదు

జిల్లాలో పెరగనున్న అర్బనీకరణ

రాజోలు, కొత్తపేట, రావులపాలెం, అనపర్తి, జగ్గంపేట మున్సిపాలిటీలుగా ప్రతిపాదనలు

త్వరలో 17కి చేరనున్న మున్సిపాల్టీల సంఖ్య

(ఆంధ్రజ్యోతి- రాజమహేంద్రవరం)

ప్రభుత్వం అర్బనీకరణ మీద దృష్టి పెట్టింది. గ్రామాల ప్రజల వివిధ వ్యాపారులు, ఉద్యోగాలు విద్య, ఉపాధి అవకాశాలు, సౌకర్యాల పేరిట అర్బన్ ప్రాంతాలకు తరలివస్తున్న సంగతి తెలిసిందే. అంతేకాక అర్బన్ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నట్టుగా గ్రామాలు అభివృద్ధి చెందలేదు. ఇప్పటికీ గ్రామాలలో కనీస రోడ్డు సౌకర్యంలేని గ్రామాలనేకం ఉన్నాయి. ఇక డ్రైన్ల సంగతి సరేసరి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కూడా అర్బనీకరణ మీద దృష్టిపెట్టినట్టుంది. వివిధ వ్యాపారాలు, విద్యా, వైద్య సంస్థలు, సినిమా థియేటర్లు, వివిధ వ్యాపార - మిగతా 2లో



రావులపాలెం (ఫైల్)

- 2లో

2019కి ఆంధ్రాకు

సమృద్ధిగా నీరు

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ హుక్కుం సింగ్


- మెయిన్ లో



ఫైర్..

రాజమహేంద్రవరం కార్పొరేషన్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లో అగ్ని ప్రమాదం

మినీ లోకం





అన్నవరం సమాచారం

అన్నవరం సత్యదేవుని సన్నిధిలో శుక్రవారం 2382 వ్రతాలు జరిగాయి. వివిధ విభాగాల ద్వారా రూ.9లక్షలు ఆదాయం లభించగా అన్నదాన పథకానికి రూ.2లక్షల61వేలు విరాళంగా సమకూరింది. దేవస్థానం విచారణ కార్యాలయం నెంబరు 08868-238163.

- అన్నవరం

సత్రం వివరం	గదులు	ఖాళీలు
సీతారామ సత్రం	93	15
ఓల్డ్‌సీసీ	47	12
న్యూసీసీ	47	8
ప్రకాశ్‌సదన్	86	18
ఎస్‌జీహెచ్	59	10
హరిహరసదన్	140	35
సత్యనికేతన్	60	22
వనదుర్గ	12	4



అంతర్వేది సమాచారం

అంతర్వేది: శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్యాన్నదానానికి శుక్రవారం 1123మంది భక్తులు విచ్చేయగా విరాళంగా రూ.50525 ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రూ.17219 వచ్చినట్టు ఇన్‌చార్జి ఆలయసహాయ కమిషనర్ ఎం.లక్ష్మీనారాయణ తెలిపారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్	(రూ.)
ఫారం	84
రిటైల్	99
విత్‌స్కిన్	139
స్కిన్‌లెస్	163

నెక్.. కోడి గుడ్డు

గోదావరి జోన్ రైతు ధర రూ.3.59

తూ.గో.జోన్ రైతు ధర రూ.3.59

పుస్తకాల్లేని చదువులు

● కస్తూర్బా విద్యాలయాల్లో విద్యార్థినుల ఇబ్బందులు ● స్టేషనరీ కూడా అందని వైనం



తుని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం

తుని: బడి మధ్యలో మానేసిన విద్యార్థినులు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు పడకుండా విద్యనభ్యసించాలని ప్రభుత్వం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను ఏర్పాటు చేసింది. ఇలాంటి విద్యార్థినులు వస్తే వసతితోపాటు చదువు, రాత పుస్తకాలు, స్టేషనరీ, సమదుస్తులు, పాదరక్షలు(చెప్పులు) మొత్తం ప్రభుత్వం అందించాల్సి ఉంటుంది. కానీ పాఠశాలలు పునఃప్రారంభమై నెల రోజులు కావస్తున్నా రాత పుస్తకాలు, స్టేషనరీ వంటివి ఏమాత్రం ఇవ్వడం లేదు. దీంతో విద్యార్థినులు ఆర్థిక ఇబ్బందులతో బయట కొనుగోలు చేయలేక ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో మొత్తం 12 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు ఉన్నాయి. అందులో 2400మంది విద్యార్థినులు విద్యనభ్యసిస్తున్నారు. ఆ విద్యాలయాల్లో ప్రవేశం పొందాలంటే బడి మధ్యలో మానేసిన విద్యార్థినులు ఎలాంటి ధ్రువపత్రాలు లేకున్నప్పటికీ చేరవచ్చు. ప్రవేశం పొందిన విద్యార్థినికి రెండు జతల సమదుస్తులు, పాదరక్షలు, స్టేషనరీ వారికి అవసరమైన రాత పుస్తకాలు, ప్లేట్లు, పెట్టెలు, కాస్మోటిక్ చార్జిలు నెలకు రూ.100, పాఠ్యపుస్తకాలు వంటివి మొత్తం విద్యాలయాల్లోనే ఇవ్వాల్సి ఉంటుంది.

రాత పుస్తకాల జాడే లేదు

కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో నెలరోజులైనా ఒక్క రాత పుస్తకం కూడా ఇవ్వలేదు. గతేడాది జూన్ 30లోగా రాత పుస్తకాలు వచ్చాయి. కానీ ఏడాది వాటి జాడే లేదు. రాతపుస్తకాలకు సంబంధించిన ఇండెంట్ సర్వశిక్షాభియాన్‌కు పంపించారు. అయినా రాత పుస్తకాలు విద్యాలయాలకు రాకపోవడంతో విద్యార్థినులు సొంత డబ్బు వెచ్చించి బయట కొనుగోలు చేసుకోవాల్సి వస్తోంది. కొందరు విద్యార్థినులు తల్లిదండ్రులు లేని వారి ఉండడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు.

పదో తరగతి రూ.వెయ్యి ఖర్చు

పదోతరగతి రాత పుస్తకాలు 20కిపైగా అవసరం ఉన్నాయి. సబ్జెక్టుకు రెండు చొప్పున, వివిధ పరీక్షల నిర్వహణకు ఒక రాత పుస్తకం కొనుగోలు చేయాల్సి ఉంది. అంటే మొత్తం ఈ పుస్తకాలకే రూ.వెయ్యికిపైగా అవుతుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. వీటిని కొనుగోలు చేయడానికి కొంతమంది విద్యార్థినులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 6నుంచి 9వ తరగతి వరకు ఉన్న విద్యార్థినులకు రూ.600 నుంచి రూ.700 ఖర్చవుతున్నట్లు చెబుతున్నారు. అంటే ఒక కస్తూర్బా విద్యాలయాల్లో 200మంది విద్యార్థినులు ఉండగా వారికి రాత పుస్తకాల ఖర్చు రూ.1.40 లక్షలు అవుతుంది. జిల్లాలో తుని, కోటనందూరు, తొండంగి, చింతూరు, వీఆర్ పురం, కూనవరం, ఏటిపాక, వై.రామవరం, గంగవరం, రంపచోడవరం, మారేడుమిల్లి మండలాల్లో మొత్తం 12 విద్యాలయాల్లో విద్యార్థినులకు రూ.16.80లక్షలు అవుతుంది.

బయట కొనుగోలు చేసుకున్నాం



పాఠాలు మొదలు కావడంతో రాతపుస్తకాలు బయట కొనుగోలు చేశాం. విద్యాలయంలో పుస్తకాలు త్వరగా ఇస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదు. మాతోటి స్నేహితురాలు కొనుగోలు చేయలేక ఆర్థికంగా అవస్థలు పడుతోంది. ఇప్పటికైనా త్వరగా ఇస్తే బాగుంటుంది.

-ఎల్.దుర్గాభవాని, విద్యార్థిని, తుని

ఒకే పుస్తకంపై అన్నిసబ్జెక్టులు



విద్యాలయంలో రాతపుస్తకాలు ఇవ్వకపోవడంతో ఇచ్చేవరకు ఒక పుస్తకం కొనుగోలు చేశాం. అన్ని సబ్జెక్టులు అందులోనే రాస్తున్నాం. రాత పుస్తకాలు ఇచ్చిన తర్వాత సబ్జెక్టుకు సబ్జెక్ట పుస్తకంలో తిరిగిరాసుకుంటాం.

- శిరీష, విద్యార్థిని, తుని

రాతపుస్తకాలు రావాల్సి ఉంది



కేజీబీవీలకు రాతపుస్తకాలు రావాల్సి ఉన్నాయి. గతంలో జిల్లాలోనే కొనుగోలు చేసి పాఠశాల తెరిచే సమయానికి అందించేవాళ్లం. ప్రభ్వుతం విజయవాడ నుంచే పంపించాల్సి ఉంది. రెండు, మూడు రోజుల్లో రాత పుస్తకాలు వచ్చే అవకాశం ఉంది.

-పి.శేషగిరి, కేజీబీవీ, పీవో

మరో ఐదు

(ఒకటవ పేజీ తరువాయి) సంస్థలు, వ్యవసాయేతర పనుల చేసేవారి సంఖ్య, ఆయా గ్రామాలకు వచ్చే ఆదాయం, గతంలో మాస్టర్‌ప్లాన్ ప్రకారం నిర్మాణాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని వాటిని అర్బన్ ప్రాంతాలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు. దీనిలో భాగంగానే జిల్లాలో కొత్త మున్సిపాల్టీలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అన్ని వివరాలు సేకరించి నివేదిక సిద్ధం చేసింది. ఇక అధికారికంగా ప్రకటన చేయడమే జాప్యం. అందులో రాజోలు, కొత్తపేట, రావులపాలెం, అనపర్తి, జగ్గంపేట-జడ్.రాగంపేట ఉన్నాయి. ఈ ఏడాది జనవరిలోనే ప్రభుత్వం వీటిని మున్సిపాల్టీలుగా రూపొందించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 28వ తేదీనే వీటికి సంబంధించిన వివరాల నివేదికను జిల్లా అధికారులు ప్రభుత్వానికి సమర్పించారు. ప్రభుత్వ నిర్ణయమే ఆలస్యం. కొత్తగా ఏర్పాటు కానున్న మున్సిపాల్టీల అన్ని అర్హతలు ఉన్నాయి.

రాజోలు.. రాజోలు మేజర్ గ్రామం. దీనిని మున్సిపాల్టీగా ప్రతిపాదించారు. ఇది నియోజకవర్గ కేంద్రం కూడా. దీని విస్తీర్ణం 4.5 చదరపు కిలోమీటర్లు. 2011 జనాభా గణన ప్రకారం 16,585 మంది ప్రజలు ఉన్నాయి. వ్యవసాయేతర పనుల చేసేవారి సంఖ్య 32.83శాతంగా ఉంది. సంవత్సరాదాయం రూ.35లక్షలుగా ఉంది. ఇక్కడ 1987 నుంచి మాస్టర్‌ప్లాన్ ఉంది. రాజోలుగా రాజకీయంగా, సాంస్కృతికంగా, చారిత్రికంగా మంచి పేరు ఉంది. పొన్నాడ హనుమంతరావు అనే సీనియర్ న్యాయవాది రాజోలు చరిత్రమీద ఓ పుస్తకం కూడా ప్రచురించారు. ఇక్కడ కళాశాలలు, ఆసుపత్రులు, ఓఎన్‌జీసీ, గెయిల్ వంటి సంస్థల కార్యకలాపాలు ఉన్నాయి.

కొత్తపేట.. కొత్తపేట గ్రామాన్ని కూడా మున్సిపాల్టీగా ప్రతిపాదించారు. దీని విస్తీర్ణం 13.85 చదరపు కిలోమీటర్లు. 25,539మంది జనాభా ఉన్నారు. వ్యవసాయేతర పనులు చేసే సంఖ్య 21.11శాతంగా ఉంది. ఏడాది ఆదాయం రూ.80లక్షల వరకూ ఉంది. 2005నుంచి మాస్టర్‌ప్లాన్ అమలులో ఉంది. ఇక్కడ సామిల్లులు, ఇతర వ్యాపారాలు ఉన్నాయి.

రావులపాలెం.. రావులపాలెం గ్రామం ముఖ్యమైన ప్రాంతం. దీని విస్తీర్ణం 9.05 చదరపు కిలోమీటర్లు. ఇక్కడ 23,142 మంది జనాభా ఉంది. వ్యవసాయేతర పనుల చేసేవారి సంఖ్య 19.97శాతంగా ఉంది. దీని సంవత్సరాదాయం రూ.1కోటి 16లక్షలు. 2006 నుంచి మాస్టర్ ప్లాన్ అమలులో ఉంది. ఇది జాతీయ రహదారిలో ఉంది. అరటి మార్కెట్‌కు ప్రసిద్ధి. వివిధ వ్యాపారాలకు కేంద్రం ఇది.

జగ్గంపేట.. ఇక జగ్గంపేట. ఇది నియోజకవర్గ కేంద్రం కూడా. ఇది కూడా జాతీయ రహదారిలో ఉం ది. ఇక్కడ 2011 జనాభా లెక్కల ప్రకారం 23,078 మంది ఉన్నారు. వ్యవసాయేతర పనులు చేసేవారి సంఖ్య 68.26శాతంగా ఉంది. 2002నుంచి ఇక్కడ మాస్టర్‌ప్లాన్ అమలులో ఉంది. ఏడాది ఆదాయం రూ.90.64లక్షలు. ఆరు సినిమా హాళ్లు ఉన్నాయి. బ్రిక్స్, ఫైల్స్ వ్యాపారం అధికం.

అనపర్తి.. ఇది కూడా నియోజకవర్గ కేంద్రమే. అనపర్తికి వడ్డీ వ్యాపారంలో పెద్ద పేరుతుంది. ఇప్పటికే ఒకసారి మున్సిపాల్టీగా మారింది. కానీ కోర్టు లిటిగేషన్ల వల్ల అది రద్దయింది. కచ్చితంగా అనపర్తిని మున్సిపాల్టీగా మార్చాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. దీని విస్తీర్ణం 18.07 చదరపు కిలోమీటర్లు. జనాభా 26,788మంది. వ్యవసాయేతర పనులు చేసేవారి సంఖ్య 23.16శాతం. సంవత్సరాదాయం రూ.92లక్షలు. ఈ గ్రామానికి రాష్ట్రవ్యాప్తంగా పేరుంది.

ప్రస్తుతం జిల్లాలో రాజమహేంద్రవరం, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్లు, తుని, పిఠాపురం, సామర్లకోట, పెద్దాపురం, రామచంద్రపురం, మండపేట, అమలాపురం మున్సిపాల్టీలు ఉన్నాయి.గొల్లప్రోలు, ఏలేశ్వరం, ముమ్మిడివరం నగర పంచాయతీలు ఉన్నాయి. పేరుకే నగర పంచాయతీలు కానీ వాటినీ మున్సిపాల్టీలుగానే పరిగణిస్తారు.వీటికితోడు కొత్తగా ఐదూ వస్తే వీటి సంఖ్య 17కి చేరుతుంది. పలు మున్సిపాల్టీలలో పలు గ్రామాల విలీన ప్రతిపాదన కూడా ఉంది. గోదావరి అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టీ(గుడా) ఏర్పడిన సంగతి తెలిసిందే. దీనితో ఎక్కువ అర్బన్ ఏరియా ఉన్న జిల్లాగా తూర్పు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. ఆయా మున్సిపాల్టీలకు పాలక వర్గాలు ఉంటాయి కాబట్టి, రాజకీయ చైతన్యం కూడా పెరుగుతుంది.

రాజమహేంద్రవరం కార్పొరేషన్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లో..

అగ్నిప్రమాదం



సగం కాలిన ఫైల్స్

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం సంభవించింది. శుక్రవారం తెల్లవారుజామున నాలుగుగంటల సమయంలో ఈ సంఘటన జరిగింది. కార్పొరేషన్ పాత కార్యాలయంలోని మెయిన్ ఆఫీసులోంచి పెద్ద ఎత్తున పొగలు రావడంతో వెంటనే గుర్తించిన సెక్యూరిటీ గార్డు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించి మేనేజర్ శ్రీనివాస్‌కు, కమిషనర్ సీసీ మూర్తికి విషయాన్ని ఫోన్‌లో తెలియజేశారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న ఆర్యాపురం అగ్నిమాపకశాఖ మెయిన్ ఆఫీస్, వెనుక భాగాన ఉన్న అక్కౌంట్ సెక్షన్లలో మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పటికే బిల్లు కలెక్టర్లు, గుమస్తాలు, మెయిన్ ఆఫీసు సబార్డినేట్‌లు, మినిస్టీరియల్ స్టాఫ్ ఉపాధ్యాయులకు సంబంధించిన కొన్ని ఫైళ్లు దగ్ధమయ్యాయి. కార్యాలయం శ్లాబ్‌కు ఆనుకుని ప్లాస్టర్ ఆఫ్ పారిస్, విద్యుత్ దీపాలు, ఫ్యాన్‌లు కాలి బూడిదయ్యాయి. సమాచారం అందుకున్న ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ, మేయర్ రజనీ శేషసాయి, కమిషనర్ విజయరామరాజు, ట్రైనీ కలెక్టర్ ఆనంద్ సంఘటనా స్థలానికి చేరుకుని అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ విజయరామరాజు మాట్లాడుతూ ఈ ప్రమాదంలో ఆస్తినష్టం రూ.5లక్షలకు పైబడి ఉంటుందన్నారు. రికార్డులన్నీ భద్రంగానే ఉన్నాయని చెప్పారు. కొంత ఫర్నీచర్, కంప్యూటర్లు దగ్ధమయ్యాయన్నారు. పాలనకు సంబంధించిన రికార్డులన్నీ కంప్యూటర్ హార్డ్ డిస్క్‌లో భద్రంగానే ఉన్నాయన్నారు. ఇప్పటికే రికార్డులు, ఇతర సామాగ్రి కొత్త కార్యాలయానికి తరలిస్తామని చెప్పారు. షార్ట్‌సర్క్యూట్‌వల్ల ప్రమాదం జరిగి ఉంటుందని.. రికార్డులు, ఇతర సామాగ్రి భద్రంగానే ఉన్నాయని ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అన్నారు. అనంతరం మేయర్, ఎమ్మెల్సీ, కమిషనర్ ఈ అగ్నిప్రమాదం వల్ల కలిగిన నష్టంపై చర్చించుకున్నారు. పాక్షికంగా దగ్ధమైన ఫైళ్లు, రికార్డులను కౌన్సిల్ హాల్‌కు తరలించారు. వైసీపీ ఫ్లోర్ లీడర్ షర్మిలారెడ్డి, టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కోరుమిల్లి విజయశేఖర్, కార్పొరేటర్లు కిలపర్తి శ్రీనివాస్, కడలి రామకృష్ణ, బెజవాడ రాజ్‌కుమార్, టీడీపీ నాయకుడు ఆదిరెడ్డి వాసు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

రూ.ఐదు లక్షల ఆస్తినష్టం

ఘటనా స్థలాన్ని పరిశీలించిన మేయర్, ఎమ్మెల్సీ



మెయిన్ ఆఫీసులో ఫైల్స్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆకుల

పర్యాటకంలో ఉపాధి అవకాశాలు మెండు: 'నన్నయ' వీసీ

రాజానగరం: ప్రస్తుత పోటీ ప్రపంచంలో పర్యాటక రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆదికవి నన్నయ వర్సిటీ వీసీ ఆచార్య ముర్రు ముత్యాలు నాయుడు అన్నారు. వర్సిటీలోని మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో టూరిజం అథారిటీ, రాష్ట్రప్రభుత్వం శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని నిర్వహించాయి. కరపత్రాన్ని విడుదల చేసిన వీసీ మాట్లాడుతూ పర్యాటక రంగం ఆర్థిక వ్యవస్థని అభివృద్ధి పరిచే కీలక అంశంగా పరిగణించవచ్చన్నారు. సెప్టెంబరు 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నాలుగు రకాల పోటీలను నిర్వహిస్తామన్నారు. వీటిలో పోస్టర్ పెయింటింగ్, పేపర్ ప్రజెంటేషన్, క్విజ్, టూరిజయం ఫొటోగ్రఫీలు ఉన్నాయన్నారు. ఆసక్తిగల విద్యార్థులు డిగ్రీ, పీజీ, విద్యారంగం, న్యాయ, వైద్య, ఇంజనీరింగ్ విభాగాల నుంచి పాల్గొనవచ్చని రీజినల్ కో ఆర్డినేటర్ ఆచార్య ఎస్.టేకి తెలిపారు. ఐదు దశల్లో జరిగే ఈ కార్యక్రమాలు తొలి దశ కళాశాల స్థాయి, రెండవది రెవెన్యూ డివిజన్, మూడవది జిల్లా, నాల్గవది రీజినల్, చివరిగా రాష్ట్ర స్థాయిలో జరుగుతాయన్నారు. వీటికి సంబంధించి దరఖాస్తులకు ఈ నెల 24తో గడువు ముగుస్తుందన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 97013 43045, 97013 43046 నంబర్లలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ టి.మురళీధర్, డాక్టర్ ఎన్.ఉదయ్ భాస్కర్, డాక్టర్ పి.ఉమామహేశ్వరరి, జి.రాజేంద్రప్రసాద్, ఎ.ఎస్. పద్మవల్లి, ఐ.సత్యనారాయణ, జి.రవి శంకర్, ఆలిజ్ జోయ్, డాక్టర్ రమేష్, ఎ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



పర్యాటక దినోత్సవ కరపత్రాన్ని విడుదల చేస్తున్న నన్నయ వీసీ

జిల్లాలో 5,546 అంగన్‌వాడి కేంద్రాలు

- పట్టణాలలో 75 చంద్రన్న మోడల్ స్కూళ్ల ఏర్పాటు
- జిల్లా స్త్రీశిశు సంక్షేమ అధికారి శారదాదేవి



మండపేట: జిల్లాలో 5546 అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్నామని జిల్లా స్త్రీ శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.శారదా దేవి తెలిపారు. మండపేట వచ్చిన ఆమె మాట్లాడారు. జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలకు 1718 రూరల్ ప్రాంతాల్లో సొంత భవనాలు ఉన్నాయన్నారు. నగర పాలక సంస్థలు, మున్సిపాలిటీల్లో 700 వరకు కేంద్రాలు ఉన్నాయన్నారు. పట్టణాల్లో చంద్రన్న మోడల్ స్కూల్స్‌లో భాగంగా 75 ప్రీ స్కూల్స్‌ను ఏర్పాటు చేశామని ఆమె చెప్పారు. మూడేసి అంగన్ వాడీ కేంద్రాలను కలిపి ప్రీ స్కూల్స్‌గా ఏర్పాటు చేశామన్నారు. పట్టణాల్లో ఏర్పాటు చేసిన స్కూల్స్‌లో 1800 మంది చిన్నారులు చదువుతున్నారన్నారు. జిల్లాకు 853 అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసిందని ఆమె చెప్పారు. 446 అంగన్‌వాడీ కేంద్రాలు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయన్నారు. 2016-17కి 500 భవనాలు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఉపాధి హామీ నిధులు, ప్రభుత్వ నిధులతో కలిపి ఉప భవనాన్ని రూ.7 లక్షలతో నిర్మిస్తామన్నారు. పట్టణాల్లో ఏర్పాటు చేసిన ప్రీ స్కూల్స్‌లో అధునాతన వసతులు కల్పించామని ఆమె చెప్పారు.



పూర్ణాహుతిలో పాల్గొన్న ఈవో, చైర్మన్

వనదుర్గ ఆలయంలో చండీహోమం

అన్నవరం: రత్నగిరి వనదేవతగా పూజలందుకుంటున్న వనదుర్గ ఆలయంలో శుక్రవారం చండీహోమం అత్యంత ఘనంగా జరిగింది. ఉదయం 10 గంటలకు ప్రధాన అర్చకులు కొండవీటి సత్యనారాయణ ఆధ్వర్యంలో రుత్విక్‌లు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం తదితర కార్యక్రమాలు అనంతరం అమ్మవారికి చండీసప్తసతి పారాయణ, మూలమంత్ర జపములు పఠించారు. 11 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. వేద పండితుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఈవో జగన్నాథరావు, చైర్మన్ రాజా ఐవీ రోహిత్ , ఏఈవో ప్రసాద్, పోల్నాటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అవాక్కయ్యారు!

పెట్రోలకు బదులు నీళ్లు



తునిరూరల్: జాతీయరహదారి ఆనుకుని ఎర్రకోనేరు సమీపంలో గల హెచ్‌పీ బంకులో పెట్రోలకు బదులు నీరు రావడం స్థానికంగా సంచలనం కలిగించింది. వాహనాల్లో పెట్రోలు నింపుకుని రెండు కిలోమీటర్లు వెళ్లేసరికి వాహనాలు మొరయించడంతో ఇక్కట్లు ఎదుర్కొన్నారు. పెట్రోలు పరిశీలిస్తే నీళ్ల కావడంతో వాహనదారులు అవాక్కయ్యారు. అప్పటికే వాహనాలు మరమ్మతులకు గురవ్వడంతో వాహనదారులు బంకు యాజమాన్యంపై ఆందోళనకు దిగారు. పెట్రోల్లో నీళ్ల కలిసి రావడంతో ఫేల్స్ అధికార్లకు ఫిర్యాదు చేస్తామంటూ సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. విషయం తలుసుకున్న డీఎస్‌వో రవికిరణ్, ఏఎస్‌వో, ఎంఎస్‌వో, డీఎస్‌ఎస్‌ఆర్ మూర్తి, తహసీల్దార్ సూర్యనారాయణ పెట్రోలు నాణ్యతపై తనిఖీ చేశారు. పవర్ పెట్రోలు విభాగాన్ని సీజ్ చేశామన్నారు.

13వేల 572 కిలోల రేషన్ బియ్యం పట్టివేత

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలోని పలు ప్రాంతాల్లో రేషన్ డిపోలపై విజిలెన్స్ విజిలెన్స్ ఎస్పీ రాంప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం దాడులు జరిగాయి. స్థానిక బైపాస్‌రోడ్డులోని 50వ నెంబర్ రేషన్ దుకాణంలో నిల్వ చేసిన 5,469 కిలోల బియ్యం, సెంట్రల్ జైల్ రోడ్డులోని 68వ నెంబర్ రేషన్ దుకాణంలో 2,324 కిలోలు, ఆదిత్య డిగ్రీ కళాశాల సమీపంలోని 81వ నెంబర్ షాపులో 2,460 కిలోలు, సింహాచలనగర్‌లో 91వ నెంబర్ షాపులో 3,319 కిలోల బియ్యాన్ని సీజ్ చేశామన్నారు. ఆయా రేషన్‌షాపులపై సెక్షన్ 6ఏ కింద కేసులు నమోదు చేసినట్టు ఎస్పీ రామ్‌ప్రసాద్ తెలిపారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

దేవీపట్నం: స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఆగష్టు15 సందర్భంగా ఏర్పాటు చేసిన ఆటలలు, సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన చిన్నారులకు పాఠశాల కమిటీ చైర్మెన్ గేదెల పెదసుబ్బారావు బహుమతులు అందజేశారు. శుక్రవారం విద్యార్థుల తల్లిద్రండులతో ఏర్పాటుచేసిన సమావేశంలో బహుమతులను అందజేశారు. హెచ్‌ఎం విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల చదువుల పట్ల తల్లిద్రండులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.



వరుణుడి కోసం పూజలు



రాజవొమ్మంగి: తొలకరి వచ్చినా నేటికి ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో రాజవొమ్మంగి మండలంలో వరుణుడి కరుణ కోసం పూజలు చేస్తున్నారు. శుక్రవారం అప్పలరాజుపేటలోని మహిళలు వేకువ జామునే స్నానాలను ఆచరించి పసుపు, కుంకుమలతో గ్రామంలోని అన్ని ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. అనంతరం బిందెలతో నీళ్లను తీసుకొచ్చి గ్రామ పొలిమేరల్లో వానలు కురవాలంటూ ప్రార్థనలు చేసి నీళ్లను వారబోశారు. ఇప్పటికే వేసిన వరి నారు మడులు ఎండి పోయి పశువులకు మేతగానే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవసాయ సీజన్ దాటక ముందే తమను కరుణించి వానలు కురవాలని వరుణిడిని వేడుకున్నారు. కాగా రుతుపవనాల ప్రభావంతో రోజంతా ఆకాశం కరుమబ్బులు కమ్ముకుని వాతావరణం చల్లబడి ఓ మోస్తారు వర్షం కురిసింది. దీనితో గిరిజన రైతాంగం హర్షం వ్యక్తం చేశారు.

ఉనికిని కాపాడుకోనేందుకే బంద్‌కు పిలుపు

● పోలవరం నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ, పునరావాసం కల్పించేందుకు చర్యలు ● మాజీ ఎంపీ సోడె రామయ్య

కూనవరం: పోలవరం ముంపు మండలాల్లో సీపీఎం పార్టీ పట్టుకోల్పోతుండడంతో తమ వైభవాన్ని మళ్లీ ప్రజల్లోకి తీసుకు వచ్చేందుకే పోలవరం నిర్వాసితులకు తాము ఏదో చేస్తామని మభ్యపెట్టి విలీన మండలాల్లో నిర్వాసితుల బంద్‌కు పిలుపు నిచ్చిందని మాజీ ఎంపీ సోడె రామయ్య ఆరోపించారు. శుక్రవారం టీడీపీ మండల కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక ప్రక్క ప్రభుత్వం ఎకరానికి రూ.10.80 లక్షలు ఇస్తామని, నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ, పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందని అన్నారు. వారం రోజుల క్రితం కూనవరంలో నాలుగు మండలాల ప్రజలతో జిల్లా అధికారులు పోలవరం అధికారులు సమావేశం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారని తెలిపారు. ఇంతలోనే విలీన మండలాల నిర్వాసితులకు ఏదో అన్యాయం జరుగుతందని సీపీఎం పార్టీ పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయిస్తామని బంద్‌కు పిలుపు నివ్వడం దారుణమన్నారు. వారి ఉనికిని కాపాడుకునేందుకే సీపీఎం పార్టీ బంద్‌లాంటి కార్యక్రమాలు చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గడేసుల ప్రేమ్‌చంద్, శ్రీమంతుల నాగేశ్వరరావు, ఎండీ షరీఫ్, సింహ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం పోరాట ఫలితమే నిర్వాసితులకు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ రామయ్య

రూ.10.80లక్షలు

వరరామచంద్రాపురం: పోలవరం నిర్వాసితుల సమస్యలపై మొదటి నుంచి సీపీఎం పార్టీ పోరాటాలు చేయడం వల్లే ఎకరాకు రూ.10.80లక్షల నష్ట పరిహారం భూనిర్వాసితులకు వచ్చిందని సీపీఎం జిల్లాకమిటి సభ్యుడు ఎంపీపీ కారం శిరమయ్య అన్నారు. శుక్రవారం రేఖపల్లిలోని ఎంపీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలపై చేసిన పోరాటంలో అధికారులను గ్రామాల్లోకి రానివ్వకుండా, ఒకప్పుడు కొటారుగొమ్ములో అధికారులను నిర్బంధించి లాఠీచార్జీలు, పోలీస్ కాల్పులను ఎదుర్కొనే చరిత్ర సీపీఎంకి ఉందని ఆయన అన్నారు. అనంతరం సీపీఎం మండల కార్యదర్శి పూనెం సత్యనారాయణ మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలపై పోరాడిన సందర్భాలు లేని టీడీపీ సీపీఎంను విమర్శించే హక్కు లేదని ఆయన అన్నారు. నిర్వాసితులందరు ఐక్యంగా చట్టీలో జాతీయ రహదారిని దిగ్బందం చేసిన ఫలితంగానే 9,గ్రామాలను మొదటి విడత ముంపులో కలుపుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. సమావేశంలో కార్యవర్గ సభ్యులు బొప్పెన కిరన్‌కుమార్, సోయం చినబాబు, నాయకులు పొడియం శ్రీరామూర్తి, పులి బొజ్జి, పులి సంతోష్, కోట్ల శ్రీనివాసరావు, వడ్లాది రమేష్, జి.లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

నిర్వాసితులను అడ్డుకున్న పోలీసులు

దేవీపట్నం: పోలవరం ప్రాజెక్టు ప్రాంతానికి వస్తున్న పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ కలసి తమ గోడును విన్నవించుకోవటానికి వెళ్తున్న దేవీపట్నం, తొయ్యేరు గ్రామ నిర్వాసితులను గోదావరి పడవ రేవులో పోలీసులు అడ్డుకున్నారు. ముందస్తుగా అధికారుల ఆదేశాలతో ఈ సంఘటన జరగడంతో అధికారుల తీరుపై పలువురు ఆగ్రహం వ్యక్తంచేశారు. నిర్వాసితులలో పునరావాసం, పరిహారంపై పలు అనుమానాలను కమిటీ దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్వాసితులు సిద్ధపడటంతో సమాచారం అందుకున్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. తమ గొంతు నొక్కుతున్నారని నిర్వాసితులు ఆందోళన వ్యక్తంచేశారు.

వృత్తి విద్యా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్

రంపచోడవరం: గిరిజన నిరుద్యోగ యువతకు వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు వృత్తి విద్యా నైపుణ్యాలలో శిక్షణను ఇప్పించడం జరుగుతోందని, ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పీవో ఏఎస్ దినేష్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమీకృత గిరిజనాభివృద్ధి ఆధ్వర్యంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సహాకారంతో గిరిజన యువతకు ఉద్యోగ సాధనలో సహాయపడుటకు వివిధ రంగాలలో నైపుణ్యం పెంపొందించి వీలైనంత ఎక్కువ మందికి ఉపాధి కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. డ్రైవింగ్ లాజిస్టిక్స్ క్లర్క్స్ కంప్యూటర్ ఆపరేటర్లు, హార్డ్‌వేర్, నెట్‌వర్కింగ్, కంప్యూటర్ అసిస్టెంట్, ఇంగ్లీషువర్క్ రెడీనెస్, మిషన్‌కుట్టు, జనరల్ డ్యూటీ అసిస్టెంట్, ఎలక్ట్రికల్ ఆటోమోబైల్, కన్‌స్ట్రక్షన్, కాంట్రాక్టరు డెవలప్‌మెంట్ ప్రోగ్రాం, వెల్డర్స్, కంప్యూటర్ ట్రైనింగ్, సోలార్ ప్యానల్ మెకానిజం, సోలార్ పంప్స్ మెకానిజం, కొబ్బరిపీచుతో బొమ్మల తయారీ, వెదురు కర్రలతో బొమ్మల తయారీ, డోర్‌మెట్స్ తయారీ తదితర కోర్సులు యువ శిక్షణా కేంద్రాలలో నడుస్తున్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సామర్థ్యాలను పెంపొందించుకుంటే మంచి అవకాశాలను చేజిక్కించుకోవచ్చన్నారు.

ఆర్థిక చేయూతకు ప్రభుత్వ రుణాలు

ఎంపీపీ కలింకోట నూకరత్నం

రాజవొమ్మంగి: బడుగు, బలహీనవర్గాలను ఆర్థికంగా చేయూతనందించేందుకు ప్రభుత్వం రుణాలను అందిస్తోందని ఎంపీపీ కలింకోట నూకరత్నం అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగిలోని ఆంధ్రాబ్యాంక్ వద్ద మైనార్టీ, బీసీ,ఎస్సీ, ట్రైకార్, ద్వారా రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. మైనార్టీలకు చెందిన ఐదుగురు, ఎస్సీ కార్పొరేషన్‌కు నలుగురు, బీసీ కార్పొరేషన్‌కు 42మంది, ట్రైకార్‌కు 43మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఇంటర్వ్యూల్లో బ్యాంక్ మేనేజర్ గణపతి, ఎంపీడీవో కె.విజయ, జడ్పీటీసీ కోసూరి బుజ్జి చిన్నాలమ్మ, వైస్ ఎంపీపీ డి.శివరామచంద్రరాజు, సొసైటీ అధ్యక్షుడు గణజాల తాతారావు, బదడనాంపల్లి సర్పంచ్ గొల్లపూడి పెద్దిరాజు, లబ్బర్తి ఎంపీటీసీ ఎం.సొమినాయుడు పాల్గొన్నారు.

వరరామచంద్రాపురం: బీసీ, ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు శుక్రవారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. 32మంది బీసీ, ఇద్దరు ఎస్సీ అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఎంపీడీవో కె.రామలింగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కారం శిరమయ్య, జడ్పీటీసీ ముత్యా కుసుమాంబ, పంచాయితీ కార్యదర్శులు వెంకటేశ్వరరావు, మెడ్డి పాల్గొన్నారు.

కూనవరంలో భారీ వర్షం

కూనవరం: తుఫాను ప్రబావంతో కూనవరం మండలంలో శుక్రవారం నాడు భారీ వర్షం కురిసింది. ఈ వర్షంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వర్షంలేక మండలంలో రైతులు వేయాల్సిన వరి నాట్లు సకాలంలో పడతాయా లేదా అనే క్రమంలో ఉన్నారు. చెరువులు ఉన్న ప్రాంతాల్లో తప్ప మిగతా ప్రాంతాల్లో వరి వేతలు పడలేదు. ఒక ప్రక్క వరి నారుమడుల్లోనే పెరిగిపోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సమయంలోనే మండలంలో శుక్రవారం భారీ వర్షం కురవండతో అన్ని ప్రాంతాల్లో చెరువులు, కాలువలు, కుంటలు నిండిపోయాయి. దీంతో వరి నాట్లు వేసేందుకు అనుకూలంగా మారింది. వర్షం మూలంగా ప్రత్తి పంటలకు కూడా మేలు జరిగింది.

'మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యం'



రాజవొమ్మంగిలో వైద్యం అందిస్తున్న రామకృష్ణా మిషన్ వైద్యులు



మోతుగూడెంలో గర్భిణీలకు పిల్లలకు పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి

రాజవొమ్మంగి: గిరిజనులకు మెరుగైన వైద్యం అందించడమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ కోసూరి బుజ్జి చిన్నాలమ్మ అన్నారు. అనారోగ్యంతో గిరిజనులు మృత్యువాత పడకూడదని మారుమూల ప్రాంతాలకు వైద్య బృందాలను పంపి వైద్యం అందించేందుకు కృషి చేస్తునామన్నారు. కొత్తపాలెం వాసులు కొంతకాలంగా జ్వరాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణతో స్థానిక మలేరియా బృందం కొత్తపాలెంలో వైద్యశిబిరం నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. ఈ ప్రత్యేక బృందాన్ని కలిసిన వారిలో జడ్పీటీసీ కోసూరి బుజ్జి చిన్నాలమ్మ, ఎంపీపీ కలింకోట నూకరత్నం, వైస్ ఎంపీపీ దంతులూరి శివరామచంద్రరాజు, టీడీపీ మండలాధ్యక్షుడు గణజాల తాతారావు, ఎంపీటీసీలు కె.విజయ, మాతిరెడ్డి సోమినాయుడు, తోలాటి దుర్గా ప్రసాద్, సర్పంచ్ గొల్లపూడి పెద్దిరాజు ఉన్నారు.

కొమరాపురంలో వైద్య శిబిరం

వాతంగి పరిధిలోని కొమరాపురంలో రాజమండ్రి రామకృష్ణా మిషన్ సంచార వైద్యశాల ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. శుక్రవారం కొమరాపురంలోని కమ్యూనిటీ హాలులో వైద్య శిబిరం నిర్వహించిన్నట్లు మిషన్ కార్యదర్శి కపాలీసా నందజీ తెలిపారు. డాక్టర్ ఎన్‌సి పరాసర 122మందికి వైద్య పరీక్షలు చేశారు. 21మంది రోగులకు రక్త, నీరుడు పరీక్షలు చేసిన్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో మిషన్ మెడికల్ కో ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

మోతుగూడెం: ఏరువాడ వెళ్లాలంటే నిజంగా సాహసం చేయాల్సిందే. కానీ ఉద్యోగ బాధ్యత తప్పకుండా నిర్వర్తించాలనే లక్ష్యంతో ఆ ఉద్యోగులు వాగులు, వంకలు, ఎత్తైన గుట్టలు దాటి ఆ గ్రామం చేరుకొని వైద్యసేవలు అందిస్తున్నారు. చింతూరు మండలం చదలవాడ పంచాయితీ పరిధిలోని ఏరువాడలో శుక్రవారం తులసిపాక పీహెచ్‌సీ



అడ్డతీగలలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

సిబ్బంది అక్కడి ప్రజలకు వైద్యసేవలు అందించడంతో పాటు పిల్లలకు ఎమ్మార్ వ్యాక్సిన్లను వేసారు. గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. దోమల మందు పిచికారి, పనులు పరిసరాల శుభ్రతపై ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ క్రాంతి కిరణ్, తులసిపాక వైద్య సిబ్బది పాల్గొన్నారు.

వినయ్ సుంకర ఫౌండేషన్ ఆధ్వర్యంలో

అడ్డతీగల: డి.రామవరంలో సుంకర వినయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో జ్వరపీడితులకు రక్తపరీక్షలు నిర్వహించారు. సుమారు వంద మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారిని సంబంధిత ఆసుపత్రికి రిఫర్ చేశారు. వైద్యశిబిరంలో డాక్టర్లు కె.రామారావు, కె.రవితేజ, చిదంబరం, సంస్థ చైర్మన్ ఎస్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



విద్యార్థినులకు భోజన వసతి పునఃప్రారంభం

● ఎస్ఎస్ఎ జిల్లా ప్రాజెక్టు అధికారి శేషగిరిరావు ● కేజీబీవీ విద్యార్థినులను పరామర్శించిన సర్వశిక్షాభియాన్ రాష్ట్ర బృందం

వై.రామవరం: తోటకూరపాలెం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో నిల్వ ఆహారం తినడం వల్ల వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురై వై.రామవరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను శుక్రవారం సర్వశిక్షాభియాన్ రాష్ట్ర బృందం పరామర్శించింది. ఎస్ఎస్ఎ జిల్లా ప్రాజెక్టు అధికారి ఎం.శేషగిరిరావు ఆధ్వర్యంలో స్టేట్ కోఆర్డినేటర్ కృష్ణమోహన్, హెల్త్ కన్సల్‌టెంట్ ప్రియాంక, ఐఈ కన్సల్‌టెంట్ ఎన్ఎస్ఆర్ కృష్ణారావు బృందం విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. పలు ఆరోగ్య సూచనలిచ్చారు. అనంతరం కస్తూర్బా విద్యాలయాన్ని సందర్శించి సిబ్బందికి పలు సూచనలిచ్చారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం రోజున తయారుచేసిన బిర్యానీ, ఉప్మా మిగిలిపోయినవి. వాటిని తర్వాతిరోజు విద్యార్థినులకు పెట్టడంతో ఈనెల 16,17తేదీల్లో 46మంది విద్యార్థినులు ఆసుపత్రిలో చేరగా వైద్యులు అత్యవసర సేవలందించారు. శుక్రవారానికి పిల్లలంతా కోలుకున్నారని వారికి పాఠశాలలో చేర్పించాయని ఎస్ఎస్ఎ పీవో శేషగిరిరావు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో ప్రసాద్‌బాబు, ఎస్ఎస్ఎ ఈఈ రాంబాబు, జీసీటీవో విజయదుర్గ, డీఎంవో వెంకటేశ్వరరావు, ఆసుపత్రి వైద్యాధికారిణి శిరీష తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ వసతిగృహంలో విద్యార్థినులకు భోజన వసతి పునఃప్రారంభించినట్లు ఎస్ఎస్ఎ పీవో శేషగిరిరావు తెలిపారు. హాస్టల్‌లో ఫుడ్ పాయిజిన్ కారణంగా రెండురోజులు పాటు హాస్టల్‌లో వంటలు నిలిపివేసి ఐటీడీఏ పీవో ఆదేశాలతో పనసలపాలెం, పి.యర్రగొండ పాఠశాలల నుంచి భోజన సదుపాయం కల్పించామని చెప్పారు. ప్రస్తుతం పాఠశాలలోనే భోజన వసతి కల్పిస్తూ విద్యార్థినులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. లోపాలు తలెత్తితే చర్యలు తీసుకుంటామన్నారు.



కేజీబీవీ విద్యార్థులను పరామర్శిస్తున్న ఎస్ఎస్ఏ రాష్ట్ర బృందం, ఎస్ఎస్ఎ పీవో శేషగిరిరావు

'ఆశ్రమ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి'

మండలంలోని కేజీబీవీ ఆశ్రమ పాఠశాలల్లోని సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ, ఏజెన్సీ యువజన సంఘం, ఐద్వా ప్రతినిధులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆసుపత్రిలోని కేజీబీవీ విద్యార్థినులను పరామర్శించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితులపై అధికారుల పర్యవేక్షణ కొరవడడంతోనే ఇలాంటివి పునరావృతమవుతున్నాయని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సిరి మల్లిరెడ్డి అన్నారు. అధికారులు పాఠశాలల్లో విద్య, ఆరోగ్య సమస్యలపై దృష్టి సారించాలని, విద్యార్థినులు అసౌకర్యాలకు గురికాకుండా చూడాలని అన్నారు. కస్తూర్బా పాఠశాలలో ప్రత్యేకాధికారిని భర్త పెత్తనం చెలాయిస్తున్నారని అతనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో..

కస్తూర్బా విద్యాలయంలో జరిగిన సంఘటనపై శుక్రవారం పీడీఎస్‌యూ జేఏసీ నాయకులు విద్యార్థినులను పరామర్శించారు. ఈ సంఘటనపై పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మండల నాయకుడు కె.శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల స్వీకరణ

వై.రామవరం: వై.రామవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భౌతికశాస్త్రం బోధించేందుకు గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వీఎస్ శేఖర్‌బాబు తెలియజేశారు. పీజీలో ఫిజిక్స్ సబ్జెక్టులో 50శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు. అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గిరిజన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యం ఇస్తామని అన్నారు.

మహిళకు అస్వస్థత

వై.రామవరం: మడుగుకోట గ్రామానికి చెందిన కడబాల వీరమ్మ పాముకాటుతో అస్వస్థతకు గురైంది. గురువారం సాయంత్రం పొలం పనులు చేస్తుండగా పాము కాటు వేసిందని, వర్షాలు కారణంగా ఆప్రాంతానికి వాహన సౌకర్యం లేకపోవడంతో ఆలస్యంగా వై.రామవరం ఆసుపత్రిలో చేరింది. ఆమె చేతికి అయిన గాయానికి వైద్యాధికారిణి శిరీష ప్రాథమిక చికిత్స చేసి, మెరుగైన వైద్యానికి రంపచోడవరం ప్రభుత్వాస్పత్రికి రిఫర్ చేశారు.

ఆర్డీవో తనిఖీలు

వై.రామవరం: రంపచోడవరం ఆర్డీవో ఎం.రామ్మోహన్ శుక్రవారం వై.రామవరం తహసీల్దార్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. పలు రెవెన్యూ రికార్డులు పరిశీలించారు. మండలంలోని 17పంచాయతీల్లో వీఆర్వో, వీఆర్ఏల వివరాలు, వారి విధివిధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. అడంగళ్, భూమి సర్వే నివేధికలు, రేషన్‌కార్డుల పంపిణీ, కుల, ఆదాయ ధృవీకరణలు జారీ జాబితాలను పరిశీలించారు. రెవెన్యూ శాఖలో అందరూ సమిష్టిగా పనిచేయాలని సక్రమంగా పనిచేయని వారిపై చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎండి యూసఫ్‌జిలానీ, కార్యాలయ సీసీ మహ్మద్‌పాషా, వీఆర్వో, వీఆర్ఏలు పాల్గొన్నారు.

మంత్రి ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న మాలమహానాడు డివిజన్ కన్వీనర్

గంగవరం: స్వాతంత్ర్య వేడుకల్లో దళితులు, గిరిజనులను అవమానించి మాట్లాడిన రాష్ట్రమంత్రి ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవాలని మాలమహానాడు రంపచోడవరం డివిజన్ కన్వీనర్ బి.జయరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ మంత్రి మాట్లాడిన తీరు చాలా సిగ్గుచేటన్నారు. రాష్ట్రమంత్రిగా ఉంటూ ఎస్సీ,ఎస్టీ చట్టాలను ఉల్లంఘించడమే కాకుండా వారిపై చిన్నచూపుతో మాట్లాడడం బాధాకరమన్నారు. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి తక్షణమే గిరిజనులు, దళితులకు క్షమాపణ చెప్పి తీరాలని ఆయన అన్నారు.

కాసుల కక్కుర్తితో రికార్డుల తారుమారు

దేవిపట్నం రెవెన్యూ అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు

రంపచోడవరం: కాసుల కక్కుర్తితో తాతల స్వార్జితమైన భూమిని గిరిజనేతరులకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారంటూ దేవిపట్నం రెవెన్యూ శాఖాధికారులపై గిరిజన కుటుంబం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. చిన్నరమణయ్యపేట పంచాయితీ గుబ్బలపాలెంకు చెందిన వల్ల సూర్యారెడ్డి తమ తాతల స్వార్జితంగా ఇచ్చిన భూమిని కొంత మంది గిరిజనేతరులతో రెవెన్యూ అధికారులు కుమ్మకయ్యి రికార్డులను తారుమారు చేసి గిరిజనేతర పేర్లను అక్రమంగా నమోదు చేసారని ఆరోపించారు. సదరు భూములు పోలవరం ప్రాజెక్టులో ముంపుకు గురవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం అందజేస్తున్న నష్టపరిహారాన్ని కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. గతంలో గిరిజనేతరుల పేరున జారీ చేసిన సెటిల్‌మెంట్ ఆర్డరును డైరెక్టర్ ఆఫ్ సెటిల్‌మెంట్ హోదాలో 2012 అక్టోబర్ 31న అప్పటి ప్రాజెక్ట్ అధికారి రద్దు చేశారని, ఇప్పుడు ఆ భూములను తిరిగి గిరిజనేతరులకు కట్టబెట్టే ప్రయత్నం రెవెన్యూ అధికారులు చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం ఈ భూమికి సంబందించిన కేసు రంపచోడవరం ఆర్డీవో కోర్టులో పెండింగ్‌లో ఉందని తెలిపారు. దీనిపై కొద్ది రోజుల క్రితం రంపచోడవరం ఐటీడీఏ పీవోకి విన్నవించగా తన భూమిని తనకు అప్పగించాలని దేవిపట్నం రెవెన్యూ శాఖాధికారులకు ఆదేశించారని, అయినప్పటకీ మూడు రోజుల క్రితం గిరిజనేతరుల పేరు మీదే పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేశారని అన్నారు. ఈ భూమికి సంబందించిన నష్ట పరిహారం దక్కకపోతే తమ కుటుంబానికి చావే శరణ్యమని గిరిజన కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేశారు.

నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

ఎంపీడీవో సూర్యనారాయణ

మారేడుమిల్లి: మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మండలాభివృద్ధి అధికారి కెసూర్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు పాఠశాలలు, వసతిగృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. జడ్పీ హైస్కూల్స్, బాలికల ఆశ్రమ పాఠశాల, ఎంపీపీ స్కూల్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆహార పదార్థాలను రుచి చూచి అసంతృప్తి వ్యక్తం చేశారు. అన్నం, కూరలు నాణ్యత లేవని, ఇటువంటివి విద్యార్థులకు అందిస్తే అనారోగ్య పరిస్థితులు తలెత్తుతాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెరుగైన ఆహారాన్ని అందించే చర్యలు తీసుకోవాలని, ఇటువంటి పరిస్థితి పునరావృత్తమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయా పాఠశాలల్లో హాజరు పట్టీలను తనిఖీ చేశారు. వసతి గృహాల్లో త్రాగునీటి వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి కె.సత్యనారాయణరెడ్డి, సీఆర్‌పీ కమలాకర్‌బాబు పాల్గొన్నారు.



మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

ఐటీడీఏ పీవో చినబాబు

మోతుగూడెం: పదోతరగతి విద్యార్థుల పట్ల ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీప్పవని ఐటీడీఏ పీవో జి.చినబాబు హెచ్చరించారు. శుక్రవారం ఆయన చింతూరు మండలం తులసిపాక బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన తులసిపాకలో పదోతరగతి విద్యార్థుల హాజరుశాతాన్ని పరిశీలించారు. ఎక్కువ మంది విద్యార్థులు గైర్హాజరుకావడంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. నిర్దిష్ట సమయంలో సిలబస్ పూర్తి చేయాలని, నూరుశాతం ఫలితాలు వచ్చే విధంగా ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. అనంతరం పలువురు విద్యార్థులకు మ్యాథ్స్‌పై ఉన్న పరిజ్ఞానాన్ని పరిశీలించారు. ప్రతీ రోజు ఎలాంటి ఆహారం ఇస్తున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆశ్రమ పాఠశాలలోని సౌకర్యాలను పరిశీలిచారు.



విత్తన తయారీపై రైతులకు శిక్షణ

రంపచోడవరం: మర్రివాడలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ విత్తన పథకం తొలి దశ శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి కె.ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏడీఏ పి.ప్రసాద్ విచ్చేసి రైతులకు సొంతంగా విత్తనాలు తయారు చేసుకోవడం వల్ల కలిగే లాభాలను వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి కె.ప్రభాకర్ మాట్లాడుతూ రైతులు విత్తనోత్పత్తి చేసుకోవడం వల్ల నాణ్యమైన విత్తనాలు పొందవచ్చునన్నారు. నాణ్యమైన విత్తనం ఎంచుకోవడం, విత్తనోత్పత్తికి ఎంచుకొన్న పొలంలో వేరే రకాల విత్తనాలు, మొక్కలు లేంకుండా చూచుకోవడం, నాట్లు వేసుకొనేటప్పుడు 25-30 రోజులు వయసున్న నారుమడిని ఎంచుకోవడం, కుదురుకు 2-3 మొక్కలు పెట్టడం, పైపైనే నాట్లు వేసుకోవడం, ఒక చ.మీ.కి 44 కుదుర్లు ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. అపరాల సాగుకు అవసరమైన విత్తనాలు వ్యవసాయశాఖ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఏఈవో హనుమంతరావు, సీఆర్‌పీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయశాఖాధికారులు

రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

తుని: అన్నవరం - హంసవరం రైల్వేస్టేషన్ల మధ్యలో గుర్తుతెలియని వ్యక్తి శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నట్టు రైల్వే పోలీసులు తెలిపారు. పట్టాలపై మృతదేహం ఉన్నట్టు సమాచారం రావడంతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్టు గుర్తించారు. మృతుడికి సుమారు 40ఏళ్ల ఉంటాయని రైల్వే హెచ్‌సీ వర్మ తెలిపారు. మృతుడు నల్లరంగు జీన్‌ప్యాంటు, రెడ్‌కలరు టీషర్టు ధరించి ఉన్నాడన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

పి.గన్నవరం మహిళకు గల్ఫ్‌బాధల నుంచి విముక్తి

● ఎంపీ, పోలీసుల సాయంతో ఇండియాకు..



పి.గన్నవరం రూరల్: మండలంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన చెన్నూరి దుర్గ కొన్ని రోజులుగా గల్ఫ్‌లో బాధలుపడుతూ పోలీసులను ఆశ్రయించింది. ఎంపీ పండుల రవీంద్రబాబు సహాయంతో ఎట్టకేలకు గురువారం రాత్రి ఇండియాకు తిరిగివచ్చినట్టు పోలీసులు తెలిపారు. 2016 అక్టోబరులో చెన్నూరి దుర్గ, ముగ్గ వెంకటలక్ష్మిలను పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మండలం వడలి గ్రామానికి చెందిన ఎం.శ్యామ్యూల్‌రాజు అనే ఏజెంట్ ద్వారా సౌదీఅరేబియా ఖలాండ్ వెళ్లారు. ఒకే ఇంట్లో పని ఇప్పిస్తానని ఇద్దరు మహిళలను తీసుకువెళ్లగా వేర్వేరుచోట్ల పనికి ఉంచారని పోలీసులకు తెలిపారు. చెన్నూరి దుర్గ ఆరోగ్యరీత్యా ఇబ్బందులు పడుతుండడంతో పనిచేయడంలేదని యజమానులు చిత్రహింసలకు గురిచేశారు. గతనెల 19న పి.గన్నవరం పోలీస్‌స్టేషన్‌లో ఇదే విషయమై బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమెపడుతున్న కష్టాలను తెలుపుతూ వాట్సాప్ సహాయంతో సామాజిక మాధ్యమాల ద్వారా పోస్టింగులు చేసింది. స్థానిక పోలీసులు సంబంధిత ఏజెంటును విచారించి దుర్గను ఇండియాకు తీసుకువచ్చే ఏర్పాట్లు చేశారు. గురువారం రాత్రి తమ బంధువుల వద్దకు దుర్గ వచ్చినట్టు ఎస్ఐ పి.వీరబాబు తెలిపారు. కుమారుడు సత్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏజెంట్‌పై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు. ఎంపీ పండుల రవీంద్రబాబు, స్థానిక పోలీసుల సహాయంతో ఇండియన్ ఎంబసీ ద్వారా ఇండియాకు తిరిగి వచ్చినట్టు బాధితురాలు దుర్గ తెలిపింది.

పోలీసులు, ఎంపీకి ధన్యవాదాలు: దుర్గ

గల్ఫ్‌కు వెళ్లిన నాటినుంచి అనారోగ్యంతో బాధపడ్డాను. యజమానులు చిత్రహింసలకు గురిచేయడంతో గల్ఫ్ పోలీసులను ఆశ్రయించాను. యజమానుల మాటలే పోలీసులు నమ్మి నన్ను మాటలతో చిత్రహింసలకు గురిచేశారు. చాపుబతుకుల మధ్య ఉన్న నన్ను పోలీసులు, అమలాపురం ఎంపీ పండుల రవీంద్రబాబు చొరవ తీసుకుని సహాయం చేయడంతో ఇండియన్ ఎంబసీ ద్వారా వచ్చాను.

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్టు



నిందితుల వివరాలు తెలుపుతున్న పోలీసులు

రాజవొమ్మంగి: ఏజెన్సీ ప్రాంతమైన రాజవొమ్మంగి మీదుగా గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి 40 కిలోల గంజాయి, రెండు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు సీఐ త్రినాథ్ తెలిపారు. ప్రత్తిపాడు మండలం ఈ గోకవరానికి చెందిన కారంగి రాజుబాబు(32), విశాఖ జిల్లా కొయ్యూరు మండలం బూదరాళ్లకు చెందిన ముచ్చల వాసు(28) రెండు మోటారు సైకిళ్లపై బొడ్డపల్లి నుంచి రాజవొమ్మంగి మీదుగా ఈ గోకవరం వెళుతున్నారు. దూసరపాము గ్రామ శివారు లబ్బర్తి వెళ్లే(కింద్ర) జంక్షన్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తున్నారు. అనుమానాస్పదంగా ఉన్న వారిని తనిఖీ చేయగా గంజాయి ఉండడంతో అరెస్టు చేసినట్టు సీఐ తెలిపారు. ఎంపీడీవో కేఆర్ విజయ సమక్షంలో వీఆర్వో భారతి, దూసరపాము ఎంపీటీసీ చీడి శివ ఆధ్వర్యంలో వీరిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. రాజవొమ్మంగి ఇన్‌చార్జ్ ఎస్ఐ కేవీ నాగార్జున, హెచ్‌సీ రామన్నదొర, కానిస్టేబుళ్ల శ్రీనువాసు, దుర్గా ప్రసాద్, శ్రీను పాల్గొన్నారు.

రావులపాలెంలో కేవీఐసీ పర్యటన

రావులపాలెం రూరల్: రావులపాలెం అంబర్ చరఖా స్థల విక్రయ వివాదంపై ఖాదీ విలేజ్ డెవలప్‌మెంట్ కమిషన్(కేవీఐసీ) శుక్రవారం ఆ స్థల కార్యాలయాన్ని పరిశీలించింది. అంబర్‌చరఖా స్థలం అమ్మేశారంటూ ఇటీవల ఆంధ్రజ్యోతిలో వచ్చిన వరుస కథనాలపై ఎమ్మెల్యే జగ్గిరెడ్డి చేసిన ఫిర్యాదు నేపథ్యంలో కేవీఐసీ డైరెక్టర్ ఆర్‌కే చౌదరి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ఎస్ రావు, సీనియర్ ఎగ్జిక్యూటివ్ సుబ్రహ్మణ్యం పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులు, నేత, ఒడుకు కార్మికులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కేవీఐసీ బృంద సభ్యులు మాట్లాడుతూ ఈ సంస్థ అభ్యున్నతికి గతంలో రూ.1.50 కోట్లు అప్పు ఇచ్చామని, ఈ సంస్థ కార్యాలయం, దస్త్రావేజులు తమ ఆధీనంలో ఉన్నాయని, అమ్మే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. నేత, ఒడుకు కార్మికులకు ఇవ్వాల్సిన బకాయిలెంత, సంస్థను ఎందుకు మూసివేయాల్సి వచ్చింది తదితర అంశాలపై ముంబై ఖాదీబోర్డుకు నివేదిక సమర్పిస్తామన్నారు. సంస్థ వేతనాలకు, అభ్యున్నతికి గతంలో రూ.10లక్షలిచ్చామని, మళ్లీ రూ.20లక్షలు, రూ.70లక్షలు ఇచ్చేందుకు ప్రతిపాదనలు పంపామన్నారు. ఆ సమయంలో చరఖా కేంద్రం అమ్మేశారంటూ స్థానికులు, ఎమ్మెల్యే ఫిర్యాదు, పత్రికల్లో కథనాలు రావడంతో ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. సంస్థ నిర్వహణ కోసం మేనేజింగ్ కమిటీని ఇక్కడ వేతన కూలీలు ఎన్నుకున్న కమిటేనని, వారికి ఎటువంటి హక్కులు, అధికారాలు లేవని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ అమ్మిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. సంస్థ మూసివేసే నాటికి నేత, ఒడుకు కార్మికులకు జీతాలు, పీఎఫ్ బకాయి, విద్యుత్‌చెల్లింపులు సుమారు రూ.3కోట్లు పైబడి ఉంటుందని, వారికి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సంస్థ సభ్యులు మాట్లాడుతూ తమకు పిర్యాదు అందగానే చర్యలు చేపట్టడంతో రిజిస్ట్రేషన్ నిలిచిపోయిన మూలాన చర్యలు చేపట్టలేదన్నారు. నేత, ఒడుకు కార్మికుల బకాయిలపై ముంబై ఖాదీ బోర్డుకు నివేదిక పంపి న్యాయం జరిగేలా చూస్తామని వారు హామీ ఇచ్చారు.



సమీక్షిస్తున్న కేవీఐసీ సభ్యులు, ఎమ్మెల్యే చిర్ల

గిరిజన విద్యార్థికి తీవ్ర అస్వస్థత



పొత్తూరి ప్రదీప్ రెడ్డి

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి గిరిజన బాలుర ఆశ్రమోన్నత పాఠశాలకు చెందిన ఓ గిరిజన విద్యార్థి తీవ్ర అస్వస్థతతో బాధపడుతున్నాడు. కింద్ర పంచాయతీ అనంతగిరికి చెందిన పొత్తూరి ప్రదీప్ రెడ్డి(14) రాజవొమ్మంగిలోని గిరిజన బాలల ఆశ్రమోన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతు వసతి గృహంలో ఉంటున్నాడు. కొంత కాలంగా గుండె వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్యులకు చూపించగా పరీక్షించి మందులిచ్చారని బాలుడి తండ్రి రాజుబాబు తెలిపారు. వారం రోజులుగా తరచూ జ్వరం వస్తూ ప్రదీప్‌రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఉపాధ్యాయుడు లోసెల రాజుబాబు వైద్యం అందించేందుకు రాజవొమ్మంగి ప్రభుత్వాసుపత్రికి శుక్రవారం తీసుకెళ్లగా కాకినాడ జీహెచ్‌కు వైద్యులు రిఫర్ చేశారు. గిరిజన చిన్నారిని ఆదుకోవాలని ఐటీడీఏ అధికారులను పలువురు కోరుతున్నారు.

మట్టి వినాయకుడినే నిమజ్జనం చేయాలి: కుమార్



అమలాపురం రూరల్: గణపతి నవరాత్రులను పురస్కరించుకుని మట్టి వినాయకుడి ప్రతిమలనే ప్రతి ఒక్కరూ వినియోగించాలని జిల్లా పంచాయతీ అధికారి టీవీఎస్‌జీ కుమార్ అన్నారు. పర్యావరణ పరిరక్షణతోపాటు ఆధ్యాత్మికంగా మట్టి విగ్రహాలనే నిమజ్జనం చేయాలని సూచించారు. నవరాత్రుల అనంతరం నీటిలో కరిగిపోయే మట్టి విగ్రహాలను వినియోగించడంలో ఆంతర్యాన్ని ఆధ్యాత్మిక భావంతో గుర్తించాలన్నారు. ఈదరపల్లిలోని డీఎల్‌పీవో కార్యాలయం వద్ద శుక్రవారం ఆయన మాట్లాడుతూ మట్టి విగ్రహాలను వినియోగించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ పంచాయతీల వారీగా ప్రచారాలు, గ్రామసభలు నిర్వహించాలని ఇప్పటికే ఆదేశించామన్నారు. రంగులు, కెమికల్స్ కలిపిన వినాయకుని విగ్రహాలను వినియోగించడం వల్ల జల, వాయుకాలుష్యం జరిగే ప్రమాదాన్ని గుర్తించాలన్నారు. త్వరలో అన్ని గ్రామాలకు ఫైబర్‌నెట్ సదుపాయాన్ని కల్పించేవిధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. తొలివిడతగా జిల్లాలోని అన్ని పంచాయతీలకు ఫైబర్‌నెట్ సదుపాయాన్ని ఏర్పాటుచేయనున్నట్టు ప్రకటించారు. ఎల్ఈడీ బల్బులను వినియోగించడం ద్వారా పంచాయతీలకు ఖర్చు తక్కువ కావడం, విద్యుత్ ఆదా అయ్యే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు కింద అన్ని మండల కేంద్రాల్లోను గ్రామ పంచాయతీలకు ఎల్ఈడీ బల్బులను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టామన్నారు. మేజర్ గ్రామ పంచాయతీల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలకు ప్రతిపాదనలను పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూపొందిస్తున్నారని వివరించారు. డీఎల్‌పీవో దశిక యజ్ఞనారాయణ పాల్గొన్నారు.

జాతీయస్థాయి స్కేటింగ్ పోటీల్లో అమలాపురం విద్యార్థుల ప్రతిభ



అమలాపురంటౌన్: జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీల్లో అమలాపురం హంసవాహిని పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ చాటినట్టు ప్రిన్సిపాల్ శాంతిస్వరూప్ తెలిపారు. గోవాలో ఆర్ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పాఠశాల విద్యార్థి గౌతమ్ స్కాట్‌లైన్ విభాగంలోను, గ్రూపు రిలే విభాగంలోను బంగారుపతకాలు సాధించగా, గ్రూపురేస్ విభాగంలో వెండిపతకాన్ని దక్కించుకున్నాడు. స్కాట్‌లైన్ విభాగంలో అయినవిల్లి కౌశిక్‌గౌడ్ వెండి పతకం సాధించాడు. పతకాలు సాధించిన విద్యార్థులను, ప్రోత్సహించిన ఉపాధ్యాయులను, తర్ఫీదునిచ్చినవారిని అభినందించారు.

పీఠంలో అంగరంగ వైభవంగా వేంకటేశుడి కల్యాణం



వేంకటేశుడి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

రాయవరం: శ్రీనివాస గోవిందా..శ్రీ వెంకటేశా గోవిందా.. అంటూ భక్తుల గోవింద నామస్మరణల మధ్య శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడి కల్యాణం శుక్రవారం రాత్రి వెదురుపాక విజయదుర్గాపీఠంలో అంగరంగ వైభవంగా జరిగింది. తిరుపతికి చెందిన అర్చకులు బాలాజీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఖానస ఆగమనం ప్రకారం శ్రీనివాసుడి కల్యాణం చేశారు. తొలుత పీఠంలోని శ్రీదేవి భూదేవి సమేత విజయవెంకటేశ్వరస్వామి విగ్రహాలను అలంకరించారు. కల్యాణ కార్యక్రమంలో భాగంగా తొలుత విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, సజ్జ అంకురార్పణ, అగ్నిప్రతిష్ఠాపన, మధుపర్కసమర్పణ, కన్యాదానం, మంగళపూజ, మాంగల్యధారణ, తలంబ్రాలు కార్యక్రమాలతో స్వామికల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించి హోమం, పూర్ణాహుతి జరిపించారు. అనంతరం వేంకటేశ్వరస్వామికి సహస్రనామాలతో కుంకుమార్చనలు నిర్వహించి అర్చకస్వాములు శ్రీనివాసుని కల్యాణం విశిష్టతను భక్తులకు వివరించారు. పీఠాధిపతి గాడ్ మాట్లాడుతూ వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని తిలకించడం వల్ల సకలశుభాలు కలుగుతాయని అన్నారు. కార్యక్రమంలో వస్త్ర వ్యాపారి తుమ్మిడి రామ్‌కుమార్, ద్రోణంరాజు లక్ష్మీనారాయణ, కోట సునీల్‌కుమార్, కందర్ప హనుమాన్, భక్తులు పాల్గొన్నారు.

కల్యాణాన్ని తిలకించిన మంత్రి పితాని

వెదురుపాక విజయదుర్గాపీఠాన్ని శుక్రవారం రాత్రి కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ సందర్శించారు. విజయదుర్గా అమ్మవార్ని దర్శించి పీఠాధిపతి గాడ్ ఆశీస్సులు పొందారు. అనంతరం పీఠంలో జరిగిన శ్రీనివాసుడి కల్యాణాన్ని మంత్రి పితాని తిలకించారు. అనంతరం అర్చకస్వాములు మంత్రికి వేదాశీర్వచనం, స్వామి ప్రసాదాన్ని అందజేశారు. తొలుత మంత్రికి పీఠం పీఆర్వో బాబి పూర్ణకుంభస్వాగతం పలికారు. మంత్రిని సర్పంచ్ కె.సత్యప్రభ ఏసురత్నం, టీడీపీ నాయకులు వి.చిన్నకృష్ణారాజు, సత్తి శ్రీనివాసరెడ్డి, వాసంశెట్టి వీరాఘవులు, కొవ్వూరి సత్యనారాయణరెడ్డి(చంటి) సత్కరించారు.



గాడ్‌ను కలిసిన మంత్రి పితాని



పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పైప్‌లైన్‌ పనులను అడ్డగించిన రైతులు

పురుషోత్తపట్నం పైప్‌లైన్‌ పనుల అడ్డగింత

సీతానగరం: పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పైప్‌లైన్‌ పనులను వంగలపూడి, చినకొండేపూడి రైతులు శుక్రవారం అడ్డగించారు. వంగలపూడి నుంచి పెదకొండేపూడి వెళ్ళే పురుషోత్తపట్నం పైప్‌లైన్‌ పనుల వల్ల పాడైనందున ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ప్రయోజనం ఉండడం లేదని రోడ్లు పూర్తిగా పాడవడం వలన వ్యవసాయ కార్యక్రమాలకు అంతరాయం ఏర్పడుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ పనులను అడ్డగించారు. రైతులు పనులు అడ్డగించడంతో సీతానగరం ఎస్‌ఐ ఎ.వెంకటేశ్వరరావు రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఇటీవల వర్షాల వల్ల రోడ్లు పాడయ్యాయని వర్షం తగ్గగానే రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తామని కంపెనీకి చెందిన సిబ్బంది హామీ ఇచ్చారు. పురుషోత్తపట్నం పంపులకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్విచ్చాన్‌ చేసినందున త్వరగా నీరు విడుదల చెయ్యాలని అధికారులు, కంపెనీ సిబ్బంది వాటి పనులను యుద్ధప్రాతిపదికన సాగిస్తున్నారు. ఒకపక్క వాతావరణం అనుకూలించక మరొక పక్క రైతులు ఆందోళన చేసి పనులు అడ్డగించడం కంపెనీకి మింగుడుపడని విషయంగా మారింది.



కొత్తపల్లి వీధుల్లో చెత్త సేకరణను పరిశీలిస్తున్న అధికారులు

చెత్త సంపద కేంద్రంతో లాభాలెన్నో...!

కొత్తపల్లి: వీధుల్లోని చెత్తను సేకరించి సంపదగా మార్చుకోవడం వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని జిల్లా పంచాయతీ రీసోర్సుపర్సన్‌ శర్మ అన్నారు. పంచాయతీ ఆధ్వర్యంలో ఊరచెరువు గట్టుపై నిర్మించిన సాలిడ్‌వేస్ట్‌ మేనేజ్‌మెంట్‌(తడి, పొడి చెత్త సంపద) కేంద్రంలో కాకినాడ రూరల్‌, శంఖవరం, రౌతులపూడి మండలాలకు చెందిన మండలస్థాయి అధికారులకు చెత్త సేకరణపై నిర్వహించిన శిక్షణలో ఆయన ప్రసంగించారు. చెత్తను కేంద్రానికి తరలించిన అనంతరం తడి, పొడి చెత్తను వేర్వేరుగా విడదీయాల్సి ఉంటుందన్నారు. తడి చెత్తను నిలువచేయడం, దానిలో వానపాములను వేసి కంపోస్టుగా తయారు చేస్తారన్నారు. చెత్త ద్వారా వర్మీకంపోస్టు తయారు చేసి తద్వారా పంచాయతీకి ఆదాయాన్ని పెరపొందించవచ్చునని రీసోర్సుపర్సన్‌ శర్మ వివరించారు. కొత్తపల్లి ఎంపీడీవో పాటంశెట్టి నారాయణమూర్తి, సర్పంచ్‌ కాపుల వెంకటలక్ష్మి, కార్యదర్శి ముత్యాల రామమోహన చౌదరి, చెత్త సంపద కేంద్రం నిర్వాహకులు కాపుల బాబ్జి, మూడు మండలాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

రుణమాఫీ సొమ్ము వెంటనే విడుదల చేయాలి

కలెక్టరేట్‌: ప్రభుత్వం మూడవ విడత రుణమాఫీని వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌ చేస్తూ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌ ఎదుట పలువురు రైతులు ధర్నా నిర్వహించారు. రైతు సంఘం కోశాధికారి చెల్లుబోయిన కేశవశెట్టి మాట్లాడుతూ నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన వెంటనే డాక్టర్‌ స్వామినాథన్‌ కమిషన్‌ సిపార్సును అమలు చేస్తానని చెప్పి మూడేళ్ల గడిచినప్పటికీ చేయలేదని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టును 2019కి పూర్తి చేస్తామని చెబుతున్నారని అది ఆచరణలో కనబడడం లేదన్నారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు దారుణంగా ఉన్నాయని రాయలసీమలో వర్షాలులేక కరువు తాండవిస్తున్నదని జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కా శ్రీనివాసరావు తెలిపారు. 60 ఏళ్లు నిండిన రైతులకు పెన్షన్‌ ఇవ్వాలన్నారు. ధర్నాలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోకల ప్రసాద్‌, సంఘ నాయకుడు రమేష్‌, వివిధ సంఘాల నాయకులు మాధవస్వామి, అంజిబాబు, ప్రసాద్‌ పాల్గొన్నారు.

స్టేట్‌ కమిషన్‌ మెంబర్‌గా గాంధీబాబు

వరరామచంద్రాపురం: బాలల హక్కుల సంరక్షణ, రక్షణ స్టేట్‌ కమిషన్‌ మెంబర్‌గా ఏఎస్‌డిఎస్‌ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్‌ వి.గాంధీబాబును ప్రభుత్వం ఎంపిక చేసింది. రాష్ట్రంలో బాలల హక్కుల సంరక్షణ కమిటీకి ఏడుగురు మెంబర్లను ప్రభుత్వం ఎంపిక చేస్తుంది. రాష్ట్ర విభజన జరగక ముందు, జరిగిన తరువాత జిల్లాలోని సరిహద్దులో ఉన్న ఏజెన్సీ ప్రాంతంలోని వీఆర్‌పురం మండలానికి చెందిన గాంధీబాబును స్టేట్‌ కమిషన్‌ మెంబర్‌గా ఎంపిక చేయడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ తీరు మార్చుకోకపోతే జంప్‌ జిలానీ

• ఓఎస్‌డీతో ముద్రగడ..మళ్లీ అడ్డుకున్న పోలీసులు • ఇంటి గేటు ముందు బైఠాయించిన కాపు ఉద్యమనేత • ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు నిరసన దీక్ష


కిర్లంపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం పలువురితో కలిసి యథావిధిగా శుక్రవారం పాదయాత్ర చేపట్టారు. అప్పటికే ఓఎస్‌డీ రవిశంకర్‌రెడ్డి, పోలీసులు ఇంటి బయట ఉండడంతో ముద్రగడ కాపులతో కలిసి వెళ్లారు. ఓఎస్‌డీతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ తీరు మారకుంటే జంప్‌ జిలానీ చేస్తానని ఎక్కడో ఒకచోట నుంచి పాదయాత్ర చేసి తీరుతానన్నారు. గేటు వద్ద ఏర్పాటు చేసిన నిరసన శిబిరంలో ముద్రగడ కాపులతో కలిసి దీక్ష చేపట్టారు. ఆయన్ను కలిసేందుకు కాపులు, మహిళలు హాజరై నినాదాలు చేశారు. కార్యక్రమంలో కాపు జేఏసీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, ఆకుల రామకృష్ణ, తుమ్మలపల్లి రమేష్‌, గౌతు స్వామి, ఆరేటి ప్రకాశ్‌, గుండా వెంకటరమణ, చల్లా సత్యనారాయణ, గోపు అచ్యుతరామయ్య, సర్పంచ్‌ పెంటకోట నాగబాబు, వీరవరం ఎంపీటీసీ తోట బాబు, గణేశుల రాంబాబు తదితరులున్నారు. మరోపక్క ఆయన్ను కలిసేందుకు తుని నుంచి 500 మంది నరిసే శివాజీ ఆధ్వర్యంలో కిర్లంపూడి చేరుకున్నారు. పాలకొల్లు నుంచి శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘం నాయకులు ముద్రగడను కలిసి సంఘీభావం తెలిపారు. మచ్చర్ల శ్రీరామ్‌ గాడ్‌ఫాదర్‌ బ్రాహ్మణ సామాజిక వర్గం, మహిళలు అధిక సంఖ్యలో ముద్రగడను కలిసి మద్దతు పలికారు.

కాపు ఉద్యమసెగ ప్రభుత్వానికి తగలాలి: ప్రభుత్వానికి కాపు ఉద్యమ సెగ తగలాలని కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం అన్నారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు నిరసన దీక్షలో ఉన్న ముద్రగడ దీక్ష అనంతరం మాట్లాడారు. కాపులను బీసీల్లో చేరుస్తానని టీడీపీ ఇచ్చిన హామీలు అమలుపరిచే వరకు కాపు జాతి అంతా నిరసన ప్రదర్శన తెలపాలని పిలుపునిచ్చారు. ఛలో కిర్లంపూడి పిలుపు మేరకు ప్రతీ రోజు గేటు వద్ద తలపెట్టే నిరసనకు భారీస్థాయిలో వచ్చి తెలపాలన్నారు. ఉద్యమం చివరి దశలో ఉందని కాపు రిజర్వేషన్లు సాధించేంత వరకు ప్రభుత్వాన్ని నిద్రపోనీయకూడదన్నారు.



ముద్రగడ ఇంటి గేటు వద్ద బైఠాయించిన ముద్రగడ, కాపులు

రైల్వే స్థలాలకు రక్షణ కల్పిస్తాం



డీఆర్‌ఎం ధనుంజయులు

సామర్లకోట: రైల్వే స్థలాలు అన్యాక్రాంతానికి గురికాకుండా రక్షణ కల్పించడంతో పాటు ఆ స్థలాల్లో ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తామని విజయవాడ రైల్వే డివిజనల్‌ మేనేజర్‌ ధనుంజయులు తెలిపారు. శుక్రవారం సామర్లకోట రైల్వేస్టేషన్‌ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఆర్‌ఎం మాట్లాడారు. జిల్లాలోని రాజమహేంద్రవరం, కాకినాడ, సామర్లకోట, తుని రైల్వేస్టేషన్లు ఆదాయ వనరులలో ఎ1 కేటగిరీ స్టేషన్లుగా గుర్తించినందున ఆ రీతిలో ప్రయాణికులకు సదుపాయాలు అందిస్తున్నామన్నారు. రైల్వేస్టేషన్‌ బయట ఆవరణలో ఉన్న ఆక్రమిత స్థలాలను స్వాధీనం చేసుకొని గోడ నిర్మించేలా చర్యలు తీసుకొంటామన్నారు. ప్రయాణికులకు రుచి లేని ఆహారాన్ని విక్రయిస్తున్న అనధికార వెండర్ల వ్యవస్థను నిరోధించేలా చర్యలు తీసుకోవడమే గాక వాటిని మరింత అణచి వేసేందుకు జైలుశిక్షలు సైతం విధించేలా చట్టం తీసుకొస్తున్నట్లు చెప్పారు. సమావేశం లో సీనియర్‌ డీఓఎం చైతన్య, సీనియర్‌ డీసీఎం సఫాలి, సీనియర్‌ డీఇఇ ప్రసాద్‌, సీనియర్‌ డీఇఎన్‌ రామారావు, ఎఇఎన్‌ మధు, రవికాంత్‌, స్టేషన్‌ మేనేజర్‌ శాస్త్రి పాల్గొన్నారు.

21న రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ రాక

కలెక్టరేట్‌: రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌, ఏపీఎస్‌ఈసీ సెక్రటరీ ఈ నెల 21న ఉదయం గౌతమి ఎక్స్‌ప్రెస్‌లో కాకినాడ చేరుకుంటారు. ఉదయం 8.30 నుంచి ఉదయం 9.30 వరకు కొన్ని పోలింగ్‌ కేంద్రాలను తనిఖీ చేస్తారు. ఉదయం 10 గంటలకు కలెక్టర్‌, జిల్లా ఎన్నికల అధికారి నిర్ణయించిన చోట సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రాజకీయ పార్టీల నుంచి, పోటీ చేస్తున్న అభ్యర్థుల నుంచి విజ్ఞప్తులు స్వీకరిస్తారు. మధ్యాహ్నం ఒంటి గంటకు కాకినాడ నుంచి బయలుదేరి విమానంలో హైదరాబాద్‌ వెళతారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ విశాల్‌గున్ని

ప్రజల రక్షణ కోసమే పోలీసులు

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్‌): పోలీసులు ప్రజల రక్షకులుగా తయారు కావాలని ఎస్పీ విశాల్‌గున్ని సూచించారు. కాకినాడ రూరల్‌ మండలం రమణయ్యపేట మూడో ఏపీఎస్పీ బెటాలియన్‌ శిక్షణ కేంద్రంలో కొత్తగా వచ్చిన 268 మంది సివిల్‌ కానిస్టేబుల్స్‌కు శిక్షణ ప్రారంభోత్సవంలో ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 9 నెలల శిక్షణను నీతి, నిజాయితీలతో నిష్పక్షపాతంగా పూర్తి చేసుకుని మీ సర్వీసును ప్రజలకు ఉపయోగపడేలా నడుచుకోవాలన్నారు. కమాండెంట్‌ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఏపీలో ఈ ఏడాది 5600 మంది పోలీసు ఉద్యోగాలకు రిక్రూట్‌ కాగా వారిలో 268 మంది ఏపీఎస్పీ శిక్షణ కేంద్రానికి వచ్చారన్నారు. కార్యక్రమంలో అడిషనల్‌ కమాండెంట్‌ నాగేంద్రరావు, అసిస్టెంట్‌ కమాండెంట్‌ లోక్‌నాథ్‌బాబు, ఆర్‌ఐలు శేఖర్‌, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని తొలగించాలని కలెక్టరేట్‌ వద్ద ధర్నా

కలెక్టరేట్‌: దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్‌ చేస్తూ శుక్రవారం కలెక్టరేట్‌ ఎదుట వామపక్షాలు, ప్రజా సంఘాలు ధర్నా నిర్వహించాయి. ప్రభుత్వ నిబంధనలు తెలియకుండా దళితులపై ఇష్టమొచ్చినట్టు మాట్లాడటం మంత్రికి తగదని జిల్లా మాల ఉద్యోగుల సంఘం నాయకుడు ప్రసాద్‌ తెలిపారు. కార్యక్రమంలో వామపక్షాల నాయకులు తోకల ప్రసాద్‌, మధు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌ ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం



కాకినాడ (ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ ఎన్నికల్లో విజయం కోసం పగలంతా ప్రచారాల్లో పాల్గొంటున్న అభ్యర్థులు, వారి వర్గీయులు, నాయకులు, కార్యకర్తలు, రాత్రిళ్లు వ్యూహ రచనల్లో నిమగ్నమవుతున్నారు. ప్రత్యర్థికి లభించే ఓట్లపై దృష్టి సారించి ఎలాగైనా వాటిని పొందేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందుకు అనుకూలమైన వారికి పనులు అప్పగిస్తున్నారు. బంధువులు, స్నేహితులతో ఒత్తిడి చేయించాల్సిన ఓటర్ల జాబితాలు, డబ్బుతో కొనగలిగిన జాబితాలను వేర్వేరుగా జాగ్రత్త

పగలు అలా.. రాత్రి ఇలా!

చేసుకుంటున్నారు.ఎన్నికల సరంజామాకు అవసరమైన సామగ్రి సిద్ధం చేసుకుంటున్నారు. స్థానికంగా నివాసం లేని ఓటర్లను కలిసేందుకు కొందరిని నియమించుకుంటున్నారు. ఓటరు జాబితాల్లో పేర్లు ఉండి మరణించిన వ్యక్తుల వివరాలు సేకరిస్తున్నారు. బ్యాలెట్ నమూనాలు, స్లిప్పులు సిద్ధం చేసి ఓటర్లందరినీ నేరుగా కలవాలని కార్యకర్తలకు సూచిస్తున్నారు.

ఎన్నికల స్టంట్ సిత్రాలు సూడరో...


ఓటరక్కా..నేను గుర్తున్నానుగా..
44వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థిని ప్రచారం


ఈ వర్షం సాక్షిగా..
టూటౌన్ వద్ద వర్షంలో ప్రచారం చేస్తున్న వైసీపీ అభ్యర్థి


కడిగేస్తా: 46వ డివిజన్‌లో ప్రచారంలో భాగంగా
కారు శుభ్రం చేస్తున్న ఎంపీ తోట నరసింహం


ఓట్లు-కు(పా)ట్లు : 3వ డివిజన్‌లో టైలర్స్ షాప్‌లోకి వెళ్లి
ఇలా కుట్టేస్తున్న టీడీపీ అభ్యర్థిని

103 సంవత్సరాల.. 'పుర'పాలన (1914 - 2017)



ఆనాడు వందేళ్ల క్రితం రాతికట్టు భవనం శంకు స్థాపన శిలాఫలకం

మున్సిపల్ కౌన్సిల్ హాల్ రాతికట్టు భవనం

ఎందరో పాలకులకు వేదికైన భవంతి
ఆనాటి కౌన్సిల్ సమావేశాలకు చిరునామా
కాలక్రమేణా పరిపాలనా విభాగంగా మార్పు
మళ్లీ నగరపాలక సమావేశాలకు ముస్తాబు

కాకినాడ కార్పొరేషన్: వందేళ్ల పురపాలనలో ఎందరో పాలకులకు ఆ భవంతి వేదికైంది.. ఆనాటి కౌన్సిల్ సమావేశాలకు చిరునామాగా నిలిచింది. అదే కాకినాడ పురపాలక సంఘ చారిత్రక భవనం. రాతికట్టుతో అలనాటి భవన నిర్మాణ కౌశలానికి ప్రతీకగా నిలిచిన..పురాతన భవనం. కాలక్రమేణా పరిపాలనా విభాగంగా మార్పుచేశారు. కొంతకాలం తర్వాత ఈ భవంతిని పూర్తిగా మూసివేశారు. ప్రస్తుతం మళ్లీ ఇదే భవంతిని ముస్తాబు చేస్తున్నారు. త్వరలో కొలువుతీరనున్న కాకినాడ నగరపాలక సంస్థ ద్వితీయ పాలకవర్గం ఇదే భవంతిలో భేటీకానుంది. ఈ భవంతి ఆధునికీకరణకు 2009 జూన్ 24న అప్పటి హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. రూ. 1 కోటి 40 లక్షలతో ఆధునీకరించిన ఈ భవంతిని 2013 జూన్ 23న అప్పటి ముఖ్యమంత్రి ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు.

103 ఏళ్ల చరిత్ర... శతాబ్దికి పైనే చరిత్ర గల ఈ పురపాలక సంఘ సమితి కార్యాలయ భవన నిర్మాణానికి 1911లో పునాది రాయి పడింది. ఢిల్లీ దర్బారు సభలో భారతదేశ చక్రవర్తిగా మహారాజా 5వ జార్జి పట్టాభిషేకం చేసిన 1911 డిసెంబర్ 12న గోదావరి జిల్లా కలెక్టర్ పీఎస్‌పీ రైస్ ఎస్క్వైర్ ఈ పురపాలక సంఘ సమితి కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. సి.బవసరాజు పర్యవేక్షణలో బరంపురం కాంట్రాక్టర్ డబ్ల్యు వీబీ రామలింగం ఈ రాతికట్టు భవనాన్ని కట్టించారు. 1914 మార్చి 9న గోదావరి జిల్లా కలెక్టర్ ఈబీ ఎల్విన్ ఎస్క్వా ప్రారంభించారు. అప్పటి నుంచి ఈ భవనంలోనే సమితి సమావేశాలు నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్‌లు దివాన్ బహుదూర్ దురిశేటి శేషగిరిరావు, దివాన్ బహుదూర్ కొమ్మిరెడ్డి సూర్యనారయణమూర్తి, రావు సాహెబ్ దామోరద కృష్ణమూర్తి, డాక్టర్ లక్కరాజు సుబ్బారావు, చావలి రామసోమయాజులు, పైండా వెంకట నారాయణ, రావు బహుదూర్ శ్రీపాద రామయ్య, ఇంటి సీతాపతిరావు, సీవీకే రావు, దంటు భాస్కర రావు, సుంకర అప్పారావు, పుట్టా వెంకట రమణమూర్తిల హయంలో కౌన్సిల్ సమావేశాలు ఈ భవనంలోనే జరిగాయి. తదనంతరం 1972 సెప్టెంబర్ 30 నుంచి 1981 ఆగష్టు 24 వరకు స్పెషలాఫీసర్ పాలన కొనసాగింది. ఈ కాలంలో పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా కొత్త కౌన్సిల్ హాల్ బ్లాక్ నిర్మించారు. ఈ భవన నిర్మాణానికి 1975 మే 28న అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు శంకుస్థాపన చేశారు. 1978 అక్టోబరు 28న అప్పటి మున్సిపల్ మంత్రి వడ్డే నాగేశ్వరావు ప్రారంభించారు. 1986 జూన్ 28,29 తేదీలలో పురపాలక సంఘ శతజయంతి ఉత్సవాల సందర్భంగా నిర్మించిన పైలాన్‌ను అప్పటి సహకారశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు ఆవిష్కరించారు. తదనంతరం నిర్మించిన ఇందిరా ప్రియదర్శిని వాణిజ్య సముదాయం, కార్యాలయ భవనాన్ని2007 డిసెంబర్ 5న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ ప్రారంభించారు. 1981-2010 వరకు కౌన్సిల్ సమావేశాలు, నగరపాలక సంస్థ తొలి పాలకవర్గ సమావేశాలు కొత్త కౌన్సిల్ హాల్ బ్లాక్‌లో జరిగాయి. నగరపాలక సంస్థ ద్వితీయ పాలకవర్గ సమావేశాలకు చారిత్రక రాతికట్టు భవనం ముస్తాబవుతోంది.


హద్దుల్లేని అభిమానం
సైకిల్ గుర్తు..సైకిల్‌పై ప్రచారం

నేడు ఎన్నికల ప్రత్యేక సిబ్బందికి.. మొదటి విడత శిక్షణ

కాకినాడ కార్పొరేషన్: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల నిర్వహణ నిమిత్తం నియమితులైన 1381 మంది ప్రత్యేక సిబ్బందికి శనివారం మొదటివిడత శిక్షణ తరగతులు రంగరాయ వైద్యకళాశాలలోని ఆడిటోరియంలో నిర్వహించనున్నారు. 261 మంది పోలింగ్ ఆఫీసర్లు, 269 మంది అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లు, 851 మంది అదనపు పోలింగ్ ఆఫీసర్లకు శిక్షణ ఇవ్వనున్నారు. ఉదయం 10 నుంచి 1 గంట వరకు ఒక బ్యాచ్‌కు, మధ్యాహ్నం 2- 5 గంటల వరకు మరో బ్యాచ్‌కు శిక్షణ ఇస్తారు. ఈ నెల 22న పోలింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు రెండో విడత శిక్షణా తరగతులు నిర్వహిస్తారు. కాకినాడ రెవెన్యూ డివిజన్ మినహా ఇతర ప్రాంతాల్లోని ఉద్యోగులను ప్రత్యేక సిబ్బందిగా నియమించారు.

ప్రొటోకాల్ అధికారి నియామకం..

ఎన్నికల ఏర్పాట్ల పరిశీలనకు ఈనెల 21న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ డాక్టర్ ఎన్.రమేష్‌కుమార్ కాకినాడ రానున్న నేపథ్యంలో ప్రొటోకాల్ అధికారులను నియమించారు. అదనపు కమిషనర్ వై.శ్రీనివాసరావు, అసిస్టెంట్ ప్రొటోకాల్ అధికారిగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఓవీఎం సుబ్బారావులను నియమించారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌తో పాటు ఎన్నికల సంఘం కార్యదర్శి ఏవీ సత్యరమేష్, ఎన్నికల పరిశీలకుడు కేవీ రమణ రానున్నారు. వీరు నగరంలోని పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేస్తారు. ఎన్నికల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించనున్నారు.

ఈవీఎంలకు బ్యాలెట్‌లు సిద్ధం

ఈవీఎంలలో అమర్చేందుకు అభ్యర్థుల గుర్తులతో కూడిన బ్యాలెట్‌లు సిద్ధం చేస్తున్నారు. వీటిని విజయవాడలోని గవర్నమెంట్ ప్రెస్‌లో ముద్రిస్తున్నారు. మొత్తం 196 పోలింగ్ స్టేషన్లలో ఈవీఎంలలో ఈ బ్యాలెట్‌లను అమర్చనున్నారు. ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు 50 బ్యాలెట్ పత్రాలు కేటాయించనున్నారు. ఇప్పటికే 400 బ్యాలెట్ యూనిట్లు, 400 కంట్రోల్ యూనిట్లకు సాంకేతిక పరీక్షలు జరిపి సిద్ధం చేశారు.

196 సమస్యాత్మక ప్రాంతాల పోలింగ్ స్టేషన్లు
36 అతి సమస్యాత్మక, 37 సమస్యాత్మక ప్రాంతాలు
పరిశీలించనున్న ఎన్నికల కమిషనర్

48 డివిజన్లలో ఎన్నికల నిర్వహణ నిమిత్తం సిద్ధం చేసిన 196 పోలింగ్ స్టేషన్లలో సమస్యాత్మక ప్రాంతాల పోలింగ్ స్టేషన్లను ఎన్నికల కమిషనర్ డాక్టర్ ఎన్.రమేష్‌కుమార్ పరిశీలించనున్నారు. ఈ పోలింగ్ స్టేషన్ల పరిధిలో సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాల వద్ద బందోబస్తు, ఇతర ఏర్పాట్లపై సూచనలు చేయనున్నారు. 36 అతి సమస్యాత్మక ప్రాంతాలు, 37 సమస్యాత్మక ప్రాంతాల పరిధిలో పోలింగ్‌స్టేషన్లు ఉన్నట్టు గుర్తించారు. రేచర్లపేట, జగన్నాథపురం ఏటిమొగ, దుమ్మలపేటలలోని పోలింగ్ స్టేషన్లను వీటి పరిధిలోకి తెచ్చారు.



ఎవర్‌గ్రీన్ : రాజకీయాల్లో పదవులకు, ప్రచారాలకు వయసుతో సంబంధం లేదు..



ఈ నదిలా... నా హృదయం


నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

ఫొటోలు: ఇలియాసుద్దీన్ , రాజమహేంద్రవరం
ప్రసాద్ కాశి, కాకినాడ





నేనుగానీ..వల గానీ విసిరితే.. వీకేఆర్ఎస్ శర్మ తీసిన చిత్రం



గోదావరిలో (మేఘాలలో) తేలిపొమ్మనది..

జీవితంలో ఎదురయ్యే ప్రతీ మధుర క్షణాన్ని కెమెరాలో బంధించి పదికాలాలు పదిలపరుచుకుంటాం. స్మార్ట్ ఫోన్లు అందుబాటులోకి వచ్చాక ప్రతి భావం నిక్షిప్తమైపోతోంది. ఒక ఫొటో సమాజంలో జరిగిన వాస్తవాన్ని కళ్ళ ముందు సాక్షాత్కరింపజేస్తుంది. ఒక ఫొటో ఆధునిక పోకడలను ప్రతిబింబిస్తుంది. అలాగే ఒక నదిని చూస్తే మనసు ఉరకలు వేస్తుంది.. హృదయం పరుగులు తీస్తుంది..అలా జీవనది గోదావరిపై మన ఫొటోగ్రాఫర్లు తీసిన చిత్రాలు..ఒక అనిర్వచనీయమైన అనుభూతినిస్తాయి. మన నిత్యజీవితంతో విడదీయలేని బంధాన్ని ఏర్పరుచుకున్న కెమెరాను ఫ్రాన్స్‌కు చెందిన జోసఫ్ నెఫ్సీ, లూయిస్ డాగురే, ఇంగ్లాండ్‌కు చెందిన టాల్‌బట్‌లు ఆవిష్కరించారు. అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మన జిల్లాలో ఫొటో గ్రాఫర్లు తీసిన అరుదైన, అద్భుత చిత్రాలు... మీకోసం..

కరప, అమలాపురం టౌన్ , ప్రత్తిపాడు



అతిథుల రాక

ఫొటోగ్రాఫర్
మేరేటి సోమరాజు, కరప







కోనంతా సందడి
(కోనసీమ ఉత్సవం)



ఈ కష్టం తీరనిది..

ఫొటోగ్రాఫర్ కృష్ణ, ప్రత్తిపాడు



అమ్మ ఆనందం

ఫొటో:
ముషిణి
వెంకటేశ్వరరావు,
అమలాపురం




ఛల్ బేటా..
సెల్ఫీ లే..లే..లే.. రే!

అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?

మెంటల్ ఎబిలిటి

(1 - 5): ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

1. **'LIMIT' కు సరైన కోడ్?**
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు
2. **'ATTENTION' కు సరైన కోడ్?**
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు
3. **'LOVE' కు సరైన కోడ్?**
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు
4. **'UNIT' కు సరైన కోడ్?**
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు
5. **MOVE కు సరైన కోడ్?**
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు
6. **4, 22, 108, 430, 1288, -----------**
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547
7. **8, 3, 2, 3, 10, -------**
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96
8. **10, 9, 20, 57, 232, ---------**
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150
9. **85, 40, 69, 54, 72, 14, 56, ---------**
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30
10. **13, 18, 31, 49, 80, -------**
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219
11. **కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?**



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10
12. **a - c - cb - ab - cab - ba - ca -**
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు
13. **a - c - bc - acda - da - ca - cd**
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు
14. **UZ, OR, IL, EH, -------**
ఎ) AF బి) FA సి) EB డి) BE
15. **AAZ, BDX, DIT, HPN, -----------**
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP
16. **క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: -------**
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు
17. **రెస్టారెంట్ : మెను :: లైబ్రరి : ---------**
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు

(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి

18. ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న
19. ఎ) 196 బి) 144 సి) 64 డి) 36
20. ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG
21. **ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు
22. **పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని తల్లికి భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?**
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు



Panditi Meenakshi Pavan
Senior Faculty


Competitive Exams Special

(23 - 25): A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A, B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

23. **A కి Z ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ
24. **Q కి K ఏమవుతారు?**
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు
25. **M కి C ఏమవుతారు?**
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన
26. **సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?**
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు
27. **ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?**
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు
28. **వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?**
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు
29. **ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?**


5	9	17
32	63	125
86	171	?

ఎ) 346 బి) 348 సి) 341 డి) 382
30. **ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి**




ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31-35)



పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. **గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) K బి) I సి) E డి) B
32. **గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) G బి) D సి) F డి) E
33. **క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) L బి) H సి) D డి) K
34. **గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) C బి) A సి) K డి) J
35. **కేవలం గాయకులను సూచించే అక్షరం?**
ఎ) B బి) D సి) I డి) A
36. **P అంటే x. Q అంటే ÷. R అంటే - . S అంటే +. అయితే 4P36Q3R752 విలువను తెలపండి?**
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54
37. **A అంటే +. B అంటే x. C అంటే -. D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి**
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23
38.



పై డయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?
ఎ) C బి) A సి) E డి) F
39. **FRIENDSHIP పదంలో మొదటి అక్షరం ఆరో స్థానంలోకి, ఆరో అక్షరం మొదటి స్థానంలోకి, రెండో అక్షరం ఏడో స్థానంలోకి, ఏడో అక్షరం రెండో స్థానంలోకి, ఇలా పదంలోని అక్షరాలన్నీ మారాయి. మారిన తరవాత ఏర్పడిన నూతన పదంలో కుడి నుంచి అయిదో అక్షరానికి గల మూడో ఎడమ అక్షరం?**
ఎ) H బి) N సి) R డి) F
40. **ప్రస్తుతం అనుపమ్ వయసు కంటే అతని తండ్రి వయసు నాలుగు రెట్లు. అయిదేళ్ల తరవాత అతని తండ్రి వయసు అనుపమ్ వయసు కంటే మూడు రెట్లు అయితే ప్రస్తుతం అనుపమ్ తండ్రి వయసు?**
ఎ) 40 బి) 30 సి) 35 డి) 45
41. **లీపు సంవత్సరంలో జనవరి నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల?**
ఎ) మార్చి బి) జూన్ సి) ఏప్రిల్ డి) జూలై
42. **పాట్నాకు ప్రతి 80 నిలకు ఒక రైలు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాత రైలు గం.10.15లకు అని చెప్పారు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పారు?**
ఎ) గం.9.10ని బి) గం.10.20ని
సి) గం.9.30ని డి) ఏదీకాదు
43. **కింది సిరీస్‌లో ముందు సరి సంఖ్య ఉండి తరవాత బేసి సంఖ్య గల సరిసంఖ్యలు ఎన్ని ఉన్నాయి?**
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏదీకాదు
44. **ఈ రోజు ఆగస్టు 15 గురువారం. కిందటి ఏడాది లీపు సంవత్సరం అయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?**
ఎ) సోమవారం బి) ఆదివారం
సి) శనివారం డి) ఏదీకాదు

సమాధానాలు

1) బి	7) సి	13) బి	21) సి	29) సి	37) ఎ
2) ఎ	8) ఎ	14) ఎ	22) ఎ	30) ఎ	38) డి
3) సి	9) డి	15) సి	23) సి	31) బి	39) ఎ
4) ఎ	10) బి	16) బి	24) డి	32) డి	40) ఎ
5) ఎ	11) బి	17) సి	25) బి	33) ఎ	41) సి
6) బి	12) ఎ	18) డి	26) ఎ	34) సి	42) ఎ
		19) సి	27) సి	35) డి	43) సి
		20) బి	28) ఎ	36) బి	44) బి

ఉద్యోగాలు

ఐఆర్‌డిఏఐ

హైదరాబాద్‌లోని ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డిఏఐ)- **అసిస్టెంట్ మేనేజర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 30
విభాగాలవారీ ఖాళీలు: ఆక్చూరియల్ 4, అకౌంట్స్ 4, లీగల్ 2, జనరల్ 20
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు విభాగాన్ని అనుసరించి ఐఎఐ/ ఎసిఏ/ ఐసిడబ్ల్యుఏఐ/ ఎసిఎంఏ/ ఎసిఎస్/ సిఎఫ్ఏ/ ఎల్ఎల్‌బి పూర్తిచేసి ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించకూడదు
ఎంపిక: ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, ఫేజ్ 2 - డిస్క్రిప్టివ్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ ద్వారా
ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్: అక్టోబరు 4న
ఫేజ్ 1 ఎగ్జామ్ సెంటర్లు: విజయవాడ, హైదరాబాద్
ఫేజ్ 2 ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, న్యూఢిల్లీ
దరఖాస్తు ఫీజు: రూ.650(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
వెబ్‌సైట్: www.irdai.gov.in

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటీస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అభ్యర్థులు పదోతరగతితో పాటు సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అకడమిక్ మెరిట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా ఆసక్తిగలవారు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24
చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited, Kaiga site, Via Karwar, PO Kaiga ,Dt. Uttara Khand - 581400, Karnataka
వెబ్‌సైట్: www.npcil.nic.in

అడ్మిషన్స్

యుసిఇఒయు

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇఒయు)- స్పాన్సర్డ్ కేటగిరీ కింద **ఎంఇ/ ఎంటెక్** ప్రోగ్రామ్స్‌లో ప్రవేశ ప్రక్రియను నిర్వహిస్తోంది.
ప్రవేశ ప్రక్రియ జరిగే తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.uceou.edu

ఇఫ్లూ

హైదరాబాద్‌లోని ద ఇంగ్లీష్ & ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ వారి స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ - **ఎమ్మే (ఇంగ్లీష్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: డిగ్రీ(ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా) పూర్తిచేసి ఉండాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 31
వెబ్‌సైట్: www.efluniversity.ac.in

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

1. తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపొడా డి) మొలస్కా

2. ఈల్ అనేది ఒక ....
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం

3. కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?
ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త

4. కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్

5. వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి

6. కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?
ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు

7. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు

8. పురుషుల్లో ఉండే ప్రొస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు

9. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3

10. 'బ్లూ బేబీ సిండ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు

11. 'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47

12. కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4

13. 'కానిబాల్స్' అంటే?
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు

14. కింది వాటిలో జలచర క్షీరదం?
ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ

15. వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్

16. కింది వాటిలో అవశేష అవయవం?
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం

17. 'ముస్కులర్ డిస్ట్రోఫి' దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు

18. చేప ప్రధాన విసర్జక పదార్థం?
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్

19. కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప



21. చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

22. ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ

23. కింది వాటిలో చేపల లక్షణం కానిది?
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ

24. మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?
ఎ) ఫైలేరియ బి) మలేరియ
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్

25. 'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?
ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
సి) ఫైలేరియ డి) క్షయ

26. ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్ , మాలిగ్నెంట్ డి) ఏదీకాదు

27. అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?
ఎ) 18.5 కంటే తక్కు బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ

28. కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?
ఎ) పెరిప్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్
డి) మస్తిష్క మేరు ద్రవం

29. చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా

30. కింది వాటిలో ఎగిరే చేప ఏది?
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్

31. పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70

32. మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం

33. సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)

34. టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు

35. 'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు

36. చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్

37. పాలలో ఉండే ప్రోటీన్ ఏది?
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్

38. కింది వాటిని జతపరచండి.
1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ

39. మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6

40. 'పెప్సిన్' అనేది ఒక ......
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్

41. కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ

42. ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) డుడాంగ్

43. పాలలో లభించని పోషక పదార్థం?
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ

44. హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్

45. వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్

46. ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?
ఎ) విటమిన్ -సి
బి) విటమిన్ -ఇ
సి) విటమిన్ -డి
డి) విటమిన్ -ఎ



47. మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?
ఎ) విటమిన్ -డి బి) విటమిన్ -సి
సి) విటమిన్ -కె డి) విటమిన్ -ఎ

48. బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు

49. కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ

50. పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలెరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

1) సి	9) డి	17) డి	25) ఎ	34) బి	43) సి
2) ఎ	10) బి	18) ఎ	26) ఎ	35) డి	44) డి
3) ఎ	11) డి	19) బి	27) సి	36) ఎ	45) బి
4) ఎ	12) డి	20) డి	28) సి	37) డి	46) ఎ
5) డి	13) డి	21) ఎ	29) డి	38) బి	47) బి
6) బి	14) డి	22) బి	30) బి	39) డి	48) ఎ
7) సి	15) సి	23) ఎ	31) ఎ	40) బి	49) బి
8) ఎ	16) ఎ	24) సి	32) ఎ	41) సి	50) డి
			33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జిఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్**కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.

మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్ లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్‌ఐసి పీజీఐఎంఎస్‌ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.

మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్ , డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్ టి, జనరల్ మెడిసిన్ , మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్ .
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 152

- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**

ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984

- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**

ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542

- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32

అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు
ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in

సీపీఎస్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

రౌతులపూడి: ఎంఆర్‌సీ భవనంలో ఆంధ్రప్రదేశ్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ వాల్‌పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఎంపీపీ యిటంశెట్టి సూర్యభాస్కరరావు, చెన్నాడ సత్తిబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సీపీఎస్ యూనియన్ సభ్యులు మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేసిన తరువాత వారికి జీవనోపాధి కల్పించ వలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదన్నారు. కార్యక్రమంలో ఎంఆర్వో ఎం. సావిత్రి, సీపీఎస్ మండలాధ్యక్షుడు ఎల్‌వీ రమణ, జిల్లా ఉపాధ్యక్షుడు కె.చినబాబు, టీఎన్X యూసీ రాష్ట్ర కార్యదర్శి యర్రా శ్రీను, జి.సత్తిబాబు, రామచంద్రరావు, గాడి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.


కత్తిపూడి జాతీయ రహదారిపై మంత్రి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దళిత నాయకులు

మంత్రి పదవి నుంచి
ఆదినారాయణరెడ్డిని తొలగించాలి

శంఖవరం: దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి తొలగించాలని రాష్ట్ర జైబీమ్ మాలమహానాడు అధ్యక్షుడు, కత్తిపూడి సర్పంచి దువ్వాడ సాల్మన్‌రాజు డిమాండు చేశారు. శుక్రవారం కత్తిపూడి 16వ నెంబరు జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేసి మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇప్పటికైనా బహిరంగ క్షమాపణలు చెప్పకుంటే నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో శంఖవరం మాలమహానాడు ప్రెసిడెంట్ జి.నాగేశ్వరరావు, విజయకుమార్, జైబీమ్ మాలమహానాడు జాయింట్ సెక్రటరీ పెదపాటి ఆనంద్, బత్తుల నాగార్జున, తిరగాటి సతీష్, తాడి అప్పలకొండ, లోవరాజు, జార్జీబాబు, కుమార్, చినరాజు తదితరులు పాల్గొన్నారు.



రౌతులపూడిలో సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తున్న మహిళలు. ప్రత్తిపాడు మండలం ధర్మవరం విజయదుర్గ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు

ప్రత్తిపాడు: మండలంలో శ్రావణ శుక్రవారం పూజలు ఘనంగా జరిగాయి. చివరి శుక్రవారం కావడంతో అధిక సంఖ్యలో మహిళలు ఆలయాలలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపారు. ధర్మవరం విజయదుర్గమ్మ, ప్రత్తిపాడు, రాచపల్లి, ఒమ్మంగి, శరభవరం, చినశంకర్లపూడి కనకదుర్గమ్మ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

ఘనంగా దుర్గాదేవి బ్రహ్మోత్సవాలు

రౌతులపూడి: రౌతులపూడి దుర్గాదేవి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస వర్తక సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ఆలయంలో నిర్వహించారు. పండితులు, పూజ్యం నాగేశ్వరశర్మ ఆధ్వర్యంలో పంచకవ్య మండపారాధన, మృత్యుంజయ హోమం తదితర పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో అన్నదానం చేశారు. శ్రావణ శుక్రవారం ఆఖరి వారం కావడంతో బ్రహ్మోత్సవాలు జరగడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.


గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం


శంఖవరంలో చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది


ప్రత్తిపాడు మినర్వాలో విద్యార్థులకు వ్యాక్సినేషన్ చేస్తున్న దృశ్యం

చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి

శంఖవరం: తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల లోపు ప్రతి చిన్నారులందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని వజ్రకూటం సర్పంచి కీర్తి సుభాష్ అన్నారు. శుక్రవారం వజ్రకూటంలో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఒకే వ్యాక్సిన్‌తో రెండు ప్రమాదకర వ్యాధులు చిన్నారుల దరి చేరకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రత్నం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రౌతులపూడి: చిన్నారులందరికీ ఎంఆర్ టీకాలు వేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని జడ్పీటీసీ చెన్నాడ సత్తిబాబు కోరారు. వైద్య సిబ్బంది రాఘవపట్నంలో వ్యాక్సిన్లు వేశారు. రాఘవపట్నంలో జడ్పీటీసీ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చెన్నాడ ఆదిలక్ష్మి, సర్పంచ్ పసగడుగుల శివ, ఏఎన్ఎం సూర్యకళ, శ్రీను, గాడి నానాజీ తదితరులుపాల్గొన్నారు.

ప్రత్తిపాడు: చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ఎంఆర్ వ్యాక్సిన్లు ఎంతో ఉపయోగపడతాయని మినర్వా అధినేత డీవీఎస్ రాజు, రాపచల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి పవన్‌కుమార్ చెప్పారు. శుక్రవారం మినర్వాలో ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మినర్వా ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.


రౌతులపూడి మండలం రాఘవపట్నంలో ఎంఆర్ టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

సీపీఎస్ మండలాధ్యక్షుడిగా వెంకటరమణ

రౌతులపూడి: సీపీఎస్ మండలాధ్యక్షుడిగా లాలం వెంకటరమణ ఎంపికయ్యారు. ఎంఆర్‌సీ భవనంలో జిల్లా ఉపాధ్యక్షుడు కె.చినబాబు సమక్షంలో రమణను ఎన్నుకున్నారు. రమణ మాట్లాడుతూ సీపీఎస్ పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్నారు. ప్రధాన కార్యదర్శి ఆవాల వీర్రాజు, ఎంపీపీ యిటంశెట్టి సూర్యభాస్కరరావు తదితరులు రమణ ఎంపికపై హర్షం వ్యక్తం చేశారు.

రుణాలకు ఇంటర్వ్యూలు

ప్రత్తిపాడు: మండలంలోని ధర్మవరం ఆంధ్రాబ్యాంకులో శుక్రవారం రుణాల లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్ రుణాల కొరకు ఆంధ్రాబ్యాంకు, మండల పరిషత్X అధికారులు ఇంటర్వ్యూలు చేశారు. ఇంటర్వ్యూలకు ఆయా కార్పొరేషన్‌లకు చెందిన రుణ దరఖాస్తుదారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.


సిరిపురంలో నేత్ర వైద్య శిబిరం ప్రారంభిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీలు

సీపీఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

ఏలేశ్వరం: సిరిపురం గ్రామంలో శుక్రవారం చెరియన్ పాక్‌ఫాండ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కర్మాగారం(సీపీఎఫ్) ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. కర్మాగారం యాజమాన్య ప్రతినిధులు సుపోర్న్, సురాసక్, యుతపాంగ్ నేతృత్వంలో గ్రామంలోని శివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని సర్పంచ్ ధనేకుల సత్యనారాయణ, ఎంపీటీసీ కాళ్ల నూకరత్నం ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. శిబిరంలో వేమగిరి పరమహంస యోగానంద నేత్రాలయం వైద్యులు డాక్టర్ కె.హరిప్రియ నేతృత్వంలో వైద్య సిబ్బంది 350 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించారు. 120 మందికి సీపీఎఫ్ ఆధ్వర్యంలో కళ్లజోళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీపీఎఫ్ కర్మాగారం ప్రతినిధులు సుబ్బారావు, వాసుదేవరావు, వెంకటకిషోర్, క్యాంప్ కోఆర్డినేటర్ ఎం.చంటిబాబు, కార్యదర్శి అనపర్తి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


నేత్ర వైద్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న దృశ్యం

● సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	లై
జయశ్రీ	నేనే రాజు నేనే మంత్రి

కత్తిపూడి:

సత్యనారాయణ	లై

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	గురు

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ర్యాలీ

రాజోలు: రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పచ్చదనం-పరిశుభ్రతపై సోంపల్లిలో శుక్రవారం ర్యాలి నిర్వహించారు. స్థానిక ఇందిరకాలనీలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, అంబేద్కర్ కమ్యూనిటీ హాలు పరిసర ప్రాంతాల్లో మొక్కలను శుభ్రం చేశారు. ప్రజలకు పారిశుధ్యం, అంటురోగాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె.పెద్దిరాజు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ పొలమూరి శ్యామ్‌బాబు, జి.శ్రీనివాసరావు, బత్తుల మురళీకృష్ణ, కె.గోపీరామ్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ

జగ్గంపేట: మండలంలోని కాట్రావులపల్లి ఎంపీపీ మోడ ల్ ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థులకు శుక్రవారం ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ప్రధానోపాధ్యాయుడు తోలేటి సూర్యనారాయణ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది 15ఏళ్ల లోపు విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు.



రంపయర్రంపాలెం హైస్కూల్‌లో ఆర్ఎంఎస్ఏ కమిటీ



పాఠశాల ల్యాబ్‌ను పరిశీలిస్తున్న ఆర్ఎంఎస్ఏ సభ్యులు

గోకవరం: మండలంలోని రంపయర్రంపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలను రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్(ఆర్ఎంఎస్ఏ)కమిటీ సభ్యులు శుక్రవారం సందర్శించారు. ఆర్ఎంఎస్ఏ పాఠశాలకు అందిస్తున్న సౌకర్యాలు, ఉపయోగించే విధానాన్ని తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదులు, డిజిటల్ ల్యాబ్, గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్‌ను పరిశీలించి వాటిని వినియోగించే పద్ధతిని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్ఎంఎస్ఏ కమిటీ సభ్యులు బి.కుమార్‌రాజా మాట్లాడుతూ కేంద్ర మానవ వనరులశాఖ(హెచ్ఆర్డీ)కల్పిస్తున్న సౌకర్యాలను పాఠశాల స్థాయిలో పరిశీలించి, సమీక్షించి నివేదికను హెచ్ఆర్డీకి అందజేస్తామన్నారు. పాఠశాల చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని, బాలికలకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని, ఇంటర్ తరగతులు ప్రారంభించాలని ఆర్ఎంఎస్ఏ కమిటీ సభ్యులకు జడ్పీటీసీ పాలూరి బోస్, టీడీపీ మండల కన్వీనర్ దొడ్డా విజయ్, సర్పంచ్ కర్రి అరుణకుమారిశివరామకృష్ణ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంఈవో బి.గౌరమ్మ, హెచ్X ఎం కోలా సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఆర్ఎస్ ఎన్వీఎస్. సుజాత, పెదిరెడ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

రుణాల కోసం ఇంటర్వ్యూలు

జగ్గంపేట/కిర్లంపూడి: జగ్గంపేట ఎస్‌బీఐ బ్యాంకులో శుక్రవారం బీసీ, ఎస్సీ కార్పొరేషన్X దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. డీసీసీబీ బ్యాంకు సంబంధించి కాపు కార్పొరేషన్ దరఖాస్తుదారులకు మండల ప్రజా పరిషత్X కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరిగాయి. ఈ ఇంటర్వ్యూల్లో ఎంపీడీవో జి.వాసుదేవరావు, బ్యాంకు మేనేజర్లు, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు. కిర్లంపూడి మండలంలోని వీరవరం సిండికేట్ బ్యాంకులో శుక్రవారం ఎస్సీ, బీసీ, కాపు కార్పొరేషన్‌లకు సంబంధించి ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీవో అడపా వెంకటలక్ష్మి తెలిపారు. దరఖాస్తుదారులు ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు.

గండేపల్లి: మండలంలో ఓసీ, బీసీ, ఎస్సీ సబ్సిడీ రుణాల దరఖాస్తుదారులకు శుక్రవారం గండేపల్లి కార్పొరేషన్, స్టేట్ బ్యాంకుల్లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మేనేజర్లు వరప్రసాద్, శైలజ, సెక్రటరీలు భాస్కర్, సూర్య నారాయణ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వ హించారు. లబ్ధిదారులు ఏయూనిట్ కొరకు దరఖాస్తు చేసుకున్నారో వారిని ఇంటర్వ్యూ చేశారు. కార్పొరేషన్ బ్యాంకులో ఓసీ 100, బీసీ 140, ఎస్సీ 38మంది, ఎస్‌బీఐలో ఎస్సీ 27, బీసీ 38మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.





హోమాన్ని ఆచరిస్తున్న మహిళలు

మహాలక్ష్మి దేవికి సహస్ర బూరెల హోమం

గోకవరం: మండలంలోని ఇటికాయిలపల్లిలో కోరుకొండ శ్రీకృష్ణ చైతన్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మహాలక్ష్మీ దేవికి సహస్ర బూరెల హోమం నిర్వహించారు. చివరి శుక్రవారం ఏకాదశి కావడంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు చైతన్య సంఘం అధ్యక్షుడు కల్యాణం అప్పారావు తెలిపారు. ముందుగా మహాలక్ష్మికి కుంకుమపూజ చేసి అనంతరం శ్రీసూక్త లక్ష్మీగాయిత్రి పఠనంతో బూరెలతో విశ్వశాంతి హోమం నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలతో ప్రజలు సస్యశ్యామలంగా మెలగాలని కోరుకుంటూ కార్యక్రమాన్ని జరిపినట్టు అప్పారావు అన్నారు. కార్యక్రమంలో మహిళా భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రావణ శుక్రవారం పూజలు

జగ్గంపేట/కిర్లంపూడి: శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో మహిళలు మండలంలోని పలు గ్రామాల్లో కుంకుమార్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగ్గంపేటలోని చెరువు గట్టుపై కనకదుర్గమ్మ తల్లి, కాకినాడరోడ్డులో లలితా భువనేశ్వరిదేవి, శ్రీరావులమ్మ తల్లి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కిర్లంపూడిలో వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు, జగపతినగరం అభయ దుర్గాయలం, రామచంద్రపురం కనకదుర్గమ్మ ఆలయంలో మహిళలు విశేష పూజలు, కుంకుమార్చనలు చేశారు.

పరామర్శించలేదని రాజీనామా చేస్తారా....

ఏఎంసీ చైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు

జగ్గంపేట: జ్యోతుల చంటిబాబును వ్యక్తితంగా సీఎం చంద్రబాబు పరామర్శించలేదని రాజీనామా చేయడం ఎంత వరకు సబబని ఏఎంసీ చైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు అన్నారు. శుక్రవారం జగ్గంపేట ట్రావెలర్స్ బంగ్లాలో జరిగిన సమావేశంలో ఎస్వీఎస్ అప్పలరాజు, వైస్ ఎంపీపీ మారిశెట్టి భద్రం, ఆత్మ చైర్మన్ కందుల చిట్టిబాబు, తాండ్రోతు రామారావు మాట్లాడారు. ఎమ్మెల్యే నెహ్రూ గతంలో టీడీపీలో ఉన్న సమయంలో నియోజకవర్గంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. వైసీపీ నుంచి నెగ్గి టీడీపీలో చేరిన తరువాత నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారన్నారు. ఈ నెల 15న సీఎం చంద్రబాబు జగ్గంపేట వచ్చి పుష్కర, ఏలేరు కుడికాలువ నిర్మాణ పనులకు కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు. జగ్గంపేటలో ముస్లింలకు రూ.50 లక్షలతో మసీదు, సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి రూ.5కోట్లు, క్షత్రియ కళా పరిషత్X కు రూ.కోటి మంజూరు చేశారన్నారు. ఎంపీ తోట నరసింహం, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్ నియోజకవర్గాభివృద్ధిలో ఏకతాటిపై ఉన్నారన్నారు. పని ఒత్తిడి వల్ల చంటిబాబును సీఎం పరామర్శించలేకపోయారని, జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఇతర పార్టీ ప్రజాప్రతినిధులు చంటిబాబు స్వగృహానికి వెళ్లి పరామర్శించారన్నారు. చంటిబాబు పార్టీ, పదవికి రాజీనామా చేయడం ఆయన వ్యక్తిగతమని ఇకపై ఆయనతో వ్యక్తిగతంగానే మాట్లాడతామని పార్టీ విషయాలను చర్చించబోమని అప్పలరాజు చెప్పారు. మొదటి నుంచి తాము టీడీపీలోనే ఉన్నామని ఎమ్మెల్యే నెహ్రూ పార్టీలు మారి సొంత గూటికి చేరుకుని ఎన్నో అభివృద్ధి పథకాలు చేశారని కందుల చిట్టి బాబు అన్నారు. అభివృద్ధి కోసం పార్టీలో కొనసాగవచ్చని తమ నాయకుడు నెహ్రూకు నియోజకవర్గ అభివృద్ధిపై తపన ఉంది కాబట్టి తామంతా ఆయన వెంట ఉంటామని మారిశెట్టి భద్రం అన్నారు. పార్టీని ఎవరు వీడి వెళ్లిన ఎప్పుడూ నిండు కుండలా ఉంటుందని కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందికి లోను కావద్దని తాండ్రోతు రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో నీలాద్రిరాజు, జోగారావు, కొత్త కొండబాబు, బొడ్డు సత్తిబాబు, పీలా మహేష్, ముండ్రు యర్ర బాబు, గణపతి, సింగరావు, సాంబత్తుల శేఖర్, రాయి సాయి, వైభోగుల కొండబాబు, హరిగోపాల్, కుదప వాసు, నండ్ల చిరంజీవి, బండారు చిన్నయ్య, గద్దె మారుతి, కోండ్రోతు గుర్రయ్య, పాలచర్ల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అప్పలరాజు

'పోస్టల్ బీమా డబ్బులు ఇప్పించండి'

గండేపల్లి: రెండేళ్ల నుంచి గండేపల్లి పోస్టాఫీసుకు ఇన్సూరెన్స్ డబ్బులు ఇప్పిం చాలని కోరుతున్నా అధికారులు పట్టించు కోవడంలేదని బాధి తుడు చిక్కాల సత్యనారాయణ తెలిపాడు. చిక్కాల వీరమణి చదువుకునే సమయం నుంచి గండేపల్లి పోస్టాఫీసులో ఆర్పీఎల్ ద్వారా నెలకు రూ.80 చొప్పున బీమా కట్టిందని, ఆ డబ్బులు తమ ఖాతాలో కా కుండా వేరే ఖాతాలోకి వెళ్లిన విషయం ఇప్పటి వరకు తమకు తెలియలేదన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే బీమా కట్టడం నిలిపివేశామని దీనిపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నా అధికారులు సమస్య పరిష్కరించడంలేదని ఆ వేదన వ్యక్తం చేశారు. బ్రాంచ్ అధికారులు స్పందించి తక్ష ణం చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరారు. సబ్ పోస్టు మాస్టర్ దివ్యను వివరణ అడగ్గా తాను ఈ మధ్యనే విధుల్లో చేరానని, ఈ విషయాన్ని బాధితుడు తన దృష్టికి తీసుకువచ్చాడని, త్వరలోనే సమస్య పరిష్కరిస్తానని తెలిపారు.



బాధితుడు
చిక్కాల సత్యనారాయణ



ఆందోళన చేస్తున్న కాపులు

జగ్గంపేటలో కాపుల ఆందోళన

జగ్గంపేట: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభానికి మద్దతుగా శుక్రవారం కాపులు ఆందోళన నిర్వహించారు. కాపు జేఏసీ నాయకుడు తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో కాపులు జగ్గంపేట సెంటర్‌లో మోకాళ్లపై నిలుచుని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు.

ముద్రగడకు మహిళల మద్దతు

కిర్లంపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభానికి రోజురోజుకు మహిళల మద్దతు, ఆదరణ పెరుగుతోంది. శుక్రవారం పాలకొల్లు నుంచి కాపు మహిళలు భారీ సంఖ్యలో కిర్లంపూడి చేరుకుని ముద్రగడను కలిసి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో వాసిరెడ్డి ఏసుదాసు, ఆకుల రామకృష్ణ, తుమ్మలపల్లి రమేష్ తది తరులు పాల్గొన్నారు.



టీడీపీ నాయకులు కుట్ర పన్నుతున్నారు

కర్నాకుల రామలింగేశ్వరరావు

గండేపల్లి: పెద్దాపురం నియోజకవర్గంలో రామేశంపేట మెట్టను కబ్జా చేసి టీడీపీ నాయకులు కుట్రలు పన్నుతున్నారని ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు కర్నాకుల రామలింగేశ్వరరావు అన్నారు. శుక్రవారం గండేపల్లిలో ఆందోళన నిర్వహించి తహసీల్దార్‌కు ఈ విషయంపై వినతి పత్రం అందించారు. రైతు కూలీ సంఘం నాయకులపై దాడికి ప్రయత్నిస్తున్నారన్నారు. అధికార యంత్రాంగాన్ని చెప్పుచేతల్లో ఉంచుకుని పథక రచన చేస్తున్నారని విమర్శించారు. తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నరిపిల్లి సూరిబాబు, సేనాపతుల నూకరత్నం, కర్ర సత్య, దులం వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామలింగేశ్వర రావు

● సినిమా గైడ్

జగ్గంపేట

స్క్రీన్X -1	ఆనందోబ్రహ్మ
స్క్రీన్X -2	జయ జానకి నాయక
రాజవేణి	ఫిదా
కృష్ణవేణి	నక్షత్రం
వెంకటరత్నం	పెద్దలకు మాత్రమే
శ్రీ నాగేశ్వరా	నేనే రాజు నేనే మంత్రి

జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▶..........................
2. SGNI ▶..........................
3. FTLI ▶..........................
4. CPYO ▶..........................

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▶..........................
2. వేశంమాస ▶..........................
3. కాగారారం ▶..........................
4. వాదేయంల ▶..........................

చెప్పగలరా?





ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

సూక్తి

తెలియని విషయం గురించి మాట్లాడటం అంటే - నీ అవివేకాన్ని బయట పెట్టుకోవడమే!

చుక్కలు కలపండి








స్మైల్ ప్లీజ్

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.



ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫోరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

❖ 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యుజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.


❖ మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పుర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.



ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్



1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.

నవ్వుల్ నవ్వుల్



టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?

రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.


టీచర్ : !!!!!!!!!!

రంగులు దిద్దాం



క్రాస్ వర్డ్

music sound voice sports
editing reports weather announce



జవాబులు

చెప్పగలరా? : కలువ
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY
జంతర్‌మంతర్ : 1. విద్యాలయం 2. సమావేశం 3. కారాగారం 4. దేవాలయం

వ్యూహం మారింది!

(ఒకటవ పేజీ తరువాయి)

ఓ దశలో తీర్మానం చేసే స్థాయికి పరిస్థితి వచ్చింది. ఈ విషయం ఇంటెలిజెన్స్ ద్వారా సీఎం చంద్రబాబుకు చేరడంతో వెంటనే ఆయన రంగంలోకి దిగి పరిస్థితిని పరిశీలించి పరిష్కరించుకోగలిగారు. 'కాకినాడ ఎన్నికలలో గెలవడం ముఖ్యం కాదు. 35 వార్డులలో మన వాళ్లను గెలిపించాలి.. అప్పుడే మనం చేసిన అభివృద్ధి, సంక్షేమాలు ప్రజల్లోకి వెళ్లినట్టు. ప్రజలు మన పట్ల సానుకూలంగా ఉన్నపుడు ఎన్నికలు గెలవడం కష్టం కాదు. కానీ మంచి ఫలితాలు సాధించుకోవాలి..' అని సీఎం చంద్రబాబు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నాయకులకు సూచించారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలలో 48 వార్డులకుగానూ ఒక వార్డులో కూడా టిక్కెట్ ఇవ్వలేదు. ఇవ్వడంలేదని కూడా కనీసం సమాచారం కూడా చెప్పలేదు. సదరు సామాజిక వర్గం ఓట్లు తక్కువగా ఉన్నాయని వారికి టికెట్ ఇవ్వకపోయినా పర్వాలేదంటూ బాధ్యతాయుతమైన ఒక మంత్రే వ్యాఖ్యానించడంతో సదరు సామాజిక వర్గం నాయకుల ఆగ్రహానికి కారణమైంది. ఈనెల 14వ తేదీన నగరంలో ఓ హోటల్‌లో సదరు సామాజిక వర్గానికి చెందిన వందమందికిపైగా నాయకులు సమావేశమై.. భవిష్యత్‌ కార్యాచరణపై చర్చించారు. టీడీపీలో అవమానం జరిగిందని, తమ ప్రభావం చూపాలంటే టీడీపీని ఓడించాలని కూడా తొలుత నిర్ణయం తీసుకున్నారు. అలా అని వైసీపీలోకి వెళ్లబోమని.. ఇండిపెండెంట్లు, రెబల్స్ ఉన్న వార్డులలో వారికి మద్దతుగా నిలిచి కనీసం పది వార్డులలో తమ ప్రాబల్యం చూపాలని చర్చించుకున్నారు. ఈ విషయం టీడీపీ అధిష్ఠానం దృష్టికి చేరడం, వెంటనే చంద్రబాబు కలగచేసుకుని ముఖ్యనేతలతో మాట్లాడి.. ఇక్కడ పరిస్థితిపై ఆరా తీయడం జరిగింది. ఈ సంక్షోభానికి కారణమైన మంత్రిని మందలించినట్టు సమాచారం. గతంలో జెడ్పీ ఛైర్మన్ మార్పు సమయంలోనూ చర్చలతో చక్కబెట్టే పరిస్థితి ఉన్న రాజకీయాన్ని.. సంక్షోభం దిశగా తీసుకువెళ్లారు. చివరకు ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు తదితర పెద్దలు కలగచేసుకుని టీడీపీ జడ్పీటీసీల సంఘం నాయకులు పేరాబత్తుల రాజశేఖర్, నాగేశ్వరరావు తదితరులను అమరావతి పిలిపించి.. చర్చించి సంక్షోభాన్ని చక్కబెట్టారు. యనమల రంగంలోకి దిగడంతో.. అప్పటి వరకు జడ్పీ బదులు కార్పొరేషన్ పదవి ఇస్తేనే జడ్పీకి రాజీనామా చేస్తానన్న నామన రాంబాబు మారుమాటలేకుండా రాజీనామా చేశారు. ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు సామరస్యంగా పరిష్కరించాల్సిన నేతలు.. గందరగోళంతో పెద్దవి చేయడం పార్టీకి మైనస్ అవుతుందని ఆ పార్టీ నేతలు అప్పట్లోనే ఆందోళనపడ్డారు. 'సీఎం అయినా, ఇంకొకరైనా నాయకుడి సమర్థతను తెలుసుకుని ఇలాంటివి చక్కబెట్టే బాధ్యతలు అప్పగించాలి తప్ప.. తాము చెప్పినట్లు తలాడిస్తున్నాడని పెత్తనం అప్పగిస్తే ఎలా..' అంటూ టీడీపీలో కీలక నాయకులే వ్యాఖ్యానిస్తున్నారు.

యనమల చర్చలతో సర్దుబాటు

కార్పొరేషన్‌లో ఒక్క సీటూ ఇవ్వలేదని అలిగి, ఆగ్రహించిన సామాజిక వర్గం నేతలతో ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు మాట్లాడి సమస్య పరిష్కారానికి బాట వేశారు. సీటు ఇవ్వలేకపోయినా.. కనీసం సదరు వర్గం నేతలతో చర్చించి ఒప్పిస్తే సరిపోయేదని యనమల అభిప్రాయపడ్డారు. పార్టీ పట్ల ప్రజల్లో సానుకూలంగా ఉన్నపుడు పార్టీలో అంతర్గత కలహాలు మంచిది కాదన్నారు. ఆగ్రహం చెందిన సదరు సామాజిక వర్గం నేతలతో యనమల మాట్లాడి.. వారందరినీ ఒప్పించారు. టీడీపీకి వ్యతిరేకంగా పనిచేయాలని 14వ తేదీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా చేయగలిగారు. పైగా నగరంలో కనీసం 10 వార్డులలో టీడీపీని గెలిపించే బాధ్యత తీసుకుంటామని సదరు నేతలు భరోసా ఇచ్చారు.

ఎన్నికల ఇన్‌చార్జిగా పుల్లారావు

కాకినాడ నగర పాలక సంస్థ టీడీపీ ఎన్నికల ఇన్‌ఛార్జిగా పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావును సీఎం చంద్రబాబు నియమించారు. ఇంతకు ముందు విద్యుత్‌ శాఖ మంత్రి కళా వెంకట్రావును ఇన్‌ఛార్జిగా ప్రకటించినా ఇక్కడ బాధ్యతలు చినరాజప్ప నిర్వహించారు. అయితే వీరిద్దరినీ తప్పించి పుల్లారావుకు పూర్తిగా ఎన్నికల బాధ్యతలు అప్పగించారు. అలాగే ఆర్థిక మంత్రి యనమల కూడా ఇక్కడే ఉండి ఎన్నికల పరిస్థితిని సమీక్షించి.. గెలుపు వ్యూహాలు రూపొందిస్తారు. సీఎం ఇచ్చిన టార్గెట్ ఖచ్చితంగా సాధిస్తామంటూ ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

స్మార్ట్ గ్రామాల నియోజకవర్గంగా రాజోలు

మోరి స్మార్ట్ విలేజ్ స్ఫూర్తితో ముందడుగు

(ఆంధ్రజ్యోతి-అమలాపురం)

జిల్లాలోని రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతాలన్నింటినీ ఆకర్షణీయ గ్రామాలు (స్మార్ట్ విలేజ్)గా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలతో గతంలో సఖినేటిపల్లి మండలంలో మోరి, మోరిపోడు లను రాష్ట్రంలోనే ఆదర్శనీయమైన ఆకర్షణీయ నగరాలుగా తీర్చిదిద్దామన్న స్ఫూర్తితో నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలను స్మార్ట్ విలేజ్‌లుగా అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధమయ్యాయి. అమెరికాలోని కాలిఫోర్నియా యూనివర్సిటీకి చెందిన ప్రతినిధి బృందం ఆధ్వర్యంలో ఈ గ్రామాలను అభివృద్ధి చేయనున్నారు.

మోరి స్ఫూర్తితో ముందుకు..


ప్రధానమంత్రి మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉన్న కీలకమైన పట్టణాలను స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి చేయడానికి నిర్ణయిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని కీలక గ్రామాలను స్మార్ట్ విలేజ్‌లుగా అభివృద్ధి చేయడానికి సంకల్పించారు. దీనిలో భాగంగా గత ఏడాదిలో సఖినేటిపల్లి మండలం మోరి, మోరిపోడు గ్రామాలను స్మార్ట్ విలేజ్‌లుగా తీర్చిదిద్ది రాష్ట్రంలోనే ఆకర్షణీయ గ్రామాలుగా అభివృద్ధి చేసిన ఘనకీర్తిని ప్రకటించుకున్నారు. అప్పట్లో ఈ గ్రామాల్లో డిజిటల్ లైటింగ్, సిమెంట్ రోడ్లు, చెత్త నుంచి సంపద సృష్టి, డిజిటల్ విద్యాబోధన, ఆన్‌లైన్ మార్కెటింగ్ విధానంతో పాటు ఫైబర్ గ్రిడ్ ద్వారా టీవీ, ఇంటర్నెట్, టెలిఫోన్ సౌకర్యాలను కల్పించారు. నగదురహిత సేవలు, యువతకు ఉపాధి వంటి అనేక పథకాలను ఈ గ్రామంలో అమలుచేసిన స్ఫూర్తితో ఏకంగా రాజోలు నియోజకవర్గంలోని గ్రామాలను ఆకర్షణీయ గ్రామాలుగా కాలిఫోర్నియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డార్విన్ నేతృత్వంలో అభివృద్ధిచేయడానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

దీనిలో భాగంగా టీడీపీకి చెందిన ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు ప్రాతినిధ్యం వహించే రాజోలు నియోజకవర్గ పరిధిలోని సఖినేటిపల్లి, మలికిపురం, రాజోలు, మామిడికుదురు మండలాల పరిధిలోని 65 గ్రామాలను స్మార్ట్ విలేజ్‌లుగా అభివృద్ధిచేసేందుకు బర్కిలీ ఇన్నోవేషన్ ఫారమ్ ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకుంది. మోరి తర్వాత ఫేజ్-2లో ఈ గ్రామాలన్నింటినీ అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు ఊపందుకున్నాయి. ప్రాజెక్టు అమలు కోసం నోడల్ అధికారులను, మండల స్థాయి అధికారులతో ఆకర్షణీయ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు, నెలవారీ ప్రగతి సమీక్షలు నిర్వహించేందుకు జిల్లాస్థాయిలో ప్రత్యేక కోఆర్డినేషన్ కమిటీలు, ఎప్పటికప్పుడు ప్రగతి పరిశీలనకు పరిశీలన కమిటీలు ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశించింది. నియోజకవర్గ స్థాయిలో ఆకర్షణీయ గ్రామాల అభివృద్ధికోసం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున ఛైర్మన్ హోదాలోను, ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు కోఛైర్మన్‌గాను వ్యవహరిస్తారు. దీనిలో భాగంగా శుక్రవారం మోరి గ్రామంలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఆకర్షణీయ గ్రామాల అభివృద్ధికి తీసుకోవల్సిన చర్యలు, ప్రణాళికలపై జిల్లా స్థాయి అధికారులు కీలక సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఉన్న అధికారులైన డీపీవో, డీఈవో, డీఆర్‌డీఏ పీడీ, వ్యవసాయశాఖ జేడీతోపాటు వివిధ ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు. మోరి తరహాలో రాజోలు నియోజకవర్గ పరిధిలోని 65 గ్రామాలను స్మార్ట్ విలేజ్‌లుగా అభివృద్ధిచేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆర్డీవో జి.గణేష్‌కుమార్ చెప్పారు. ఆయా గ్రామాల్లోని సాంకేతిక పరిజ్ఞానం అమలు, రోడ్లు, పారిశుధ్యం, మంచినీటి సదుపాయం, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడం తదితర అంశాలపై ప్రజలతో అధికారులు చర్చించారని తెలిపారు. కాగా, ఈనెలాఖరులోగా స్మార్ట్ విలేజ్‌లను పరిశీలించేందుకు కీలకమైన డెలిగేట్స్ బృందం రాజోలు నియోజకవర్గంలోని గ్రామాల్లో పర్యటించేందుకు రానున్నట్టు సమాచారం.

అంతా స్పీడే..

రంపచోడవరం: పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులతో సమాంతరంగా పునరావాస చర్యలను చేపట్టి నిర్దేశిత గడువునాటికి ప్రధాన కాలువలకు నీటిని మళ్లించేందుకు వీలుగా తొలిదశలో 50 ముంపు గ్రామాలను ఖాళీ చేయించే ప్రణాళికలను అధికార యంత్రాంగం సిద్ధం చేసింది. ఇందుకోసం సుమారు రూ.1046 కోట్ల ప్రాథమిక అంచనాతో ప్రణాళికలను ఆయా రంగాల వారీగా సిద్ధం చేసింది. మొత్తంగా పోలవరం ప్రాజెక్టు కింద తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో 9 మండలాలలోని 276 గ్రామాలు ముంపునకు గురవుతుండగా వాటిలో తూర్పు గోదావరి జిల్లాలోని దేవీపట్నం, చింతూరు, కూనవరం, విఆర్‌పురం, ఎటపాక మండలాలు ఉన్నాయి. ఈ మండలాలలోని 234 గ్రామాలు ఈ ప్రాజెక్టు ముంపు పరిధిలో ఉన్నాయి. 2018 నాటికి గ్రావెటీ ద్వారానూ, 2019 నాటికి పూర్తి స్థాయిలోనూ పోలవరం ప్రాజెక్టు కింద ప్రధాన కాలువలకు గోదావరి జలాలను మళ్లించి నదుల అనుసంధానం కూడా పూర్తి చేయాలన్న ముఖ్యమంత్రి ఆశయం మేరకు అధికార యంత్రాంగం కూడా కసరత్తు ప్రారంభించింది. ముఖ్యంగా గ్రావెటీతో కాలువలకు నీటిని మళ్లించేందుకు 41.15 మీటర్ల వరకూ కాంటూరు స్థాయిలో నీటిని నిల్వ చేయాల్సి ఉంటుంది. ఈ స్థాయిలో నీటిని నిల్వ చేసేందుకు తూర్పు మన్యంలో అత్యవసరంగా 50 గ్రామాలను ఖాళీ చేయించాల్సి ఉంది. ఇందుకోసం రంపచోడవరం, చింతూరు ఐటీడీఏల పరిధిలో అమలు చేయాల్సిన సమగ్ర ప్రణాళికను రంపచోడవరంలోని పునరావాస విభాగం సిద్ధం చేసింది. రంపచోడవరం ఐటీడీఏ పరిధిలోని దేవీపట్నం మండలంలోని 44, చింతూరు ఐటీడీఏ పరిధిలో 190 గ్రామాలు వెరసి 234 గ్రామాలు జిల్లాలో ముంపునకు గురవుతున్నాయి. కాగా వీటితో తొలిదశలో గుర్తించిన 50 గ్రామాలలో దేవీపట్నం మండలంలో 38, వీఆర్‌పురం మండలంలో 11, కూనవరం మండలంలో 1 చొప్పున ఖాళీ చేయించాల్సి ఉంది. ఈ 50 గ్రామాల్లో 39 గ్రామాలకు పునరావాస ప్రణాళికలను గ్రామసభల ద్వారా సిద్ధం చేయగా తక్కిన 11 గ్రామాల ప్రణాళికలు తయారీలో ఉన్నాయి. ఈ గ్రామాల్లో 7419 నిర్వాసిత కుటుంబాలు ఉండగా ఇప్పటికే దేవీపట్నం మండలంలోని 9 గ్రామాల్లో 1204 కుటుంబాలకు పునరావాసాన్ని కల్పించారు. తక్కిన 6215 కుటుంబాలకు పునరావాసాన్ని కల్పించే చర్యలను ముమ్మరం చేశారు. ఇందులో 3927 గిరిజన కుటుంబాలు, 2288 గిరిజనేతర కుటుంబాలు ఉన్నాయి. గిరిజనులకైతే రూ.7.11 లక్షలు చొప్పున, గిరిజనేతరులకైతే రూ.6.86 లక్షలు చొప్పున ఒకో నిర్వాసిత కుటుంబానికి చెల్లిస్తారు. ఇందుకోసం రూ.426 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. తొలిదశ ముంపు 41.15 మీటర్ల కాంటూరు స్థాయికి 10,783 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉండగా, 9630 ఎకరాలను ఇప్పటికే సేకరించి, 9559 ఎకరాలను ఇరిగేషన్ శాఖకు అప్పగించారు. ఇంకా 1152 ఎకరాల భూమి సేకరణ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంది. 50 గ్రామాల్లో 18 గ్రామాలను స్వాధీనం చేసుకున్నారు. తక్కిన గ్రామాల్లో 3,686 నిర్మాణాలకు పరిహారం చెల్లించి స్వాధీనం చేసుకోవాల్సి ఉంది. వీటిని కూడా సెప్టెంబరు మాసాంతానికి స్వాధీనం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ గ్రామాల్లో 1260 ఎకరాల్లో డిపట్టా రైతుల నుంచి కూడా భూమిని సేకరించాల్సి ఉంది. కేవలం భూసేకరణ, ఇతర నిర్మాణాలు, డిపట్టా భూముల స్వాధీనం కోసం రూ.277 కోట్లు అవసరమవుతున్నాయని అంచనా. ఇక గిరిజనులకు భూమికి బదులుగా భూమిని ఇచ్చేందుకు 2,112 ఎకరాల భూమి అవసరం కాగా ఇప్పటికే 486 ఎకరాల భూమిని అందుబాటులో ఉంచారు. 997 ఎకరాల్లో భూ సేకరణ ప్రక్రియ ప్రగతిలో ఉంది. ఇంకా 628 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. కేవలం కొండమొదలు గ్రామస్థుల కోసం గంగవరం మండలంలో 426 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఇందు కోసం భూసేకరణకు రూ.186 కోట్లు అవసరమవుతాయి. నిర్వాసితుల పునరావాస కాలనీల కోసం 3927 గిరిజన కుటుంబాలకు 452 ఎకరాల భూమి అవసరం కాగా ఇప్పటికే 184 ఎకరాలను సేకరించారు. ఇంకా 286 ఎకరాలకు సేకరణ పూర్తి చేయాల్సి ఉంది. ఇందుకోసం రూ.30 కోట్లు నిధులు అవసరమయ్యాయి. ఇక గోకవరం మండలం కృష్ణునిపాలెంలో 2288 గిరిజనేతర కుటుంబాలకు 114 ఎకరాల భూమి అవసరం కాగా 108 ఎకరాలను గుర్తించారు. ఇందుకోసం రూ.17.16 కోట్లు నిధులు అవసరమయ్యాయి.


దినఫలాలు



అదృష్టసంఖ్యలు: 1, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. ఇంట్లో వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సోదరీ, సోదరుల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రవాణా, ఏజెన్సీలు, స్టేషనరీ, బోధన రంగాల వారు చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.



మిథునరాశి: (మే21-జూన్21): ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. సన్నిహితులకు డబ్బు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. రుణాలు, పెట్టుబడుల కోసం చేసే ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవహారాల్లో సంకల్పం నెరవేరుతుంది. అనుకున్న నిధులు సకాలంలో చేతికి అందుతాయి. లక్ష్యాలు సాధిస్తారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. గ్రానైట్, ఫొటోగ్రఫీ, టెక్స్‌టైల్స్, బోధన రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. ఏదో తెలియని వెలితి మనసును బాధిస్తుంది.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఆర్థిక వ్యవహారాలు అశాంతికి కారణం అవుతాయి. సన్నిహితులకు సంబంధించి రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రదర్శనలు, ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో సన్నిహితుల సహకారం లోపిస్తుంది. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. భవిష్యత్‌ గురించి వ్యూహరచన చేస్తారు. వృత్తికి సంబంధించిన సమావేశాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.




ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. పన్నుల వ్యవహారాలు ఇబ్బంది పెడతాయి. పాత వస్తువుల రవాణాకు అనుకూలం. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పెట్టుబడులు, పందాలు, పోటీల్లో నష్టం సంభవం. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. సన్నిహితుల సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తిపరమైన శిక్షణలో పాల్గొనేందుకు అనుకూలం. కృషి రంగంలో కొత్త అనుబంధాలు ఏర్పడతాయి. విద్య, సృజనాత్మకరంగాల వారికి అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

విద్యార్థులు వ్యవస్థాపకులుగా ఎదగాలి

జేఎన్టీయూకే వీసీ ప్రొఫెసర్ వీఎస్ఎస్ కుమార్



సదస్సులో మాట్లాడుతున్న వీఎస్ఎస్ కుమార్

జేఎన్టీయూకే: విద్యార్థులు వ్యవస్థాపకులుగా మారాలని ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఇతరులకు ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని జేఎన్టీయూకే ఉపకులపతి ప్రొఫెసర్ వీఎస్ఎస్ కుమార్ సూచించారు. వర్సిటీ అలూమ్నీ ఆడిటోరియంలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ) డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆదేశానుసారం యూఎస్ఏ బోస్టన్‌లోని నార్త్ ఈస్ట్రన్ యూనివర్సిటీ ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ భాగస్వామ్యంతో శుక్రవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ కుమార్ మాట్లాడుతూ మార్పు అనేది సహజంగా జరగాలని, అది సమాజాభివృద్ధికి ఎంతో అవసరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి దశలో మూడు నెలల పాటు ఏపీఎస్ఎస్‌డీసీ ద్వారా 250 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి నైపుణ్యాభివృద్ధికి పాటుపడుతోందన్నారు. రెండో దశలో 9 నెలలకు గాను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేసి నైపుణ్యాభివృద్ధి చేసేందుకు దృష్టి సారించిందన్నారు. అనంతరం ప్రొఫెసర్ త్రిమూర్తులు మాట్లాడుతూ ప్రతి 100 మంది విద్యార్థులలో 25 మందిని మాత్రమే కంపెనీలు ఎంపిక చేసుకుంటున్నాయని, మిగతా 75 మందిని సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దుతూ వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ముఖ్యమంత్రి ఆశయమన్నారు. నార్త్ ఈస్ట్రన్ యూనివర్సిటీ ప్రతినిధులు ప్రొఫెసర్ కృష్ణ, ప్రొఫెసర్ గ్రిగరీకోలియర్ విద్యార్థులు వ్యాపారవేత్తలుగా మారేందుకు అవసరమైన విషయాలపై అవగాహన కల్పించారు. గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రభాకరరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వీవీ సుబ్బారావు, ఓఎస్‌డీ ప్రొఫెసర్ కేవీ రమణ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బాబులు, యూసీఈకే ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీవీఆర్ ప్రసాదరాజు, ప్రత్యేక అతిథిగా ప్రొఫెసర్ త్రిమూర్తులు పాల్గొన్నారు.

లోకో, అసిస్టెంట్ లోకో పైలట్లు అప్రమత్తంగా ఉండాలి

రైల్వే డివిజనల్ మేనేజర్ ఆర్.ధనుంజయులు


హాజరైన లోకో పైలట్లు(ఇన్‌సెట్లో) మాట్లాడుతున్న ధనుంజయులు

దేవీచౌక్(రాజమహేంద్రవరం): లోకో, అసిస్టెంట్ లోకో పైలెట్లు అప్రమత్తంగా నిబద్ధతతో విధులు నిర్వహిస్తే ప్రమాదాలు నివారించవచ్చునని దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజనల్ మేనేజర్ ఆర్.ధనుంజయులు అన్నారు. రాజమహేంద్రవరంలోని రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో చీఫ్ క్రూ కంట్రోలర్ బీవీబీకె ప్రసాద్ ఆధ్వర్యంలో సిగ్నల్ పాసింగ్ ఎట్ డేంజర్(స్పాడ్) అనే అంశంపై పైలట్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్ఎం మాట్లాడుతూ రైల్వేల్లో లోకో పైలట్లు ప్రధాన భూమిక నిర్వహిస్తున్నారని చెప్పారు. వారు విధి నిర్వహణలో మరింత అప్రమత్తంగా మెలగాలని చెప్పారు. 20 ఏళ్ల క్రితం రన్నింగ్ రూమ్‌లో సౌకర్యాలు అంతగా బాగుండేవి కావని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. పైలట్లకు తగిన విశ్రాంతి కోసం ఆధునిక వసతులు కల్పించామన్నారు. సీనియర్ డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్ ఎం.ప్రసాదరావు మాట్లాడుతూ మితిమీరిన విశ్వాసం ఎప్పుడూ ప్రమాదాలను కొనితెస్తుందన్నారు. లోకో పైలట్ కంటే అసిస్టెంట్ లోకో పైలట్లు ఎక్కువ బాధ్యతతో వ్యవహరించాలన్నారు. లోకో ఇన్‌స్పెక్టర్లు కూడా పైలట్లను నిరంతరం గమనిస్తూ ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించాలన్నారు. సేఫ్టీపై నిర్వహించిన క్విజ్ పోటీలలో ప్రతిభ కనబరచిన వారికి బహుమతులు అందజేశారు. సీనియర్ డీఎంఈ డి.కృష్ణమూర్తి, సీనియర్ డీవోఎం చైతన్య, సీనియర్ డీఈఈ మునిరెడ్డి, ఎస్ఎం ప్రభాకరరావు, లోకో ఇన్‌స్పెక్టర్ వై.బాబూరావు, వర్క్స్ ఎస్ఎస్ఇ జాన్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో విజయ్‌ప్రకాష్ తదితరులు

'శ్రీప్రకాష్' వ్యవస్థాపన దినోత్సవం ప్రారంభం

తుని: శ్రీప్రకాష్ విద్యాసంస్థల 41వ వ్యవస్థాపన దినోత్సవం శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యింది. వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులకు పాటల పోటీలను నిర్వహించారు. గాతా రహే మేరా దిల్ పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాసంస్థల విద్యార్థులు జూనియర్, సీనియర్ విభాగాల్లో పోటీపడ్డారు. ఈ సందర్భంగా శ్రీప్రకాష్ విద్యాసంస్థల సహాయ కార్యదర్శి సీహెచ్ విజయ్‌ప్రకాష్ మాట్లాడుతూ ఔత్సాహిక గాయకులను పరిచయం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. ప్రముఖ గిటార్ వాయిద్యకారుడు మొహమ్మద్ పర్వేజ్, ప్రముఖ వయోలిన్ వాయిద్యకారిణి కోటిపల్లి విజయశ్రీ, వేణువు వాయిద్యకారుడు ఏఎస్ జాన్ ఈ కార్యక్రమాన్ని హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. అనంతరం వారిని సత్కరించారు. శనివారం జరిగే ఫైనల్స్ పోటీలకు ప్రముఖ సినీ గాయని గోపికాపూర్ణిమ హాజరవుతారని విజయ్ ప్రకాష్ తెలిపారు. అలాగే మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో విద్యాసంస్థల సీనియర్ ప్రిన్సిపాల్ ఎంవీవీఎస్ మూర్తి, వీవీఎస్ఎస్ భానుమూర్తి, వీవీఎస్‌బీ బంగార్రాజు, డాక్టర్ కె.వీర్రాజు, అమల, సీతారాణి, వి. రవికుమార్, పరేష్‌కుమార్‌దాస్, శ్రీలక్ష్మి, శ్రీనివాస్, ఎండీ ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

అలివేలు, నాంచర్లకు స్వర్ణ కిరీటాలు



అమలాపురంటౌన్: అమలాపురం వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో అలివేలు మంగ, బీబీనాంచర్ల అమ్మవార్లకు రూ.12 లక్షల విలువైన బంగారంతో కిరీటాలను తయారుచేయించారు. భక్తులు అందించిన 331 గ్రాముల బంగారంతో కిరీటాలను తయారుచేయించినట్టు దేవస్థానం ఈవో వీవీవీఎస్ఎన్ మూర్తి తెలిపారు. శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని అమ్మవార్లకు అమలాపురం ఎమ్మెల్యే అయితాత్తుల ఆనందరావు అలంకరించారు. దేవస్థానం చైర్మన్ కర్రి రామస్వామి, మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, వైస్‌చైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, కౌన్సిలర్ తిక్కిరెడ్డి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'వాట్సాప్' ద్వారా వచ్చే సమస్యలు పరిష్కారం: ఎస్పీ



కాకినాడ క్రైం: జిల్లాలో ఇటీవల ప్రవేశపెట్టిన పోలీస్ వాట్సాప్ నెంబర్ 9494933233 ద్వారా ఇప్పటి వరకూ 591 ఫిర్యాదులు అందితే వాటిలో 583 సమస్యలను పరిష్కరించగలిగామని జిల్లా ఎస్పీ విశాల్‌గున్నీ వెల్లడించారు. తన కార్యాలయంలో శుక్రవారం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసే వీలులేని వారి కోసం, లేదా అక్కడ న్యాయం జరగని వారి కోసం వాట్సాప్ నెంబర్‌ను ఏర్పాటు చేశామన్నారు. పరిష్కారమైన 583 కేసుల్లో 110 కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు చెప్పారు. వాట్సాప్ నెంబర్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.


తలపడుతున్న ఇరు జట్లు

ఉత్సాహంగా బ్యాడ్మింటన్ పోటీలు

నేడు ఫైనల్స్



రాజమహేంద్రవరంఅర్బన్: రాజమహేంద్రవరంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అండర్-13, అండర్-15 బాలురు, బాలికల షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు మూడో రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం ప్రీ క్వార్టర్ ఫైనల్స్, క్వార్టర్ ఫైనల్స్ పోటీలు జరిగాయి. ఆఫీసర్స్ క్లబ్‌తో పాటు లాలాచెరువులోని భాను పిడుగు ఇండోర్ స్టేడియం, కేఎస్ఎన్ ఇండోర్ స్టేడియంలో పోటీలు నిర్వహిస్తున్నారు. 450 మందికి క్వాలీఫైయింగ్ రౌండులో పోటీపడగా 40 మంది మెయిన్ డ్రాకు ఎంపికయ్యారు. ప్రీక్వార్టర్‌కు అర్హత సాధించారు. బాలుర విభాగం సింగిల్స్‌లో 16 మంది, డబుల్స్‌లో 8 మంది, బాలికల విభాగం సింగిల్స్‌లో 8 మంది, డబుల్స్‌లో 8 మంది ప్రీ క్వార్టర్‌కు చేరారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు కె.పున్నయ్య చౌదరి ఆఫీసర్స్ క్లబ్‌లో జరుగుతున్న పోటీలను తిలకించారు. టోర్నమెంట్‌ను ఆర్గనైజింగ్ సెక్రటరీ కొడాలి తనూజ పర్యవేక్షిస్తున్నారు.

నేడు ఫైనల్స్, ముగింపు సభ...

టోర్నమెంట్ ముగింపు సభను శనివారం సాయంత్రం నిర్వహించనున్నారు. శనివారం మధ్యాహ్నానికి సెమీఫైనల్స్ మ్యాచ్‌లు పూర్తిచేసి, ఆ వెంటనే ఫైనల్స్ నిర్వహించే అవకాశాలు కనబడుతున్నాయి. సాయంత్రం ముగింపు సభ నిర్వహించేందుకు నిర్వాహకులు చర్యలు తీసుకుంటున్నారు.

సెప్టెంబర్ 1న మిలియన్ మార్చ్

ఉద్యోగులు విజయవంతం చేయాలి: బొప్పరాజు

కాకినాడసిటీ: సెప్టెంబరు 1న విజయవాడలో జరిగే మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు నేతలందరూ విజయవంతం చేయాలని ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. కాకినాడలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పాత విధానాన్ని అమలు చేయాలని చాలా రోజుల నుంచి కోరుతున్నామన్నారు. అయినప్పటికీ ఎటువంటి స్పందన లేదన్నారు. దీంతో ఉద్యోగ సంఘాల నిర్ణయం మేరకు సెప్టెంబరు 1న ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ఆధ్వర్యంలో లక్ష మందితో మిలియన్ మార్చ్‌ను చేపడుతున్నామన్నారు. ఈ ఆందోళనతో ప్రభుత్వానికి తమ గోడు చెప్పుకుంటున్నామన్నారు. సీపీఎస్ రద్దు అంశం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్యామన్నారు. దీనిపై సీఎం చంద్రబాబు చర్చలు జరిపితే అనంతర పరిణామాల దృష్ట్యా మిలియన్‌మార్చ్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అనంతరం ఉద్యోగ సంఘాల నాయకులు వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో సంఘం నాయకులు ఫణి పేర్రాజు, పితాని త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు

గణేష్ ఉత్సవాలకు రాట ముహూర్తం



ఉప్పలగుప్తం: గొల్లవిల్లిలో బాలగణపతి నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. శుక్రవారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రాటముహూర్తం చేసి ఉత్సవాల ప్రచార పత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో సలాది కృష్ణారావు, గనిశెట్టి పట్టాభిరామయ్య, అంబటి చిన్న, సలాది శివాజీ, సలాది రామకృష్ణ, గనిశెట్టి సాయిరామ్, మంచెం సూర్యం, దూలం సూరిబాబు పాల్గొన్నారు.

శాకాంబరిగా భువనేశ్వరి



అమలాపురంరూరల్: బండారులంక శ్రీ భువనేశ్వరి సమేత త్రయంబకేశ్వరస్వామి ఆలయంలో శ్రావణమాస చివరి శుక్రవారం కావడంతో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శ్రీ భువనేశ్వరి అమ్మవారికి గుమ్మిడి రాజు, కోట భ్రమరాంబ దంపతులు అష్టద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీ భువనేశ్వరి అమ్మవారిని దైవపు కోటేశ్వరరావు, సత్యవతి దంపతులు ఆధ్వర్యంలో కూరగాయలతో శాకాంబరిగా అలంకరించారు. అధికసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. కుంకుమ పూజల్లో పాల్గొన్న ఒక మహిళను లక్కీడ్రా ద్వారా ఎంపికచేసి అమ్మవారి పాదాల చెంత ఉంచిన చీర, జాకెట్టు, పసుపు, కుంకుమ, గాజులను చింతా వీర్రాజు అందజేశారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతా శంకర మూర్తి, పీవీ కన్నా, చింతా భీమలింగదాస్, పిచ్చిక శ్యామ్, పుత్తల వరదరాజు పాల్గొన్నారు. శాకంబరి అలంకారంలో భాగంగా శనివారం ఉదయం అమ్మవారికి అలంకరించిన కూరగాయలతో అన్నసమారాధన నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

కాకినాడ ఆస్పత్రికి తరలింపు

అల్లవరం: కుటుంబ కలహాల నేపథ్యంలో కొడుకు చేతిలో గాయపడ్డ కడలి అర్జునరావును మెరుగైన చికిత్స కోసం కాకినాడ ఆస్పత్రికి శుక్రవారం తరలించారు. అల్లవరం వీరన్నమెరకకు చెందిన అర్జునరావుపై అతని కొడుకు ప్రసాద్ ఇటీవల స్టీల్‌రాడ్‌తో దాడిచేసి గాయపర్చాడని పోలీసులకు ఫిర్యాదు అందింది. చేతులు, కాళ్లకు గాయాలై అమలాపురం ఆస్పత్రిలో అర్జునరావు చికిత్స పొందుతున్నాడు. అయితే కిడ్నీ ఉన్న ప్రాంతంలో గాయం బాధించడంతో మెరుగైన వైద్యం కోసం అర్జునరావును కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ జి.దేవకుమార్ తెలిపారు.

● సినిమా గైడ్

అమలాపురం

శ్రీవెంకటపద్మావతి
స్క్రీన్-1 లై
స్క్రీన్-2 ఆనబెల్
గణపతి నిన్నుకోరి
రమా నేనే రాజు నేనే మంత్రి
శేఖర్ స్క్రీన్-1 ఆనందోబ్రహ్మ
స్క్రీన్-2 దర్శకుడు
శ్రీలలిత ప్రతిక్షణం
వెంకటరామ జయ జానకి నాయక
వెంకటరమణ ఫిదా

వెంకన్న ఆలయానికి 'శ్రావణ' శోభ

● భక్తులతో కిటకిట ● ఎమ్మెల్యే ఆనందరావు పూజలు



సంప్రోక్షణ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆనందరావు

అమలాపురంటౌన్: శ్రావణమాస చివరి శుక్రవారం కావడంతో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ముందుగా బహుళ ఏకాదశిని పురస్కరించుకుని లక్ష తులసి పూజను నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు పంచామృత పూర్ణాభిషేకాలు జరిగాయి. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప తనయుడు రంగయ్యనాయుడు(బాబి), మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, వైస్‌చైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కర్రి రామస్వామి, తిక్కిరెడ్డి ఆదిలక్ష్మి తదితరులు స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. వైఖానస ఆగమ పండితుడు పాణంగిపల్లి సూర్యనారాయణాచార్యులు, ఆలయ ప్రధాన అర్చకుడు పెద్దింటి సత్యనారాయణాచార్యులు ఆధ్వర్యంలో సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.

సామూహిక వరలక్ష్మీవ్రతాలు

శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ప్రాంగణంలో శ్రావణ మాస చివరి శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. దేవస్థానం తరఫున పూజా సామగ్రిని అందించారు. 1500 మంది పాల్గొన్నారని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీవీవీఎస్ఎన్ మూర్తి తెలిపారు. అనంతరం శ్రీ మహాలక్ష్మి హోమం నిర్వహించారు.

భగీరథ పథకం ప్రారంభం

దేవస్థానం ప్రాంగణంలో కోనేరుఆధునికీకరణకు భగీరథ పథకాన్ని శుక్రవారం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, నిమ్మకాయల రంగయ్యనాయుడు పునఃప్రారంభించారు. కోనేరును గోదారి నీటితో నింపేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీ వెంకటేశ్వరస్వామికి బంగారు వక్షస్థలం చేయించేందుకు ప్రముఖ వ్యాపారి రేపాక సత్యనారాయణ వంద గ్రాముల బంగారం, గ్రంధి సురేష్ పది గ్రాముల బంగారాన్ని అందజేశారు. ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, ట్రస్టీలు బసవ సింహాద్రి, తోట విశ్వేశ్వరరావు, రేపాక సత్యనారాయణ, ఆచంట మూలాస్వామి, తిక్కిరెడ్డి సురేష్, కుంచే వెంకన్నబాబు, పేరూరి విజయలక్ష్మి, ఈవో మూర్తి, భద్రకాళి గ్రూపు బిల్డర్లు పాల్గొన్నారు.

తపాల ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

బీఎస్ఎన్ఎల్ ఎన్ఎఫ్‌పీఈ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంగళంపల్లి అంజిబాబు

అమలాపురంటౌన్: గ్రామీణ తపాలా ఉద్యోగుల డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని బీఎస్ఎన్ఎల్ ఎన్ఎఫ్‌పీఈ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంగళంపల్లి అంజిబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన కమలేష్‌చంద్ర కమిటీ సిఫార్సులను ఎందుకు పరిగణనలోకి తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గ్రామీణ తపాలా ఉద్యోగులు కనీస వేతనం పొందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి మూడో రోజుకు చేరింది. అమలాపురం ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట నిరసన శిబిరం కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా 90 శాతం మంది గ్రామీణ తపాలా ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నారని ఏఐజీడీఎస్‌యూ రాష్ట్ర కోశాధికారి వీవీ రామకృష్ణ అన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే నిరాహారదీక్షలకు దిగుతామని హెచ్చరించారు. డివిజన్ పరిధిలోని గ్రామీణ తపాలా ఉద్యోగులు సమ్మె శిబిరంలో పాల్గొన్నారు. సమ్మె శిబిరాన్ని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జీవీవీ సత్యనారాయణ, గిడ్ల మల్లేశ్వరరావు, జి.శంకరరావు, వాసర్ల వెంకటేశ్వరరావు, ఎం.త్రిమూర్తులు తదితరులు సందర్శించి ప్రసంగించారు.

పారిశుధ్య చర్యలు చేపట్టాలి



రికార్డులు పరిశీలిస్తున్న కుమార్

అమలాపురంరూరల్: వర్షాలు కురుస్తున్నందున ఎక్కడా అంటువ్యాధులు ప్రబలకుండా సంపూర్ణ పారిశుధ్య చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి టీవీవీజీకే కుమార్ సూచించారు. వారానికి ఒక గ్రామంలో ఒక్కో అధికారి పూర్తిస్థాయి బాధ్యత తీసుకుని సంపూర్ణ పారిశుధ్య పనులు జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పారిశుధ్య నిర్వహణ తీరుపై డివిజనల్ పంచాయతీ అధికారి దశిక యజ్ఞనారాయణను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యదర్శులు రుద్రరాజు ఎస్ఎస్ సూరపరాజు, పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

పీఏసీఎస్ భవనానికి శంకుస్థాపన



శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీపీ

అమలాపురం రూరల్: బండారులంక శ్రీ రాజగోపాల వ్యవసాయ పరపతి సంఘం నూతన భవనానికి అమలాపురం ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు శంకుస్థాపన చేశారు. పీఏసీఎస్ అధ్యక్షుడు దంగేటి వీరవెంకటసత్యనారాయణ(బుల్లబ్బులు) అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరరావు మాట్లాడుతూ ఓఎన్జీసీ నిధులతో పాటు నియోజకవర్గ అభివృద్ధి నిధులు వెచ్చించే విధంగా కృషి చేస్తానని, ఇందుకు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు సహకారం తీసుకుంటానని హామీనిచ్చారు. జడ్పీటీసీ సభ్యురాలు అధికారి జయవెంకటలక్ష్మి, ఉపసర్పంచ్ పిచ్చిక శ్యామ్, చేనేత సంఘం అధ్యక్షుడు పుత్తల వరదరాజులు, ఎంపీటీసీ సభ్యులు పెనుమాల సునీత, గోసంగి సుశీల, మందా నాగలక్ష్మి, మాజీ సర్పంచ్‌లు దంగేటి వెంకటేశ్వరరావు, జల్లి నాగేశ్వరరావు, బళ్ల వీర్రాజు, చింతపట్ల గంగాసత్యనారాయణ, దంగేటి రుద్ర, ఇనుమర్తి సతీష్ పాల్గొన్నారు.

'రిజర్వేషన్ల శాతం పెంపునకు ఉద్యమం చేపట్టాలి'



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఉప్పలగుప్తం: ఎస్సీల్లోని ఉపకులాలన్నీ ఏకమై రిజర్వేషన్ల శాతం పెంపు కోసం ఉద్యమం చేపట్టాలని మాల మహానాడు పిలుపునిచ్చింది. శుక్రవారం ఉప్పలగుప్తంలో మాలమహానాడు మండల కన్వీనర్ కొంకి వెంకటబాబ్జి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పెయ్యల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కేంద్రప్రభుత్వం సమర్థించడంపై హర్షం వ్యక్తంచేశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరిగే పనికాదని స్పష్టమైందన్నారు. అనంతరం బాలయోగి పార్కులో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. పెయ్యల పరశురాముడు, నందిక శ్రీనివాస్, పెయ్యల దుర్గాప్రసాద్, జనిపెల్ల సంపత్‌కుమార్, కుంచే సత్యనారాయణ, పరమట రామప్రసాద్, బడుగు సత్యనారాయణ, గెద్దాడ బుద్ధరాజ్, కుంచే చిన్ని పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాలకు రూ.1.50 లక్షలు అందజేత



విద్యాదాతను సత్కరిస్తున్న దృశ్యం

ఉప్పలగుప్తం: గొల్లవిల్లి మెయిన్ ప్రాథమిక పాఠశాలలో ప్రతిభావంతులకు నగదు పురస్కారాలు అందించేందుకు భీమనపల్లికి చెందిన మానే దుర్గారావు రూ.1.50 లక్షలు అందజేశారు. గ్రామసర్పంచ్ అరిగెల నానాజీ అధ్యక్షతన పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన నగదు అందించి ప్రతిఏటా విద్యార్థులకు బహుమతులు అందించాలన్నారు. అలాగే పాఠశాలకు ఒక బీరువా బహూకరించారు. అనంతరం దాత దుర్గారావు ఘనంగా సన్మానించారు. ఎంపీపీ శిరంగు రాజా, జడ్పీటీసీ సభ్యుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు మారిశెట్టి భాగ్యలక్ష్మి, ఎస్ఎంసీ చైర్మన్ సలాది పట్టాభి, ప్రధానోపాధ్యాయుడు వై.చిన్నారావు, సహోపాధ్యాయుడు సీహెచ్ కృష్ణప్రియ, వాసంశెట్టి సుబ్బలక్ష్మి, మద్దింశెట్టి సీతారామస్వామి, నందిక శ్రీనివాస్, మద్దింశెట్టి సురేష్, మద్దింశెట్టి గణేష్, పెద్దిరెడ్డి దుర్గాప్రసాద్, సలాది వరహాలు, నాగిరెడ్డి వీర్రాజు, ఎంఈవో ఆకుల మంగపతిరావు పాల్గొన్నారు.

వివిధ వంగడాల మధ్య దిగుబడుల వ్యత్యాసాన్ని గమనించాలి

ఉప్పలగుప్తం: వరిసాగులో వివిధ వంగడాల మధ్య దిగుబడుల వ్యత్యాసాన్ని గమనిస్తూ మేలైన రకాలను ఎంపిక చేసుకోవాలని ఏరువాక శాస్త్రవేత్తలు సూచించారు. ఏరువాక శాస్త్రవేత్తల బృందం శుక్రవారం గోపవరంలో వరిపొలాలను పరిశీలించింది. కోనసీమ రైతు పరిరక్షణ సంఘం ప్రధాన కార్యదర్శి అయితాబత్తుల ఉమామహేశ్వరరావు పొలంలో మినీకిట్లను బృందం పరిశీలించింది. ఎంటీయూ-1226, ఎంటీయూ-1140, ఎంటీయూ-1194 ప్రదర్శన క్షేత్రాలను శాస్త్రవేత్తలు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల రైతులు ఎక్కువగా ఎంటీయూ-3626, ఎంసీ-13(హైబ్రీడ్) రకాలను ఎక్కువగా సాగుచేస్తున్నారన్నారు. అయితే తాము సిఫార్సు చేసిన రకాలను ఎంసీ-13 రకంతో పోల్చి వ్యత్యాసాన్ని గమనించాలన్నారు. దీనికోసం కొత్తరకాలను కంట్రోల్ ప్లాట్‌గా ఏర్పాటు చేసుకోవాలన్నారు. సార్వాసాగుకు సంబంధించి రైతుల సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు. శాస్త్రవేత్తలు నందకిశోర్, కృష్ణప్రసాద్, గిరిజారాణి, శిరీష, వ్యవసాయ ఉపసంచాలకుడు కేపీఎస్ఎస్ శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి వై.శోభ, రైతు నాయకులు ఏవీ కృష్ణారావు, అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, ఆకుల వెంకటరమణ, ఎంపీఈవోలు అనూష, దుర్గ పాల్గొన్నారు.



బీసీ రిజర్వేషన్‌ కోసం కాపుల నిరసనలు



వర్షంలో తడుస్తూ నిరసన తెలియజేస్తున్న తాతాజీ, కాపు నాయకులు

అమలాపురం టౌన్: అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే కమిషన్ వేసి కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీని 38 నెలలు గడిచిపోయినా ఎందుకు అమలుచేయలేకపోయారని కాపు ఉద్యమనేతలు ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నించారు. శుక్రవారం జోరువాన కురుస్తున్నప్పటికీ కాపులు వినూత్న రీతిలో నిరసనలు తెలిపారు. కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో స్థానిక మోబర్లీ పేటలో ప్రభుత్వతీరును నిరసిస్తూ జోరువానలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నల్లా రామకృష్ణ, తోట రాము, యాలం మణికంఠ, రాయపురెడ్డి శివ, కల్వకొలను పుల్లయ్యానాయుడు, యేడిద శ్రీను, వర్రే శేషు, నాగులపల్లి సురేష్, మెండా రవి, కల్వకొలను బాబి, అరిగెల శ్రీరామమూర్తి, సాధనాల మల్లి, నల్లా చిన్న, అడపా అబ్బు పాల్గొన్నారు.

వర్షంలో రిక్షా తొక్కుతూ నిరసన

కాపు జేఏసీ రాష్ట్ర కన్వీనర్ నల్లా పవన్‌కుమార్ ఆధ్వర్యంలో జోరువానలో రిక్షా తొక్కుతూ కాపులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. కాపులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని నినాదాలుచేశారు. నిరసనలో నల్లా సూర్యచంద్రరావు తనయుడు నల్లా అజయ్, మాజీ కౌన్సిలర్ మామిడిపల్లి రాము, అరిగెల నాని, సలాది నాగేశ్వరరావు, తూము నాయుడు, నల్లా శ్రీను, కురచ ఆంజనేయులు పాల్గొన్నారు.



రిక్షా తొక్కుతూ నిరసన తెలియజేస్తున్న పవన్‌ కుమార్ తదితరులు

రాంబాబు మృతదేహం కోసం కుటుంబ సభ్యుల ఎదురుచూపులు



రాంబాబు కుటుంబ సభ్యులు

అల్లవరం: జీవనోపాధి కోసం గల్ఫ్ దేశానికి వెళ్లి అశువులు బాసిన వ్యక్తి మృతదేహాన్ని కడసారి చూసేందుకు అతని కుటుంబసభ్యులు ఎదురుచూస్తున్నారు. అల్లవరం మండలం దేవగుప్తం గ్రామానికి చెందిన చిట్టూరి రాంబాబు(42) సౌదీ అరేబియాలో ఈనెల 12న మృతిచెందాడని కుటుంబసభ్యులకు సమాచారం అందింది. తాను పనిచేస్తున్న కార్యాలయంలో జీతం తీసుకునేందుకు వెళ్లి గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడని కుటుంబసభ్యులకు సమాచారం తెలిసింది. ఎవరూ పట్టించుకోకపోవడంతో కేరళవాసులు స్పందించి ఫోన్ ద్వారా సమాచారాన్ని పంపించారు. మృతుడు రాంబాబుకు భార్య రాజేశ్వరి, కుమారుడు, కుమార్తె, సోదరుడుతో పాటు తల్లి చిట్టూరి సత్యవతి ఉంది. మృతదేహాన్ని స్వదేశానికి రప్పించాలని కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు ఎంపీ డాక్టర్ పండుల రవీంద్రబాబును కలిశారు. ఆయన ఆన్‌లైన్‌లో మృతుని వివరాలు రిజిస్టర్ చేయించి సౌదీఅరేబియాలో ఇండియన్ ఎంబసీకి సమాచారం పంపించారు. విదేశాంగశాఖ ద్వారా రాంబాబు మృతదేహాన్ని స్వగ్రామం రప్పించేందుకు ఎంపీ కృషి చేస్తున్నారు. నెలాఖరులోగా రాంబాబు మృతదేహం రావచ్చునని చెబుతున్నారు.

గృహాలను తక్షణమే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలి: ఆర్డీవో గణేష్‌కుమార్

అమలాపురం(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి ఆవాస్‌యోజన(ఎన్టీఆర్ గ్రామీణ) పథకం కింద మంజూరైన గృహాలను సత్వరం పూర్తిచేసే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆర్డీవో జి.గణేష్‌కుమార్ ఆదేశించారు. రెవెన్యూ డివిజినల్ కార్యాలయంలో గృహనిర్మాణ, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులతో ఆర్డీవో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణపథకం కింద 10,314 గృహాలు మంజూరై రాష్ట్రంలోనే తొలిస్థానంలో ఉన్నామన్నారు. ఇప్పటివరకు 3,366 గృహాలు ప్రారంభించినట్లు చెప్పారు. మిగిలిన గృహాలను సత్వరం ప్రారంభించేవిధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అనంతరం ఉపాధి హామీ పథకంలో చేపట్టిన అంగన్‌వాడీ భవన నిర్మాణాలు, ఫారమ్‌పాండ్స్ నిర్మాణాలపై మండలాల వారీగా సమీక్షించారు. అమలాపురం డివిజన్‌కు 188.20 కి.మీ మేర సీసీ రోడ్ల నిర్మాణం లక్ష్యంకాగా, ఇప్పటివరకు 55.052 కి.మీ. మాత్రమే నిర్మించినట్లు చెప్పారు. మిగిలిన రోడ్లను సత్వరం పూర్తిచేసేవిధంగా చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్‌శాఖ అధికారులను ఆదేశించారు. నీటితీరువా పన్నువసూళ్ల లక్ష్యాన్ని పూర్తిచేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ఈఈ సత్యనారాయణరాజు, ఆయా శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో, హాజరైన ఉద్యోగులు

త్వరితగతిన పనులు చేపట్టాలి

లబ్ధిదారులంతా తక్షణం గృహనిర్మాణాలు చేపట్టి పూర్తి చేయాలని అమలాపురం ఆర్డీవో జి.గణేష్‌కుమార్ సూచించారు. తాండవపల్లి, వన్నెచింతలపూడి, ఇమ్మిడివరప్పాడల్లో తహసీల్దార్ బండి బేబీజ్ఞానాంబతో కలిసి పనులను పరిశీలించారు. సత్వరం పనులు చేపట్టే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట సర్పంచులు మంద గెద్దయ్య, పరమట శరత్ బాబు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కేశవదాసు రాంబాబు ఉన్నారు.

అంతర్జాతీయ బ్యాడ్మింటన్‌ పోటీలకు సాత్విక్ సాయిరాజ్ ఎంపిక

స్కాట్లాండ్‌లో పోటీలు



అమలాపురంటౌన్: అంతర్జాతీయ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలకు అమలాపురం పట్టణానికి చెందిన రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్ ఎంపికయ్యాడు. అతిచిన్న వయస్సులో మెన్స్ డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ ఆడుతున్న ఘనతను సాయిరాజ్ దక్కించుకున్నాడు. అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన సాయిరాజ్‌ను అసోసియేషన్ కార్యదర్శి కేసీహెచ్ పున్నయ్యచౌదరి ఫోన్‌ లో అభినందించారు. ఈనెల 21నుంచి 27వ తేదీ వరకు స్కాట్లాండ్‌లోని గ్లాస్కో నగరంలో వరల్డ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 పోటీలు జరుగుతాయని పుల్లెల గోపీచంద్ అకాడమీ కోచ్ బాన్‌కిమ్‌హెర్ వివరించారు. మెన్ డబుల్స్ విభాగంలో సాత్విక్ సాయిరాజ్ ముంబైకి చెందిన క్రీడాకారుడు చిరాగ్‌శెట్టితో కలిసి ఆడనున్నాడు. అలాగే మిక్స్‌డ్ డబుల్స్‌లో హైదరాబాద్‌కు చెందిన కె.మనీషాతో కలిసి అంతర్జాతీయస్థాయి పోటీల్లో ఆడనున్నాడు. హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఆర్డీవో జి.గణేష్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయి, బ్యాడ్మింటన్ జిల్లాసంఘం అధ్యక్షుడు తేతలి నారాయణరెడ్డి, కొడాలి తనూజ్, మెట్ల రమణబాబు, జి.నాగేంద్ర, అల్లాడ శరత్, నిమ్మకాయల జగ్గయ్యనాయుడు, డాక్టర్ మెట్ల వెంకటసూర్యనారాయణ తదితరులు సాయిరాజ్ తండ్రి రంకిరెడ్డి కాశీవిశ్వనాథ్‌కు అభినందనలు తెలిపారు.

లక్ష్య సాధన కోసం పాటుపడాలి



విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తున్న మూర్తి

అమలాపురం టౌన్: ప్రతి విద్యార్థి లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలని విశ్రాంత ఆధార్ అడిషినల్ డైరెక్టర్ జనరల్ పీఎస్ఎన్ మూర్తి సూచించారు. సివిల్స్, గ్రూపు-1,2 పరీక్షలు జరిగే విధానాలపై అమలాపురం శ్రీ వెంకటేశ్వర కళాశాలలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యవక్తగా హాజరయ్యారు. సివిల్స్ రాసేముందు నిరంతర శ్రమ అవసరమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కేఎస్‌వీఎన్ మనోహర్, కళాశాల ఏవో కరాటం ప్రవీణ్ సీనియర్ అధ్యాపకులు వై.వరప్రసాద్, సీహెచ్ షద్రక్, సీహెచ్ జాన్ పాల్‌తోపాటు పోతుల సుభాష్‌చంద్రబోస్, డి.పటేల్‌బాబు పాల్గొన్నారు.

వృద్ధుడిని వదిలేసి పోయారు..



అల్లవరం: ఆస్తి లేదో..లేక అవసరం లేదో తెలియదు కానీ ఓ వృద్ధుడిని బోడసకుర్రు వైనతేయ వంతెన కింద తోట్లపాలెం వెళ్లే పంటకాల్వ పక్కన వదిలేసి వెళ్లిపోయారు. వంతెన కింద గడ్డి పరిచి అక్కడ పడుకోబెట్టి తమ దారి చూసుకున్నారు. ఆ వృద్ధుడు ఇప్పుడు బోడసకుర్రు వద్ద జీవచ్ఛవంలా కొన ఊపిరితో కాలం వెళ్లదీస్తున్నాడు. ఎరుపురంగు పొడవుచేతుల చొక్కా, గులాబీ రంగు దుప్పటి మాత్రమే ఉంది. శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో ఎవరో ఇక్కడకు తీసుకువచ్చి వృద్ధుడిని వదిలేశారని స్థానికులు చెబుతున్నారు. చలికి వణుకుతూ మాట కూడా రాని అచేతన స్థితిలో ఉన్నాడన్నారు. ప్రభుత్వాధికారులు, పోలీసులు, మానవతావాదులు జోక్యం చేసుకుని కనికరంతో ఆ వృద్ధుడిని ప్రాణాపాయస్థితి నుంచి కాపాడాలని పలువురు కోరుతున్నారు.

స్కేటింగ్‌లో బంగారు పతకం

అమలాపురం టౌన్: జాతీయస్థాయిలో నిర్వహించిన రోలర్ అండ్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో తులిప్స్ స్కూల్ విద్యార్థి నల్లా వెంకట దినేష్‌నాయుడు వ్యక్తిగత స్కేటింగ్ విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించాడు. ఈనెల 15న గోవాలో జరిగిన పోటీల్లో దినేష్‌నాయుడు రిలే విభాగంలో సిల్వర్ మెడల్‌ను సైతం దక్కించుకున్నాడు. పాఠశాల డైరెక్టర్ నెల్లి రమేష్, ప్రిన్సిపాల్ నెల్లి సబిత అభినందించారు.

మొక్కలు నాటే కార్యక్రమం

ఉప్పలగుప్తం: గొల్లవిల్లిలో సిరిపల్లి-మునిపల్లి ఆర్‌అండ్‌బీ రహదారికి ఇరువైపులా జడ్పీటీసీ సభ్యుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ మొక్కలు నాటారు. 6 వేల మొక్కలు మంజూరైనట్టు వెలుగు ఏపీఎం ఈ.సత్యనారాయణ తెలిపారు. ఎంపీపీ శిరంగు రాజా, సర్పంచ్ అరిగెల నానాజీ, ఎంపీటీసీ సభ్యురాలు మారిశెట్టి భాగ్యలక్ష్మి, ఉపాధి ఏపీవో మేడిద వెంకటసీతారామ్, వెలుగుసిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

అమలాపురం రూరల్: తాండవపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు డి.కిశోర్‌కుమార్, పీఎన్‌బీ భరతలక్ష్మి, ఎన్.సుజాత, కె.సీతారావమ్మలను శుక్రవారం ఎస్ఎంసీ చైర్మన్ మట్టా శాంతరత్నం అధ్యక్షతన సత్కరించారు. సర్పంచ్ పరమట శరత్ బాబు, హెచ్‌ఎం కేకేవీ నాయుడు, గూడాల ధనలక్ష్మి అభినందనలు తెలిపారు.

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం

బీసీ రిజర్వేషన్ల కోసం కాపుల నిరసనలు



వర్షంలో తడుస్తూ నిరసన తెలియజేస్తున్న తాతాజీ, కాపు నాయకులు

అమలాపురం టౌన్: అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే కమిషన్ వేసి కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీని 38 నెలలు గడిచిపోయినా ఎందుకు అమలుచేయలేకపోయారని కాపు ఉద్యమనేతలు ముఖ్యమంత్రి చంద్ర బాబును ప్రశ్నించారు. శుక్రవారం జోరువాన కురుస్తున్నప్పటికీ కాపులు వినూత్న రీతిలో నిరసనలు తెలిపారు. కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో స్థానిక మోబర్లీ పేటలో ప్రభుత్వతీరును నిరసిస్తూ జోరువానలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నల్లా రామకృష్ణ, తోట రాము, యాలం మణికంఠ, రాయపురెడ్డి శివ, కల్వకొలను పుల్లయ్యనాయుడు, యేడిద శ్రీను, వర్రే శేషు, నాగులపల్లి సురేష్, మెండా రవి, కల్వకొలను బాబి, అరిగెల శ్రీరామమూర్తి, సాధనాల మల్లి, నల్లా చిన్న, అడపా అబ్బు పాల్గొన్నారు.

వర్షంలో రిక్షా తొక్కుతూ నిరసన

కాపు జేఏసీ రాష్ట్ర కన్వీనర్ నల్లా పవన్‌కుమార్ ఆధ్వర్యంలో జోరువానలో రిక్షా తొక్కుతూ కాపులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. కాపులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని నినాదాలుచేశారు. నిరసనలో నల్లా సూర్యచంద్రరావు తనయుడు నల్లా అజయ్, మాజీ కౌన్సిలర్ మామిడిపల్లి రాము, అరిగెల నాని, సలాది నాగేశ్వరరావు, తూము నాయుడు, నల్లా శ్రీను, కురచ ఆంజనేయులు పాల్గొన్నారు.



రిక్షా తొక్కుతూ నిరసన తెలియజేస్తున్న పవన్ కుమార్ తదితరులు

రాంబాబు మృతదేహం కోసం కుటుంబ సభ్యుల ఎదురుచూపులు



రాంబాబు కుటుంబ సభ్యులు

అల్లవరం: జీవనోపాధి కోసం గల్ఫ్ దేశానికి వెళ్లి అశువులు బాసిన వ్యక్తి మృతదేహాన్ని కడసారి చూసేందుకు అతని కుటుంబసభ్యులు ఎదురుచూస్తున్నారు. అల్లవరం మండలం దేవగుప్తం గ్రామానికి చెందిన చిట్టూరి రాంబాబు(42) సౌదీ అరేబియాలో ఈనెల 12న మృతిచెందాడని కుటుంబసభ్యులకు సమాచారం అందింది. తాను పనిచేస్తున్న కార్యాలయంలో జీతం తీసుకునేందుకు వెళ్లి గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడని కుటుంబసభ్యులకు సమాచారం తెలిసింది. ఎవరూ పట్టించుకోకపోవడంతో కేరళవాసులు స్పందించి ఫోన్ ద్వారా సమాచారాన్ని పంపించారు. మృతుడు రాంబాబుకు భార్య రాజేశ్వరి, కుమారుడు, కుమార్తె, సోదరుడుతో పాటు తల్లి చిట్టూరి సత్యవతి ఉంది. మృతదేహాన్ని స్వదేశానికి రప్పించాలని కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు ఎంపీ డాక్టర్ పండుల రవీంద్రబాబును కలిశారు. ఆయన ఆన్‌లైన్‌లో మృతుని వివరాలు రిజిస్టర్ చేయించి సౌదీఅరేబియాలో ఇండియన్ ఎంబసీకి సమాచారం పంపించారు. విదేశాంగశాఖ ద్వారా రాంబాబు మృతదేహాన్ని స్వగ్రామం రప్పించేందుకు ఎంపీ కృషి చేస్తున్నారు. నెలాఖరులోగా రాంబాబు మృతదేహం రావచ్చునని చెబుతున్నారు.

గృహాలను తక్షణమే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలి: ఆర్డీవో గణేష్‌కుమార్



మాట్లాడుతున్న ఆర్డీవో, హాజరైన ఉద్యోగులు

అమలాపురం(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి ఆవాస్‌యోజన(ఎన్టీఆర్ గ్రామీణ) పథకం కింద మంజూరైన గృహాలను సత్వరం పూర్తిచేసే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆర్డీవో జి.గణేష్‌కుమార్ ఆదేశించారు. రెవెన్యూ డివిజినల్ కార్యాలయంలో గృహనిర్మాణ, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులతో ఆర్డీవో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణపథకం కింద 10,314 గృహాలు మంజూరై రాష్ట్రంలోనే తొలిస్థానంలో ఉన్నామన్నారు. ఇప్పటివరకు 3,366 గృహాలు ప్రారంభించినట్లు చెప్పారు. మిగిలిన గృహాలను సత్వరం ప్రారంభించేవిధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అనంతరం ఉపాధి హామీ పథకంలో చేపట్టిన అంగన్‌వాడీ భవన నిర్మాణాలు, ఫారమ్‌పాండ్స్ నిర్మాణాలపై మండలాల వారీగా సమీక్షించారు. అమలాపురం డివిజన్‌కు 188.20 కి.మీ మేర సీసీ రోడ్ల నిర్మాణం లక్ష్యంకాగా, ఇప్పటివరకు 55.052 కి.మీ. మాత్రమే నిర్మించినట్లు చెప్పారు. మిగిలిన రోడ్లను సత్వరం పూర్తిచేసేవిధంగా చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్‌శాఖ అధికారులను ఆదేశించారు. నీటితీరువా పన్నువసూళ్ల లక్ష్యాన్ని పూర్తిచేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ఈఈ సత్యనారాయణరాజు, ఆయా శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

త్వరితగతిన పనులు చేపట్టాలి

లబ్ధిదారులంతా తక్షణం గృహనిర్మాణాలు చేపట్టి పూర్తి చేయాలని అమలాపురం ఆర్డీవో జి.గణేష్‌కుమార్ సూచించారు. తాండవపల్లి, వన్నెచింతలపూడి, ఇమ్మిడివరప్పాడల్లో తహసీల్దార్ బండి బేబీజ్ఞానాంబతో కలిసి పనులను పరిశీలించారు. సత్వరం పనులు చేపట్టే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట సర్పంచులు మంద గెద్దయ్య, పరమట శరత్ బాబు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కేశవదాసు రాంబాబు ఉన్నారు.

అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు సాత్విక్ సాయిరాజ్ ఎంపిక

స్కాట్లాండ్‌లో పోటీలు



అమలాపురంటౌన్: అంతర్జాతీయ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలకు అమలాపురం పట్టణానికి చెందిన రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్ ఎంపికయ్యాడు. అతిచిన్న వయస్సులో మెన్స్ డబుల్స్, మిక్సిడ్ డబుల్స్ ఆడుతున్న ఘనతను సాయిరాజ్ దక్కించుకున్నాడు. అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన సాయిరాజ్‌ను అసోసియేషన్ కార్యదర్శి కేసీహెచ్ పున్నయ్యచౌదరి ఫోన్ లో అభినందించారు. ఈనెల 21నుంచి 27వ తేదీ వరకు స్కాట్లాండ్‌లోని గ్లాస్కో నగరంలో వరల్డ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 పోటీలు జరుగుతాయని పుల్లెల గోపీచంద్ అకాడమీ కోచ్ బాన్‌కిమ్‌హెర్ వివరించారు. మెన్ డబుల్స్ విభాగంలో సాత్విక్ సాయిరాజ్ ముంబైకి చెందిన క్రీడాకారుడు చిరాగ్‌శెట్టితో కలిసి ఆడనున్నాడు. అలాగే మిక్స్‌డ్ డబుల్స్‌లో హైదరాబాద్‌కు చెందిన కె.మనీషాతో కలిసి అంతర్జాతీయస్థాయి పోటీల్లో ఆడనున్నాడు. హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఆర్డీవో జి.గణేష్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయి, బ్యాడ్మింటన్ జిల్లాసంఘం అధ్యక్షుడు తేతలి నారాయణరెడ్డి, కొడాలి తనూజ్, మెట్ల రమణబాబు, జి.నాగేంద్ర, అల్లాడ శరత్, నిమ్మకాయల జగ్గయ్యనాయుడు, డాక్టర్ మెట్ల వెంకటసూర్యనారాయణ తదితరులు సాయిరాజ్ తండ్రి రంకిరెడ్డి కాశీవిశ్వనాథ్‌కు అభినందనలు తెలిపారు.

లక్ష్య సాధన కోసం పాటుపడాలి



విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తున్న మూర్తి

అమలాపురం టౌన్: ప్రతి విద్యార్థి లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలని విశ్రాంత ఆధార్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ పీఎస్ఎన్ మూర్తి సూచించారు. సివిల్స్, గ్రూపు-1,2 పరీక్షలు జరిగే విధానాలపై అమలాపురం శ్రీ వెంకటేశ్వర కళాశాలలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యవక్తగా హాజరయ్యారు. సివిల్స్ రాసేముందు నిరంతర శ్రమ అవసరమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కేఎస్‌వీఎన్ మనోహర్, కళాశాల ఏవో కరాటం ప్రవీణ్ సీనియర్ అధ్యాపకులు వై.వరప్రసాద్, సీహెచ్ షడ్రక్, సీహెచ్ జాన్ పాల్‌తోపాటు పోతుల సుభాష్‌చంద్రబోస్, డి.పటేల్‌బాబు పాల్గొన్నారు.

వృద్ధుడిని వదిలేసి పోయారు..



అల్లవరం: ఆస్తి లేదో..లేక అవసరం లేదో తెలియదు కానీ ఓ వృద్ధుడిని బోడసకుర్రు వైనతేయ వంతెన కింద తోట్లపాలెం వెళ్లే పంటకాల్వ పక్కన వదిలేసి వెళ్లిపోయారు. వంతెన కింద గడ్డి పరిచి అక్కడ పడుకోబెట్టి తమ దారి చూసుకున్నారు. ఆ వృద్ధుడు ఇప్పుడు బోడసకుర్రు వద్ద జీవచ్ఛవంలా కొన ఊపిరితో కాలం వెళ్లదీస్తున్నాడు. ఎరుపురంగు పొడవుచేతుల చొక్కా, గులాబీ రంగు దుప్పటి మాత్రమే ఉంది. శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో ఎవరో ఇక్కడకు తీసుకువచ్చి వృద్ధుడిని వదిలేశారని స్థానికులు చెబుతున్నారు. చలికి వణుకుతూ మాట కూడా రాని అచేతన స్థితిలో ఉన్నాడన్నారు. ప్రభుత్వాధికారులు, పోలీసులు, మానవతావాదులు జోక్యం చేసుకుని కనికరంతో ఆ వృద్ధుడిని ప్రాణాపాయస్థితి నుంచి కాపాడాలని పలువురు కోరుతున్నారు.

స్కేటింగ్‌లో బంగారు పతకం

అమలాపురం టౌన్: జాతీయస్థాయిలో నిర్వహించిన రోలర్ అండ్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో తులిప్స్ స్కూల్ విద్యార్థి నల్లా వెంకట దినేష్‌నాయుడు వ్యక్తిగత స్కేటింగ్ విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించాడు. ఈనెల 15న గోవాలో జరిగిన పోటీల్లో దినేష్‌నాయుడు రిలే విభాగంలో సిల్వర్ మెడల్‌ను సైతం దక్కించుకున్నాడు. పాఠశాల డైరెక్టర్ నెల్లి రమేష్, ప్రిన్సిపాల్ నెల్లి సబిత అభినందించారు.

మొక్కలు నాటే కార్యక్రమం

ఉప్పలగుప్తం: గొల్లవిల్లిలో సిరిపల్లి-మునిపల్లి ఆర్‌అండ్‌బీ రహదారికి ఇరువైపులా జడ్పీటీసీ సభ్యుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ మొక్కలు నాటారు. 6 వేల మొక్కలు మంజూరైనట్టు వెలుగు ఏపీఎం ఈ.సత్యనారాయణ తెలిపారు. ఎంపీపీ శిరంగు రాజా, సర్పంచ్ అరిగెల నానాజీ, ఎంపీటీసీ సభ్యురాలు మారిశెట్టి భాగ్యలక్ష్మి, ఉపాధి ఏపీవో మేడిద వెంకటసీతారామ్, వెలుగుసిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

అమలాపురం రూరల్: తాండవపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు డి.కిశోర్‌కుమార్, పీఎన్‌బీ భరతలక్ష్మి, ఎన్.సుజాత, కె.సీతారావమ్మలను శుక్రవారం ఎస్ఎంసీ ఛైర్మన్ మట్టా శాంతరత్నం అధ్యక్షతన సత్కరించారు. సర్పంచ్ పరమట శరత్ బాబు, హెచ్ ఎం కేకేవీ నాయుడు, గూడాల ధనలక్ష్మి అభినందనలు తెలిపారు.

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం



రుణాల కోసం ఇంటర్వ్యూలు

బిక్కవోలు: బిక్కవోలులోని ఆంధ్రా బ్యాంకు, ఎస్‌బీఐల వద్ద శుక్రవారం రుణాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆంధ్రాబ్యాంకులో మేనేజర్ సందీప్‌కుమార్ కాపులకు 50 మందికి, బీసీలు 25 మందికి, ఎస్సీలకు 25 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఎస్‌బీఐ బిక్కవోలు మేనేజర్ వెంకటవిజయకుమార్ కాపులు 50 మందికి, బీసీ 25, ఎస్సీ 25, మైనార్టీలు ఇద్దరికి ఇంటర్వ్యూలు నిర్వహించారు.

కేంద్రమంత్రి వ్యాఖ్యలకు ఎమ్మార్పీఎస్ నిరసన

రంగంపేట: ఎస్సీ వర్గీకరణపై 24 ఏళ్ల క్రితం కాకినాడలో జరిగిన బీజేపీ సమావేశంలో తీర్మానం చేసి, ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ మంత్రి విజయ్ సంప్లా రాజ్యసభలో వర్గీకరణకు నిబంధనలు అంటూ ప్రకటించటంపై ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండెపూడి శ్యాంబాబు నిరసన వ్యక్తంచేశారు. రంగంపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో ఆయన నిరసన చేపట్టారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గతం లో టీడీపీ వర్గీకరణ చేయగా సుప్రీంకోర్టు కొట్టి వేయడంతో పార్లమెంటులో బిల్లుపెట్టాలని సూచించగా అప్పటి నుంచి మాదిగలు, ఇతర ఉపకులాలు ఉద్యమాలు చేస్తున్నట్టు తెలిపారు. ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు గతంలో అనేకసార్లు వర్గీకరణపై మాదిగలకు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.రమణ, రాష్ట్ర కార్యదర్శి జి.విజయకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.వెంకట్రావు మాదిగ, పెద్దాపురం డివిజన్ ఇన్‌చార్జి కె.వెంకటరమణ, పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ కార్యకర్తల నిరసన

సైకిల్‌స్టాండ్ లేక విద్యార్థుల అవస్థ

రంగంపేట: స్థానిక ఉన్నత పాఠశాలలోని విద్యార్థుల సైకిళ్లకు రక్షణ కరువయింది. సైకిళ్లకు నీడ లేకపోవటంతో ఎండకు ఎండి, వర్షానికి తడుస్తున్నాయి. ఈ పాఠశాలకు వచ్చే వారిలో చాలా మంది వెంకటాపురం, సుభద్రంపేట, ముకుందవరం గ్రామాలతో పాటు స్థానికులు ఉంటారు. ఇటీవల ప్రభుత్వం తొమ్మిదవ తరగతి చదివే బాలికలకు నూతనంగా సైకిళ్లను అందజేసింది. సైకిళ్లు పాఠశాల చెట్లకింద పార్కింగ్ చేస్తున్నారు. గతంలో పాఠశాల నుంచి నాలుగు సైకిళ్లు చోరీకి గురయ్యాయి. సైకిళ్లకు షెడ్‌వేయించాలని విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు.



ఉన్నతపాఠశాలలోవిద్యార్థుల సైకిళ్లకు గూడు కరువు

'విద్యాభివృద్ధికి దాతల సహకారం అవసరం'

అనపర్తి : విద్యాభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని, తేతల గోవిందరెడ్డి మెమోరియల్ ట్రస్టు సేవలు అభినందనీయమని హైదరాబాద్ యశోద ఆసుపత్రి ఆర్థోపెటిక్ చీఫ్ సర్జన్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ తేతలి దశరథ రామారెడ్డి అన్నారు. అనపర్తి జీబీఆర్ విద్యాసంస్థల సెమినార్ హాల్‌లో శుక్రవారం జరిగిన తేతల గోవిందరెడ్డి మెమోరియల్ ట్రస్టు తృతీయ వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు.అమెరికాలో స్థిరపడిన గోవిందరెడ్డి తనయుడు తన తండ్రి ఆశయాలకు అనుగుణంగా అనపర్తిలో ట్రస్టును ఏర్పాటు చేసి విద్యార్థులకు బంగారు పతకాలు, స్కాలర్‌షిప్‌లు అందజేయడం అభినందనీయమన్నారు. జీబీఆర్ విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి మాట్లాడుతూ ట్రస్టు ఆధ్వర్యంలో మహిళలకు వృత్తి విద్యలో శిక్షణ అందించేందుకు ఏర్పాటు చేయాలని సూచించారు. ఐదు గురు విద్యార్థులకు బంగారు పతకాలు, పది మందికి స్కాలర్‌షిప్‌లు అందజేశారు. అనపర్తిలోని వీరుళ్లమ్మ పాఠశాల అభివృద్ధికి రూ.20వేల చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనురాధకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తేతలి రామారెడ్డి, నేత్ర వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ తేతలి సత్యనారాయణరెడ్డి, డాక్టర్ తాడి రామగురెడ్డి, డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, సత్తి రామారెడ్డి, తేతలి ఉపేంద్రరెడ్డి, సబ్బెళ్ల సత్యనారాయణరెడ్డి, ట్రస్టు చైర్మన్ తేతల సుధాకరరెడ్డి, చెల్లయ్యబాబు, తాడి మూలారెడ్డి, ఖగరాజారెడ్డి, నారాయణరెడ్డి, డీవీఆర్‌వీ పాపిరెడ్డి, కర్రి హరినాథరెడ్డి, మల్లిడి ఉమావెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినికి ప్రశంసాపత్రం అందజేస్తున్న డాక్టర్ దశరథరామారెడ్డి



చంద్రన్న రైతు క్షేత్రాల సందర్శనకు వచ్చిన రైతులు

నత్రజని ఎరువులను అధికంగా వాడవద్దు

వ్యవసాయాధికారి సీహెచ్ శివశ్రీనివాస్

బిక్కవోలు: ప్రస్తుతం వర్షాలు అధికంగా కురువడం వల్ల పంట పొలాలకు నత్రజని ఎరువులు వాడవద్దని వ్యవసాయాధికారి సీహెచ్ శివశ్రీనివాస్ రైతులకు సూచించారు. కొంకుదురులో చంద్రన్న రైతు క్షేత్రాలను ఆయన సందర్శించి రైతులతో మాట్లాడారు. వర్షాల వల్ల మాగుడు తెగులు వచ్చే అవకాశం ఉందన్నారు. గట్లపై ఉన్న గడ్డిని పూర్తిగా తొలగించి శుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం గట్లపై నాటుకోవటానికి కందివిత్తనాలను సరఫరా చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చింతా శ్రీనివాసరెడ్డి, కొంకుదురు ఉప సర్పంచ్ కొవ్వూరి వేణుగోపాలరెడ్డి పాల్గొన్నారు.

బీసీల హక్కులను కాపాడుకుందాం

రామచంద్రపురం: బీసీ సామాజిక వర్గ హక్కులను ఐక్యతతోనే కాపాడుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక శెట్టి బలిజ కల్యాణ మండపంలో యువజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డి సురేష్ ఆధ్వర్యంలో జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో యువజన సంఘాలను పటిష్టంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమావేశంలో మట్టపర్తి సూర్యచంద్రరావు, కుమ్మరి క్రాంతి కుమార్, కాకరపల్లి రవికాంత్, మేడిశెట్టి ఇజ్రాయేల్, కడలి రాంపండు, పట్నాల నందగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు కుడుపూడి గణేష్, దంగేటి గోరీశంకర్ తదితరులు పాల్గొన్నారు. పట్టణ బీసీ యువజన సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా చింతాకుల వీర ప్రకాష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

రామచంద్రపురం:పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను రాజమహేంద్రవరం పబ్లిక్ హెల్త్ ఈఈ శ్యామ్‌సన్ రాజు పరిశీలించారు. శుక్రవారం ఆయన డ్రైన్ పనులను, 17, 18 వార్డుల్లో జరుగుతున్న కమ్యూనిటీహాల్ పనులను పరిశీలించారు. మున్సిపల్ ఏఈ వై.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



బలబద్రపురంలో ఎమ్మార్ వాక్సిన్ వేస్తున్న సిబ్బంది

చిన్నారులకు ఎమ్మార్ వాక్సిన్ వేయించాలి

బిక్కవోలు: పిల్లలకు ఎమ్మార్ వాక్సిన్ వేయించి ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపాడుకోవాలని బలభద్రపురం సర్పంచ్ చాపల వీరబ్రదరావు కోరారు. గ్రామంలో ఎమ్మార్ వాక్సిన్ వేసిన పిల్లలకు గుర్తింపు కార్డులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనంతకుమార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 6002 మందికి వ్యాక్సిన్ వేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎస్ కమలశేషు, ఎఎన్ఎం వెంకటలక్ష్మి,శ్యామల తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ దశరథరామారెడ్డిని సన్మానిస్తున్న జీబీఆర్ విద్యా సంస్థల సిబ్బంది

ఆలయంలో కొబ్బరికాయలు కొట్టిన కాపులు

ఆలమూరు: కాపులను బీసీలలో చేర్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మనస్సు మార్చాలని కోరుతూ ఆలమూరులో కాపులు ఆలయంలో కొబ్బరికాయలు కొట్టారు. విక్రమ భట్లీశ్వరస్వామి ఆలయంలో కాపు సంఘం అధ్యక్షుడు వల్లా ప్రభాకరరావు ఆధ్వర్యంలో కాపులు కొబ్బరి కాయలు కొట్టారు. ముద్రగడ పద్మనాభం మద్దతుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



ఆలమూరు ఆలయంలో కొబ్బరి కాయలు కొడుతున్న కాపులు

దశరథ రామారెడ్డి సేవలు ప్రశంసనీయం

అనపర్తి : వైద్యుడిగా అత్యున్నత స్థానాన్ని అందుకుని ఎందరికే సేవలందిస్తూ, రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారం అందుకున్న హైదరాబాద్ యశోదా ఆసుపత్రి ఆర్థోపెటిక్ చీఫ్ సర్జన్ డాక్టర్ తేతలి దశరథ రామారెడ్డి అనపర్తికే మణిహారమని పలువురు కొనియాడారు. శుక్రవారం అనపర్తిలోని జీబీఆర్ విద్యా సంస్థల సెమినార్ హాల్‌లో జరిగిన తేతలి గోవిందరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ మూడవ వార్షికోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ తేతలి సుధాకరరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ దశరథ రామారెడ్డి ఎన్నో పురస్కారాలు అందుకున్నట్టు తెలిపారు. ఆర్థోపెటిక్ విభాగంలో ఎన్నో సేవలు అందిస్తున్నారని కొనియాడారు. దశరథ తన బాల్య మిత్రుడు కావడం మరింత సంతోషకరమన్నారు. ట్రస్టు అధ్యక్షుడు తేతలి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో ట్రస్టు సభ్యులు డాక్టర్ దశరధను ఘనంగా సత్కరించారు. అనంతరం జీబీఆర్ విద్యా సంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు తేతలి రామారెడ్డి, నేత్ర వైద్యుల సంఘం అధ్యక్షుడు తేతలి సత్యనారాయణరెడ్డి, డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, డాక్టర్ తాడి రామగురెడ్డి, తేతల ఉపేంద్రరెడ్డి, సత్తి రామారెడ్డి, సబ్బెళ్ల సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

అనపర్తి:

సూర్యశ్రీ	లై
సత్యగౌరి	నేనేరాజు నేనే మంత్రి


తరాలు మారినా...

తల రాతలు మారలేదు



బుడబుక్కలు వేసుకున్న గుడారం దృశ్యం

బుడబుక్కలు, చెంచుల దుర్భర జీవితం
20 ఏళ్లుగా రాజమహేంద్రవరంలో సంచారం
అక్షర జ్ఞానం లేని ఆ జాతుల పిల్లలు



చదువుకోకుండా ఇళ్ల వద్దే ఉంటున్న బుడబుక్కలు, చెంచుల పిల్లలు

రాజమహేంద్రవరం సిటీ: ఈ ఆధునిక యుగంలోను సంచార జాతులు అభివృద్ధికి నోచుకోక కూడు, గూడు, గుడ్డ లేక అష్టకష్టాలు పడుతున్నాయి. తరాలు మారినా, తల రాతలు మారక దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నాయి. రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాలలో 20ఏళ్లుగా రోడ్ల పక్కన, ఊరికి చివర, పొలాలలోను కాస్త జాగా ఉన్న చోట గుడారాలు వేసుకుని జీవనాలు సాగిస్తున్నాయి. సొంత ఇల్లు, కట్టుకోవడానికి కొత్త దుస్తులు, తినడానికి పట్టెడన్నం కోసం నిరంతరం వెతుకులాట ఈ జీవన పోరాటంలో పిల్లలని కూడా చదివించుకోలేని దీన స్థితిలో సంచార జాతులు కొట్టుమిట్టాడుతున్నాయి. అటువంటి జాతుల స్థితిగతులపై కథనం.

చెంచులు, బుడబుక్కలు, మాటిస్టులు తరతరాలుగా సంచార జాతులుగా పిలుస్తుంటారు. ఊళ్ల వెంబడి వెళ్తూ ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ గుడారాలు వేసుకుని ఆడవాళ్లు కొన్నిచోట్ల పూసలు, పిన్నీసులు వంటివి అమ్ముకుంటూ ఊరంతా తిరుగుతూ కుటుంబానికి చేదోడు, వాదోడుగా ఉంటుండగా మగవాళ్లు దొరికిన చోట కూలీ నాలీ చేసుకోవడం, లేకపోతే పండుగలు, పబ్బాల సమయాల్లో బుడబుక్కల వేషధారణలో యాచించడం చేస్తుంటారు. పట్టున ఆరునెలలు కూడా ఒకేచోట జీవనం సాగించేందుకు పరిస్థితులు అనుకూలించవు. ఏదైనా ఇల్లు అద్దెకు తీసుకుని జీవనం సాగించడానికి ఆర్థిక పరిస్థితులు కూడా అంతంత మాత్రమే. 70ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో నేటికి అభివృద్ధికి నోచుకోక అత్యంత హీనమైన స్థితిలో ఈ సంచార జాతులు జీవనం సాగిస్తున్నాయి.


● రేషన్ కార్డులు లేవు-పింఛన్లు రావు

ఆ నాలుగు మెతుకుల కోసం నిరంతర అన్వేషణ. ఈ క్రమంలో రెండు నెలలకో ప్రాంతంలో మకాం. దీంతో ప్రభుత్వం ఇచ్చే రేషన్‌కార్డులు కానీ, పిల్లలకు ఆధార్ కార్డులు కానీ లేక ప్రభుత్వ పథకాలు అందే పరిస్థితి సంచారజాతులలో కొరవడింది. 25ఏళ్ల పూర్వం రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న చెంచుల కోసం అప్పటి ప్రభుత్వం కొంత ఆలోచన చేసి శానిటోరియం దిగువ ప్రాంతంలో చెంచు కాలనీని ఏర్పాటు చేసింది. దీంతో అప్పటివరకు నిలువ నీడలేని వారికి కొంత ఊరట లభించింది. ఈ 25ఏళ్లలో వందలాది చెంచులు, బుడబుక్కల జాతుల కుటుంబాలు పెరిగాయి. నిలువ నీడ లేక, ప్రభుత్వ పథకాలు అందక 60 ఏళ్లు దాటిన వృద్ధులకు పింఛన్లు లేక, నిజమైన పేదలైన వీరికి రేషన్ లేక అష్టకష్టాలు పడుతున్నారు. పేదరిక నిర్మూలన నిజంగా జరగాలంటే ఈ సంచార జాతుల నుంచే అది ప్రారంభం కావాలి. వీరికోసం కేంద్ర ప్రభుత్వం పథకాలు ఉన్నప్పటికీ సర్వే చేసి వాటిని వారికి చేరవేసే పరిస్థితి లేదు. ఇది కొంతమంది అధికారుల్లో నిర్లక్ష్యం వల్ల కూడా జరుగుతుందనే వాదన ఉంది.

● మూడు తరాలుగా అక్షర జ్ఞానం లేదు

సంచారజాతుల్లో మూడుతరాలుగా అక్షరజ్ఞానం లేదంటే ఆశ్చర్యం కలుగుతుంది. నేటి పాలకులు ప్రతిఒక్కరినీ విద్యావంతులు చేయాలని, మధ్యలో బడి మానేసిన వారిని తిరిగి చేర్చుకుని చదివించాలని అనేక చర్యలు చేపడుతున్న అవి సంచారజాతులకు వర్తించకపోవడం గమనార్హం. రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో చెంచులు, బుడబుక్కలు 60 కుటుంబాలు ఉన్నాయి. వీరు అక్కడక్కడా గుడారాలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. ప్రతి రెండు, మూడు నెలలకు ఒకసారి అలా సంచరించుకుంటూ ప్రాంతాలు మారడంవల్ల వీరి పిల్లలు చదువుకునే పరిస్థితి లేదు. వారితో పాటే సంచరిస్తూ అక్షరజ్ఞానం లేక నిరక్షరాస్యులుగా మిగిలిపోతున్నారు. వీరికి విద్యనందిస్తే తదుపరి తరమైన విద్యావంతులై అక్షర జ్ఞానంతో అభివద్ధి చెందే అవకాశం ఉంది. కాని సంచారజాతులు కావడంవల్ల పాఠశాలల్లో ఒకేచోట చదువుకునే పరిస్థితి లేదు. ఇటువంటి వారిపై దృష్టి కేంద్రీకరించి ప్రభుత్వ వసతిగృహాల్లో సీట్లు కేటాయించి విద్యావంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది. ఆ దిశగా ఆ జాతులకు అవగాహన కూడా కల్పించాల్సిన అవగాహన ఉంది. ఇంతకాలం అటువంటి చర్యలు కానరాకపోవడంవల్ల చెంచులు, బుడబుక్కల పిల్లలు నిరక్షరాశ్యులుగా మిగిలిపోతున్నారు.

● కాస్త జాగా ఇవ్వండి



20ఏళ్లుగా నిలువలేదు. ప్రభుత్వ పథకాలు లేవు. మాకు చిన్న జాగా ఇవ్వండి. శాశ్వతంగా అక్కడే ఉండి పిల్లల్ని చదివించుకుని మా స్థితిగతులను మెరుగుపరుచుకునేందుకు ప్రయత్నిస్తాం. తరతరాలుగా సంచార జాతే మాది. మా పిల్లల భవిష్యత్ అయిన బాగుంటుంది. పాలకులు మా పరిస్థితిని అర్థం చేసుకుని మాకు సహకరించాలి.

-పెద్దాడ సత్తిబాబు, బుడబుక్కల, రాజమహేంద్రవరం

● 60ఏళ్లు దాటాయి.. అందరిలా పింఛన్ కావాలి



రాష్ట్రమంతా అలా తిరుగుతూ అక్కడక్కడా గుడారాలు వేసుకుంటూ, జీవనం సాగిస్తూ రాజమహేంద్రవరం చేరాం. ఇక్కడ నాయకులైనా మమ్ములను పట్టించుకోవాలి. పింఛను, రేషన్‌కార్డు ఇప్పించాలి. ప్రభుత్వం కేటాయిస్తున్న ఇళ్లలో మాకు అవకాశం ఇవ్వాలి.

-రాములమ్మ, సంచారజాతి, రాజమహేంద్రవరం

● ప్రభుత్వం సహకరించాలి



అనేక కష్టాలు పడుతూ జీవనం సాగిస్తున్నాం. ఈ 20ఏళ్లలో ప్రభుత్వం ఏ రకంగాను మాకు సహకరించలేదు. ఎలా అభివృద్ధి చెందుతాం. 30 కుటుంబాల చొప్పున అక్కడక్కడ చెట్ల కింద, పుట్ల కింద, రోడ్డు పక్కన గుడారాలు వేసుకుని జీవిస్తున్నాం. పూసలు, పిన్నీసులు అమ్ముకుని కడుపు నింపుకుంటున్నాం. మా పిల్లల భవిష్యత్‌నైనా తీర్చిదిద్దమని వేడుకుంటున్నాం.

-సత్యవతమ్మ, రాజమహేంద్రవరం

ముసిరేసింది..!

రాజమహేంద్రవరంలో రోజంతా వర్షం

రాజమహేంద్రవరం అర్బన్: ముసురుపట్టడంతో రాజమహేంద్రవరంలో శుక్రవారం రోజంతా వర్షం పడుతూనే ఉంది. భారీ వర్షం కాకపోయినా ఒక మోస్తరు నుంచి చిరుజల్లులు కురిశాయి. వాతావరణం పూర్తి కూల్‌గా మారిపోయింది. ఉదయం 9 గంటల నుంచే చిరుజల్లులు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాతి నుంచి ఒక మోస్తరు వర్షం ప్రారంభమైంది. మధాహ్నం కొంతసేపు పెద్దగా వర్షం పడకపోయినా చిరుజల్లులు మాత్రం పడుతూనే ఉన్నాయి. సాయంత్రం మళ్లీ పెద్ద వర్షం పడింది. దీంతో రాత్రి సమయానికి వాతావరణం పూర్తిగా చల్లగా మారింది. ముసురు కారణంగా వాతావరణం పూర్తిగా మారిపోవడం, చల్లదనం సంతరించుకోవడంతో అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వర్షంలో తడిస్తే దగ్గు, జలుబుతోపాటు సాధారణ, వైరల్ జ్వరాలు రావచ్చని, వర్షంలో బయటకు వచ్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. ప్రస్తుతం అంటురోగాలకు ఇది సీజన్ కావడంతో మారుతున్న వాతావరణ పరిస్థితుల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆహారం, తాగునీరు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లావైద్య సేవల సమన్వయాధికారి డాక్టర్ టి.రమేష్ కిషోర్ సూచించారు. ఎడతెరిపిలేనివర్షం కారణంగా సాధారణ జనజీవనానికి కొంత అంతరాయం కల్గింది. ప్రజలు రోజంతా దైనందిన అవసరాలకు, సాయంత్రం పూట సరదాగా బయటకు వచ్చే పరిస్థితి లేకపోవడంతో చిరువ్యాపారులకు బేరాలు తగ్గాయి. శనివారం కూడా వాతావరణ పరిస్థితి ఉంటే వ్యాపారాలు మరింత తగ్గే అవకాశం ఉంది. మరోపక్క రైతుబజార్ల లోనూ కూరగాయల కొనుగోళ్లు తగ్గాయి. చల్లటి వాతావరణంలో ఆకుకూరలకు డిమాండ్ పడిపోవడంతో ఆకుకూరల వ్యాపారుల్లో ఆందోళన వ్యక్తమైంది.



వానొచ్చినా తప్పదు.. వెళ్లాల్సిందే..

అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు

సాత్విక్ సాయిరాజ్ ఎంపిక

స్కాట్లాండ్‌లో పోటీలు



అమలాపురంటౌన్: అంతర్జాతీయ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలకు అమలాపురం పట్టణానికి చెందిన రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్ ఎంపికయ్యాడు. అతిచిన్న వయస్సులో మెన్స్ డబుల్స్, మిక్సిడ్ డబుల్స్ ఆడుతున్న ఘనతను సాయిరాజ్ దక్కించుకున్నాడు. అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన సాయిరాజ్‌ను అసోసియేషన్ కార్యదర్శి కేసీహెచ్ పున్నయ్యచౌదరి ఫోన్ లో అభినందించారు. ఈనెల 21నుంచి 27వ తేదీ వరకు స్కాట్లాండ్‌లోని గ్లాస్కో నగరంలో వరల్డ్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్-2017 పోటీలు జరుగుతాయని పుల్లెల గోపీచంద్ అకాడమీ కోచ్ బాన్‌కిమ్‌హెర్ వివరించారు. మెన్ డబుల్స్ విభాగంలో సాత్విక్ సాయిరాజ్ ముంబైకి చెందిన క్రీడాకారుడు చిరాగ్‌శెట్టితో కలిసి ఆడనున్నాడు. అలాగే మిక్స్‌డ్ డబుల్స్‌లో హైదరాబాద్‌కు చెందిన కె.మనీషాతో కలిసి అంతర్జాతీయస్థాయి పోటీల్లో ఆడనున్నాడు. హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఆర్డీవో జి.గణేష్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయి, బ్యాడ్మింటన్ జిల్లాసంఘం అధ్యక్షుడు తేతలి నారాయణరెడ్డి, కొడాలి తనూజ్, మెట్ల రమణబాబు, జి.నాగేంద్ర, అల్లాడ శరత్, నిమ్మకాయల జగ్గయ్యనాయుడు, డాక్టర్ మెట్ల వెంకటసూర్యనారాయణ తదితరులు సాయిరాజ్ తండ్రి రంకిరెడ్డి కాశీవిశ్వనాథ్‌కు అభినందనలు తెలిపారు.

మంత్రి ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ వద్ద ధర్నా

భానుగుడి: దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని పదవి నుంచి బర్తరఫ్ చేయాలని దళిత సంఘాలు, వామపక్షాలు కలెక్టరేట్ వద్ద శుక్రవారం ధర్నా చేశాయి. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు దడాల సుబ్బారావు మాట్లాడుతూ దళితుల పట్ల మంత్రులే అనుచితంగా వ్యాఖ్యలు చేయడం సభ్యసమాజం తలదించుకునేలా ఉందన్నారు. ధర్నాలో ఆర్‌పీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అయితాబత్తుల రామేశ్వరరావు, ఎస్సీ, ఎస్టీ యునైటెడ్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు గుడాల కృష్ణ, టి.నూకరాజు, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు జె.వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకుడు తోకల ప్రసాద్, బీఎస్పీ నగర అధ్యక్షుడు దాసరి వెంకట్, మాలమహానాడు నాయకుడు కొండబాబు పాల్గొన్నారు.

'వనం-మనం'లో కోటీ 40 లక్షల మొక్కలు

కలెక్టరేట్: జిల్లాలో వనం-మనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాటికి కోటీ 40లక్షల 81వేల మొక్కలు నాటారు. శుక్రవారం నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో గల 46 ప్రాంతాల్లో 24,262 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో 303 మంది పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలి

నగరపాలక సంస్థ కమిషనరు అలీంబాషా

కార్పొరేషన్: ఎన్నికల నిబంధనలను ప్రతీ ఒక్కరూ పాటించే విధంగా, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా తగు చర్యలు చేపట్టాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.అలీంబాషా సూచించారు. శుక్రవారం సాయంత్రం ఆయన నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల వ్యయ పరిశీలకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులు ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఎన్నికల నియమావళిని పాటించాలన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు సూచనలు, సలహాలు ఏమైనా అవసరమైతే కార్పొరేషన్ కార్యాలయంలో అందించగలమని చెప్పారు. సమావేశంలో అదనపు కమిషనర్ వై.శ్రీనివాసరావు, కార్యదర్శి కేటీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనరు అలీంబాషా

సర్పవరంలో రూ.4 కోట్లతో

103 సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

సర్పవరం (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం సర్పవరంలో ఎన్ఆర్ఈజీఎస్, ఎస్‌డీఎఫ్, గ్రామ పంచాయతీ నిధులు రూ.4 కోట్లతో 103 సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తూ నియోజకవర్గ పరిధిలోని రెండు మండలాల్లోని గ్రామాల్లో ఇప్పటివరకు 90 శాతం సీసీ రోడ్లు పూర్తి చేశామని, వచ్చే మార్చిలోపు మిగతా 10 శాతం కూడా పూర్తి చేస్తామన్నారు. అనంతరం డ్రైన్లపై దృష్టి పెడతామని తెలిపారు. సర్పవరంలో గత ఏడాది రూ.3.30 కోట్లతో 72 సీసీ రోడ్లు నిర్మించామని, ఇపుడు రూ.4 కోట్లతో 103 సీసీ రోడ్లను నిర్మిస్తున్నామన్నారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న 8 అంగన్‌వాడీ కేంద్రాలను నవంబరు 14న ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యుత్ శాఖ ఏర్పాటు చేసిన నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, ఎంపీపీ పుల్ల సుధాచందు, వైస్ ఎంపీపీ కర్రి గోపాలకృష్ణ, జడ్పీటీసీ సత్యవతీచలపతి, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మట్టా ప్రకాష్‌గౌడ్, సర్పంచ్ బొండాడ విజయలక్ష్మి, టీడీపీ నాయకులు దాయన రామ్‌ప్రసాద్, పుల్ల ప్రభాకరరావు, ముద్దన సూర్యప్రకాశరావు, పుల్ల చక్రధర్, ఎంపీటీసీ నాగేశ్వరరావు, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ గౌస్, జన్మభూమి కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సర్పవరంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి

శిశుగృహలో అనాథ శిశువుకు ఆశ్రయం



పాతబస్టాండ్ సెంటర్: గత నెల ఒకటో తేదీన కాకినాడ జీజీహెచ్ సమీపంలో పది రోజుల వయసున్న ఆడ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు ఆటోలో వదిలి వెళ్లారని ఐసీడీఎస్ పీడీ టి.శారదాదేవి తెలిపారు. ఆ శిశువును ఓ ఆటోడ్రైవర్ గమనించి జీజీహెచ్‌లోని పిల్లల విభాగంలో చికిత్స నిమిత్తం చేర్పారన్నారు. అనంతరం అదే నెల 25న శిశువును భానుగుడి సెంటర్‌లో ఉన్న శిశు గృహకు సంరక్షణార్థం తరలించామన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు చిన్నారి ఆరోగ్యంగానే ఉందన్నారు. శిశువుకు సంబంధించిన తల్లిదండ్రులు కానీ, రక్త సంబంధీకులు కానీ నెలరోజుల్లోగా తగిన ఆధారాలతో తమ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఎవరూ సంప్రదించకపోతే చట్టబద్ధంగా శిశువును దత్తత ఇస్తామన్నారు.

నెల రోజులు 'విందాం... నేర్చుకుందాం'

పాఠశాలల్లో ప్రతీరోజూ రేడియో ద్వారా పాఠాలు

ఎస్ఎస్ఏ ఏఎంవో చామంతి నాగేశ్వరరావు

కాకినాడ (ఆంధ్రజ్యోతి): ఈ నెల 21 నుంచి సెప్టెంబరు 21 వరకు ప్రతీరోజూ ఉదయం 10 గంటల నుంచి 10.30 వరకు ఉదయం జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 'విందాం... నేర్చుకుందాం' రేడియో పాఠాలు ప్రసారమవుతాయని సర్వశిక్షాభియాన్ ఏఎంవో చామంతి నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు విద్యార్థులు పాఠాలు వినాలన్నారు. ప్రాథమిక స్థాయి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రేడియోలు పనిచేసేలా తగు చర్యలు (రిపేర్లు) చేసుకోవాలన్నారు. రేడియో లేని పాఠశాలల వారు పాఠశాల గ్రాంటు నుంచి కొనుగోలు చేసుకోవాల్సిందిగా సూచించారు. దీనికి సంబంధించిన షెడ్యూలును మండల విద్యాశాఖాధికారులు జిల్లాలోని అన్ని ప్రాథమిక/ ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలియజేయాలన్నారు.

41వ డివిజన్‌లో బీజేపీ కార్యాలయం ప్రారంభం



కాకినాడ సిటీ: 41వ డివిజన్ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోడి సత్యవతి ఒంటిమామిడి జంక్షన్‌లో పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయనతో పాటు ఎమ్మెల్సీ సోము వీర్రాజు, అభ్యర్థి సత్యవతి, టీడీపీ, బీజేపీ శ్రేణులు ప్రచారంలో పాల్గొని ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. కేంద్రంలో ఎన్డీయే అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కాంక్షించే విధానాలు ఆలోచిస్తూ సత్యవతికి మద్దతు తెలిపి గెలిపించాలన్నారు. ప్రచారంలో ఎంపీ తోట నరసింహం, బీజేపీ నాయకులు నందమూరి వినోద్, శర్మ, గోడి వెంకట్, గుత్తుల రామకృష్ణ, కొటికలపూడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): సెప్టెంబరులో విజయవాడలో నిర్వహించే ఎయిర్‌ఫోర్స్ ర్యాలీకి హాజరయ్యే అభ్యర్థులకు కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేటలోని రాజీవ్‌గాంధీ డిగ్రీ కళాశాలలో గల ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఉచిత శిక్షణ అందిస్తున్నట్టు ప్రిన్సిపాల్ కోటిబాబు తెలిపారు. ఇంటర్మీడియట్ 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఆంగ్లంలో 50 శాతం మార్కులు సాధించిన వారై ఉండి 1998 జనవరి 13 -2001 జూన్ 27 మధ్య జన్మించిన పురుషులు మాత్రమే శిక్షణకు అర్హులన్నారు. శనివారం ప్రారంభమయ్యే శిక్షణ ప్రతీరోజూ 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందన్నారు. శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్‌తో పాటు ఉచిత భోజన వసతి కల్పిస్తామన్నారు.

అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు

సాత్విక్ సాయిరాజ్ ఎంపిక

అమలాపురంటౌన్: అంతర్జాతీయ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలకు అమలాపురం పట్టణానికి చెందిన రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్ ఎంపికయ్యాడు. అతిచిన్న వయస్సులో మెన్స్ డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ ఆడుతున్న ఘనతను సాయిరాజ్ దక్కించుకున్నాడు. అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన సాయిరాజ్‌ను అసోసియేషన్ కార్యదర్శి కేసీహెచ్ పున్నయ్యచౌదరి ఫోన్‌లో అభినందించారు. ఈనెల 21నుంచి 27వ తేదీ వరకు స్కాట్లాండ్‌లోని గ్లాస్గో నగరంలో వరల్డ్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్-2017 పోటీలు జరుగుతాయని పుల్లెల గోపీచంద్ అకాడమీ కోచ్ టాన్‌కిమ్‌హెర్ వివరించారు. మెన్ డబుల్స్ విభాగంలో సాత్విక్ సాయిరాజ్ ముంబైకి చెందిన క్రీడాకారుడు చిరాగ్‌శెట్టితో కలిసి ఆడనున్నాడు. అలాగే మిక్స్‌డ్ డబుల్స్‌లో హైదరాబాద్‌కు చెందిన కె.మనీషాతో కలిసి అంతర్జాతీయస్థాయి పోటీల్లో ఆడనున్నాడు. హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఆర్డీవో జి.గణేష్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయి, బ్యాడ్మింటన్ జిల్లాసంఘం అధ్యక్షుడు తేతలి నారాయణరెడ్డి, కొడాలి తనూజ్, మెట్ల రమణబాబు, జి.నాగేంద్ర, అల్లాడ శరత్, నిమ్మకాయల జగ్గయ్యనాయుడు, డాక్టర్ మెట్ల వెంకటసూర్యనారాయణ తదితరులు సాయిరాజ్ తండ్రి రంకిరెడ్డి కాశీవిశ్వనాథ్‌కు అభినందనలు తెలిపారు.



అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్

భానుగుడి: నగరంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి టీడీపీ, బీజేపీ అభ్యర్థులకే ఓటెయ్యాలని జడ్పీ చైర్మన్ ప్రజలను కోరారు. 8వ డివిజన్ పరిధిలో గల ఇందిరానగర్ కాలనీలో టీడీపీ అభ్యర్థి అడ్డూరి వరలక్ష్మి కలిసి శుక్రవారం ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో చంద్రబాబు అభివృద్ధి చేస్తున్నారన్నారు. కాకినాడ నగరాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికల సందర్భంగా ఎంతోమంది కల్లబొల్లి కబుర్లు చెబుతారని, వాటిని నమ్మి మోసపోవద్దని కోరారు. నగరంలో ఏర్పాటుచేసిన సెంట్రింగ్ లైట్లు, రహదారుల విస్తరణ, రూ.200కే మంచినీటి కుళాయి కనెక్షన్, ఎన్టీఆర్ గృహ నిర్మాణం... ఇంకా ఎన్నో పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. వృద్ధులకు రూ.1000, దివ్యాంగులకు రూ.1500 పెన్షన్ పెంచిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఆర్థిక లోటులో కూరుకుపోయిన రాష్ట్రాన్ని ఒడ్డున పడేసేందుకు చంద్రబాబు చేస్తున్న కృషి ఎనలేదన్నారు. నరేంద్రమోదీ, చంద్రబాబు ద్వారానే మరింత అభివృద్ధి సాధ్యమని, అందుకే టీడీపీ బీజేపీ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు.

ప్రజావాణి వినిపించాలంటే వామపక్ష అభ్యర్థులను ఎన్నుకోవాలి

భానుగుడి: నగర పాలకమండలి సమావేశాల్లో ప్రజావాణి వినిపించాలంటే వామపక్ష పార్టీల అభ్యర్థులనే ఎన్నుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి దువ్వా శేషబాబ్జీ పిలుపునిచ్చారు. సీపీఎం కార్యాలయంలో శుక్రవారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎం తరపున 2, 20 డివిజన్లలో తిరుమలశెట్టి నాగేశ్వరరావు, జీఎస్ఆర్ కృష్ణ పోటీ చేస్తున్నారన్నారు. 8,9 డివిజన్లలో సీపీఐ అభ్యర్థులు టీకే కుమారి, పీఎస్ నారాయణ పోటీలో ఉన్నారన్నారు. వీరు ప్రజలకెప్పుడూ అందుబాటులో ఉండే అభ్యర్థులన్నారు. తెలిపారు. సమావేశంలో శాస్త్రవేత్తలు పీఎం భార్గవ, వీవీ రావు, జి.బేబీరాణి, పలివెల వీరబాబు, కేవస్ శ్రీనివాస్, సీహెచ్ అజయ్‌కుమార్, కె.సింహాచలం, సీహెచ్ రమణి, కె.వీరబాబు పాల్గొన్నారు.



టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ నరసింహం, ఎమ్మెల్యే నవాదిగా...

టీడీపీ కార్యాలయం ప్రారంభం

కాకినాడ సిటీ: స్థానిక 46వ డివిజన్ పరిధిలోని మిలటరీ రోడ్డులో టీడీపీ అభ్యర్థి కోరుమిల్లి బాలప్రసాద్ ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని కాకినాడ ఎంపీ తోట నరసింహం, సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం అభ్యర్థి, కార్యకర్తలు, మహిళలతో కలిసి వారు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధికి, అరాచకానికి మధ్య జరుగుతున్న ఎన్నికల్లో ఓటర్లు విజ్ఞత ప్రదర్శించాలని కోరారు. ఎంపీ తోట నరసింహం కార్ల గ్యారేజీల నిర్వాహకులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం టీడీపీ ఎన్నో పథకాలు అమలు చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. శాంతియుత, ప్రశాంత వాతావరణం ఉన్న నగరంలో ప్రజల జీవన ప్రమాణాలు మరింతగా పెంచేందుకు టీడీపీ కృషి చేస్తుందని, ఎన్నికల్లో కార్మికులు తమ పార్టీ అభ్యర్థికి మద్దతు తెలపాలని కోరారు. ఎమ్మెల్యే వనమాడి మాట్లాడతూ కాకినాడను స్మార్ట్ సిటీగా తయారు చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రచిస్తామన్నారు. ప్రచారంలో టీడీపీ నాయకులు తాజుద్దీన్, బుల్లెట్ వాసు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

టీడీపీకి స్థానిక సుపరిపాలనపై ఇష్టం లేదు

న్యాయ వ్యవస్థ జోక్యంతోనే కార్పొరేషన్ ఎన్నికలు... వైసీపీ నగర కో-ఆర్డినేటర్ శశిధర్

కాకినాడ (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల సుపరిపాలనపై అధికార పార్టీకి ఇష్టం లేదని, అందుకే కాకినాడ నగరపాలక సంస్థకు ఎన్నికలు నిర్వహించడానికి దాగుడుమూతలాడిందని వైసీపీ నగర కో-ఆర్డినేటర్ ముత్తా శశిధర్ ఆరోపించారు. శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు కాలయాపన చేసిన ప్రభుత్వానికి హైకోర్టు మొట్టికాయ వేయడంతో ఇప్పుడైనా ఎన్నికలు జరుగుతున్నాయని, లేకపోతే జరిగేవి కావన్నారు. నగరం అభివృద్ధి చెందిందంటే అది కేవలం మాజీ ఎమ్మెల్యే ముత్తా గోపాలకృష్ణ హయాంలోనేనని, కానీ టీడీపీ నేతలు తమ హయాంలో జరిగిందని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. నగరంలో ఏ అభివృద్ధి శిలాఫలకం చూసినా అది మా తండ్రి హయాంలో జరిగిన జాడలు కనిపిస్తాయన్నారు. మౌలిక వసతుల కల్పనకు, ఆర్వోబీల నిర్మాణానికి రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడే అంకురార్పణ జరిగాయన్నారు. నగర అభివృద్ధిని తామే చేశామని టీడీపీ నాయకులు చెబుతుండటం ఆశ్చర్యంగా ఉందన్నారు. ముత్తా గోపాలకృష్ణ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే యాంకరేజ్ పోర్టులో కార్మికులు ఉద్యోగ భద్రత ఉండేదని, ఇప్పుడు వారి పరి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శశిధర్. చిత్రంలో మాజీ మంత్రి గోపాలకృష్ణ

స్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాలను ఓటు అడిగే హక్కు టీడీపీ నాయకులకు లేదన్నారు. భూకబ్జాలు ఎవరి హయాంలో ఎక్కువగా జరిగాయో ప్రభుత్వం విచారణ చేస్తే తెలుస్తుందన్నారు. మీ హయాంలో భూ కబ్జాలు ఎక్కువగా జరిగాయని విలేఖరుల అడిగిన ప్రశ్నకు ఆయన పై విధంగా వ్యాఖ్యానించారు. పిఠాపురం రాజా వారి సాల్ట్ బ్యాంక్, ఫైడా ట్రస్టు, పోర్టు భూములను ఎవరు ఆక్రమించుకున్నారో ఇటు అధికారంలో ఉన్న పెద్దలకు, నగరంలో ఉన్న మేధావులకు అందరికీ తెలుసన్నారు. జన్మభూమి కమిటీలు పాలనలో సమాంతర వ్యవస్థలుగా మారాయని, వీటివల్ల అర్హులైన లబ్ధిదారులకు మేలు జరగట్లేదని, వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

46వ డివిజన్‌లో బహుముఖ పోరు

కాకినాడ సిటీ:

కార్పొరేషన్ ఎన్నికల్లో 46వ డివిజన్‌లో బహుముఖ పోటీ నెలకొంది. అధికార, ప్రతిపక్ష పార్టీలతో పాటు కాంగ్రెస్ అభ్యర్థి కూడా బరిలో నిలిచాడు. స్వతంత్ర అభ్యర్థులు ముగ్గురు పోటీలో ఉన్నారు. టీడీపీ తరపున కోరుమిల్లి బాలప్రసాద్, వైసీపీ తరపున ర్యాలి రాంబాబు, కాంగ్రెస్ నుంచి సాయి, ఇండిపెండెంట్లుగా కొలగాని దుర్గాప్రసాద్, లక్ష్మీకాంత్, తిలక్ బరిలో ఉన్నారు. ఈ డివిజన్‌లో సుమారు ఆరు వేల కుటుంబాలు ఉన్నాయి. 3,550 మంది ఓటర్లు ఉన్నారు. కాపులు అధిక సంఖ్యలో 2500 మంది ఓటర్లు ఉన్నారు. బీసీలు 600, ఎస్సీలు 450 మంది ఓటర్లుగా నమోదయ్యారు. మహాత్మాగాంధీ వీధి, పోలీసు క్వార్టర్స్, ఎల్‌బీ నగర్, కొండయ్యపాలెం ఈ డివిజన్‌లోకి వస్తాయి. అభ్యర్థులు జోరుగా ప్రచారం చేస్తున్నారు.

టీడీపీ డివిజన్లలో ఇన్‌చార్జిల ప్రచారం

కార్పొరేషన్: టీడీపీ అభ్యర్థులు పోటీ చేస్తున్న డివిజన్లలో ఇన్‌చార్జిలు శుక్రవారం విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. 28వ డివిజన్ టీడీపీ అభ్యర్థి సుంకర పావనిని గెలిపించాలని కోరుతూ ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, టీడీపీ నాయకులు మెట్ల రవణబాబు, వరుపుల సూరిబాబు సూర్యనారాయణపురం, వడ్డీల రామాలయం ప్రాంతాల్లో ప్రచారం చేశారు. పెద్ద సంఖ్యలో టీడీపీ కార్యకర్తలతో ఊరేగింపు జరిపారు. టీడీపీ నగర అధ్యక్షుడు సుంకర తిరుమలకుమార్, నాయకులు పాల్గొన్నారు. 12వ డివిజన్ టీడీపీ అభ్యర్థి తుమ్మల సునీతకు మద్దతుగా పర్లోవపేట, కొత్తపాకల ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి వర్షంలో సైతం తడుస్తూ ప్రచారం జరిపారు. అధిక సంఖ్యలో మహిళలు టీడీపీ జెండాలు, టోపీలు ధరించి ఊరేగింపులో పాల్గొన్నారు. ఆయా డివిజన్లలో టీడీపీ నాయకులు తుమ్మల రమేష్, తుమ్మల కొండలరావు పాల్గొన్నారు. 11వ డివిజన్ టీడీపీ అభ్యర్థి గద్దేపల్లి దానమ్మ సాంబమూర్తి నగర్ ఐదవ వీధి అపార్ట్‌మెంట్‌లో తిరిగి ఓట్లు అభ్యర్థించారు. 10వ డివిజన్ టీడీపీ అభ్యర్థి మోసా దానమ్మ దుమ్మలపేటలో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. సంజయ్‌నగర్, రెవెన్యూ కాలనీలలో 13వ డివిజన్ టీడీపీ అభ్యర్థి వొమ్మి బాలాజీ పర్యటించి తనను గెలిపించాలని కోరారు. శుక్రవారం నుంచి టీడీపీ అభ్యర్థులు ప్రచారం జోరు పెంచారు. పెద్ద సంఖ్యలో మద్దతుదారులతో కలిసి ఊరేగింపుగా వెళుతూ ప్రచారం సాగిస్తున్నారు.



టీడీపీ అభ్యర్థుల తరపున ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వరుపుల ప్రజాప్రతినిధులు

● సినిమా గైడ్

ఆనంద్	లై
అంజని	నిన్ను కోరి
గీత్	ఆన్‌బెల్ క్రియేషన్ (తెలుగు)
సంగీత్	నేనే రాజు నేనే మంత్రి
దేవీస్క్రీన్1	నేనే రాజు నేనే మంత్రి
దేవీస్క్రీన్2	ఫిదా
దేవీస్క్రీన్x 3	గౌతమ్‌నందా
శ్రీప్రియ	1947 (హిందీ)
పద్మప్రియ	జయ జానకి నాయక
సీ1	ఆనందో బ్రహ్మ
సీ2	జయ జానకి నాయక
మయూరి	లై
సత్యగౌరి	నిన్ను కోరి
తిరుమల	ప్రతిక్షణం
వీర్‌కమల్	నిన్నుకోరి
లక్ష్మి	ఆన్‌బెల్ క్రియేషన్ (తెలుగు)

టీడీపీ హయాంలోనే ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి

ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ జిల్లా కమిటీ సభ్యుడు స్టాలిన్‌బాబు

కాకినాడ (ఆంధ్రజ్యోతి):

రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, అభివృద్ధి జరుగుతోందని ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ జిల్లా కమిటీ సభ్యుడు నేలపూడి స్టాలిన్‌బాబు పేర్కొన్నారు. గత మూడున్నరేళ్లుగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సబ్ ప్లాన్ అమలుకు నిధుల కొరత రాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదారంగా వ్యవహరించారన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ఎస్సీల సంక్షేమానికి రూ.9, 847 కోట్లు, ఎస్టీలకు రూ.3,529 కోట్లు నిధులు కేటాయించి ఈ రెండు వర్గాల ఆవాసాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడానికి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందన్నారు. ఇప్పటివరకు కోట్ల రూపాయలు వెచ్చించి జిల్లాలోని రెండు కార్పొరేషన్లు, ఏడు మునిసిపాలిటీలు, మూడు నగర పంచాయతీల్లో సబ్ ప్లాన్ కింద అనేక అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. కాకినాడ, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థల్లోని ఎస్సీ కాలనీల్లో సబ్ ప్లాన్ అమలయ్యాక గత ప్రభుత్వంలో జరగని అభివృద్ధి పనులు ఇప్పుడు కనివినీ ఎరుగని రీతిలో జరిగాయన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి సబ్ ప్లాన్ అంటే ఏంటో ఎస్సీ, ఎస్టీ ప్రజలకు వివరిస్తామన్నారు. ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు, పిల్లి అనంతలక్ష్మి, మంత్రులు యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప కృషితో సబ్ ప్లాన్ నిధులతో ఘననీయమైన అభివృద్ధి సాధ్యమయిందన్నారు. కాకినాడ అర్బన్, రూరల్ ప్రాంతాల్లోని ఎస్సీ కాలనీల్లో ఏ ప్రభుత్వ హయాంలోనూ జరగని అభివృద్ధి ఈ మూడున్నరేళ్లలో చేశామన్నారు.



వేములవాడలో ఉచిత పశు వైద్య శిబిరం

కరప: వేములవాడలో శుక్రవారం ఉచిత పశు గర్భకోశ వైద్య శిబిరం జరిగింది. పశుసంవర్ధక శాఖ కాకినాడ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డీబీఆర్ అంబేద్కర్, డాక్టర్ బి.శివ ప్రసాద్ 39 పశువులను పరీక్షించి గర్భకోశ నివారణ మందులు అందజేశారు. వీటితో పాటు 12 పశువులకు సాధారణ పరీక్షలు, 42 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. సీబీవో డాక్టర్ ఎన్.రామారావు, సూపర్‌వైజర్ ఎం.శివకుమార్, గోపామిత్రలు డీఎస్ సుబ్రహ్మణ్యం, ఎ.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





పెనుగుదురులో సంతోషిమాత అమ్మవారికి పూజ చేస్తున్న అర్చకుడు సత్యనారాయణ, అమ్మవారి దర్శనానికి బారులుతీరిన భక్తులు

భక్తి శ్రద్ధలతో శ్రావణ శుక్రవార పూజలు

ఆలయాలకు పోటెత్తిన మహిళలు

కరప: శ్రావణ మాసంలో చివరి శుక్రవారం కావడంతో ఆలయాలకు భక్తులు పోటెత్తా రు. శివాలయాలు, దుర్గాదేవి, సంతోషిమాత ఆలయాల్లో ఉదయం నుంచే భక్తుల రద్దీ నెలకొంది. కరప, పెనుగుదురు, నడకుదురు, అరట్లకట్ట, కొరుపల్లి, వాకాడ, వేళంగి, కూరాడ, సిరిపురం, గొర్రిపూడి, పెద్దాపురప్పాడు, విజయరాయుడుపాలెం, గురజానపల్లి, పాతర్లగడ్డ, వలసపాకల గ్రామాల్లో అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. వాకాడలో అన్నపూర్ణ దేవి సమేత విశ్వేశ్వరస్వామి ఆలయంలో పురోహితులు పేరి సుబ్రహ్మణ్యశర్మ, దుర్గాప్రసాద్‌శర్మ సహస్ర కుంకుమార్చన నిర్వహించారు. గ్రామంలోని యువతులు, మహిళలు 108 కలశలతో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి అభిషేకాలు చేశారు. సాయంత్రం అమ్మవారిని ద్రాక్ష పండ్లతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పెనుగుదురు సంతోషిమాత ఆలయంలో పురోహితుడు కాదా సత్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించి సామూహిక కుంకుమార్చనలు జరిపారు. కొరుపల్లి శివాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు చేశారు.





వాకాడ శివాలయంలో కలశ పూజ చేస్తున్న అర్చకులు, కొరుపల్లి శివాలయంలో వరలక్ష్మీ వ్రతం ఆచరిస్తున్న మహిళలు

కరప ప్రెస్ క్లబ్ కార్యవర్గమిదే

కరప: ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కరప మండల ప్రెస్ క్లబ్ ఎన్నిక జరిగింది. మండల పరిషత్ కార్యాలయంలో యూనియన్ జిల్లా సంయుక్త కార్యదర్శి డీహెచ్‌వీ సాంబశివరావు, కార్యవర్గ సభ్యుడు గునిపే శోభన్‌బాబు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా చోడిశెట్టి సత్యనారాయణ (అబ్బు), ప్రధాన కార్యదర్శిగా సత్తిబాబు, సంయుక్త కార్యదర్శిగా గుబ్బల ప్రసాద్, కోశాధికారిగా నక్కా శ్రీనుబాబు, సలహాదారుడిగా డీహెచ్‌వీ సాంబశివరావు, కార్యవర్గ సభ్యులుగా జి.శోభన్‌బాబు, అడబాల శ్రీనివాస్, పేపకాయల అరుణ్, అనిశెట్టి ఆనందప్రవీణ్, మేడిశెట్టి బాబీ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు బుంగా సింహాద్రి, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు దేవు వెంకటేశ్వరరావు, అధికారులు అభినందించారు.

రెండో రోజూ కొనసాగిన ఇంటర్వ్యూలు



కరప: కరప మండల పరిషత్ కార్యాలయంలో రెండో రోజైన శుక్రవారం కార్పొరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూలు కొనసాగాయి. నడకుదురు గోదావరి గ్రామీణ బ్యాంకు, సిండికేట్ బ్యాంకు పరిధిలో 417మంది ఓసీలు, 80 మంది బీసీలు, 34 మంది ఎస్సీలు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరందరినీ అధికారులు ఇంటర్వ్యూ చేసి దరఖాస్తులను పరిశీలించారు. ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు బుంగా సింహాద్రి, ఇన్‌చార్జి ఎంపీడీవో గుత్తుల భీమశంకరరావు, బ్రాంచిల మేనేజర్లు కేవీ మనోజ్ఞ, కె.సుధాకర్, రుణ మంజూరు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గవర్నర్ ఉత్తర్వులకు కేంద్రం చెక్

కార్పొరేషన్ ఛైర్మన్ల పదవీ కాలం పొడిగింపు

యానాం: కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో అధికార కాంగ్రెస్ పార్టీ, బీజేపీకి చెందిన లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీ మధ్య పోరు జరుగుతున్న తరుణంలో గవర్నర్ ఉత్తర్వులకు కేంద్రం చెక్ పెట్టడంతో కాంగ్రెస్ పార్టీ పైచేయి సాధించినట్లయింది. వివరాల్లోకి వెళితే... కాంగ్రెస్ పార్టీ కూటమికి చెందిన ఛైర్మన్ పదవులను భర్తీ చేసే సమయంలో గవర్నర్ కిరణ్‌బేడీ షరతులు విధించారు. కార్పొరేషన్ల పనితీరును మెరుగుపరిచి ఆరు నెలలకు ఒకసారి తమ సాధించిన ప్రగతిపై రాజ్‌నివాస్‌కు నివేదిక ఇవ్వాలని, అప్పుడే పదువుల కొనసాగింపు జరుగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇటీవల ఎంఎన్ఆర్ బాలన్, ఎన్.ధనవేలు, ఎ.గీత, ఆర్.శివ పదవీకాలం ముగియడంతో వారిని తిరిగి కొనసాగించడం సాధ్యం కాదని కిరణ్‌బేడీ ప్రభుత్వానికి తెలిపింది. దీనికి ముఖ్యమంత్రి అభ్యంతరం వ్యక్తం చేస్తూ సంబంధిత ఉత్తర్వులను కేంద్ర హోం శాఖకు పంపారు. అనంతరం హోం మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి గవర్నర్ వ్యవహార శైలిని వివరించారు. ఈ నేపథ్యంలో మరో ఏడాది పాటు ఎటువంటి షరతులు లేకుండా ఏడుగురు ఎమ్మెల్యేలను కార్పొరేషన్ ఛైర్మన్లుగా కొనసాగిస్తూ కేంద్ర హోం శాఖ ఆదేశాలు జారీ చేయడంతో కాంగ్రెస్ పార్టీది పైచేయి అయింది. ఈ అంశం పుదుచ్చేరిలో చర్చకు దారితీసింది.

● సినిమా గైడ్

యానాం

శ్రీపద్మ	లై
శ్రీవీరేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
సత్య (నీలపల్లి)	జయ జానకి నాయక
దేవీమహల్(తాళ్లరేవు)	నేనే రాజు నేనే మంత్రి

యానాం సమాచారం




శాకాంబరి అలంకరణలో దర్శనమిస్తున్న పాల కనకదుర్గ అమ్మవారు

శాకాంబరిగా పాల కనకదుర్గమ్మ

యానాం: యానాం శివారు దరియాలతిప్ప-సావిత్రినగర్ రోడ్డు మధ్యలో గల పాలకనకదుర్గమ్మ అమ్మవారు శుక్రవారం శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు అభివృద్ధిలో ఉండి ప్రజలందరూ సుభిక్షంగా ఉండి సకల అరిష్టాలు తొలగాలని అమ్మవారికి శాకాంబరి ఉత్సవం నిర్వహించినట్టు ఆలయ అర్చకుడు రాయప్రోలు కామేశ్వరశర్మ తెలిపారు. అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, పండ్లతో అలంకరించి విశేష పూజలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా త్యాగరాజు వీధిలో లలితాదేవి, వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు.





ప్రత్యేక అలంకరణలో వాసవీకన్యకాపరమేశ్వరి, లలితాదేవి అమ్మవార్లు

సద్భావనా దినోత్సవ ప్రతిజ్ఞ

యానాం: భారత మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదివారం ఈ నెల 20న దేశవ్యాప్తంగా సద్భావన దివస్ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో పరిపాలనాధికారి కార్యాలయంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆధ్వర్యంలో సద్భావన దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. సూపరింటెండెంట్ పెసల సూర్యనారాయణ, అధికారులు పెసల శివ, పంతం సత్యనారాయణ, గిడ్ల బాలయోగి, కోన ముక్తేశ్వరరావు, కాళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న పరిపాలనాధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు



సర్దార్ పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

కొత్తపేట: బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ పర్వాయ్ పాపన్నగౌడ్ 367 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపర్తి సూర్యచంద్రరావు స్వగృహంలో పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మట్టా వీరబాబు, దూనబోయిన నారాయణరావు, పిల్లి వెంకటరమణ, దంగేటి సాయి తదితరులు పాల్గొన్నారు.

● మినీ ఇంటర్వ్యూ



సక్రమంగా కార్పొరేషన్ ఇంటర్వ్యూలు

పి.వీణాదేవి,ఎంపీడీవో, కొత్తపేట

● కార్పొరేషన్ల ఇంటర్వ్యూలకు సంబంధించి ఎన్ని రోజులు నిర్వహిస్తారు?

కాపు, ఎస్సీ,బీసీ, ఎస్టీ, మైనారిటీల అభ్యర్థులకు 16, 17, 18,19 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తాం

●మండలంలో ఉన్న అన్ని బ్యాంకుల అధికారులు హాజరుకావాల్సి ఉందా?

బ్యాంకు అధికారుల సౌకర్యార్థం ఒక్కో బ్యాంకును ఒక్కరోజే అభ్యర్థులను ఇంటర్వ్యూలు చేసేలా ప్రణాళిక ప్రకారం నిర్వహిస్తున్నాం.

●అభ్యర్థులు పూర్తి స్థాయిలో హాజరవుతున్నారా?

85నుంచి 90శాతం అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరవుతున్నారు.

●ఏ ప్రాతిపదికన అర్హులను ఎంపికచేస్తారు?

దరఖాస్తులో వారుపెట్టుకున్న యూనిట్లు, వారికున్న అవగాహన, ఇంటర్వ్యూ ద్వారా తెలుసుకుని మండల స్క్రీనింగ్‌కమిటీ ద్వారా గ్రామాల జన్మభూమి కమిటీల పర్యవేక్షణలో అర్హులను గుర్తించి ప్రభుత్వ నిబంధనల మేరకు ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.

● కొత్తపేట

దళితుల ఆందోళన

ఆత్రేయపురం: మండలపరిధిలోని ర్యాలి అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం దళితులు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. దళితులను అగౌరవ పరిచే విధంగా మంత్రి వ్యవహరించిన తీరుపై ధ్వజమెత్తారు. జూపూడి ప్రభాకరరావు, కారెం శివాజీలు ఈ సంఘటనపై నోరు విప్పకపోవడంతో దళితయూత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రిని తక్షణమే బర్తరఫ్ చేయాలని, తద్వారా అట్రాసిటీ కేసునమోదు చేయాలని డిమాండు చేశారు. ఈ ఆందోళన మండల వైసీపీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు కప్పల శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగింది. రాజేంద్ర ప్రసాద్, మధుసూధనరావు, ప్రసాద్, వంశీ వర్మ తదితరులు పాల్గొన్నారు.



● సినిమా గైడ్

రావులపాలెం:

అక్షర-1	ఆనందోబ్రహ్మ
అక్షర-2	లై
పద్మశ్రీ	జయ జానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి

అరటి మార్కెట్ యార్డులో రాజ్యమేలుతున్న దళారీలు!

రావులపాలెం రూరల్: రావులపాలెం అరటి మార్కెట్ యార్డులో దళారీ వ్యవస్థ రాజ్యమేలడంతో గిట్టుబాటు ధర లభించక నష్టాలను చూస్తున్నామని పలువురు రైతులు వాపోతున్నారు. ఇక్కడ అరటి మార్కెట్‌లో గెలలను కొనుగోలు చేసేందుకు ఇతర రాష్ట్రాల నుంచి, జిల్లాల నుంచి, వ్యాపారులు వచ్చి పోటీపడి మరీ గెలలు కొనుగోలు చేసేవారు. సీజన్‌తో సంబంధం లేకుండా రైతుకు మద్దతు ధర లభించేది. అయితే నేడు ఆ పరిస్థితికి పూర్తి భిన్నంగా స్థానికంగా ఉన్న దళారీ వ్యవస్థ ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వ్యాపారులను అడ్డుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. సీజన్‌లో మాత్రమే అరటి గెలకు కొద్దిపాటి ధర లభిస్తుంది. ఇక్కడ దళారులు నిర్ణయించిన ధరలకు రైతుల దగ్గర గెలలను కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు ఎగుమతులు చేస్తూ లక్షలు ఆర్జిస్తున్నారు. కనీస మద్దతు .ధర కూడా లభించక, అయిన కాడికి అమ్ముకుని రైతులు తిరుగుముఖం పడుతున్న సందర్భాలు రావులపాలెం అరటి మార్కెట్ యార్డులో నిత్యకృత్యమైంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు రైతుకు కనీస గిట్టుబాటు ధర లభించే విధంగా చర్యలు తీసుకోవాలని అరటి రైతులు కోరుతున్నారు.



రావులపాలెం అరటిమార్కెట్‌యార్డులో విక్రయాలు సాగిస్తున్న రైతులు

నూరుశాతం రాయితీపై జింక్, జిప్సమ్

కొత్తపేట:వరిలో సూక్ష్మ పోషక లోపాల నివారణకు నూరుశాతం రాయితీపై జింక్, జిప్సమ్, బోరాన్ పంపిణీ చేయనున్నట్టు వ్యవసాయాధికారి వై.మధుబాబు తెలిపారు. రైతులు తమ భూసార పరీక్షా ఫలితాల కార్డును తీసుకుని ఆధార్‌కార్డుతో వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. వరిచేల గట్లపై కందులు పం డించేందుకు కందులు సిద్ధంగా ఉన్నా యని, దీనిని బయోమెట్రిక్ విధానం ద్వారా పంపిణీ చేస్తామన్నారు. మండల పరిధి మోడేకుర్రు, పలివెలలో చంద్రన్న రైతుక్షేత్రం నిర్వహించారు. సమావేశంలో వ్యవసాయాధికారి మధుబాబు మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంట పిలకలు పెట్టే దశలో ఉందని, నీటియాజమాన్యం ఒక అంగుళం చొప్పున పొలంలో ఉంచాలన్నారు. అలాగే రెండవదఫా నత్రజని ఎరువు వేప పిండి రూపంలో వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు జి.కృష్ణమోహన్, ఎంపీఈవోలు సురేష్, రమణ, దుర్గ, రైతులు ఎరకా రామకృష్ణ, దుళ్ల శ్రీనివాసరావు, బొక్కా వెంకటేశ్వరరావు, వాసంశెట్టి రామకృష్ణ, కేతా వీరవెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయాధికారి వై.మధుబాబు



వసంతవాడలో రైతులకు సూచనలందిస్తున్న దృశ్యం

సహకార సంఘాల ద్వారా రైతులకు రుణాలందించాలి

ఆత్రేయపురం: సహకార సంఘాల ద్వారా రైతుల అభివృద్ధికి ఎన్నో చర్యలు చేపడుతున్నట్టు సహాకార విద్యాధికారి ఆదిమూలం వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లొల్ల, వసంతవాడ సహకార సంఘాల్లో సహకార విద్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంఘంలో సభ్యులను పెంచుతూ అభివృద్ధి బాటలో నడవాలన్నారు. సూపర్‌వైజర్ ముదునూరి లక్ష్మీపతిరాజు, పైడికొండల శేషారావు, గాదిరాజు రామకృష్ణంరాజు, సాధనాల రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రతి చిన్నారికి వ్యాక్సిన్ అందించాలి

రావులపాలెం రూరల్: అంటువ్యాధులు ప్రబలకుండా ప్రతి చిన్నారికి ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని సర్పంచ్ కుడుపూడి వెంకటేశ్వర్లు అన్నారు. పొడగట్లపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం గోపాలపురం పీహెచ్‌సీ వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో మిజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని సర్పంచ్ కుడుపూడి వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ గోపిశెట్టి సత్తిపండు ప్రారంభించారు.

ఘనంగా అమ్మవారికి పూజలు

రావులపాలెం రూరల్: శ్రావణమాస పర్వదినాల్లో అత్యంత ప్రాముఖ్యమైన శుక్రవారం రావులపాలెం మండలంలోని అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సామూహిక కుంకుమార్చన, అమ్మవారికి అభిషేకాలు, నీరాజన మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

కొత్తపేట: మండలంలో ఎస్సీ, బీసీ, కాపు కార్పొరేషన్, మైనారిటీ ఎస్టీ కార్పొరేషన్లకు సంబంధించిన రుణాలకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం మండల పరిషత్ ప్రాంగణంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండల స్క్రీనింగ్ కమిటీ పర్యవేక్షణలో ఎంపీడీవో పి.వీణాదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఇంటర్వ్యూలకు సంబంధించి 647 దరఖాస్తుదారులకుగాను ఆయా కార్పొరేషన్లకు సంబంధించి 440మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరైనట్టు ఎంపీడీవో తెలిపారు. ఎంపీపీ రెడ్డి అనంతకుమారి, జడ్పీటీసీ సభ్యుడు ధర్నాల రామకృష్ణ, బండారు వెంకటసత్తిబాబు, కోరం జయకుమార్, కంఠంశెట్టి శ్రీనివాసరావు, రెడ్డి మోహన్, ఈవోపీఆర్డీ ఓవీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.



అభ్యర్థుల నుంచి వివరాలు తీసుకుంటున్న బ్యాంకు అధికారులు

ప్రకృతి వ్యవసాయం రైతులకు ఎంతో మేలు

ఆత్రేయపురం: ప్రకృతి వ్యవసాయం రైతులకు ఎంతో మేలు చేకూరుస్తుందని డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కుదప కృష్ణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం అం కంపాలెంలో ప్రకృతి వ్యవసాయంపై క్లస్టర్‌ను ఏర్పాటు చేశారు. ప్రకృతి సాగులో రాజీలేని సూత్రాల్లో ఒకటైన వరి ఊడ్చిన తర్వాత పది రోజుల్లో పంట పొలాల్లో పక్షిస్థావరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పైరులో ఆశించిన శత్రు పురుగులను పక్షులు తొలగిస్తూ సాగుకు ఎంతో మేలు చేకూరుస్తుందని సీఆర్‌పీలు శోభన్‌బాబు, వెంకటరమణ తెలిపారు.

బంగారు ఆభరణాల దొంగ అరెస్టు

రావులపాలెం రూరల్: చెడు వ్యసనాలకు బానిసె దొంగతనాలకు పాల్పడుతున్న ఒక వ్యక్తిని అరెస్టుచేసి అతని వద్దనుంచి బంగారు ఆభరణాలు, రూ.56,500లు నగదు స్వాధీనం చేసుకున్నట్టు రావులపాలెం ఎస్ఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో సీఐ బి.పెద్దిరాజు వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రావులపాలెం కొత్తకాలనీకి చెందిన కర్రి విశ్వనాథరెడ్డి తాపీపని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే తాగుడుకు బానిసై అప్పుల పాలయ్యాడు. ఇదిలా ఉండగా నిందితడి భార్య కర్రి నాగమణి వాడపల్లి వేంకటేశ్వరస్వామి గుడిలో వంట ^పని పనిచేస్తున్న హుస్సేన్‌బేగం కుమార్తె పెళ్లినిమిత్తం ఆమె దాయమని ఇచ్చిన రూ.లక్ష ఇంట్లో బీరువాలో దాచింది. నిందితుడు భార్య ఇంట్లోలేని సమయం చూసి తనకు తానే కర్రతో తలపై కొట్టుకుని ఇంట్లో బీరువాలో నగలు, నగదు అపహరించాడు. కాగా ఎవరో ముగ్గురు అపరిచిత వ్యక్తులు వచ్చి తనకు మత్తుమందు పెట్టి తలపై కొట్టి బంగారు ఆభరణాలు దోచుకుపోయినట్టు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసునమోదు చేశారు. డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని శుక్రవారం అరెస్టు చేసి అదుపులోకి తీసుకుని విచారించగా నగలు, నగదు తానే అపహరించినట్టు పేర్కొన్నాడు. దీంతో నిందితుడిని కొత్తపేట కోర్టుకు తరలించి రిమాండు విధించినట్టు ఆయన తెలిపారు.



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ బి.పెద్దిరాజు

అమ్మవారి ఆలయాల్లో పూజలు

ఆత్రేయపురం: శ్రావణ శుక్రవారం ఆఖరిరోజు కావడంతో ప్రసిద్ధిగాంచిన అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లమ్మ, మహాలక్ష్మి అమ్మవార్ల ఆలయాల్లో కుంకుమార్చన నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం, ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయాలు భక్తజనంతో కిటకిటలాడాయి. శనివారం ఆలయానికి తరలి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.





ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ

ఆత్రేయపురం: ఆత్రేయపురం శివారు నరసన్నపేటలో శుక్రవారం హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం కనులపండువగా నిర్వహించారు. గోదావరి సిద్ధాంతి ఆధ్వర్యంలో ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. నీరాజన మంత్రపుష్పం, పుణ్యాహవచనం, పూర్ణాహుతి, యంత్రప్రతిష్ఠాపన నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఏర్పాట్లు నిర్వహించారు.



సైన్సు ఎగ్జిబిషన్

ఆత్రేయపురం: విద్యార్థులు సైన్సులో ప్రావీణ్యతను పొందాలని సైన్సు ప్రచారకుడు ఉండవల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం పేరవరం జడ్పీ హైస్కూలులో విద్యార్థులకు సైన్సుపై అవ గాహన కల్పించారు. అభ్యుదయ రైతు ముళ్లపూడి సత్యనారాయణ సహకారంతో ఈకార్యక్రమం నిర్వహించారు. ఆత్రేయపురం, వాడపల్లి, లొల్ల, ర్యాలి, వెలిచేరు హైస్కూల్స్ నుంచి వందల సంఖ్యలో విద్యార్థులు సైన్సు ప్రదర్శనలో పాల్గొన్నారు కార్యక్రమంలో ఎంపీపీ వాకలపూడి వెంకటకృష్ణారావు, టీడీపీ మండల అధ్యక్షుడు ముళ్లపూడి భాస్కరరావు, సర్పంచ్ బెజవాడ హిమబిందు, విద్యాకమిటీ చైర్మన్ బెజవాడ శ్రీనివాస్, చిటికెన సత్యనారాయణ, హెచ్‌ఎం రాధారాణి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మార్ టీకాలు పూర్తి

ఆలమూరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మార్ టీకాలు పూర్తి చేసినట్టు పెదపళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారి ఆర్.సుదర్శన్‌బాబు తెలిపారు. మండలంలో 13,197మందికి టీకాలు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు మండలంలో 11,800 మందికి టీకాలు వేసినట్టు తెలిపారు.

మండపేట పట్టణంలోని వీర్రాజు నగర్‌లో నిర్మిస్తున్న ఆల్ ఫర్ హౌసింగ్ పథకంలో ఎంపికైన లబ్ధిదారులు తమ వాటా సొమ్మును జమ చేసేందుకు క్యూ కట్టారు...
- మండపేట





సమావేశంలో మాట్లాడుతున్న డీఈఈ చంద్రశేఖర్

'ఇళ్ల నిర్మాణాల వేగవంతానికి కృషి చేయాలి'

రాయవరం: గ్రామాల్లో గృహనిర్మాణాల వేగవంతానికి వీఆర్వోలు కృషి చేయాలని గృహనిర్మాణశాఖ డీఈఈ ఎస్.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం రాయవరం తహసీల్దారు కార్యాలయం వద్ద డిప్యూటీ తహసీల్దారు టి.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో వీఆర్వోల సమావేశం నిర్వహించారు. డీఈఈ మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహనిర్మాణపథకం, ప్రధానమంత్రి ఆవాస్‌యోజనలో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇళ్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలో 1641 గృహాలు మంజూరుకాగా రాయవరం మండలానికి 414 ఇళ్లు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ మెహర్‌బాబా, వీఆర్వోలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల జాప్యంపై ఎమ్మెల్యే ఆగ్రహం

మండపేట: పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో జాప్యం జరగడంపై ఇంజనీరింగ్ అధికారులపై ఎమ్మెల్యే వేగుళ్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వరప్రకాష్ అధ్యక్షతన మున్సిపల్ సమావేశం జరిగింది. పానల్ కమిటీ ఏర్పాటుపై చర్చించారు. కమిటీలో సభ్యుడనై కూడా గుర్తింపు లేకుండా పోయిందంటూ టీడీపీ కౌన్సిలర్ చుండ్రు చిన సుబ్బారావు చౌదరి ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వేగుళ్ల మాట్లాడుతూ పట్టణంలోని అంకసాని చెరువు పార్కుపై ప్రశ్నించారు. నవంబర్‌కల్లా పార్కు పనులు పూర్తి చేస్తామని డీఈ కనకారావు చెప్పారు. మత్స్యకారులు, రైతులు చెరువులో నీరు లేక ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. వైసీపీ సభ్యుడు రెడ్డి రాధాకృష్ణ మాట్లాడుతూ పట్టణంలోని బూరుగుంట చెరువు నీరు కలుషితమైందని, నీరు మార్చాలని కోరారు. పట్టణంలో లైట్లు వెలగడం లేదని సభ్యులు ఆరోపించారు. కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకునేలా కౌన్సిల్ తీర్మానం చేసింది. టీడీపీ కౌన్సిలర్ సుబ్బారావు చౌదరి మాట్లాడుతూ పట్టణంలో ఆదర్శ హెల్పింగ్ సంస్థ నిరుపేదలు, అనాథలకు భోజనం పెట్టేందుకు షెడ్ లేక ఇబ్బంది పడుతోందని, స్థలం కేటాయించాలని కోరారు. రథం గుడి సెంటర్ రోడ్డు వెడల్పులో తొలగించిన పాఠశాల భవనాన్ని, పార్కింగ్ స్థలం పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అందరికీ ఇళ్ల పథకంలో భాగంగా శనివారంతో గడువు ముగుస్తుందని కమిషనర్ కన్యాకుమారి చెప్పారు. సమావేశంలో వైస్ చైర్మన్ గడి సత్య వతి, కౌన్సిలర్లు చుండ్రు రాంబాబు, వాసా రవికిరణ్, బండి గోవిందు, అత్తిలి సత్యనారాయణ, చింతల రాజేశ్వరి, శిరంగు జ్యోతి, లంకలపల్లి రాంబాబు, వైసీపీ సభ్యులు ధనలక్ష్మి, రమణ, బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేగుళ్ల



నవావరణహోమం పూర్ణహుతి నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా నవావరణ అర్చన, హోమం

రాయవరం: వెదురుపాక విజయదుర్గాపీఠం 45వ వార్షికోత్సవం పురస్కరించుకుని శుక్రవారం విజయదుర్గమ్మకు నవావరణ అర్చన, హోమం వైభవంగా నిర్వహించారు. నెల్లూరు జిల్లా గూడూరుకు చెందిన హిందూ ధర్మపరిరక్షణ ట్రస్టు జిల్లా కో ఆర్డినేటర్ కోట సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి సహస్రనామ కుంకుమార్చన చేశారు. అనంతరం నవగ్రహపూర్వక మహానవావరణహోమం జరిపి హోమ పూర్ణహుతిని జరిపారు. అనంతరం భక్తులకు నవావరణహోమం విశిష్టతను వివరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తున్న భక్తులు

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

కపిలేశ్వరపురం: మండలంలోని పలుగ్రామాల్లో వరలక్ష్మీ దేవీ వ్రతాన్ని మహిళలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కలశాలలో అమ్మవారిని ఏర్పాటు చేసుకుని నైవేద్యాలు సమర్పించి పూజలు చేశారు. అనంతరం ఆలయాలను సందర్శించి అమ్మవార్లను దర్శించుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చాలంటూ పూజలు నిర్వహించి దీర్ఘసుమంగళిగా వర్ధిల్లాలంటూ కోరుకున్నారు.

చంద్రన్న ప్రీ మోడల్ స్కూల్స్‌తో మెరుగైన విద్య





ప్రీ స్కూల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ల, బయటకు వస్తున్న చిన్నారులు

ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వర రావు

మండపేట: పేద పిల్లలకు మెరుగైన విద్యను అందించాలన్న ఆశయంతో సీఎం నారా చంద్రబాబునాయుడు అంగన్‌వా డీ కేంద్రాలను చంద్రన్న ప్రీ స్కూల్స్‌గా మార్పు చేసి అధునాతన వసతులు కల్పించారని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అ న్నారు. పట్టణంలోని ప్రకాశం, పటేల్, బాపూజీ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన స్కూల్స్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. మండపేటలో ఒక్కొక్క కేంద్రాన్ని రూ.4 లక్షలతో ఆధునికీకరించారు. దాతల సహకారం కూడా తీసుకుని మోడల్ స్కూల్స్‌ను సుందరీకరిస్తున్నామని చైర్మన్X శ్రీవర ప్రకాష్ అన్నారు. పాఠశాలల గోడలపై ఆయిల్ పెయింట్ చిత్రాలు, కార్పొరేట్ స్థాయి వసతులు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గడి సత్యవతి, కౌన్సిలర్లు చుండ్రు రాంబాబు, మం దపల్లి దొరబాబు, బండి గోవిందు, చింతల రాజేశ్వరి, నాయుడు ప్రభావతి, ఏలుబండి సత్యవతి, డీఈ కనకారావు, ఏఈ దుర్గా ప్రసాద్ ఎర్రా రాజశేఖర్, సీడీపీవో విజయేశ్వరి, హెచ్ఎం అనసూయ, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

కపిలేశ్వరపురం: ఎస్సీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల రుణాలకు సంబంధించి శుక్రవారం లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ ప్రతాప్ ఆధ్వర్యంలో కొత్తపేట ఆంధ్రాబ్యాంకు ఫీల్డ్ ఆఫీ సర్ జి. ఎల్లయ్య సమక్షంలో అన్ని కార్పొరేషన్లకు సంబంధించి 80 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ త్యాగరాజు ఆధ్వర్యంలో కోరుమిల్లి పంజాబ్ నేషనల్ బ్యాంకు మేనేజర్ జి. లక్ష్మీనారాయణ సమక్షంలో 422 మందికి ఇంటర్వ్యూలు జరిపారు. కార్యక్రమం లో కోరుమిల్లి సర్పంచ్ సలాది వీరబాబు, ఎంపీటీసీ పంచగట్ల సోమేశ్వర్రావు, తదితరులు పాల్గొన్నారు.

మండపేటలో భారీ వర్షం

మండపేట: పట్టణంలో శుక్రవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి వాతావరణం చల్లగా ఉండడంతో మధ్యాహ్నానికి వర్షం ప్రారంభమైంది. ప్రజలు, చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాతావరణం చల్లబడడంతో ప్రజలు ఊరట చెందారు.



వానైనా తప్పదు వ్యాపారం..



అమ్మకూ వర్షమంటే ఇష్టం..



వర్షంలో స్నేహ గీతం

వడివడిగా అడుగులు



● సినిమా గైడ్

మండపేట	
సత్యశ్రీ	లై
రాజారత్న	జయ జానకి నాయక
రాజారత్న మినీ	లై
అంబికా	జయ జానకి నాయక
సప్తగిరి	నేనే రాజు నేనే మంత్రి
సప్తగిరి మినీ	నేనే రాజు నేనే మంత్రి
కృష్ణ	...
విజయమహల్	ఫిదా
కపిలేశ్వరపురం	
అంగర:శ్రీభీమేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
శ్రీవెంకట మాణిక్యాంబ	లై



అంగరలో శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ శ్రీనివాస్

క్రీడామైదానం అభివృద్ధికి శంకుస్థాపన

కపిలేశ్వరపురం: మండలంలోని అంగర ఉన్నత పాఠశాలలో క్రీడామైదానం అభివృద్ధికి శుక్రవారం సర్పంచ్ బట్టా షణ్ముఖ శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ 2.66 లక్షలతో క్రీడామైదానం అభివృద్ధి చేసి అందులో వాలీబాల్, కబడ్డీ, కోకో కోర్టులను ఏర్పాటు చేయనున్నారు. సర్పంచ్ షణ్ముఖ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యాభివృద్ధే లక్ష్యంగా ప్రభు త్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సూరంపూడి సత్యనారాయణ, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో అనూష, జేఈ కనకలత, హెచ్ఎం కె. ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

కశ్యప పథకం పునఃప్రారంభం

ఐ.పోలవరం: బ్రాహ్మణ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బీద బ్రాహ్మణులకు అమలు చేస్తున్న కశ్యప పింఛను పథకం పునఃప్రారంభమైనట్టు కార్పొరేషన్ ముమ్మిడివరం నియోజకవర్గ కోఆర్డినేటర్ నాగాభట్ల రవిప్రసాద్‌శర్మ తెలిపారు. అర్హులైన బీద బ్రాహ్మణ కుటుంబాలు ఈ పథకం ద్వారా రూ.వెయ్యి పెన్షన్ అందిస్తారన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కశ్యప పథకానికి సంబంధించి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతోపాటు ఆధార్, బ్యాంకు ఖాతా జిరాక్స్‌తో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని రవిప్రసాద్‌శర్మ ఒక ప్రకటనలో తెలిపారు.

సమీకృత వ్యవసాయమే మేలు

ముమ్మిడివరం: రైతులు సమీకృత వ్యవసాయ విధానం చేపట్టడం ద్వారా అదనపు ప్రయోజనాలు పొందవచ్చునని ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ టి.పద్మజ సూచించారు. ముమ్మిడివరం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. సమీకృత వ్యవసాయ విధానంలో రైతులు పశుపోషణ, చేపల పెంపకం, ఉద్యాన పంటల పెంపకం వంటి విధానాలు పాటించడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చునన్నారు. ఆత్మ డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ పీవీఎస్ నాగాచారి మాట్లాడుతూ వరినాట్లు వేసే విధానంలో యంత్రాలతో నాట్లు వేయడం వల్ల ఖర్చు, సమయం ఆదా అవుతుందన్నారు. ఏడీఏ ఎంఏ షంషీ మాట్లాడుతూ వ్యవసాయశాఖ ద్వారా అమలయ్యే అన్ని కార్యక్రమాలను ఇంటర్నెట్‌లో అనుసంధానం చేశామన్నారు. పంటలకు ఆశించే తెగుళ్లు, వాటి నివారణ వంటి విషయాలను ఫోన్‌లో తెలుసుకోవచ్చునన్నారు. ఏవో వై.మధుకుమార్ మాట్లాడుతూ ఈనెల 25 నుంచి సామూహిక ఎలుకల నివారణ చేపడతామన్నారు. కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి పి.అమర్‌నాథ్, ఆత్మ అధికారులు పి.లక్ష్మీదుర్గ, కె.కౌసల్య, ఏఈవో పి.శ్రీనివాసరావు, మత్స్యశాఖ అధికారిణి మీనాకుమారి, ఎంపీహెచ్ఈవోలు, ఆత్మ సిబ్బంది పాల్గొన్నారు.



సమీకృత వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న ఆత్మ పీడీ పద్మజ





మురమళ్లలో జరిగిన సామూహిక వరలక్ష్మీ వ్రతాల్లో పాల్గొన్న మహిళలు. వరలక్ష్మీ వ్రతాల్లో భాగంగా అర్చకస్వాముల పూజలు

వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

ఐ.పోలవరం: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని మురమళ్ల భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయం ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఈ పూజలకు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఆలయ పురోహితులు నాగాభట్ల రామకృష్ణమూర్తి వినాయకపూజ, అష్టోత్తర వరలక్ష్మీకలశపూజ, మంత్రపుష్పం వంటి పూజలు నిర్వహించారు. సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలకు దేవస్థానం ఉచితంగా పూజా సామగ్రి, రవికెల గుడ్డ, వరలక్ష్మీ రూపులు బహూకరించారు. దేవస్థానం చైర్మన్ జంపన బాబు, ఈవో వై.సత్యనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ కరారి శ్రీనివాసరాజు, వేదపండితులు గంటి సుబ్రహ్మణ్యశర్మ, జగతా చిట్టిబాబు, ధర్మకర్తల మండలి సభ్యులు కాశే సహదేవుడు, దూళిపూడి సత్యనారాయణ, గ్రంధి రామలింగేశ్వరరావు, ఆకెళ్ల సుబ్రహ్మణ్యశర్మ, నడింపల్లి గణపతిమూర్తి వర్మ, పేటేటి సుబ్బారావు పాల్గొన్నారు.

తాళ్లరేవు: పి.మల్లవరం శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆఖరి శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఘనంగా నిర్వహించారు. దేవస్థానం కమిటీ చైర్మన్ దూళిపూడి సుబ్బారావు ఆధ్వర్యంలో అర్చకులు సామూహిక పూజలను చేశారు. వరలక్ష్మీ వ్రతాల్లో వివిధ గ్రామాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



తాళ్లరేవు మండలం పి.మల్లవరం దేవాలయంలో పూజలు చేస్తున్న మహిళలు



సమావేశంలో మాట్లాడుతున్న మండలాధ్యక్షుడు

కష్టపడి పనిచేసే వారిని పార్టీ గుర్తిస్తుంది

తాళ్లరేవు: కష్టపడి పనిచేసే కార్యకర్తలను పార్టీ గుర్తిస్తుందని మండల అధ్యక్షుడు దున్నా సత్యనారాయణ అన్నారు. శుక్రవారం తాళ్లరేవు లయన్స్ క్లబ్ హాలులో టీడీపీ మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఎంపీపీ టేకుమూడి అనంతలక్ష్మి అధ్యక్షతన జరిగింది. మండల అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రం ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థవంతంగా పరిపాలన అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సీనియర్ కార్యకర్త సంగాడి దర్మారావు, ఎంపీపీ టేకుమూడి అనంతలక్ష్మి ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా మోనటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీ సభ్యుడు దూళిపూడి వెంకటరమణ, జడ్పీటీసీ పొన్నమండ రామలక్ష్మి, సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్, నాయకుడు టేకుమూడి లక్ష్మణరావు, మాజీ చైర్మన్ వుంగరాల వెంకటేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షులు పెసింగి ఈశ్వరరావు, వుంగరాల కృష్ణ, అల్లూరి రామకృష్ణంరాజు, దేవస్థానం కమిటీ చైర్మన్లు కెవిరి సత్యనారాయణమూర్తి, కాశి గోవిందరాజు, గాలి వీరభద్రరావు, ప్రధాన కార్యదర్శి వాడ్రేవు వీరబాబు, సొసైటీ అధ్యక్షుడు కొప్పిశెట్టి లక్ష్మయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు జిత్తుక శ్రీనివాసరావు, మహిళా నాయకురాల్లు పెమ్మాడి కృష్ణవేణి, పాలెపు జయలక్ష్మి, కాపూరి సత్యనారాయణ, కట్టా త్రిమూర్తులు, చేదూరి అరవింద్, మోర్త భైరవమూర్తి, బోయిడి వేణుగోపాల్, యేరుపల్లి వీరన్న పాల్గొన్నారు.

స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

అంతర్వేది: శ్రావణమాసం సందర్భంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం కిటకిటలాడింది. వేకువజాము నుంచి స్వామివారికి నిత్యం జరిగే కైంకర్యాలు, సుదర్శన హోమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పూజలు చేశారు. పరిసర ప్రాంతాల్లో ఉన్న శివాలయం, వశిష్ఠాశ్రమం, సాగర సంగమ తీరాల్లో పలువురు సందడి చేశారు.



అనాతవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి

ముమ్మిడివరం: ప్రాణాంతక వ్యాధుల నుంచి చిన్నారులు రక్షణ పొందేందుకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. ముమ్మిడివరం మండలం అనాతవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తట్టు, రూబెల్లా వ్యాక్సిన్‌ను విద్యార్థులకు వేశారు. ప్రధానోపాధ్యాయుడు జి.సూర్యప్రకాష్ అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఎంఆర్ వ్యాక్సిన్ వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. తొమ్మిది నెలలు నిండి 15ఏళ్లలోపు వారంతా ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ సత్తాల నాగరాజు, ఎంపీటీసీ గుబ్బల తాతబ్బాయి, వాసంశెట్టి పట్టాభిరామయ్య, వడ్లమాని ప్రసాద్, నిమ్మితి చిరంజీవి, దడాల మూర్తి, వైద్య సిబ్బంది రామకృష్ణ, వి.శ్యామల, వి.మంగాలక్ష్మి, ఐఎస్ మల్లేశ్వరరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయ రికార్డుల పరిశీలన

తాళ్లరేవు: తహసీల్దార్ కార్యాలయంలో కాకినాడ ఆర్డీవో ఎల్.రఘుబాబు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. రికార్డులు, ఆఫీసు రిజిష్టర్లు, వీఆర్‌లు పరిశీలించారు. 1420 ఫసలీ జమాబందీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో ప్రభుత్వం పేదలకు మంజూరు చేసిన పీఎంఏవై గృహాలను వీఆర్వోలు కట్టించే బాధ్యతలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్. జోసఫ్, డిటీ కృష్ణకుమారి, ఎంఆర్ఐ కె.కేశవవర్మ, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆర్డీవో రఘుబాబుకు ఫిర్యాదు చేస్తున్న వృద్ధురాలు

న్యాయం చేయాలని వృద్ధురాలి వినతి

తాళ్లరేవు: 216 జాతీయ రహదారి అధికారులు రోడ్డు కోసం తీసుకున్న దానికంటే అదనంగా భూమిని రోడ్డులో కలిపేస్తున్నారని వృద్ధురాలు నీలం సత్యవతి న్యాయం చేయాలంటూ శుక్రవారం కాకినాడ ఆర్డీవో ఎల్.రఘుబాబుకు ఫిర్యాదు చేసింది. ఆమె మాట్లాడుతూ తమ భూమిని సర్వే చేయాలని ఆన్‌లైన్ ఎఫ్ లైన్‌లో దరఖాస్తు చేస్తే సర్వే అధికారులు మ్యాప్, స్కెచ్‌లు లేవని సర్వేచేసి రిపోర్టును ఇవ్వలేదని ఐదు నెలలుగా తిప్పిస్తున్నారని ఆరోపించారు. ఆర్డీవో స్పందిస్తూ ఆ భూమిని సర్వేచేసి బాధితురాలుకి 85 సెంట్లు చూపించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్.జోసఫ్, డిటీ కృష్ణకుమారి, సర్వేయర్ యేసుదాసు, ఎంఆర్ఐ కెకె. వర్మ పాల్గొన్నారు.



స్మార్ట్‌విలేజ్‌గా తీర్చిదిద్దేందుకు సహకరించాలి

మలికిపురం: రాజోలు నియోజకవర్గంలోని 64 గ్రామాలను స్మార్ట్‌విలేజ్ గ్రామాలుగా గుర్తిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకున్నందున జిల్లాలోని అధికారులు, స్మార్ట్‌విలేజ్ బృందం తీసుకునే కార్యక్రమాలకు సహకారం అందించాల్సిందిగా జిల్లా జాయింట్ కలెక్టర్ మల్లికార్జున కోరారు. శుక్రవారం మోరిపోడు రివర్‌సైడ్ ప్రాంగణంలో జిల్లాస్థాయి అధికారుల బృందం స్మార్ట్‌విలేజ్ టీమ్ బృందంతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రొఫెసర్ సొల్మన్‌డార్విన్ నేతృత్వంలో వారి బృందం చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. స్మార్ట్ బృందానికి చెందిన శ్రేయ మాట్లాడుతూ తాము గ్రామాల్లో తమ బృంద సభ్యులతో సర్వేచేసి గ్రామంలోని సమస్యలను గుర్తించి వారికి టెక్నాలజీ పరంగా ఉద్యోగకల్పన, ఆదాయం, వాణిజ్య అభివృద్ధి తదితర అంశాలపై చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. సమావేశంలో డీపీవో కుమార్, డీఆర్‌డీఏ పీడీ మల్లిబాబు, వ్యవసాయశాఖ జేడీ ప్రసాద్, డీఈవో అబ్రహంలతోపాటు జిల్లాస్థాయికి చెందిన పలువురు అధికారులు, ఆర్డీవో గణేష్‌కుమార్, తహసీల్దార్లు డీజే సుధాకరరాజు, శేషగిరిరావు, లక్ష్మీపతి, ఎంపీడీవోలు ప్రసాద్, చంద్రశేఖర్, ఎంపీపీలు గంగాభవాని, లక్ష్మీనరసన్న, మలికిపురం జడ్పీటీసీ భూదేవి లతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వినాయక చవితి ఉత్సవాలకు ముహూర్తం రాట

పెద్దాపురం: స్థానిక మెయిన్‌రోడ్‌లోని ఆంజనేయస్వామి గుడివద్ద వినాయక చవితిని పురస్కరించుకుని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ముహూర్తపు రాటను వేశారు. ఉదయం తొమ్మిది గంటలకు పురోహితుల వేద మంత్రాల మధ్య నెక్కంటి సాయి చవితి రాటను ప్రతిష్ఠించారు. పెద్దాపురం సీఐ ప్రసన్నవీరయ్య గౌడ్ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ ఏడాది చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి.సత్తిబాబు, కె.వీరన్న తదితరులు పాల్గొన్నారు.



కాండ్రకోటలో ఘనంగా గీతాపారాయణం

పెద్దాపురం రూరల్: మండలంలోని కాండ్రకోటలో స్థానిక సాయిబాబా మందిరం వద్ద భగవద్గీత ప్రచార సమితి ఆధ్వర్యంలో గీతాపారాయణం, ప్రవచనాలు, సంకీర్తన కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. సమితి వ్యవస్థాపకుడు మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో ఆధ్యాత్మికవేత్త పొక్కులూరి శ్రీరామచంద్రమూర్తి పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. విష్ణు, లలితా సహస్ర నామ పారాయణం చేశారు. లోక కల్యాణార్థం గీతాపారాయణం చేసినట్టు సమితి సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమితి ఆర్గనైజర్ పచ్చిపాల ప్రసాదరావు, సత్యకుమార్, సభ్యులు పెచ్చెట్టి నూకాలమణి, ముమ్మిడి జంగమయ్య, తాటిపర్తి సత్యనారాయణ, తాటికొండ వెంకటేశ్వరరావు, పార్శి చక్రరావు, నేతి వీరభద్రరావు, వాడ్రేవు బాబ్జి, పంచాది సత్యనారాయణ, తుమ్మూరి రాజా, తాటికొండ విజయకుమారి, నాయుడు ప్రకాశరావు, ఒబిలిశెట్టి వెంకటేశ్వరరావుపాల్గొన్నారు.

సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

పెద్దాపురం రూరల్ : మండల పరిధిలోని గ్రామాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కట్టమూరు కేశవ, పట్టాభిరామస్వామి దేవస్థానంలో వరలక్ష్మీ వ్రతాలను వైభవంగా నిర్వహించారు. కాండ్రకోట, దివిలి, తిరుపతి, వడలాడలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు.

23న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

పెద్దాపురం రూరల్: ఈ నెల 23న మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్టు ఎంపీ డీవో పల్లాబత్తుల వసంత మాధవి తెలిపారు. ఈ సమావేశం ఎంపీపీ గుడాల రమేష్ అధ్యక్షతన నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. మండలానికి చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు సమావేశానికి హాజరు కావాలని కోరారు.

● సినిమా గైడ్

సామర్లకోట:

జయలక్ష్మి1	ఆనందో బ్రహ్మ
జయలక్ష్మి2	జయ జానకీనాయక
సత్యకృష్ణ	నేనే రాజు నేనే మంత్రి
విఘ్నేశ్వర	---

పెద్దాపురం:

లలిత	ఆనందోబ్రహ్మ
శ్రీలలిత	జయ జానకీనాయక
అరుణ	లై
వీరభద్ర	నేనే రాజు నేనే మంత్రి

ప్రభుత్వాసుపత్రిలో సమస్యల తిష్ట !

పరిష్కరించాలని పలువురి వినతి

సామర్లకోట: సామర్లకోట ప్రభుత్వాసుపత్రిలో సమస్యలు తిష్ట వేశాయి. సుమారు 60వేల పైబడి జనాభా గల సామర్లకోట ప్రభుత్వాసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని గతంలో ప్రజా ప్రతినిధులు హామీ ఇచ్చారు. ఆసుపత్రిలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. అయినప్పటికీ ఆసుపత్రి అభివృద్ధికి నోచుకోలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రిలో వైద్యం మెరుగుపడలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గర్భిణులు ఉండే గదిలో ఒక చిన్న లైటు, ఒక ఫ్యాన్ మాత్రమే పనిచేస్తున్నాయి. రెండు మంచాలపై ఆరుగురు గర్భిణులు ఫ్యాన్ కింద సేద దీరాల్సిన పరిస్థితి ఉంది. సాయంత్రం మూడు గంటలు దాటితే కనీస వైద్యం కూడా అందే పరిస్థితి లేదని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో పూర్తి స్థాయిలో వైద్యులు ఉన్నప్పటికీ, కొందరిని డిప్యూటేషన్ పేరిట ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు. ఆసుపత్రికి వెళ్లే రోడ్డులో గోతులు తవ్వి వదిలివేశారు. దీంతో రోగులు అవస్థ పడుతున్నారు. ఇప్పటికైనా సామర్లకోట ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించాలని పలువురు అధికారులను కోరుతున్నారు.


ఆసుపత్రిలో రోగుల అవస్థ

వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

సామర్లకోట: సామర్లకోట కుమారారామ భీమేశ్వరాలయంలో శ్రావణ మాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని మహిళలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రత పూజలు నిర్వహించారు. వేమూరి సోమేశ్వరశర్మ, కొంతేటి జోగారావు తదితర పండితుల మంత్రోచ్ఛారణ మధ్య పూజలు నిర్వహించారు. కార్యక్రమాన్ని ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీష్‌మోహన్, ఈవో పులి నారాయణమూర్తి సభ్యులు మహంకాళి వెంకట గణేష్, ఇమ్మంది వెంకటేశ్వరరావు, గొల్లపల్లి కామరాజు, బాడితమాని త్రిమూర్తులు, పడాల పుత్రయ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వ్రత పూజలలో పాల్గొన్న మహిళలకు బిక్కిన పరమేశ్వరసాయి సత్యనారాయణ దంపతులు వరలక్ష్మీ రూపులు అందజేశారు. ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీష్‌మోహన్ కుటుంబ సభ్యుల సౌజన్యంతో ప్రసాద వితరణ చేశారు. లక్ష్మీదేవి చిత్రపటాలను ఫోటోగ్రాఫర్ తామరపల్లి దివాకర్ అందజేశారు. పూజా సామగ్రి దేవాదాయశాఖ అధికారులు అందజేశారు. అన్నదాన ట్రస్టు ఆధ్వర్యంలో వేయి మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆర్వీ సుబ్బరాజు, అంజన్‌కుమార్, చంద్ర గోపాలకృష్ణ సేవలందించారు.


సామూహిక వరలక్ష్మి వ్రతాలు

'ఖాతాదారులకు మెరుగైన సేవలు'

సామర్లకోట: సామర్లకోట పట్టణంలో కాకినాడ కోపరేటివ్ టౌన్ బ్యాంకు బ్రాంచిగా సేవలందిస్తున్న టౌన్ బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తున్నట్టు టౌన్ బ్యాంక్ సీఈవో చెల్లుబోయిన సుగుణరావు తెలిపారు. సామర్లకోట టౌన్ బ్యాంక్ బ్రాంచి ఖాతాదారుల సమీక్షా సమావేశం శుక్రవారం సాయంత్రం స్థానిక అన్నపూర్ణ కల్యాణమండపంలో బ్రాంచి మేనేజర్ మేకా లక్ష్మణమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీఈవో మాట్లాడుతూ కాకినాడ కోపరేటివ్ టౌన్ బ్యాంక్ జిల్లా వ్యాప్తంగా 17 శాఖలుగా విస్తరించి రూ.656.75 కోట్లతో డిపాజిట్లు రూ.448.99 కోట్లతో రుణాలుతో వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సామర్లకోట బ్రాంచి పరిధిలో డిపాజిట్లుగా 22.65 కోట్లు రుణాలుగా 23.10 కోట్లతో వ్యాపార లావాదేవీలు 6868 మందితో ఖాతాదారులుగా ఉన్నారన్నారు. ఈ సభలో బ్రాంచి మేనేజర్ మేకా లక్ష్మణమూర్తి, సీహెచ్‌వీఎస్.జనార్దనరావు, కంటిపూడి సత్యనారాయణ పాల్గొన్నారు.

' కిర్లంపూడికి తరలిరండి '

పెద్దాపురం: ముద్రగడ పాద యాత్రను అడ్డుకుంటున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా 20వ తేది ఆదివారం కిర్లంపూడిలో ముద్రగడకు మద్దతుగా జరిగే నిరసన కార్యక్రమానికి తరలి రావాలని పెద్దాపురం నియోజక వర్గ కాపు జేఏసీ కన్వీనర్ మలకల చంటిబాబు అన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు కల్పించండి

సామర్లకోట స్టేషన్‌లో డీఆర్ఎం తనిఖీలు


సామర్లకోట రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న డీఆర్ఎం

సామర్లకోట:సామర్లకోటస్టేషన్‌లో డీఆర్ఎం ధనుంజయులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. స్టేషన్ మేనేజర్ ఎస్ఎస్‌వి.శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీల్లో డీఆర్ఎం ధనుంజయులు ప్లాట్‌ఫారాలు, రైల్వే స్టేషన్ పరిసరాలు, రైల్వే క్వార్టర్స్‌ను పరిశీలించారు. ప్రయాణికుల సదుపాయాలపై పలువురి నుంచి సమాచారాన్ని సేకరించారు. దివ్యాంగులు సైతం బుకింగ్ కౌంటర్ వద్దకు నేరుగా వీల్ ఛైర్‌తో వెళ్లి టిక్కెట్టు తీసుకొనే విధంగా సదుపాయాలు మెరుగుదల చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రైల్వే లోకో సిబ్బంది విశ్రాంతి తీసుకొనే వసతి గదులను క్యాంటీన్ సదుపాయాలను పరిశీలించారు. డ్యూటీ అనంతరం మూడు గంటలు విశ్రాంతి తీసుకొనేందుకు సామర్లకోట రైల్వే స్టేషన్‌ను ఎంపిక చేయడం పట్ల సిబ్బంది సమస్యలను లేవనెత్తారు. సిబ్బంది వాదనను పూర్తిగా ఆలకించిన డీఆర్ఎం లోకోపైలెట్ విశ్రాంతి గృహాన్ని మార్పు చేయాలని అధికారులకు సూచించారు. 1980 ముందు కాలంలో నిర్మించిన రైల్వే సిబ్బంది గృహాలు శిథిలావస్థకు చేరడంతో, శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టేలా అనే అంశాలపై సమీక్షించారు. ఎస్ ఎం చాంబర్‌లో సామర్లకోట రైల్వే యార్డు సిగ్నలింగ్ వ్యవస్థను మరింత మెరుగ్గా నిర్వహించాల్సిన చర్యలపై ఎస్ఎస్ఎంలతో డీఆర్ఎం సమీక్షించారు. ప్రయాణికులు ప్లాట్‌ఫారంపై వర్షాకాలంలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ రైల్వే మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు సామర్లకోట రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాల్లో డీఆర్ఎం పాల్గొన్నారు. సీనియర్ డీఓఎం చైతన్య, సీనియర్ డీసీఎం సహాలి, సీనియర్ డీఈఈ ప్రసాద్, సీనియర్ డీఈఎన్ రామారావు, ఏఈఎన్ మధు, రవికాంత్, రైల్వే భద్రతా అధికారులు పాల్గొన్నారు.

మద్యం సీసాల ధ్వంసం

సామర్లకోట: సామర్లకోట ఏపీ బీసీఎల్ మద్యం గోదాములో రూ.18లక్షల విలువైన ఇంపీరియల్ బ్లూ బ్రాండ్‌కు చెంది పాడైన మద్యం సీసాలను ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం ధ్వంసం చేశారు. 2016లో సామర్లకోట మద్యం డిపోకు కృష్ణా జిల్లా మీదుగా మద్యం లోడులో వస్తున్న లారీ ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదంలో చిక్కుకొంది. అప్పట్లో కొంత మద్యం పాడవగా మిగిలిన మద్యం తీసుకొని సామర్లకోట డిపోకు చేర్చారు. మద్యం నుంచి పొగవాసన రావడంతో కొందరు డీలర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ మద్యం నమూనాలను విశ్లేషణ నిమిత్తం విశాఖ లేబొరేటరీకి పంపారు. సేవించేందుకు పనికిరాదని నిర్ధారించినట్టు అధికారులు చెప్పారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సుమారు రూ.18 లక్షల వ్యయంచేసే 1100 కేసుల మద్యం ధ్వంసం చేశారు. డిపో మేనేజర్ దశమంతరావు, ఏఐఎస్ నాగబాబు, ఎస్ఐ ఆనందబాబు, ఇన్‌స్పెక్టర్ వరదరాజులు పాల్గొన్నారు. కాగా, ఈ నిల్వలకు చెంది కొంత మద్యం ఇప్పటికే చేతులు మారినట్టు సమాచారం ఉంది.

బిందు సేద్యంపై అవగాహన అవశ్యం

పెద్దాపురం: బిందు సేద్యంపై రైతులకు అవగాహన కల్పించాలని ఆర్‌డీవో వి.విశ్వేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం తన కార్యాలయంలో బిందు సేద్యంపై బిందు సేద్యం ప్రాజెక్టు డైరెక్టర్ టీవీ సుబ్బారావుతో కలిసి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ డివిజన్‌లోని 17వేల హెక్టార్ల సాగు భూమి ఉందన్నారు. ఈ ఏడాది రెండు వేల హెక్టార్లలో బిందు సేద్యం ఏర్పాటు చేయాలని నిర్దేశించి నట్టు తెలిపారు. ప్రాజెక్టు డైరెక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ బిందు సేద్యం ఎక్కువగా పెద్దాపురం డివిజన్‌లో అమలు చేయడానికి అవకాశాలు ఉన్నట్టు తెలిపారు. ప్రభుత్వం వివిధ పరికరాలను రాయితీలపై అందజేస్తున్నట్టు తెలిపారు. డివిజన్‌లో పెద్దాపురం, రంగంపేట, గండేపల్లి, కిర్లంపూడి, ప్రత్తిపాడు, రౌతులపూడి, శంఖవరం, ఏలేశ్వరం, తుని మండలాలలో బిందు సేద్యం చేయడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవభారత్ షుగర్ ఫ్యాక్టరీ తరఫున ఎస్.వెంకటేశ్వరరావు, ఆర్.సూర్యారావు, ఉద్యాన శాఖ అధికారి సిరిల్, ఏపీఎంఐపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న ఆర్‌డీఓ తదితరులు

పాముకాటుకు దింపు కార్మికుడి మృతి

అయినవిల్లి: పాముకాటుకు గురై దింపుకార్మికుడు మృతిచెందాడు. శుక్రవారం అయినవిల్లిలంకకు చెందిన నక్కా వెంకటేష్(32) కొబ్బరి దింపునకు ఇంటి నుంచి వెళ్తుండగా పాముకాటుకు గురయ్యాడు. తోటి దింపుకార్మికులు బాధితుడిని అమలాపురం ఆసుపత్రికి వైద్యం నిమిత్తం తరలించారు. మార్గమధ్యలోనే బాధితుడు మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసును దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ జానీబాషా తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి

పి.గన్నవరం రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తున్నామని ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి అన్నారు. పి.గన్నవరం మండల పార్టీ సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. సమావేశానికి మండలాధ్యక్షుడు ముచ్చెర్ల సాయి అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధి నిధులు రూ.2కోట్లు మంజూరయ్యాయని, వీటితో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. అనంతరం గ్రామాలవారీగా సమస్యలపై చర్చించారు. ఉచిత ఇసుకను అందుబాటులో తెచ్చేవిధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు పులపర్తి రవిబాబు, మట్టపర్తి రామకృష్ణ, చొల్లంగి సత్తిబాబు, ఆరుమిల్లి లాల్‌బాబు, సంసాని పెద్దిరాజు, కట్టా అబ్బు, శేరు శ్రీనుబాబు, యాండ్ర శ్రీనివాసరావు, కొండా వెంకటేశ్వరరావు, కుంపట్ల విష్ణుభగవాన్, కుసుమ ప్రసాద్, ఆరిమిల్లి లాల్‌బాబు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో సమస్యలపై దృష్టిసారించాలి

నియోజకవర్గంలోని మండల, గ్రామస్థాయిలో సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే పరిష్కరించడానికి నాయకులు కృషిచేయాలని ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి అన్నారు. పి.గన్నవరం నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హౌసింగ్ బిల్లులు త్వరితగతిన మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని పలువురు నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అలాగే ఎన్టీఆర్ గ్రామీణ పథకంతోపాటు ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకంలో కూడా ఇళ్లు మంజూరయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం మండలాలవారీగా సమస్యలపై నాయకులు చర్చించారు. కార్యక్రమంలో ఎంపీపీలు సలాది పుల్లయ్యానాయుడు, దాసరి సత్యనారాయణ, జడ్పీటీసీలు గంగుమళ్ల కాశీఅన్నపూర్ణ, విత్తనాల మాణిక్యాలరావు, సూదా బాబ్జీ, ముచ్చెర్ల సాయి, చిట్టూరి శ్రీనివాస్, మట్టపర్తి రామకృష్ణ, కట్టా అబ్బు, కొమ్ముల నాగబాబు పాల్గొన్నారు.



టీడీపీ మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పులపర్తి

అగ్నిప్రమాదంలో రెండు తాటాకిల్లు దగ్ధం

పి.గన్నవరం రూరల్: నరేంద్రపురం శివారు బూరుగుగుంటలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో రెండు తాటాకిళ్లు దగ్ధమయ్యాయి. బూరుగుగుంటలో గురువారం అర్ధరాత్రి విద్యుత్‌వైర్లు కొబ్బరాకుపై పడి ఏర్పడిన మంటలు వల్ల సమీపంలోని పులిదిండి చంద్రరావు, కాశి ధనలక్ష్మి తాటాకిళ్లు దగ్ధమయ్యాయి. ఐదు కుటుంబాల వారు నిరాశ్రయులు కాగా సుమారు రూ.1.50లక్షలు ఆస్తినష్టం వాటిల్లినట్టు రెవెన్యూ అధికారులు తెలిపారు. అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను అన్నివిధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే పులపర్తి అన్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసే తక్షణ సాయాన్ని వెంటనే అందించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యేతోపాటు తహసీల్దార్ డి.సునీల్‌బాబు, వీఆర్వోలు రాయుడు, కృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.

ఓపెన్‌స్కూలు ప్రవేశాలు 29తో ఆఖరు

మామిడికుదురు: రాష్ట్ర సార్వత్రిక విద్యాపీఠం ఓపెన్ స్కూలు 2017-18 విద్యాసంవత్సరంలో పదోతరగతి, ఇంటర్ పరీక్షలకు ఈ నెల 29 ఆఖరుతేదీ అని కోఆర్డినేటర్ మైలవరపు రవీంద్రనాథ్ తెలిపారు. ఈ అవకాశాన్ని వయోజనులు, విద్యార్థులు, అర్హత కలిగిన ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు మామిడికుదురు జడ్పీ ఉన్నత పాఠశాలలోను, అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎ.తిరుపతిరావు సెల్:9491385339ను సంప్రదించాలని కోరారు.

రుణాల ఎంపికకు ఇంటర్వ్యూలు

అంబాజీపేట: 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రుణాల కోసం దరఖాస్తు చేసుకొన్న ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు శుక్రవారం అధికారులు ఇంటర్వ్యూలను నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో పుల్లేటికుర్రు ఆంధ్రాబ్యాంక్ పరిధిలోని లబ్ధిదారులను ఇంటర్వ్యూ చేశారు. ఎంపీడీవో టి.ఎస్.విశ్వనాథ్, ఎంపీపీ దాసరి సత్యనారాయణ, బ్యాంక్ మేనేజర్ పి.రామోహనరావు, కమిటీ సభ్యులు పితాని కేశవరావు లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలను నిర్వహించారు.

అన్నదాన ట్రస్టుకు రూ.15వేల విరాళం

అయినవిల్లి: అయినవిల్లి సిద్ధివినాయక ఆలయంలో అన్నప్రసాద ట్రస్టుకు ఓ భక్తుడు విరాళం అందజేశారు. శుక్రవారం ముమ్మిడివరం మండలం అయినాపురానికి చెందిన దంతులూరి వెంకట సుబ్బరాజు విఘ్నేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన ప్రసాద ట్రస్టుకు రూ.15వేలు విరాళం అందజేశారు. దాతకు ఆలయ ప్రధానార్చకులు ఆశీర్వచనం చేసి స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ దాతను అభినందించారు.



సిద్ధివినాయక ఆలయంలో దాతకు చిత్రపటాన్ని బహూకరిస్తున్న దృశ్యం

పూర్వవిద్యార్థుల చొరవతో సదుపాయాలు

మామిడికుదురు: మామిడికుదురు జడ్పీ ఉన్నత పాఠశాలలో 1977లో పదో తరగతి చదివిన విద్యార్థుల చొరవతో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు సమకూరాయి. ఈ పాఠశాలలో సైకిల్‌షెడ్డు, డైనింగ్‌హాలు లేకపోవడంతో పలు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. దీనిని గమనించిన పూర్వవిద్యార్థులు విరాళాన్ని ఒక నిధిగా ఏర్పాటుచేసి ఆయా సదుపాయాలు కల్పించడానికి నడుంబిగించారు. రూ.4లక్షల వ్యయంతో స్కూలు ఆవరణలో సైకిల్‌షెడ్డు, డైనింగ్‌హాలును ఏర్పాటుచేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఆయా నిర్మాణాలను ఆగస్టు 15న ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు ప్రారంభించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ముందుకు వచ్చిన పూర్వవిద్యార్థులు బాజానీ, నయినాల గోపీ తదితరులను ఎమ్మెల్యేతోపాటు ఉపాధ్యాయులు, స్థానికులు అభినందించారు.

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

అంబాజీపేట: పాఠశాలల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సుంకర సత్యవేణి అన్నారు. స్థానిక జడ్పీ హైస్కూల్‌లో వైభవ్ జ్యూయలర్స్ సమకూర్చిన 30ఫ్యాన్‌లను జడ్పీ, ప్రాథమిక పాఠశాలలకు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దాతల సహకారంతోనే పాఠశాలలు అభివృద్ధి చెందుతాయన్నారు. 60పాఠశాలలకు రూ.15లక్షల విలువైన వివిధ రకాల సామాగ్రిని అందించామన్నారు. అనంతరం వైభవ్ జ్యూయలర్స్ జోనల్ మేనేజర్ వి.శ్రీకాంత్‌ను ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కామిశెట్టి మధు, కంపెనీ పీవో అవతార్, హెచ్.ఎం బి.హనుమంతరావు, స్టాఫ్ సెక్రటరీ బి.బాలశంకర్, నాయకులు సుంకర బాలాజీ, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

తాటిపాక:

శ్రీలక్ష్మి	జయ జానకి నాయక
పద్మప్రియ	రైల్వే ఆంటీ
వెంకటేశ్వర	ఆనందో బ్రహ్మ
శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి

అంబాజీపేట:

వీరభద్ర	దువ్వాడ జగన్నాథం

రక్తదాన శిబిరం ప్రారంభం

అంబాజీపేట: కె.పెదపూడిలోని చిరు సేవా సమితి కళ్యాణ భవనంలో ఈ నెల 22న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఐ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన, వైద్య శిబిరాలను నిర్వహించారు. వైద్య శిబిరాన్ని టీబీకే జేఏసీ నాయకుడు కల్వకొలను తాతాజీ ప్రారంభించారు. కార్యక్రమంలో అయినవిల్లి జడ్పీటీసీ గంగుమళ్ళ కాశీఅన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి ఆరోపణలపై డీపీవో విచారణ

అంబాజీపేట: మాచవరం పంచాయతీలలో అవినీతి జరిగిందని వార్డుసభ్యులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి టి.వి.ఎస్.జి.కుమార్ విచారణ చేపట్టారు. వివరాలను ఆయన విలేకర్లకు వివరించారు. 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.5లక్షలతో నిర్వహించిన ఓ పనికి సంబంధించి మూడు విడతలుగా పనులు చేపట్టి నిధులు డ్రా చేశారని వార్డు సభ్యులు ఆరోపించినట్లు తెలిపారు. అయితే ఒకే తీర్మానం ఉండి మూడు పనులుగా చేపట్టడం నిబంధనలకు విరుద్ధమన్నారు. కామయ్యకోడు మంచినీటి నిర్మాణం పనులలో భాగంగా పాతపైపులైన్ తీయకుండా కొత్తపైపులైన్ వేసినట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. ఈ పనులపై శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికను కలెక్టర్ ఇస్తానన్నారు. కొర్లపాటివారిపాలెంలో రూ.6 లక్షలతో నిర్మించిన డ్రైనేజీ పనులు అసంపూర్తిగా నిర్వహించారన్నారు. ఈ విషయంపై క్వాలిటీ కంట్రోల్ ఇంజనీరింగ్ అధికారులకు లేఖ రాసి విచారణ చేపడతామన్నారు. 13వ ఆర్థిక సంఘం నిధులు రూ.78 వేలతో పూడికతీత పనులలో అవకతవకలు జరిగినట్లు సభ్యులు ఆరోపించారు. 13, 14వ ఆర్థిక సంఘం నిధులు, సాధారణ నిధులను సక్రమంగా వినియోగించలేదని సభ్యులు ఆరోపించినట్లు డీపీవో తెలిపారు. మంచినీటి నిర్మాణ పనుల విషయంలో బయటపడిన ఇసుకను విక్రయించారని, ఆ సొమ్మును పంచాయతీకి జమచేయలేదని సభ్యులు ఆరోపించారన్నారు. ఈ పథకాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ పంచాయతీ అప్పగించలేదని, ఈ విషయంపై ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈకి లేఖ రాస్తామని తెలిపారు. పంచాయతీ పరిధిలో నిర్వహించిన పనులపై కొన్ని తీర్మానాలు సక్రమంగా నమోదు చేయకపోవడం దర్యాప్తులో వెల్లడైందన్నారు. అజెండా అంశాలకు, మినిట్స్ పుస్తకంలోని తీర్మానాలను వ్యత్యాసం ఉందన్నారు. విచారణలో ఆరోపణలు రుజువైతే దీనికి సంబంధించిన వారిపై చర్యలు తీసుకొంటామన్నారు. డీఎల్‌పీవో డి.యజ్ఞనారాయణ, సర్పంచ్ సుంకర సత్యవేణి, వార్డు సభ్యులు విచారణలో పాల్గొన్నారు.



మాచవరం పంచాయతీలో విచారణ చేస్తున్న డీపీవో

తాటాకు పురుగుతో వరిపంటకు అధిక నష్టం

పి.గన్నవరం, మామిడికుదురు మండలాల్లో పర్యటించిన ఏరువాక, మార్టేరు వ్యవసాయ శాస్త్రవేత్తలు

పి.గన్నవరం రూరల్: ప్రస్తుత పరిస్థితుల్లో వరిచేలల్లో తాటాకు పురుగు ఎక్కువగా ఆశించి పంటను నష్టపరుస్తోందని ఏరువాక, మార్టేరు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. నాగుల్లంక, వాడ్రేవుపల్లి గ్రామాల్లో వరి పొలాలను వారు పరిశీలించి అనంతరం మాట్లాడారు. వరిపొలాల్లో ఆకుముడత, మండి పురుగులు కూడా అక్కడక్కడా ఉన్నట్టు వారు గుర్తించారు.ప్రస్తుతం ఆశించే తెగుళ్ల నివారణకు రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ జె.కృష్ణప్రసాద్‌జీ, డాక్టర్ ఎం.గిరిజారాణి, డాక్టర్ ఎ.శిరీష, డాక్టర్ ఎం.నందకిషోర్, ఏవో సీహెచ్‌డీ విజయకుమార్, ఏఈవో ఎస్ఏ సూరిబాబు, ఎంపీఈవోలు జి.సుబ్బారాయుడు, బీటీఎం ఎన్‌వీడీవీ ప్రసాద్, రైతులు దేవళ్ల సత్యనారాయణ, పత్తిపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురు: మామిడికుదురు మండలంలోని వరిచేలపై ఏవిధమైన పురుగుల తాకిడీ లేదని, తొందరపడి పురుగుమందులు వాడొద్దని శాస్త్రవేత్తల బృందం రైతులకు సూచించారు. మార్టేరు నుంచి వచ్చిన శాస్త్రవేత్తల బృందం శుక్రవారం గెద్దాడలోని వరిపొలాలను పరిశీలించింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 1229వరిరకం మంచి ప్రదర్శన కనబరుస్తుందని, పడిపోకుండా ఉంటుందని, నత్రజనిని అధికంగా వినియోగిస్తే మాత్రం సుడిదోమ బారినపడుతుందని చెప్పారు. నిర్ణీత మోతాదులోనే నత్రజనిని వాడాలని రైతులకు తెలియజేశారు. ముంపును తట్టుకునే ఎంటీయూ-1140 రకాన్ని లూటుకుర్రులో ట్రైల్‌పార్ట్‌ను ఏర్పాటుచేశామన్నారు. కార్యక్రమంలో మార్టేరు శాస్త్రవేత్తలు జి.కృష్ణప్రసాద్, ఎం.గిరిజారాణి, ఎ.శిరీష, ఎం.నందకిషోర్, ఏఈవో పి.కృష్ణయ్య, ఎంపీఈవో డీఎల్ఎన్ కుమారి, కె.వేణు, రైతులు గంధం శ్రీను, కంచి గణపతి, నేదూరి రాంబాబు పాల్గొన్నారు.



మామిడికుదురు మండలం గెద్దాడలో వరిపొలాలను పరిశీలిస్తున్న మార్టేరు శాస్త్రవేత్తల బృందం



ప్రచారంలో పదనిసలు



గెలిస్తే.. ఈ సమస్యలనే పరిష్కరించాలి..
3వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న టీడీపీ అభ్యర్థిని



ఓటు వేసే ముందు..ఇది చదివి ఓటేయండి!
46వ డివిజన్‌లో ఎంపీ తోట, ఎమ్మెల్యే వనమాడి



వర్షమైనా ఆగేదే లేదు.. 12వ డివిజన్‌లో వర్షంలో ప్రచారంలో పాల్గొన్న
గ్రంథాలయ చైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి



టోపీ సరిగ్గా పెట్టాలి..
ప్రచారంలో వీరిదే హడావుడి..

అన్నీ సమస్యలే!

కార్పొరేషన్‌లో ఉన్నా..అన్నీ రూరల్‌లోనే!

☆ మంచినీటి సమస్యకు ట్యాంకర్లే దిక్కు ☆ పట్టి పీడిస్తున్న అపారిశుధ్యం

☆ డివిజన్‌లో 4623మంది ఓటర్లు ☆ పురుషులు 2268, మహిళలు 2355



20వ వార్డుకు... స్వాగతం పలుకుతున్న ఎన్‌టీఆర్ ద్వారం

జగన్నాథపురం (పోర్టు సిటీ): దాతల దాతృత్వంతో ఏర్పడిన ఈ ప్రాంతం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. కార్పొరేషన్‌లో కలసి రెండు పదులు దాటినా నేటికి ఆ హోదా అందని ద్రాక్ష అన్నట్టుగా తయారైంది. ఈ డివిజన్‌లో ఉన్న కాలనీలన్నీ ఎవరో ఒకరి దానంతో ఏర్పాటు కాగా, వాటికి ఆ సమయంలో సాధించిపెట్టిన వారి పేర్లనే కాలనీగా మార్చుకున్నారు. ప్రధానంగా ఇక్కడ మంచినీటి కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. రోజుకు నాలుగు ట్యాంకులను పంపి ఊరుకుంటున్నారు.ఈ ప్రాంతం ముందుగా ముత్తానగర్ పేరిట ఏర్పాటై.. .ప్రస్తుతం ఎన్‌టిఆర్ నగర్‌గా మారింది. వీటికి తోడుగా యాళ్లవారిగరువు, మహలక్ష్మీ నగర్, లక్ష్మీనగర్, సమీర్ నగర్, రణదీప్ నగర్‌లు ఉన్నాయి.

కార్పొరేషన్‌లో ఉన్నా అన్నింటికీ రూరల్ తహసిల్దారే దిక్కు

ఈ డివిజన్ కాకినాడ నగర పాలక సంస్థలో కలిపి ఉన్నా, ఓటర్లుగా కాకినాడ ఎమ్మెల్యేకే ఓటు వేస్తున్నా రెవెన్యూ పరిధి మాత్రం కాకినాడ రూరల్ తహసిల్దార్ పరిధిలోనే ఉంది. 1984 నుండి మున్సిపల్ వార్డుగా ఉన్నా కూడా ఈ ప్రాంత ప్రజలకు ఏ సర్టిఫికెట్ కావాల్సి ఉన్నా.. రూరల్ రెవెన్యూ యంత్రాంగాన్ని అడగాల్సిందే. పైగా రూరల్ రెవెన్యూ పరిధి కావడంతో వన్‌టౌన్ పోలీసు స్టేషన్ చెంతనున్నా సుదూరంలో ఉన్న ఇంద్రపాలెం పోలీసులను ఆశ్రయించాల్సి వస్తుంది. విచిత్రమేమిటంటే సమీపంలో డి-5 విద్యుత్ సబ్‌స్టేషన్ ఉన్నా ఎక్కడో ఉన్న డి2 సబ్ స్టేషన్ పరుగులు తీయాల్సిన పరిస్థితి ఉందిక్కడ. ఇలాంటి పరిస్థితుల్లో ఏ సమస్య వచ్చినా వ్యయప్రయాసలతో ఆమడ దూరంలో ఉన్న అధికార యంత్రాంగంతో తిప్పలు తప్పడం లేదు. దీనికి కార్పొరేషన్ యంత్రాంగం చేయాల్సిన పని కేవలం కౌన్సిల్‌లో తీర్మానం చేయడమే. అది 22 ఏళ్లుగా నాయకులు ఎన్నికల హామిగానే మిగిలిపోయింది.

దక్కని చుక్క నీరు...

20వ డివజన్ అంటే సమస్యల కూడలి. ముఖ్యంగా డ్రైన్లన్నీ ఎటు వెళ్లే దారి లేక కంపు కొడుతుంటే పారిశుధ్యం కరవవుతుంది. ఇటీవల డివిజన్ పరిధిలో కొద్దిపాటి డ్రైన్లు, సీసీ రోడ్లు నిర్మించినా ఎక్కడి సమస్యలే అన్నట్టుగా వెక్కిరిస్తున్నాయి. మంచినీటి సమస్యకు ఇటీవల నిదులు మంజూరు చేయడం ఆ పనులు కూడా కార్యరూపం దాల్చితే సమస్య గట్టెక్కే అవకాశం ఉంది.

మంచినీరు వస్తే సగం సమస్యలు తీరినట్టే!
మల్లాడి దుర్గాప్రసాద్, ముత్తానగర్



మా డివిజన్‌లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. రోజు నాలుగు ట్యాంకుల మంచినీటి సరఫరా చేయడం తప్పి సమస్యకు పరిస్కారం చూపడం లేదు. ఇటీవల ఎన్‌టిఆర్ సుజలధార నీరు ఏర్పాటు చేసినా అందరికి అందుభాటులో ఉండటంలేదు. డివిజన్‌లో సమస్యలు తీర్చే నాధుడు కోసం ఎదురు చూస్తున్నారు.

రెవెన్యూ పరిధి మార్చడానికి 22ఏళ్లు సరిపోలేదు: పసగడుగుల శేషగిరిరావు



మా డిజన్ వార్డుగా ఏర్పడి 22 ఏళ్ళు అవుతోంది. ఇప్పటి వరకు రెవెన్యూ పరిధిని నగర తహసిల్దార్‌కు బదలీ కాలేదు. దీంతో ఏ పని కావాల్సి వచ్చినా రూరల్ తహసిల్దార్ కార్యాలయానికి పరుగెత్తాల్సిందే. ఎన్ని పాలక వర్గాలు మారిన ఇప్పటికీ సమస్యకు పరిష్కారం లేదు. ఈ సారైన సమస్యను పరిష్కరించే వారికి పట్టకడతాం.

అతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లివే..

కాకినాడ కార్పొరేషన్: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల నిర్వహణ నిమిత్తం సిద్ధం చేసిన 196 పోలింగ్ స్టేషన్ల పరిధిలోని అతి సమస్యాత్మక, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను గుర్తించారు. ఈ మేరకు 17 అతి సమస్యాత్మక, 16 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను ప్రకటించారు. కొన్ని చోట్ల రెండు, మూడు పోలింగ్ స్టేషన్లు ఉండటంతో తగిన బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

అతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు

6వ డివిజన్‌లోని రేచెర్లపేట మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్
14వ డివిజన్.. ఏడీ ఫిషరీస్ ఆఫీసు, ఏటిమొగ ఎలిమెంటరీ స్కూల్
15వ డివిజన్.. ఏటిమొగ ఎలిమెంటరీ స్కూల్, జేడీ ఫిషరీస్ ఆఫీసు
17వ డివిజన్.. చర్చిస్క్వేర్ గరల్స్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్
18వడివిజన్.. తూరంగిపేట కేఎన్‌ఆచారి మున్సిపల్ ప్రైమరీ స్కూల్
24వ డివిజన్‌లోని అన్నమ్మఘాటీ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్
26వ డివిజన్‌లోని పరదేశమ్మపేట బాయిస్ మున్సిపల్ హైస్కూల్
27వడివిజన్ తిలక్‌వీధి ఎస్‌ఎస్‌ఆర్‌కే మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్
31వ డివిజన్ రాగంపేట ఎలిమెంటరీ స్కూల్,
తోటీపేట కమ్యూనిటీ హాల్

సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు

3 డివిజన్‌లోని గొడారిగుంట హైస్కూల్, శంతనపురి హైస్కూల్
8వ డివిజన్‌లోని సాంబమూర్తినగర్ తుఫాన్ షెల్టర్ భవనం
12వ డివిజన్‌లోని డైరీఫారం ఏరియా గృహకల్ప ఏఎంజీ స్కూల్
19వ డివిజన్‌లోని ముత్తానగర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్
20వ డివిజన్‌లోని యాళ్లవారి గరువు
మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్
21వ డివిజన్‌లోని జె.రామారావుపేట
మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్
25వ డివిజన్‌లోని సత్యదేవినగర్ హైస్కూల్,
కుంతీదేవిపేట కమ్యూనిటీ హాల్
30వ డివిజన్‌లోని దేవాలయంవీధి
పైండా వెంకటచలపతి కళ్యాణమండపం
37వ డివిజన్‌లోని ప్రేజర్‌పేట పెగోడా
మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్

ఇక్కడ ప్రజలందరూ శాంతియుతంగా ఓటు వేయాలని అధికారులు చెబుతున్నారు.

ప్రచారంలో..పంతాలు తగవు..

భానుగుడి: ఎన్నికల సమయంలో పగవాడినైనా పలకరించి..కలుపుకొని వెళ్లాలని, పంతాలు తగవని రాజకీయ నాయకుల సిద్ధాంతం. సీటు ఖరారయ్యాక అభ్యర్థులు తనకు కేటాయించిన డివిజన్లలో తమ పార్టీకి సంబంధించిన నాయకులెవరైనా ఉన్నారా లేదా కార్యకర్తలు ఎవరైనా ఉన్నారా అని పార్టీ నాయకులెవరైనా ఉన్నారా లేదా కార్యకర్తలు ఎవరైనా ఉన్నారా అని పార్టీ నాయకులను అడిగి తెలుసుకుని డివిజన్‌లో ప్రచారం చేస్తే అది గెలుపునకు ఎంతగానో ఉపకరిస్తుంది. ఆ డివిజన్‌లో నాయకులు, కార్యకర్తలు ఉండి వారిని విస్మరించి ప్రచారానికి దిగితే అభ్యర్థులకు అది నష్టం కలిగిస్తుందని అందరికీ తెలిసిన సత్యం. అందుకనే రాజకీయాల్లో కడుపులో కత్తులు పెట్టుకొని కౌగిలించుకుంటారని అంటుంటారు. లోపల ఇష్టం లేకపోయినా, పైకి మాత్రం నవ్వుతూ పలకరించడం రివాజు.. ఈసారి కూడా అలాగే వెళ్లాలని బంధువులు, స్నేహితులు కోరుతున్నారు. ఇన్నాళ్లూ.. పంతాలతో మాటలాడకుండా ఉన్నవాళ్లందరితో.. అభ్యర్థులు మాటలు కలుపుతున్నారు. జరిగినదేదో జరిగిపోయింది.. క్షమించమని వేడుకుంటున్నారు. ఒక డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి పోటీలో ఉన్నాడు. ప్రచారం ఇప్పటికే ప్రారంభించారు. అయితే ఆ డివిజన్‌కే చెందిన టీడీపీ ప్రధాన నాయకులను కలుపుకొని వెళ్లక పోవడం చర్చనీయాంశంగా మారింది. ఆయన ఇల్లు కూడా అభ్యర్థి ఇంటికి దగ్గరలోనే ఉండటం గమనార్హం. ఇలాంటివి పలుచోట్ల ఉన్నాయి. ఇప్పటికే రెబల్స్ బెడదతో సతమతమవుతున్న ఇరుపక్ష పార్టీల్లో..పంతాలకు పోయి కొందరిని కలుపుకొని వెళ్లడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలా చేస్తే విజయావకాశాలపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశాలున్నాయని కార్యకర్తలు ఆందోళనగా ఉన్నారు. మంత్రులు కల్పించుకొని సరిదిద్దాలని కోరుతున్నారు.

సీపీఎస్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

రౌతులపూడి: ఎంఆర్‌సీ భవనంలో ఆంధ్రప్రదేశ్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ వాల్‌పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఎంపీపీ యిటంశెట్టి సూర్యభాస్కరరావు, చెన్నాడ సత్తిబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సీపీఎస్ యూనియన్ సభ్యులు మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేసిన తరువాత వారికి జీవనోపాధి కల్పించ వలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదన్నారు. కార్యక్రమంలో ఎంఆర్వో ఎం. సావిత్రి, సీపీఎస్ మండలాధ్యక్షుడు ఎల్‌వీ రమణ, జిల్లా ఉపాధ్యక్షుడు కె.చినబాబు, టీఎన్‌X యూసీ రాష్ట్ర కార్యదర్శి యర్రా శ్రీను, జి.సత్తిబాబు, రామచంద్రరావు, గాడి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.


కత్తిపూడి జాతీయ రహదారిపై మంత్రి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దళిత నాయకులు



రౌతులపూడిలో సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తున్న మహిళలు. ప్రత్తిపాడు మండలం ధర్మవరం విజయదుర్గ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

మంత్రి పదవి నుంచి
ఆదినారాయణరెడ్డిని తొలగించాలి

శంఖవరం: దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి తొలగించాలని రాష్ట్ర జైబీమ్ మాలమహానాడు అధ్యక్షుడు, కత్తిపూడి సర్పంచి దువ్వాడ సాల్మన్‌రాజు డిమాండు చేశారు. శుక్రవారం కత్తిపూడి 16వ నెంబరు జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేసి మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇప్పటికైనా బహిరంగ క్షమాపణలు చెప్పకుంటే నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో శంఖవరం మాలమహానాడు ప్రెసిడెంట్ జి.నాగేశ్వరరావు, విజయకుమార్, జైబీమ్ మాలమహానాడు జాయింట్ సెక్రటరీ పెదపాటి ఆనంద్, బత్తుల నాగార్జున, తిరగాటి సతీష్, తాడి అప్పలకొండ, లోవరాజు, జార్జీబాబు, కుమార్, చినరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు

ప్రత్తిపాడు: మండలంలో శ్రావణ శుక్రవారం పూజలు ఘనంగా జరిగాయి. చివరి శుక్రవారం కావడంతో అధిక సంఖ్యలో మహిళలు ఆలయాలలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపారు. ధర్మవరం విజయదుర్గమ్మ, ప్రత్తిపాడు, రాచపల్లి, ఒమ్మంగి, శరభవరం, చినశంకర్లపూడి కనకదుర్గమ్మ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

ఘనంగా దుర్గాదేవి బ్రహ్మోత్సవాలు

రౌతులపూడి: రౌతులపూడి దుర్గాదేవి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస వర్తక సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ఆలయంలో నిర్వహించారు. పండితులు, పూజ్యం నాగేశ్వరశర్మ ఆధ్వర్యంలో పంచకవ్య మండపారాధన, మృత్యుంజయ హోమం తదితర పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో అన్నదానం చేశారు. శ్రావణ శుక్రవారం ఆఖరి వారం కావడంతో బ్రహ్మోత్సవాలు జరగడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.


గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం


శంఖవరంలో చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది


ప్రత్తిపాడు మినర్వాలో విద్యార్థులకు వ్యాక్సినేషన్ చేస్తున్న దృశ్యం

సీపీఎస్ మండలాధ్యక్షుడిగా వెంకటరమణ

రౌతులపూడి: సీపీఎస్ మండలాధ్యక్షుడిగా లాలం వెంకటరమణ ఎంపికయ్యారు. ఎంఆర్‌సీ భవనంలో జిల్లా ఉపాధ్యక్షుడు కె.చినబాబు సమక్షంలో రమణను ఎన్నుకున్నారు. రమణ మాట్లాడుతూ సీపీఎస్ పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్నారు. ప్రధాన కార్యదర్శి ఆవాల వీర్రాజు, ఎంపీపీ యిటంశెట్టి సూర్యభాస్కరరావు తదితరులు రమణ ఎంపికపై హర్షం వ్యక్తం చేశారు.

రుణాలకు ఇంటర్వ్యూలు

ప్రత్తిపాడు: మండలంలోని ధర్మవరం ఆంధ్రాబ్యాంకులో శుక్రవారం రుణాల లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్ రుణాల కొరకు ఆంధ్రాబ్యాంకు, మండల పరిషత్‌X అధికారులు ఇంటర్వ్యూలు చేశారు. ఇంటర్వ్యూలకు ఆయా కార్పొరేషన్‌లకు చెందిన రుణ దరఖాస్తుదారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి

శంఖవరం: తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల లోపు ప్రతి చిన్నారులందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని వజ్రకూటం సర్పంచి కీర్తి సుభాష్ అన్నారు. శుక్రవారం వజ్రకూటంలో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఒకే వ్యాక్సిన్‌తో రెండు ప్రమాదకర వ్యాధులు చిన్నారుల దరి చేరకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం రత్నం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రౌతులపూడి: చిన్నారులందరికీ ఎంఆర్ టీకాలు వేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని జడ్పీటీసీ చెన్నాడ సత్తిబాబు కోరారు. వైద్య సిబ్బంది రాఘవపట్నంలో వ్యాక్సిన్లు వేశారు. రాఘవపట్నంలో జడ్పీటీసీ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చెన్నాడ ఆదిలక్ష్మి, సర్పంచ్ పసగడుగుల శివ, ఏఎన్‌ఎం సూర్యకళ, శ్రీను, గాడి నానాజీ తదితరులుపాల్గొన్నారు.

ప్రత్తిపాడు: చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ఎంఆర్ వ్యాక్సిన్లు ఎంతో ఉపయోగపడతాయని మినర్వా అధినేత డీవీఎస్ రాజు, రాపచల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి పవన్‌కుమార్ చెప్పారు. శుక్రవారం మినర్వాలో ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మినర్వా ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.


రౌతులపూడి మండలం రాఘవపట్నంలో ఎంఆర్ టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది


సిరిపురంలో నేత్ర వైద్య శిబిరం ప్రారంభిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీలు

సీపీఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

ఏలేశ్వరం: సిరిపురం గ్రామంలో శుక్రవారం చెరియన్ పాక్‌పాండ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కర్మాగారం(సీపీఎఫ్) ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. కర్మాగారం యాజమాన్య ప్రతినిధులు సుపోర్టు, సురాసక్, యుతపాంగ్ నేతృత్వంలో గ్రామంలోని శివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని సర్పంచ్ ధనేకుల సత్యనారాయణ, ఎంపీటీసీ కాళ్ల నూకరత్నం ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. శిబిరంలో వేమగిరి పరమహంస యోగానంద నేత్రాలయం వైద్యులు డాక్టర్ కె.హరిప్రియ నేతృత్వంలో వైద్య సిబ్బంది 350 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించారు. 120 మందికి సీపీఎఫ్ ఆధ్వర్యంలో కళ్లజోళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీపీఎఫ్ కర్మాగారం ప్రతినిధులు సుబ్బారావు, వాసుదేవరావు, వెంకటకిషోర్, క్యాంప్ కోఆర్డినేటర్ ఎం.చంటిబాబు, కార్యదర్శి అనపర్తి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


నేత్ర వైద్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న దృశ్యం

• సినిమా గైడ్

ఏలేశ్వరం:	
వెంకటసూర్య	లై
జయశ్రీ	నేనే రాజు నేనే మంత్రి
కత్తిపూడి:	
సత్యనారాయణ	లై
రౌతులపూడి:	
శ్రీమహాలక్ష్మి	గురు

ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ర్యాలీ

రాజోలు: రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు పచ్చదనం-పరిశుభ్రతపై సోంపల్లిలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఇందిరకాలనీలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, అంబేద్కర్ కమ్యూనిటీ హాలు పరిసర ప్రాంతాల్లో మొక్కలను శుభ్రం చేశారు. ప్రజలకు పారిశుధ్యం, అంటురోగాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె.పెద్దిరాజు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ పొలమూరి శ్యామ్‌బాబు, జి.శ్రీనివాసరావు, బత్తుల మురళీకృష్ణ, కె.గోపీరామ్, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

పిఠాపురం: పట్టణం, మండలపరిధిలోని గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజనీర్ జీఎస్ ప్రసాద్ తెలిపారు. 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతులు కారణంగా పట్టణంతో పాటు మండలంలోని బి.కొత్తూరు, వెల్దుర్తి, పి.దొంతమూరు, పి.రాయవరం, పి.తిమ్మాపురం, నరసింగపురం, కోలంక, జములపల్లి, గోకివాడ, జగపతిరాజపురం, చిత్రాడ గ్రామాల్లో ఉదయం 9నుంచి రెండు గంటల వరకూ సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.



నేటి నుంచి శ్రీపాదవల్లభ జయంతి సప్తాహ ఉత్సవాలు

పిఠాపురం: స్థానిక శ్రీపాదవల్లభ మహాసంస్థానంలో శనివారం నుంచి శ్రీపాదశ్రీవల్లభ జయంతి సప్తాహ మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాలు 25వ తేది వరకూ కొనసాగుతాయి. ఉత్సవాలు జరిగే అన్ని రోజుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అందులో భాగంగా 19న సర్వపుష్ప పూజ, 20న సహస్ర చామంతి పుష్ప పూజ, 21న లక్ష బిళ్వార్చన, 22న సహస్ర లిల్లీపుష్ప పూజ, 23న లక్ష తులసి అర్చన, 24న సహస్ర సంపెంగ/గులాబి పుష్ప పూజ, 25న పూలంగి సేవ, పూర్ణాహుతి జరుగుతాయి. సద్గురు సజ్జనగడ రామస్వామి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శ్రీపాదవల్లభ మహాసంస్థానం, సేవాసంఘ్ అధ్యక్షుడు రెడ్డెం బాబులు, చక్కా చలపతిరావు, కమిటీ ప్రతినిధులు తెలిపారు. భక్తులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

మాధురిలో సరస్వతీ పూజ



మాధురి విద్యాలయంలో సరస్వతి పూజ నిర్వహిస్తున్న చిన్నారులు

గొల్లప్రోలు: పట్టణంలోని మాధురి విద్యాలయలో శుక్రవారం సరస్వతి పూజ జరిగింది. శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని ప్రతీ ఏటా మాదిరిగా పాఠశాల ఆవరణలో వేదపండితుల మంత్రోశ్చారణల మధ్య విద్యార్థిని, విద్యార్థులచే పూజ చేయించారు. తమకు ఉత్తమ చదువులు ప్రసాదించాలని సరస్వతిదేవిని వారు ప్రార్థించారు. అనంతరం ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాధురి విద్యాలయ కరస్పాండెంట్ కడారి తమ్మయ్యనాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిరు జల్లులతో సేద

కొత్తపల్లి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఉప్పాడ తీరంలో శుక్రవారం చిరుజల్లులు కురిశాయి. ఉదయం నుంచి ఆకాశం దట్టమైన మేఘాలు ఆవరించాయి. తసాయంత్రం 4గంటల సమయంలో చల్లని గాలులువీశాయి. ఇటీవల కాలంలో విపరీతమైన ఉక్కపోతతో సతమతమైన ప్రజలు చిరుజల్లులతో సేదదీరారు.

● సినిమా గైడ్

పిఠాపురం:

పూర్ణా	**ఫిదా**
అన్నపూర్ణ	**లై**
వెంకటేశ్వర	**--**
శివదుర్గ	**లై**
శ్రీసత్యా	**నేనేరాజు నేనేమంత్రి**

ఘనంగా శ్రావణమాస పూజలు

పిఠాపురం: పట్టణంలోని పాదగయ క్షేత్రంలో శ్రావణమాస పూజలు ఘనంగా జరిగాయి. శ్రావణ మాసం చివరి శుక్రవారం కావడంతో భక్తులు తెల్లవారుజాము నుంచే పాదగయ పుష్కరిణిలో స్నానాలు ఆచరించారు. వ్రతాలు ఆచరించి కుక్కుటేశ్వరస్వామి, రాజరాజేశ్వరీదేవి, దత్తాత్రేయస్వామి, పుర్హుతికాఅమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. పుర్హుతికాఅమ్మవారికి లక్ష కుంకుమార్చన జరిగింది. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఆలయ ధర్మకర్తలమండలి చైర్మన్ కొండేపూడి సూర్యప్రకాష్, ఈవో చందక దారబాబుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. అలాగే పట్టణంలోని కనకదుర్గమ్మ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

షిర్డిసాయినాథ మందిరంలో

ఉప్పాడ సెంటర్ సమీపంలోని షిర్డీసాయినాథ మందిరంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు జరిగాయి. పూజల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని దొడ్డి ఈశ్వరరావు, కర్నీడి నానాజి, ఆగంటి రాంబాబు, గొల్లపల్లి వెంకన్న, విశ్ల నాగబాబు, ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

కోదండరామస్వామి ఆలయంలో

స్థానిక పుల్లయ్యకాలువ వీధిలో ఉన్న కోదండరామాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు జరిగాయి. లండన్ వాస్తవ్యుడు ఏ.మనోహర్ ఆర్థికసహాయంతో వ్రతాలు ఆచరించిన భక్తులకు అమ్మవారి ఫోటో ప్రతిమ, రవికల వస్త్రం, చీర, పసుపు, కుంకుమ, ప్రసాదాలు అందజేశారు. పూజాది కార్యక్రమాలను అర్చకులు పి.విజయజనార్దనాచార్యులు, వాడపల్లి రామకృష్ణాచార్యులు నిర్వహించగా కమిటీ ప్రతినిధి నల్లా శ్రీనివాస్, కె.సత్యనారాయణ, భక్త సమాజం సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



పిఠాపురం ఉప్పాడ సెంటర్‌లోని షిర్డిసాయినాథ మందిరంలో వరలక్ష్మీ వ్రతాలు ఆచరిస్తున్న మహిళలు



పిఠాపురం మండలం కందరాడలో గోపూజ నిర్వహిస్తున్న గ్రామస్థులు

పిఠాపురం రూరల్‌లో..

మండలంలోని కందరాడ గ్రామంలో వరలక్ష్మి వ్రతాలు, గోపూజ జరిగాయి. శ్రావణ శుక్రవారం, కృష్ణాష్టమి ఉత్సవాలను పురస్కరించుకుని సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా గోపూజ నిర్వహించారు. అనంతరం సామూహిక వరలక్ష్మి వ్రతాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సంస్కృతి, ధర్మం, సంప్రదాయాల పరిరక్షణ నిమిత్తం గ్రామాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ కన్వీనర్ మారౌతు మంగాదేవి, పిల్లా మహాలక్ష్మి, పి.గంగాధర్, శ్రీనివాస్, సత్తిబాబు తదితరులు తెలిపారు.

మద్యంషాపులు వద్దంటూ మహిళల ధర్నా



తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళనలో మహిళలు

గొల్లప్రోలు: పట్టణంలోని గాంధీనగర్‌లో మద్యంషాపుల ఏర్పాటు తగదంటూ మహిళలు, అక్కడి ప్రజలు ఆందోళన బాట పట్టారు. షాపుల ఏర్పాటుకు వ్యతిరేకంగా వారు శుక్రవారం గొల్లప్రోలు తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. గాంధీనగర్‌ను మద్యంనగర్‌గా మార్చివేస్తున్నారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశాంతంగా ఉన్న తమ ప్రాంతంలో నివాసప్రాంతాలకు చేరువగా మద్యం దుకాణం ఏర్పాటుకు లైసెన్సులు ఇవ్వడం దారుణమన్నారు. గాంధీనగర్, మార్కెట్‌యార్డు సమీపంలో మద్యం దుకాణాల ఏర్పాటును తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. తమ ప్రాంతంలో మద్యంషాపులు ఏర్పాటు చేయవద్దంటూ వారంరోజులుగా ఆందోళన నిర్వహిస్తున్న ఎక్సైజు ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ అభ్యంతరాలు పట్టించుకోకుండా షాపులు ఏర్పాటు చేస్తే జరగబోయే పరిణామాలకు జిల్లా అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం గాంధీనగర్‌లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపి గాంధీజికి వినతిపత్రం అందజేశారు. ఆందోళనలో నందవరపు పార్వతి, దాళ్ల రమణ, మామిడాల కాంతం, నాగరత్నం, తొగరు బాపిరాజు, మిరియాల సత్యవతి, గంగాభవాని, మహాత్మాగాంధీ అభ్యుదయ సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

దుర్గాడ శివాలయంలో ఏకాదశ రుద్రాభిషేకం

గొల్లప్రోలు రూరల్: మండలంలోని దుర్గాడ శివాలయంలోని పంచాయతన సమేత ఉమారామలింగేశ్వరస్వామికి శ్రావణ శుక్రవారం, ఏకాదశి, ఆరుద్ర నక్షత్రం సందర్భంగా విశేష పూజలు జరిగాయి. శివుని జన్మనక్షత్రంతో పాటు పర్వదినాలు ఒకే రోజు రావడంతో స్వామికి అష్టోత్తర కలశాలతో ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. కలశలతో జలాలును తీసుకువచ్చి స్వామిని అభిషేకించారు. రుద్రహోమం నిర్వహించారు. భక్తులు పూజల్లో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తులు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.

అన్నదానానికి విరాళం



నిత్యాన్నదాన పథకానికి విరాళం అందజేస్తున్న హేమ

పిఠాపురం: పట్టణంలోని పాదగయ క్షేత్రంలోని కుక్కుటేశ్వరస్వామి సన్నిధిలో జరిగే నిత్యాన్నదాన పథకానికి పిఠాపురం మండలం భోగాపురం గ్రామానికి చెందిన కడియపు శ్రీహేమ రూ.25వేలు విరాళంగా అందజేశారు. శుక్రవారం పాదగయలో ఆలయ సూపరింటెండెంట్ వడ్డి శ్రీనివాసరావు ఈ మొత్తాన్ని అందజేయగా, దాత కుటుంబసభ్యులను అధికారులు సత్కరించారు.

కార్పొరేషన్ రుణాల కోసం అర్హుల ఎంపిక



కొత్తపల్లి: మూలపేట పంచాయతీ కార్యాలయంలో అర్హుల ఎంపిక నిర్వహిస్తున్న బ్యాంక్ సిబ్బంది



గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

మూలపేట(కొత్తపల్లి): మూలపేట సిండికేట్ బ్యాంక్ పరిధిలో ఎస్సీ, బీసీ, కాపు కార్పొరేషన్ రుణాల నిమిత్తం 43మంది అర్హులను ఎంపిక చేసినట్టు ఎంపీడీవో పాటంశెట్టినారాయణమూర్తి తెలిపారు. మూలపేట పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఈ ఎంపిక నిర్వహించారు. మూలపేట, కొత్తమూలపేటకు చెందిన 197మంది ధరఖాస్తు దారులు హాజరవ్వాల్సిఉండగా 144మంది హాజరయ్యారు. వారిలో 43మందికి స్థానిక సిండికేట్ బ్యాంక్ ద్వారా రుణాలు మంజూరుచేసేందుకు కమిటీ ఆమోదించింది. కార్యక్రమంలో బ్యాంక్ మూలపేట బ్రాంచి మేనేజర్ సీహెచ్ కిరణ్‌కుమార్, మండల లబ్ధిదారుల ఎంపిక కమిటీ చైర్మన్, ఎంపీపీ పిర్లసత్యవతి, గ్రామ సెలక్షన్ కమిటీ ప్రతినిధులు పెనుమల్లు కృష్ణారెడ్డి, కె.శ్రీను పాల్గొన్నారు.

గొల్లప్రోలు రూరల్‌ల్లో..

సబ్సిడీ రుణాల మంజూరుకు సంబంధించి గొల్లప్రోలు మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. కాపు, బీసీ, ఎస్సీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు జరిపి, వారి అర్హతా పత్రాలను పరిశీలించారు. దుర్గాడ గ్రామానికి చెందిన 120మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయథామస్, బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ రమణ, ఈవోపీఆర్డీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ

పిఠాపురం రూరల్: పాఠశాలల్లో విద్యాభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకారం అందజేస్తామని పడాల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. పిఠాపురం మండలం పి.రాయవరం మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలకు శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కంప్యూటర్ను అందజేశారు.



పాఠశాలకు కంప్యూటర్ బహూకరిస్తున్న ట్రస్టు ప్రతినిధులు

పోస్టల్ ఉద్యోగుల సమ్మె

కె.గంగవరం: జీడీఎస్ పోస్టల్ సిబ్బంది ఆధ్వర్యంలో పోస్టల్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె శుక్రవారం కొనసాగింది. కమలేష్ మెహతా సిఫార్సులు అమలు చేయాలని జీడీఎస్ పోస్టల్ ఉద్యోగులకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో సమ్మె చేస్తున్నామని సంఘ డివిజన్ నాయకుడు వి.సత్య సాయిబాబు తెలిపారు. మండలంలో కోటిపల్లి, దంగేరు, పామర్రు ఎస్‌వోలు మినహా మిగిలిన బ్రాంచులలో కార్యకలాపాలు నిలిచిపోయాయి. ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

● మినీ ఇంటర్వ్యూ



ఎమ్మార్ వ్యాక్సిన్ 83శాతం పూర్తి

చీకట్ల శ్రీనివాస్, హెల్త్ సూపర్‌వైజర్

●గొల్లపాలెం పీహెచ్‌సీ పరిధిలో వేయాల్సిన ఎమ్మార్ వ్యాక్సిన్ టార్గెట్ ఎంత?
15 గ్రామాల పరిధిలో 6వేల 689 మందికి వ్యాక్సిన్ వేయాల్సి ఉంది.

●ఇంతవరకూ ఎంతమందికి వ్యాక్సిన్ వేశా రు?
47 పాఠశాలల్లో విద్యార్థులకు పూర్తి స్థాయిలో వేశాం. ఇప్పటికి (83శాతం) 5వేల 456 మందికి వ్యాక్సిన్ అందించాం.

●మిగతా వారికి ఎప్పటిలోగా పూర్తి చేస్తారు.
ఇంకా సుమారు 1200మందికి వ్యాక్సిన్ వేయాల్సి ఉంది. 21వ తేదీలోపు వారికి కూడా పూర్తి చేస్తాం.

● కాజులూరు

వైభవంగా లక్ష కుంకుమార్చన



లక్ష కుంకుమార్చన చేస్తున్న పండితులు

రామచంద్రపురం: స్థానిక పార్కువద్దనున్న కనకదుర్గమ్మ ఆలయంలో లక్ష కుంకుమార్చనను వైభవంగా నిర్వహించారు. శుక్రవారం వేదపండితుడు కొండూరి రామం ఆధ్వర్యంలో పలువురు పండితులు ఈ కుంకుమార్చనను శాస్త్రోక్తంగా జరిపించారు. శ్రావణమాసం సందర్భంగా ఆలయ కమిటీ ఏర్పాటుచేసిన ఈ కుంకుమార్చనలో పలువురు భక్తులు పాల్గొని పూజలను నిర్వహించి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. కాజులూరు, మండలానికి చెందిన గొల్లపాలెం పెద్దవీధిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక కృష్ణుడి ఆలయం వద్ద చేపట్టిన ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాలకు చెందిన సుమారు 3వేల మంది అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

● సినిమా గైడ్

రామచంద్రపురం:

అన్నపూర్ణ	లై
రాజగోపాల్	పటేల్ సర్
కిషోర్	---
సూర్య స్క్రీన్-1	నేనే రాజు నేనే మంత్రి
సూర్య స్క్రీన్-2	ఫిదా

ద్రాక్షారామ:

శివరంజని	వాసుకి
శ్రీలక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
సూర్య	లై

మైక్రో ఇరిగేషన్ రైతులకు ఎంతో ప్రయోజనం: ఆర్డీవో

రామచంద్రపురం: రైతులు ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో కె.సుబ్బారావు పిలుపునిచ్చారు. స్థానిక డివిజనల్ రెవెన్యూ కార్యాలయంలో వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ, గృహనిర్మాణ, రెవెన్యూ శాఖలకు చెందిన అధికారులతో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వం తక్కువ నీటితో అధిక దిగుబడిని సాధించాలన్న లక్ష్యంతో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రవేశపెట్టిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న చిన్న రైతులకుకూడా పథకం ఉద్దేశాలను తెలియజేయడానికి ప్రతి ఉద్యోగి కృషిచేయాలన్నారు. మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పీడీ టీవీ సుబ్బారావు మాట్లాడుతూ 2003-04సంవత్సరంలో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకంలో భాగంగా తక్కువ నీటిని ఉపయోగించి బిందు, తుంపర సేద్యం ద్వారా అధిక దిగుబడిని సాధించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అంతేకాకుండా ఐదు ఎకరాలులోపు ఉన్న ఎస్సీ రైతులకు వంద శాతం సబ్సిడీపై రూ.15వేల నుంచి లక్షరూపాయల వరకూ రుణాలు అందజేయనున్నట్టు చెప్పారు. అదేవిధంగా ఇతర సామాజికవర్గాలకు ఐదు ఎకరాలలోపు వారికి 90శాతం సబ్సిడీ, 5నుంచి10ఎకరాల మధ్యఉన్న వారికి 70శాతం, 10ఎకరాలకు పైబడిన రైతులకు 50శాతం సబ్సిడీపై రుణాలు, రాయితీపై పరికరాలను అందజేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో పండ్లతోటలేకాక కూరగాయలు, పూలు, పప్పుధాన్యాలు, పామాయిల్, కొబ్బరి, జీడిమామిడి, మామిడి, బత్తాయి, అరటి, చెరుకు మల్బరీ తోటలను పండిస్తున్నారని వాటికీ రుణాలను అందజేయనున్నట్టు చెప్పారు. వాటి దిగుబడి ఎక్కువ రావాలంటే తక్కువ నీటిని ఉపయోగించాలన్నారు. కెనాల్‌రోడ్డులో ఉన్న పొలాలకు నీటిని అధికంగా పెడుతున్నారని దాని వల్ల దిగుబడి తగ్గుతుందని చెప్పారు. డ్రిప్ ఇరిగేషన్‌లో ఉత్పత్తి అధికంగా పెరుగుతుందన్నారు. అపరాల దిగుబడిని పెంచుకోవాలంటే బిందుసేద్యం తప్పనిసరి అన్నారు. అనంతరం ఈఆర్డీవో కె.సుబ్బారావు రెవెన్యూ, గృహనిర్మాణశాఖలకు సంబంధించిన సమీక్షను ఆయా సిబ్బందితో జరిపారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ ఏడీ రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో సుబ్బారావు

భక్తి శ్రద్ధలతో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



పామర్రులో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు చేస్తున్న మహిళలు



ద్రాక్షారామలోని ముత్యాలమ్మ ఆలయంలో..

కె.గంగవరం: శ్రావణమాసం ఆఖరు శుక్రవారంకావడంతో మండలంలోని మహిళలు వరలక్ష్మీ భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు చేశారు. పామర్రు, కోటిపల్లి, పేకేరు, కూళ్ల గ్రామాల్లోని దేవాలయాల్లో అధిక సంఖ్యలో మహిళలు వ్రతాల్లో పాల్గొన్నారు. పామర్రు ఉమామల్లేశ్వరస్వామి ఆలయంలో భక్తబృదం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పూజ చేసుకున్న మహిళలకు అమ్మవారి రూపును పంపిణీ చేశారు. 108 కలశలు ఏర్పాటు చేసి వరలక్ష్మీ వ్రతాలు చేయించారు. కోటిపల్లిలోని శ్రీఛాయాసోమేశ్వరస్వామి ఆలయంలో ఈవో కె.రామచంద్రరావు ఆధ్వర్యంలో అర్చకస్వాములు వ్రతాలు చేయించారు. పేకేరు, కూళ్ల దేవాలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు జరిగాయి. ఈ సందర్భంగా పేకేరులో పేకేరు బాబ్జి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

ద్రాక్షారామలో..

ద్రాక్షారామలోని ముత్యాలమ్మ ఆలయంలో శుక్రవారం సామూహిక శ్రావణ శుక్రవారం పూజ ఘనంగా జరిగింది. అధిక సంఖ్యలో మహిళలు వరలక్ష్మీ వ్రతాలు ఆచరించారు. ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

అగ్నిప్రమాద బాధితులకు పరామర్శ

కె.గంగవరం: అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకుంటామని ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు తనయుడు తోట పృధ్వీరాజ్ అన్నారు. అముజూరులో అగ్ని ప్రమాదంలో సర్వంకోల్పోయిన నాలుగు కుటుంబాలను శుక్రవారం ఆయన పరామర్శించారు. మాచగిరి లక్ష్మయ్య, గొల్లయ్య, అర్జున్, శ్రీనివాస్ కుటుంబాలకు రూ. 15వేలు ఆర్థిక సాయనం అందజేశారు. ఆ కుటంబంలో వివాహం నిశ్చయమైన ఆడబిడ్డకు రూ.5వేలు అందజేశారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేవిధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ అల్లూరి దొరబాబు, కూళ్ల వైస్‌డీసీ యనమల గోపాలకృష్ణ(చిట్టిబాబు), సర్పంచ్ మేడిశెట్టి మాణిక్యాంబ ఆదినారాయణ, పంపన శ్రీనివాసు, గుత్తుల నాగేశ్వరావు, కొడవటి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు సాయం అందిస్తున్న తోట పృధ్వీరాజ్

దాతల సహకారంతో పాఠశాలకు ఫర్నీచర్



ఎంఈవో ద్వారా నగదు పంపిణీ చేయిస్తున్న గోవిందు

కాజులూరు: స్థానిక శ్రీరామ్‌నగర్ కోలనీ ప్రభుత్వ పాఠశాలలో దాతల సహకారంతో ఫర్నీచర్‌ను ఏర్పాటు చేశారు. స్థానిక గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగి అన్యం గోవిందు కుమారుడు అణ్యం శ్రీరామచంద్రమూర్తి రూ.65వేల వెచ్చించి ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు రౌండ్ టేబుల్స్, కుర్చీలను శుక్రవారం బహూకరించారు. ఉద్యోగపరంగా లండన్‌లో ఉంటున్న శ్రీరామచంద్రమూర్తి తన తండ్రి గోవిందు ద్వారా ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ మేరకు గోవిందు కాజులూరు ఎంఈవో విజయలక్ష్మీదేవి ద్వారా ఫర్నిచర్‌ను, బీరువాను పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ శ్రీమతి అన్యం పుష్ప, సలాది రాంబాబు, అన్యం అర్జునరావు, ఉపాధ్యాయులు ఎస్ఎస్‌వీ చలపతి, సుబ్బలక్ష్మి, లోవలక్ష్మి, సీఆర్పీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సౌత్ ఇండియన్ బ్యాంక్ సేవలు అభినందనీయం


కె.గంగవరం: కోటిపల్లి, కోట, ఊడిమూడి, సుందరపల్లి వంటి పల్లె ప్రాంతాలకు సేవలందిస్తున్న కోటిపల్లి సౌత్ ఇండియన్ బ్యాంకు సేవలు ప్రశంసనీయం అని పలువురు వక్తలు అన్నారు. శుక్రవారం కోటిపల్లి బ్రాంచిలో బ్యాంకు 38వ వారిక వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బ్రాంచి మేనేజర్ సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ తమ బ్యాంకులో డిపాజిట్‌లు, రుణాలు ఇతర సేవలు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రి నాగవేణి చిట్టిబాబు, పప్పుల సాయిబాబు, చిల్లే నాగేశ్వరరావు, బి.వీరభద్రరావు, వెం టూరి వీర్రాఘువులు చౌదరి, కె.సత్యానందరావు, వంకా బాస్కరశర్మ, చీకట్ల నాగేశ్వరరావు, సాయి సుధాకర్‌రెడ్డి, మానే రామారావు తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న మేనేజర్ సూర్యనారాయణ

స్వాతంత్ర్య వేడుకల్లో వీఎస్‌ఎం విద్యార్థిని శాంతి

రామచంద్రపురం: రాష్ట్ర స్వాతంత్ర్య వేడుకలలో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని వీఎస్‌ఎం కళాశాలకు చెందిన బీఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థిని యర్రంశెట్టి శాంతి తెలిపింది. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ నేవల్ ఎన్‌సీసీ నుంచి తూర్పు, పశ్చిమ, కృష్ణా జిల్లాల నుంచి తాను మాత్రమే ఎంపికైనట్లు చెపింది. కవాతు శిక్షణలో ఉత్తమ ప్రతిభను కనబరిచి తిరుపతిలో జరిగిన సాంత్రంత్ర్య వేడుకలలో పాల్గొన్నట్లు కళాశాల ఎన్‌సీసీ లెఫ్టినెంట్ కమాండర్ డా.కె.శ్రీనివాసరావు తెలిపారు. ఆమె ఈ వేడుకలలోపాల్గొనడం కళాశాలకే గర్వకారణమని ప్రశంసించారు. కళాశాల కరస్పాండెంట్ మెర్ల నారాయణమూర్తి, అకడమిక్ డైరెక్టర్ ఎంఎస్‌ఎన్ మూర్తి తదితరులు అమెను అభినందించారు.



గణపతి ఉత్సవాలకు రాట ముహూర్తం

రామచంద్రపురం: స్థానిక డఫేదార్‌నూతి సెంటర్‌లో బాలభక్త సమాజం ఆధ్వర్యంలో జరిగే 58వ గణపతి ఉత్సవాల నిర్వహణకు శుక్రవారం రాట ముహూర్తాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు నల్లమల్లి జనార్దనరెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ వయిట్ల సూర్యప్రకాశరావు, పిట్టా నాని, గాదంశెట్టి శ్రీధర్, మట్టా బాబులు పాల్గొన్నారు.

దోసకాయలపల్లిలో ఆటల పోటీలు

కోరుకొండ: మండలంలోని దోసకాయలపల్లి గ్రామంలో వరల్డ్‌విజన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కర్రి సూర్యకుమారి నాగేశ్వరరావు ఆటలపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లోక్రీడలపట్ల ఆశక్తిని పెంపొందించేందుకు ఈ పోటీలు ఉపయోగపడతాయన్నారు.

ఎక్సైజ్ దాడుల్లో సారా స్వాధీనం

కోరుకొండ: కోరుకొండ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అధికారులు నిర్వహించిన దాడుల్లో ముగ్గురు వ్యక్తులను అరెస్టుచేసి 70లీటర్లసారా, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సిఐ కె.నాగార్జున తెలిపారు. ఈదాడులు తిరుమలాయపాలెంలో జరిగాయన్నారు. నాటుసారాను రవాణా చేస్తుండగా పట్టుకున్నామన్నారు.

రాయితీ రుణాలకు లబ్ధిదారుల ఎంపిక

కోరుకొండ: కోరుకొండ మండలంలోని ఆయా పథకాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంవద్ద ఇంటర్వ్యూలు నిర్వహించారు. దీనిలోభాగంగా మిర్తిపాడు ఆంధ్రాబ్యాంక్ పరిధిలో లబ్ధిదారుల ఎంపిక జరిగింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు ఫెడరేషన్, కార్పొరేషన్‌ల కింద దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.

లక్ష్మీనరసింహస్వామికి ఏకాదశి పూజలు



లక్ష్మీనరసింహస్వామివారికి పూజలు చేస్తున్న దృశ్యం

కోరుకొండ: పవిత్ర శ్రావణమాసం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని చారిత్రాత్మక కోరుకొండ శ్రీలక్ష్మీ నరసింహస్వామివారి దివ్యక్షేత్రం నందు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త పరాసర సుదర్శనరంగరాజ బట్టర్‌స్వామి ఆధ్వర్యంలో అర్చక స్వాములు వైకానస ఆగమశాస్త్రం ప్రకారం శ్రీలక్ష్మీనరసింహస్వామికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. స్వామివారి కొండపైన స్వయంభూ లక్ష్మీ నరసింహస్వామికి, స్వామివారి కొండదిగువనగల దేవస్థానంలో ప్రతిష్ఠితమైన శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి మూలవిరాట్‌కు ఏకాదశ అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం, సాయంత్రం సేవాకాలం, తీర్థప్రసాద గోష్టి జరిగింది. శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో పెద్దఎత్తున మహిళలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. అమ్మవారికి సహస్ర కుంకుమార్చన, స్వామివారికి సహస్ర తులసీదళములతో అర్చన చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు కటకం అన్నపూర్ణ, తెలగంశెట్టి వెంకటలక్ష్మీ పాల్గొన్నారు.

శ్మశాన వాటికలే

కంపోస్టు యార్డులు

●అధికారులకు పట్టని ప్రజల అవస్థలు ●పట్టించుకోని పంచాయతీ



రావులచెరువు గట్టున శ్మశాన వాటిక సమీపంలో దర్శనమిస్తున్న చెత్త కుప్పలు



హైస్కూల్ సమీపంలో డ్రైన్‌లో దర్శనమిస్తున్న చెత్త

రాజానగరం: మండల కేంద్రాల్లోనే కాదు, మారుమూల గ్రామాల్లో ఎక్కడచూసినా చెత్తకుప్పలే దర్శనమిస్తున్నాయి. రాజానగరంతో పాటు మారుమూరు గ్రామాల్లోని శ్మశాన వాటికలు సైతం చెత్తకుప్పలకు నిలయాలుగా మారుతున్నాయి. పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు ఆయా గ్రామాల్లో సేకరించిన చెత్తను గ్రామశివారుల్లో రహదారుల వెంబడి, శ్మశాన వాటికల్లో వేయడంతో ఈప్రాంతాల్లో చెత్తకుప్పలు కొండలను తలపిస్తున్నాయి. దీంతో దహన సంస్కారాలు సమయంలో ప్రజలు శ్మశాన వాటికల చెంతకు వెళ్లాలంటే హడలెత్తిపోతున్నారు. చెత్తకుప్పలతో పాటుగా దట్టమైన పొదలతో నిండి ఉండటంతో విష సర్పాల సంచారం కూడా అధికమైంది. ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో శ్మశాన వాటికల్లో తుప్పలు తొలగించినప్పటికీ మళ్లీ యథాస్థితికి చేరుకుని చిట్టడవిని తలపిస్తున్నాయి. మరికొన్ని గ్రామాల్లోని శ్మశాన వాటికలు ఇప్పటికే ఆక్రమణల కోరల్లో చిక్కుకుని కొట్టుమిట్టాడుతున్నా అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. అప్పటికైనా అధికారులు స్పందించి శ్మశాన వాటికల పరిరక్షణతో పాటుగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పేరుకుపోతున్న డ్రైనేజీలు

నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలోని హైస్కూల్ సమీపంలో ఉన్న డ్రైనేజీ చెత్త, చెదారాలో నిండిపోయింది. ఎగువ ప్రాంతాల్లోని వ్యాపారులు, ప్రజలు ఇష్టానుసారం డ్రైన్‌లో విసిరేయడంతో మురుగు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. దీంతో పందులు స్వైర విహారం చేస్తూ సమీపంలోని వారికి కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయని పలువురు వాపోతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి ఈప్రాంతంలో పూడుకుపోయిన చెత్తను తొలగించే దిశగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

అన్నపూర్ణాదేవికి శుక్రవార అభిషేకం

కోరుకొండ: స్థానిక విశ్వేశ్వరస్వామివారి దేవస్థానంవద్ద అన్నపూర్ణా దేవికి శుక్రవారం పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు కాళ్ళకూరి మూలేశ్వరశర్మ ఆధ్వర్యంలో శైవ ఆగమశాస్త్రం ప్రకారం అమ్మవారి అభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అంతకుముందు విశ్వేశ్వరస్వామికి నమకచమకాలతో పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సేవాకాలం తీర్థ ప్రసాద గోష్టి జరిగింది.



అన్నపూర్ణా దేవికి పూజలు చేస్తున్న దృశ్యం

ప్రమాదం అంచున

పాఠశాల పాత భవనాలు



రాజానగరం అగ్రహారంలో నెంబర్-1 పాఠశాల ప్రాంగణంలో దర్శనమిస్తున్న పాత పాఠశాల భవనాలు

రాజానగరం: మండల కేంద్రమైన రాజానగరం అగ్రహారంలోని నెంబర్-1 పాఠశాల ప్రాంగణంలోని పాత భవనాలు గత కొన్నేళ్లుగా నేలకూలేందుకు సిద్ధంగా ఉన్నా యి. దాదాపు నాలుగు దశాబ్దాల కింద ట నిర్మించిన ఈ పాఠశాల భవనాలు శిథిలస్థితికి చేరుకోవడం, ఇదే సమయానికి విద్యార్థుల హాజరుశాతం మెరుగుపడటంతో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవతో పాత భవనాలను అలాగే ఉంచి ఇదే ప్రాంగణంలో గత ఆరేళ్ల కిందట నూతన భవనాలను నిర్మించారు. దీంతో పాఠశాల ప్రాంగణంలోని పాత భవనాలు పూర్తిగా నిరుపయోగంగా మారి ఎప్పుడు కూలిపోతాయో తెలియని అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. విద్యార్థులు ఆటవిడుపు సమయంలో కొంతమంది విద్యార్థులు ఈ భవనాలు దగ్గర ఆటలు ఆడుకుంటున్నారు. దీంతో ఉపాధ్యాయుల గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయి. అంతేకాకుండా పాత పాఠశాల ప్రాంతంలో మురుగునీరు నిల్వ ఉండటంతో అంటువ్యాధులు ప్రబలుతాయోనని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాడుబడిన పాత భవనాలను తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

'మట్టి వినాయకుడినే పూజిద్దాం'



కోరుకొండలో దళితుల నిరసన దృశ్యం

కడియం: మట్టి వినాయకుడిని పూజించాలని కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో విభూతిబ్రదర్స్ కల్చరల్ ఆర్గనైజేషన్ వారు శుక్రవారం కడియంలో కళాజాత పేరిట వీధి నాటకాన్ని ప్రదర్శించారు. మట్టి వినాయకుడిని వాడటం వలన కలిగే లాభాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కరగని రంగులు, ఇనుము, క్రోమియం, పాదరసం, లెడ్ వంటి విషపూరిత పదార్థాలతో తయారుచేసే రంగురంగుల వినాయక విగ్రహాల వలన కలిగే నష్టాల గురించి వివరించారు. మనుషులకు, జీవరాశులకు రంగు విగ్రహాల వలన ఎంతో నష్టం కలుగుతుందన్నారు. మట్టి వినాయకుడిని పూజించాలని, రంగువినాయక విగ్రహాల వాడకాన్ని తగ్గించాలని వారు తెలిపారు. జిల్లా కాలుష్య నియంత్రణ మండలి మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయించి విక్రయిస్తున్నారని కళాబృందం సభ్యులు తెలిపారు.

శ్రావణ శుక్రవారం పూజలు

జగ్గంపేట/కిర్లంపూడి: శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో మహిళలు మండలంలోని పలు గ్రామాల్లో కుంకుమార్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. జగ్గంపేటలోని చెరువు గట్టుపై కనకదుర్గమ్మ తల్లి, కాకినాడరోడ్డులో లలితా భువనేశ్వరిదేవి, శ్రీరావులమ్మ తల్లి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కిర్లంపూడిలో వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు, జగపతినగరం అభ య దుర్గాలయం, రామచంద్రపురం కనకదుర్గమ్మ ఆలయంలో మహిళలు విశేష పూజలు, కుంకుమార్చనలు చేశారు.

రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

తుని: అన్నవరం - హంసవరం రైల్వేస్టేషన్ల మధ్యలో గుర్తుతెలియని వ్యక్తి శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నట్టు రైల్వే పోలీసులు తెలిపారు. పట్టాలపై మృతదేహం ఉన్నట్టు సమాచారం రావడంతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్టు గుర్తించారు. మృ తుడికి సుమారు 40ఏళ్ల ఉంటాయని రైల్వే హెచ్‌సీ వర్మ తెలిపారు. మృతుడు నల్లరంగు జీన్‌ప్యాంటు, రెడ్‌కలరు టీషర్టు ధరించి ఉన్నాడన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

మంత్రి వ్యాఖ్యలపై దళితుల నిరసన

కోరుకొండ: దళితుల ఆత్మగౌరవాన్ని కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన రాష్ట్రమంత్రి ఆదినారాయణరెడ్డికి వ్యతిరేకంగా కోరుకొండ మండల దళిత ఐక్యవేదిక జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొద్దిసేపు రాస్తారోకో నిర్వహించారు. ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవినుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలను కించపరిచేవిధంగా మాట్లాడిన మంత్రి దళితులకు క్షమాపణ చెప్పాలన్నారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేసినందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు స్థానిక తాహసీల్దార్ రియాజ్‌హుస్సేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు చింతపల్లి చంద్రం, పండా అబ్బాయి. పాత గొలుసు ప్రశాంత్, కొయ్య అయ్యప్ప, ఈతకోట్టు చినబాబు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్టు

రాజవొమ్మంగి: ఏజెన్సీ ప్రాంతమైన రాజవొమ్మంగి మీదుగా గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరిని అరెస్టుచేసి 40 కిలోల గంజాయి, రెండు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు సీఐ త్రినాథ్ తెలిపారు. ప్రత్తిపాడు మండలం ఈ గోకవరానికి చెందిన కారంగి రాజుబాబు(32), విశాఖ జిల్లా కొయ్యూరు మండలం బూదరాళ్లకు చెం దిన ముచ్చల వాసు(28) రెండు మోటారు సైకిళ్లపై బొడ్డపల్లి నుంచి రాజవొమ్మంగి మీదుగా ఈ గోకవరం వెళుతున్నారు. దూసరపాము గ్రామ శివారు లబ్బర్తి వెళ్లే(కెండ్ర) జంక్షన్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తున్నారు. అనుమానాస్పదంగా ఉన్న వారిని తనిఖీ చేయగా గంజాయి ఉండడంతో అరెస్టు చేసినట్టు సీఐ తెలిపారు. ఎంపీడీవో కేశవ్ విజయ సమక్షంలో వీఆర్వో భారతి, దూసరపాము ఎంపీటీసీ చీడి శివ ఆధ్వర్యంలో వీరిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు.

గిరిజన విద్యార్థికి తీవ్ర అస్వస్థత

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి గిరిజన బాలుర ఆశ్రమోన్నత పాఠశాలకు చెందిన ఓ గిరిజన విద్యార్థి తీవ్ర అస్వస్థతతో బాధపడుతున్నాడు. కెండ్ర పంచాయతీ అనంతగిరికి చెందిన పొత్తూరి ప్రదీప్ రెడ్డి(14) రాజవొమ్మంగిలోని గిరిజన బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతూ వసతి గృహంలో ఉంటున్నాడు. కొంత కాలంగా గుండె వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్యులకు చూపించగా పరీక్షించి మందులిచ్చారని బాలుడి తండ్రి రాజుబాబు తెలిపారు. వారం రోజులుగా తరచూ జ్వరం వస్తూ ప్రదీప్‌రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఉపాధ్యాయుడు లోసెల రాజుబాబు వైద్యం అందించేదుకు రాజవొమ్మంగి ప్రభుత్వాసుపత్రికి శుక్రవారం తీసుకెళ్లగా కాకినాడ జీహెచ్‌కు వైద్యులు రిఫర్ చేశారు.

● సినిమా గైడ్

సీతానగరం:

గీతా బాలాజీ : నక్షత్రం

రామదుర్గ : పటేల్ సార్

కోరుకొండ:

రామకృష్ణ : నేనే రాజు నేనే మంత్రి, జయ జానకీ నాయక

లక్ష్యానికి చేరువలో ఎమ్మార్ వ్యాక్సిన్ కార్యక్రమం



ఎమ్మార్ వేక్షిన్ వేస్తున్న పిహెచ్‌సీ వైద్య సిబ్బంది

రాజానగరం: ప్రభుత్వం తలపెట్టిన రూబెల్లా-మీజిల్స్ వ్యాక్సిన్ కార్యక్రమం లక్ష్యానికి చేరువలో ఉన్నట్టు రాజానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ తోటకూర నాగేశ్వరరావు తెలిపారు. రాజానగరం గ్రామపంచాయతీ పరిధిలోని సూర్యారావుపేట గ్రామంలో పీహెచ్‌సీ వైద్య సిబ్బంది శుక్రవారం తలపెట్టిన ఎమ్మార్ వ్యాక్సిన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పీహెచ్‌సీ పరిధిలో ఇప్పటివరకు 85శాతం మేరకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేశామన్నారు. మిగిలిన శాతం పూర్తిచేసే దిశగా కృషి చేస్తున్నట్టు ఆయన చెప్పారు. 9నెలలునుంచి 15 సంవత్సరాలలోపు మిగిలి ఉన్న వారంతా ఈ వ్యాక్సిన్ వేయించేందుకు సహకరించా లన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొంతం నర్సింహారావు, కల్లపల్లి రామకృష్ణ, గమిడి సత్యనారాయణ, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు, పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులకు టీకా మందు శ్రీరామరక్ష

కోరుకొండ: మీజిల్స్, రుబెల్లా టీకా మందు చిన్నారుల పాలిట శ్రీరామరక్ష అని రాజమహేంద్రవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తనకాల నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని గాడాల గ్రామంలోని ఎంఆర్ టీకాలను వేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో 784మంది విద్యార్థులకు టీకా మందు వేశారు. 9నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా టీకా మందు వేయించుకోవాలని డాక్టర్ సూచించారు. ఇందుకోసం ప్రభుత్వం ఎంతో ఖర్చుపెడుతుందన్నారు. నరసాపురం ఆదర్శ ప్రాథమిక పాఠశాలనందు, కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా టీకాలు వేశారు. సుమారు 150 మంది చిన్నారులకు శుక్రవారం టీకా మందు వేశారు.

పల్ల వెంకన్న నర్సరీని సందర్శించిన ఉద్యానవన విద్యార్థుల బృందం



పల్ల వెంకన్న నర్సరీని సందర్శించిన ఉద్యానవన విద్యార్థుల బృందం

కడియం: కడియపులంక పల్ల వెంకన్న నర్సరీని శుక్రవారం కడప జిల్లా అనంతరాజుపేటకు చెందిన డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ విద్యార్థుల బృందం సందర్శించింది. ఎడ్యుకేషన్ టూర్‌లో భాగంగా ఈ నర్సరీని సందర్శించినట్టు వారు తెలిపారు. నర్సరీలో తిరుగుతూ వివిధ జాతుల మొక్కల ఉత్పత్తి, పోషణ, పెంపకం తదితర విషయాలను అధ్యయనం చేశారు. విద్యార్థుల బృందానికి పల్ల సత్తిబాబు, సుబ్రహ్మణ్యం, గణపతిలు మొక్కల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తనూజప్రియ, డాక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

పరామర్శించలేదని రాజీనామా చేస్తారా..

ఏఎంసీ చైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు



మాట్లాడుతున్న అప్పలరాజు

జగ్గంపేట: జ్యోతుల చంటిబాబును వ్యక్తిగతంగా సీ ఎం చంద్రబాబు పరామర్శించలేదని రాజీనామా చేయడం ఎంత వరకు సబబని ఏఎంసీ చైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు అన్నారు. శుక్రవారం జగ్గంపేట ట్రావెలర్స్ బంగ్లాలో జరిగిన సమావేశంలో ఎస్వీఎస్ అప్పలరాజు, వైస్ ఎంపీపీ మారి శెట్టి భద్రం, ఆత్మ చైర్మన్ కందుల చిట్టిబాబు, తాండ్రోతు రామారావు మాట్లాడారు. ఎమ్మెల్యే నెహ్రూ గతంలో టీడీపీలో ఉన్న సమయంలో నియోజకవర్గంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. వైసీపీ నుంచి నెగ్గి టీడీపీలో చేరిన తరువాత నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారన్నారు. ఈనెల 15న సీఎం చంద్ర బాబు జగ్గంపేట వచ్చి పుష్కర, ఏలేరు కుడికాలువ నిర్మాణ పనులకు కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు. జగ్గంపేటలో ముస్లింలకు రూ.50లక్షలతో మసీదు, సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి రూ.5కోట్లు, క్షత్రియ కళా పరిషత్‌కు రూ.కోటి మంజూరు చేశారన్నారు. ఎంపీ తోట నరసిం హం, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ నియోజకవర్గాభివృద్ధిలో ఏకతాటిపై ఉ న్నారన్నారు. పని ఒత్తిడి వల్ల చంటిబాబును సీఎం పరామర్శించలేక పోయారని, జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఇతర పార్టీ ప్రజాప్రతినిధులు చంటిబాబు స్వగృహానికి వెళ్లి పరామర్శించారన్నారు. చంటిబాబు పార్టీ, పదవికి రాజీనామా చేయడం ఆయన వ్యక్తిగతమని ఇకపై ఆయనతో వ్యక్తిగతం గానే మాట్లాడతామని పార్టీ విషయాలను చర్చించబోమని అప్పలరాజు చెప్పారు. మొదటి నుంచి తాము టీడీపీ లోనే ఉన్నామని ఎమ్మెల్యే నెహ్రూ పార్టీలు మారి సొంత గూటికి చేరుకుని ఎన్నో అభివృద్ధి పథకాలు చేశారని కందుల చిట్టి బాబు అన్నారు. అభివృద్ధి కోసం పార్టీలో కొనసాగవచ్చని తమ నాయకుడు నెహ్రూకు నియోజకవర్గ అభివృద్ధిపై తపన ఉంది కాబట్టి తామంతా ఆయన వెంట ఉంటామని మారిశెట్టి భద్రం అన్నారు. పార్టీని ఎవరు వీడి వెళ్లిన ఎప్పుడూ నిండు కుండలా ఉంటుందని కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందికిలోను కావద్దని తాండ్రోతు రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో నీలాద్రిరాజు, జోగా రావు, కొత్త కొండబాబు, బొడ్డు సత్తిబాబు, గణపతి, సింగరావు, సాంబత్తుల ముద్దు యర్ర బాబు, బొడ్డు మహేష్, శేఖర్, రాయిసాయి, వైభోగుల కొండబాబు, హరిగోపాల్, కుడప వాసు, నండ్ల చిరంజీవి, బండారు చిన్నయ్య, గద్దె మారుతి, కొండ్రోతు గుర్రయ్య, పాలచర్ల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు



లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరంరూరల్: బీసీ, ఎస్సీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్‌ల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీతో కూడిన రుణాల మంజూరు కోసం గురువారం ఆయా బ్యాంకుల్లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. రాజమహేంద్రవరంరూరల్ మండల పరిధిలోని ధవళేశ్వరం ఆంధ్రాబ్యాంక్, బొమ్మూరు పంచాయతీ పరిధిలో బాలాజీపేట ఎస్‌బీఐ బ్యాంక్, కొలమూరు ఎస్‌బీఐ బ్యాంకుల్లో శుక్రవారం బ్యాంక్ అధికారులు, ఎంపీడీవో సమక్షంలో లబ్ధిదారులకు ఇంట ర్వ్యూలు నిర్వహించారు. మూడు బ్యాంకులకు సంబంధించి 108 యూనిట్లు టార్గెట్‌గా నిర్ణయించగా 178మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరైనట్టు ఎంపీడీవో రమణారెడ్డి తెలిపారు. వీరిలో ఎవర్ని ఎంపిక చేయనున్నది ఎమ్మెల్యే గోరంట్ల సమక్షంలో ఎంపిక చేస్తారని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో వీవీఆర్ చౌదరి, తుమ్మల తాతారావు పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో పౌష్టికాహార దినోత్సవం



పౌష్టికాహారం కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరంరూరల్: రాజమహేంద్రవరం రూరల్ మండలం హుకుంపేట పరిధిలోని సావిత్రి నగర్‌లోగల రవీంద్రభారతి స్కూల్‌లో పౌష్టికాహార దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గౌసి యా బేగం మాట్లాడుతూ విద్యార్థి దశలో పౌష్టికాహారమే కీలకమైంది అని అన్నారు. పండ్ల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ప్రతిరోజు ఒక అరటిపండు తినాలని దీనిలో అనేక పోషకాలు ఉంటాయని, కేలరీస్‌తోపాటు విటమిన్ బి6, కార్బోహైడ్రేట్ వంటి వి ఉంటాయని తెలిపారు. చిన్నారులకు తల్లిదండ్రులు పండ్లను ఖచ్చితంగా తినేలా చూడాల్సారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రంపయర్రంపాలెం హైస్కూల్‌లో ఆర్ఎంఎస్ఏ కమిటీ

గోకవరం: మండలంలోని రంపయర్రంపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలను రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్(ఆర్ఎంఎస్ఏ)కమిటీ సభ్యులు శుక్రవారం సందర్శించారు. ఆర్ఎంఎస్ఏ పాఠశాలకు అందిస్తున్న సౌకర్యాలు, ఉపయోగించే విధానాన్ని తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదులు, డిజిటల్ ల్యాబ్, గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్‌ను పరిశీలించి వాటిని వినియోగించే పద్ధతిని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్ఎంఎస్ఏ కమిటీ సభ్యులు బి.కుమార్‌రాజా మాట్లాడుతూ కేంద్ర మానవ వనరులశాఖ(హెచ్ఆర్డీ)కల్పిస్తున్న సౌకర్యాలను పాఠశాల స్థాయిలో పరిశీలించి, సమీక్షించి నివేదికను హెచ్ఆర్డీకి అందజేస్తామన్నారు. పాఠశాల చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని, బాలికలకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని, ఇంటర్ తరగతులు ప్రారంభించాలని ఆర్ఎంఎస్ఏ కమిటీ సభ్యులకు జడ్పీటీసీ పాలూరి బోస్, టీడీపీ మండల కన్వీనర్ దొడ్డా విజయ్, సర్పంచ్ కర్రి అరుణకుమారిశివరామకృష్ణ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంఈవో బి.గౌరమ్మ, హెచ్ఎం కోలా సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు - ఇద్దరికి జైలు శిక్ష

రాజమహేంద్రవరం సిటీ: నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ డీఎస్పీ వైవీ రమణకుమార్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. సీఐలు చింతా సూరిబాబు, బాజీలాల్ నిర్వహించిన తనిఖీలో 14మంది మద్యంమత్తులో వాహనాలు నడుపుతున్నట్టుగా గుర్తించారు. వారిని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. వీరిలో 12మందికి ఒక్కొక్కరికీ రూ.2వేల చొప్పున జరిమానా విధించారు. ఇన్నీస్‌పేటకు చెందిన ఆటోడ్రైవర్ పి.సత్యనారాయణ, గణేష్ నగర్‌కు చెందిన యువకుడు క్రాంతికిరణ్‌లకు రెండురోజుల జైలుశిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి గరిమెళ్ల నరసింహారావు తీర్పునిచ్చారు. నిందితులు ఇద్దరినీ సెంట్రల్ జైలుకు తరలించారు.

● మినీ ఇంటర్వ్యూ



ముఖ్యమంత్రి ఆరోగ్యకేంద్రంలో మెరుగైన వైద్యసేవలు

కె.ప్రియాంక, రమ మెడికల్ ఆఫీసర్, సీఎం ఆరోగ్యకేంద్రం, మోరంపూడి

ప్రశ్న: మీ ఆరోగ్యకేంద్రంలో రోజుకు ఎంత మంది రోగులు వస్తున్నారు?

రోజుకు 80మంది రోగులు వస్తున్నారు.

ప్రశ్న: మీ ఆరోగ్యకేంద్రం పనివేళలు?

ఉదయం 8గంటల నుంచి 12గంటల వరకు సాయంత్రం 4గంటల నుంచి 8గంటల వరకు వైద్యసేవలందిస్తున్నాం. ఆదివారం కూడా తెరిచి ఉంటుంది.

ప్రశ్న: మీ కేంద్రంలో అందించే వైద్యసేవలు తెలపండి?

కిడ్నీ, లివర్ పరీక్షలు, లిపిడ్ ప్రొఫైల్, మలేరియా,యూపిటీ, షుగర్, సీబీపీతో 25రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నాం. అవసరమైన పేషెంట్‌లకు టెలీ మెడిసిన్ ద్వారా వైద్యసేవలతో పాటు మెరుగైన వైద్యసేవలందిస్తున్నాం.

ప్రశ్న: మీ కేంద్రంలో సిబ్బంది వివరాలు తెలపండి?

టెలీమెడిసిన్ కోఆర్డినేటర్, ఇద్దరు ఏఎన్ఎంలు, ల్యాబ్‌టెక్నీషియన్, క్లినికల్ అసిస్టెంట్, ఇతర సిబ్బందితో కలిసి 8మంది ఉన్నారు.

● రాజమహేంద్రవరం అర్బన్

‘దళితులంతా ఐక్యంగా పోరాడాలి’

దేవీచౌక్: అంబేద్కర్ ఏదైతే కలలు కన్నారో దళిత రాజ్యాధికారం కోసం దళితులంతా ఏకమై పోరాడాలని మాలమహానాడు, బీసీ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షుడు తొర్లపాటి షీతల్ అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులను మంత్రి ఆదినారాయణరెడ్డి కించపరచడం బాధాకరమన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ ఐడియాలజీని విస్మరించారన్నారు. నలుపు కండువాలు ధరించి ఎవరిపై నిరసన తెలుపుతున్నారో తెలియడం లేదని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు కలగా మిగిలిన రాజ్యాధికారం కోసం అందరూ కలిసి ఉద్యమం చేయాలని చెప్పారు.

● **నూతన కమిటీ నియమకం..** నూతనంగా నియమించిన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు షీత్ అందజేశారు. రూరల్ అధ్యక్షుడిగా ఆరే రాము, ఉపాధ్యక్షుడిగా బండి నాగేంద్ర, వెంకటనగరం గ్రామ అధ్యక్షుడిగా కొల్లపు ప్రసాద్‌లను నియమించారు.



నియామక పత్రాలు అందజేస్తున్న దృశ్యం

యూకే వైద్యనిపుణుడితో సాయి ఆస్పత్రి ఎంవోయూ



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఫిల్ హిస్ట్

గోదావరి సిటీ: భారతదేశంలోని ఆస్పత్రులు అంతర్జాతీయ ప్రమాణాలతో ఉన్నాయని యుకేకి చెందిన కీళ్ల మార్పిడి వైద్య నిపుణుడు డాక్టర్ ఫిల్ హిస్ట్ తెలిపారు. రాజమహేంద్రవరంలోని సాయి మల్టీ సూపర్ స్పెషాలిటీ అధినేత డాక్టర్ కురుకూరి విజయ్‌కుమార్, యుకే వైద్యనిపుణుడు డాక్టర్ ఫిల్ హిస్ట్‌తో ఎంవోయూ కుదుర్చుకున్న సందర్భంగా సాయి హాస్పటల్‌లో డాక్టర్ ఫిల్ హిస్ట్ మాట్లాడుతూ యుకేలో అత్యుత్తమ ప్రమాణాలతో ఆస్పత్రులు, ఆపరేషన్ థియేటర్లు ఉన్నాయని, ఇక్కడ కూడా అలాంటి అత్యుత్తమైన ఆస్పత్రులు, థియేటర్లు తాను చూస్తున్నానన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో రాజమహేంద్రవరం వంటి నగరంలో సాయి ఆసుపత్రి ఇలాంటి అత్యుత్తమ ఆపరేషన్ థియేటర్లను నిర్వహించడం ఆనందాన్ని కలిగించిందన్నారు. తాను భారతదేశం వచ్చి ఇక్కడ వైద్యులకు కీళ్ల మార్పిడి ఆపరేషన్లలోని మెలుకువలను నేర్పిస్తున్నప్పుడు కొన్ని సార్లు తానే కొత్త విషయాలను నేర్చుకుంటున్నట్టు డాక్టర్ ఫిల్ హిస్ట్ చెప్పారు.

● **ఆపరేషన్లకు రూ.2లక్షల వరకు రుణ సౌకర్యం**

ఖరీదైన ఆపరేషన్లు చేయించుకునేందుకు పేద, మధ్య తరగతి ప్రజలు కూడా వెనుకాడాల్సిన అవసరం లేకుండా రుణసౌకర్యాన్ని కల్పించే కొత్త కార్యక్రమాన్ని సాయి మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి శ్రీకారం చుడుతోందని సాయి ఆసుపత్రి ఎండీ డాక్టర్ విజయకుమార్ తెలిపారు. శుక్రవారం యుకే దేశానికి చెందిన కీళ్ల మార్పిడి సర్జరీల నిపుణుడు డాక్టర్ ఫిల్ హిస్ట్‌తో సాయి ఆస్పత్రి ఎంవోయూ కుదుర్చుకున్న సందర్భంగా ఆస్పత్రిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముంబయికి చెందిన ఆరోగ్య అనే సంస్థతో కలిసి ఆపరేషన్లకు రుణసౌకర్యాన్ని కల్పించే కార్యక్రమాన్ని త్వరలో చేపట్టనున్నామన్నారు. ఈ రుణంలో 25శాతం ముందుగా సమకూర్చుకోవాలని, 75శాతం మొత్తాన్ని రూ.2 లక్షలు మించకుండా ఆరోగ్య సంస్థ సమకూరుస్తుందని తెలిపారు. ఏడాదిలోపు రుణాన్ని పూర్తిగా తిరిగి చెల్లిస్తే ఎలాంటి వడ్డీని చెల్లించనవసరం లేదన్నారు. ఈ సందర్భంగా యుకే వైద్య నిపుణుడు డాక్టర్ ఫిల్ హిస్ట్‌ను సాయి ఆసుపత్రి ఎండీ డాక్టర్ విజయకుమార్ సత్కరించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సీఈఓ నాగేంద్ర పాల్గొన్నారు.

నేడు శలాకకు ప్రతిభా పురస్కారం

గోదావరి సిటీ: తెలుగురథం ఆధ్యాత్మిక సాంస్కృతిక సంస్థ శ్రీఉపాసన ఆధ్యాత్మిక మాసపత్రిక సంయుక్త ఆధ్వర్యంలో ‘భారత భారతి’ ప్రాచార్య శలాక రఘునాథశర్మకు శ్రీఉపాసన సప్తశ్రీ విశిష్ట ప్రతిభా పురస్కారాన్ని అందజేయనున్నట్లు తెలుగురథం అధ్యక్షుడు కొంపెల్ల శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం మధ్యాహ్నం 3గంటలకు రామకృష్ణమఠంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

రైతుల సొమ్ము కొట్టేశాడు..

● ప్రియురాలికి నగలు, డ్రస్‌లు ● నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు ● రూ.లక్షా70వేలు స్వాధీనం

గుంటూరు: మడత మంచాల లాడ్జిలో రైతుల సొమ్ము కొట్టేసి ప్రియురాలితో కలిసి జల్సా చేస్తున్న యువకుడిని కొత్తపేట పోలీసులు అరెస్ట్ చేశారు. రైతుల సొమ్ము కొట్టేసి ఆ మొత్తంతో తన ప్రియురాలికి బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్‌లు, వాచీ, డ్రస్, ఎల్ఈడీ టీవీ, హోం థియేటర్, డీవీడీ ప్లేయర్ వంటివి కొనుగోలు చేసిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి ఆ మొత్తం స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం సీసీఎస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అర్బన్ ఎస్పీ విజయరావు రాజమహేంద్రవరానికి చెందిన నిందితుడు కోయ సంతోష్‌కుమార్‌ను మీడియా ఎదుట హాజరు పరిచి వివరాలు వెల్లడించారు. ఎస్పీ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.

బొల్లాపల్లి మండలం గరికపాడుకు చెందిన దాచినేని రామకృష్ణ, మరో రైతు కలిసి గుంటూరులో మిర్చిని విక్రయించారు. ఈ సందర్భంగా వచ్చిన రూ.6లక్షల17వేల 110తో ఈనెల 9న కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని బృందావనం మడతమంచాల లాడ్జికి వచ్చారు. లాడ్జిలో వారు డబ్బులు లెక్కించుకుని లాకర్‌లో పెట్టుకుని తాళం వేయకుండా బాత్‌రూమ్‌కు వెళ్లి వచ్చారు. ఆ తర్వాత చూసుకోగా నగదు సంచి కనిపించలేదు. దీంతో కొత్తపేట పోలీస్‌స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి సీఐ శ్రీకాంత్‌బాబు దర్యాప్తు ప్రారంభించారు. అర్బన్ ఎస్పీ విజయరావు ఆదేశాల మేరకు సీసీఎస్ సీఐ రత్నస్వామి, లాలాపేట ఎస్ఐ కృష్ణారెడ్డి, కొత్తపేట హెడ్‌కానిస్టేబుల్ మధుసూదనరావు, శ్రీనివాసరావు, ఇందిర, గోవింద్, సీసీఎస్ కానిస్టేబుల్ ప్రసాద్, ఐటీకోర్ బాలాజీ తదితరులు రంగంలోకి దిగి సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా నిందితుడిని గుర్తించారు. నిందితుడు చాకచక్యంగా పోలీసులకు దొరకకుండా పారిపోయాడు.

ప్రియురాలికి నగలు, డ్రెస్‌లు

నిందితుడిని రాజమహేంద్రవరానికి చెందిన కోయ సంతోష్‌కుమార్‌గా గుర్తించారు. నిందితుడు మడత మంచాల లాడ్జిలో ఉంటూ లీలామహల్ థియేటర్ సమీపంలో టీ మాస్టర్‌గా పని చేస్తుంటాడని గుర్తించిన పోలీసులు అతడికోసం గాలింపు ప్రారంభించారు. నిందితుడు విశాఖపట్నంలోని తాడిచెట్లపాలెంలోగల తన ప్రియురాలు సంధ్యకు మూడు బంగారపు ఉంగరాలు, బ్రాస్‌లెట్, చైను, వాచీ, ఖరీదైన సెల్‌ఫోన్, మూడు జతల బంగారపు చెవి కమ్మలు, నెక్లెస్, ఆమెకు మూడు జతల డ్రెస్‌లు, నిందితుడు రెండుజతల దుస్తులు కొనుగోలు చేశాడు. తన తల్లిదండ్రులు దుబాయ్‌లో ఉంటున్నారని, అక్కడినుంచి పెద్ద మొత్తంలో డబ్బు పంపారని సంధ్యకు చెప్పాడు. లాడ్జిలో డబ్బు అపహరించిన తర్వాత నిందితుడు సెల్‌ఫోన్ స్విచ్చాఫ్ చేశాడు. పోలీసులు ఆ నెంబరు ఆధారంగా ప్రియురాలి నెంబర్‌ను గుర్తించి తాడిచెట్లపాలెంలోని ఆమె ఇంట్లో నిందితుడు సంతోష్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుంచి రూ.లక్షా70వేల నగదుతో పాటు బంగారు ఆభరణాలు, టీవీ, సెల్‌ఫోన్, దుస్తులు స్వాధీనం చేసుకున్నారు. వాటి ఖరీదు రూ.ఆరు లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

సెల్‌ఫోన్ చోరీ

రైతుల సొమ్ముతో ఉడాయించి పట్టుపడిన సంతోష్‌కుమార్‌ను విచారించిన పోలీసులకు మరో సెల్‌ఫోన్ చోరీ కేసు వెలుగు చూసింది. ఇటీవల సంతోష్‌కుమార్ కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ ఇంటికి వెళ్లి తాను కేబుల్ ఆపరేటర్‌ని అని చెప్పి ఇంట్లో వారు వంట గదిలోకి వెళ్లిన సమయంలో అదును చూసి రూ.50వేల ఖరీదైన సెల్‌ఫోన్‌ను అపహరించుకుపోయాడు. ఈ మేరకు సంతోష్‌కుమార్ నుంచి ఆ ఫోన్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నిందితుడు దేశదిమ్మరి

చోరీ కేసులో పట్టుపడిన సంతోష్‌కుమార్‌ది రాజమహేంద్రవరం ప్రాంతం కాగా చిన్నతనంలోనే తల్లి చనిపోయింది. తండ్రి వదిలేసి వెళ్లిపోయాడు. అప్పటి నుంచి సంతోష్‌కుమార్ దేశదిమ్మరిగా మారి ఊళ్ల వెంబడి తిరగడం అలవాటు చేసుకున్నాడు. ఈ క్రమంలో గుంటూరులోని మడతమంచాలా లాడ్జిలో ఉంటూ టీ మాస్టర్‌గా జీవనం సాగిస్తున్నాడు.

అధికారులు, సిబ్బందికి రివార్డులు

చోరీ కేసు చేదించిన అధికారులు, సిబ్బందికి రివార్డులు ఇవ్వనున్నట్లు అర్బన్ ఎస్పీ విజయరావు తెలిపారు. విలేకరుల సమావేశంలో అదనపు ఎస్పీ తిరుపాల్, సీసీఎస్ డిఎస్పీలు శ్రీనివాస్, మల్లికార్జునరావు, ఈస్ట్ డిఎస్పీ కండే శ్రీనివాసులు, కొత్తపేట సీఐ ఎన్ శ్రీకాంత్‌బాబు, సీసీఎస్ సీఐ రత్నస్వామి, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

18-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	21-00
టమాట	42-00
వంకాయలు (నలుపు, గులాబి)	28-00
తెల్ల వంకాయలు	30-00
దొమ్మేరు వంకాయలు	36-00
పచ్చిమిర్చి	18-00
బెండకాయలు	20-00
కాకరకాయలు	20-00
బీరకాయలు	14-00
క్యాబేజీ	18-00
క్యారెట్	28-00
దొండకాయలు	22-00
బంగాళాదుంపలు	12-00
గోరుచిక్కుడు	22-00
దోసకాయలు	12-00
ఆనబకాయ	13-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	68-00
చేమదుంపలు	28-00
చిలకడదుంపలు	32-00
పెండలం	22 --00
కంద	20-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	28-00
కీర దోస	22-00
బీన్స్ కాయలు	54-00
బీన్స్ గింజలు	42-00
బొబ్బర్లు	26-00
అల్లం	48-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	50-00
కొత్తిమీర కట్ట (హైబ్రిడ్)	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

● సినిమా గైడ్

అశోక	నేనే రాజు నేనే మంత్రి
స్వామి	జయజానకి నాయక
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	ప్రతిక్షణం
శ్రీ శివజ్యోతి	జయజానకి నాయక..
రంభ	ఆనందోబ్రహ్మ
ఊర్వశి	ఆనబెల్ క్రియేషన్
మేనక	నిన్ను కోరి
అనూశ్రీ(సాయికృష్ణ)	లై
సూర్యప్యాలెస్	నేనే రాజు నేనే మంత్రి
సూర్యమినీ	ఆనబెల్ క్రియేషన్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	ఆనందోబ్రహ్మ

జీవోనెంబర్ 144 విడుదలపై పారామెడికల్స్ హర్షం

రాజమహేంద్రవరం సిటీ: రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్నవారి కాలపరిమితిని ఏడాదిపాటు పెంచుతూ ప్రభుత్వ జీవోనెంబర్ 144ను శుక్రవారం విడుదల చేసింది. దీంతో రాష్ట్రంలోని వైద్యఆరోగ్యశాఖలో పనిచేస్తున్న 3,500మంది కాంట్రాక్టు ఉద్యోగులకు ఊరట కలిగిందని ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఏపీ పారామెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దూళ్ల చటర్జీ ఆంధ్రజ్యోతికి తెలిపారు. ఆ జీవో వల్ల ప్రభుత్వశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు మరో ఏడాదిపాటు బడ్జెట్ కేటాయింపు జరిగి ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారని చటర్జి అన్నారు.



అష్టలక్ష్ములకు అష్టవిధ అలంకరణలు

గోదావరి సిటీ: శ్రావణమాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని రాజమహేంద్రవరం స్థానిక అష్టలక్ష్మి ఆలయంలో అష్ట లక్ష్మి సమేత శ్రీలక్ష్మీనారాయణులను ప్రత్యేక అలంకరణలతో అలంకరించారు. ప్రత్యేక పూజల తర్వాత అమ్మవారి సన్నిధిలో పూజా సామాగ్రిని భక్తులకు పంపిణీ చేశారు. శ్రీఆదిలక్ష్మికి పసుపు, శ్రీధాన్యలక్ష్మికి ధాన్యం, శ్రీధైర్యలక్ష్మికి రవికలు, శ్రీగజలక్ష్మికి కుంకుమ, శ్రీసంతానలక్ష్మీకి బొమ్మలు, శ్రీవిజయలక్ష్మీకి గాజులు, శ్రీఐశ్వర్య విద్యాలక్ష్మికి పెన్నులు, శ్రీధనలక్ష్మీకి పువ్వులు, శ్రీలక్ష్మీనారాయణులకు మంగళసూత్రాలు, బొందులు, నల్లపూజలు అలంకరించి తర్వాత వాటిని భక్తులకు పంపిణీ చేశారు. సాయంత్రం 6.30గంటల నుంచి సౌభాగ్య వంతులకు పుణ్యస్త్రీలతో సామూహిక కుంకుమార్చన జరిగింది. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ చైర్మన్ భాస్కరగుప్తా(మైనర్‌బాబు) కార్యదర్శి శ్రీనివాసు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



వివిధ అలంకారాల్లో అమ్మవారు





చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్సీ

భవన నిర్మాణ కార్మికులకు రూ.5లక్షల గ్రూప్ రుణం

రాజమహేంద్రవరం సిటీ: నగరంలోని భవన నిర్మాణ కార్మికుల ఉపాధి నిమిత్తం మంజూరైన రూ.5లక్షల గ్రూప్ రుణాన్ని లబ్ధిదారులకు ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అందజేశారు. తిలక్‌రోడ్‌లోని తన నివాసంలో లబ్ధిదారులకు గ్రామీణ బ్యాంకు ద్వారా మంజూరైన రుణాల చెక్కును శుక్రవారం అందించారు. కార్యక్రమంలో కార్మిక నాయకుడు కేవీవీ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథంతోనే అభివృద్ధి

రాజమహేంద్రవరం సిటీ: శాస్త్రీయ విధానంతో ఆలోచించిన నాడే దేశాభివృద్ధి సాధ్యమౌవుతుందని ఆంధ్రప్రదేశ్ రేషనలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ చైతన్యశేఖర్ అన్నారు. స్థానిక దానవాయిపేటలోని తన ఆస్పత్రిలో ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘం జిల్లా శాఖ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 20న ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎన్‌జీవో హోమ్‌లో హేతువాద సదస్సు ఇతర ముఖ్యవిషయాలపై చర్చించేందుకు సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభకు హేతువాదులు, ప్రగతిశీల వాదులు హాజరు కావాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం క్వారీ సెంటరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. రూరల్ మండలం కొంతమూరుకు చెందిన దండమూడి రవిశంకర్ బైక్‌పై లాలాచెరువు వెళ్తుండగా క్వారీ సెంటర్ వద్దకు వచ్చేసరికి ఒక కారు వేగంగా ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రాట ముహూర్తం నిర్వహించిన దృశ్యం

వినాయక చవితి రాట ముహూర్తం

గోదావరి సిటీ: స్థానిక 23వ డివిజన్ వాటర్ వర్క్స్ వీధిలో శ్రీసిద్ధివినాయక ఆలయంవద్ద 38వ వార్షికోత్సవం వినాయక చవితి సందర్భంగా శుక్రవారం పూజా కార్యక్రమం నిర్వహించారు. రాట ముహూర్త మహోత్సవం జరిపారు. కార్యక్రమంలో చందా సత్రం మాజీ చైర్మన్ వాకచర్ల కృష్ణ, సరిదే ఉమా అయ్యప్ప, కాళే చిన్ని, కె.సురేష్, జాని, వాసు, నవీన్, మూర్తి, వీరబాబు, సతీష్, సంజయ్, విజయ్ కొండా సత్తిరెడ్డి, తనూజ్, జి.సురేష్, మనోహర్ పాల్గొన్నారు.

మహోఖడ్గం సీడీ ఆవిష్కరణ

గోదావరి సిటీ: రాజమహేంద్రవరం స్థానిక ఆదిత్య కళాశాలలో శుక్రవారం సాయంత్రం కళాగౌతమి ఆధ్వర్యంలో మహాకవి శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానం ఖడ్గసృష్టిలోని కొన్ని గేయాలతో రూపొందించిన మహాఖడ్గం పాటల సీడీని ఆవిష్కరించారు. విశ్రాంత బ్యాంక్ మేనేజర్ చేరుకుపల్లి గంగేయశాస్త్రి రూపొందించిన ఈ మహాఖడ్గం సీడీని తెలుగురథం అధ్యక్షుడు కొంపెల్లశర్మ ఆవిష్కరించగా సభాధ్యక్షుడు బీవీఎస్ మూర్తి మాట్లాడుతూ కవిత్వాన్ని ప్రజల ముంగిటకు చేర్చిన మహాకవి శ్రీశ్రీ అని కొనియాడారు. కార్యక్రమంలో ఆదిత్య కళాశాల డైరెక్టర్ ఎస్‌పీ గంగిరెడ్డి, సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.

డబ్బుల కోసం వ్యక్తిపై దాడి

రాజమహేంద్రవరం సిటీ: ఒక లారీని రోడ్డుపై ఆపి డబ్బుల కోసం దాడి చేసిన ఘటన రాజమహేంద్రరవరం ఐదుబళ్ల మార్కెట్ వద్ద చోటుచేసుకుంది. పశ్చిమగోదావరి జిల్లా దేవరపల్లికి చెందిన రేలంగి యేసు అనే లారీడ్రైవర్ కంకర లోడుతో గురువారం అర్ధరాత్రి రావులపాలెం వెళ్తుండగా మార్గం మధ్యలో లారీ రాజమహేంద్రవరం ఐదుబళ్ల మార్కెట్ సమీపంలోకి వచ్చేసరికి కొంతమంది గుర్తుతెలియని యువకులు లారీకి అడ్డంగా వచ్చి ఆపి డ్రైవర్‌ను డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో అతడు ప్రతిఘటించాడు. ఆ యువకులు డ్రైవర్‌పై దాడి చేశారు. గాయపడిన యేసును స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైకు ఢీకొని బాలికకు తీవ్రగాయాలు

రాజమహేంద్రవరం సిటీ: బైక్ ఢీకొని ఓ బాలిక తీవ్రంగా గాయ పడింది. సీటీఆర్ఐ సమీపంలోని భాస్కర్‌నగర్‌లో రోడ్డుపై నడిచి వెళ్త న్న బాలిక కందుకూరి రమణమ్మను ఓ బైకు వేగంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఆమె తీవ్రంగా గాయపడింది. వెంటనే బాలికను స్థానికులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసుల అదుపులో చైన్‌స్నేచర్?

రాజమహేంద్రవరం సిటీ: నగరంలోని పలుప్రాంతాల్లో బంగారు గొలుసులను తెంపి అదృశ్యమౌతున్న ఒక చైన్‌స్నేచర్‌ను త్రీటౌన్ క్రైం పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. త్రీటౌన్‌తోపాటు వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో 8చైన్‌స్నేచింగ్‌లు చేసినట్లుగా పోలీసుల విచారణలో బహిర్గతమైనట్లుగా తెలిసింది. ఇంకా జిల్లాలో ఇతర ప్రాం తాల్లో కూడా ఈ దొంగ బంగారు గొలుసులను లాక్కుపోయినట్లుగా పోలీసులకు సమాచారం ఉండడంతో అతడ్ని విచారిస్తున్నట్లుగా తెలిసింది. చోరీలకు సంబంధించి బంగారం రికవరీపై పోలీసులు దృష్టిపె ట్టి వేగవంతంగా చర్యలు చేపడుతున్నట్లుగా విశ్వసనీయ సమాచారం.

ఆ మంత్రిని బర్తరఫ్ చేయాలి: దళిత నాయకుడు శ్రీనగేశ్

దేవీచౌక్: బాధ్యతాయుతమైన స్థానంలో ఉండి నిమ్న వర్గాలను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని వెంటనే బర్తరఫ్ చేసి ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని దళిత నాయకులు నక్కా శ్రీనగేశ్ అన్నారు. నగరంలని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హుందాగా నడుచుకోవాల్సిన మంత్రి మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడడం గర్హణీయమన్నారు. కుల నిర్మూలన చేసేంత వరకూ రిజర్వేషన్ కొనసాగుతూనే ఉంటుందన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బదులు ధనస్వామ్య పాలన నడుస్తోందన్నారు. నిస్సిగ్గుగా టీడీపీలోకి వెళ్లి మంత్రి పదవులు పొంది నంద్యాల ఎన్నికల్లో గెలుపు కోసం శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఇటీవల కాలంలో ఉద్యమకారులు పోయి ఉపాధికారులు వస్తున్నారని, కొంతమంది సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ స్కీమ్ కోసం ఉద్యమాలను వాడుకుంటున్నారని దుయ్యబట్టారు. జూపూడి ప్రభాకర్ కారంచేడు, చుండూరు తదితర చోట్ల ఎక్కడా దళితుల ఉద్యమంలో కనబడలేదని, పదవి కోసం రెడీమేడ్‌గా నాయకుడయ్యారని, కారెం శివాజీ దగ్గర గుప్పెడు కారం కూడా లేదని ఆరోపించారు. నంద్యాల ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేయాలని దళితులకు పిలుపునిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గిరిధర్, శౌరినాధన్, వర్దనరాజు, బూసిన ప్రసాద్, దారా శేషుకుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నక్కా శ్రీనగేశ్

బీసీ సంక్షేమ సంఘం ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా బండారు

రాజమహేంద్రవరం సిటీ: బీసీ సంక్షేమ సంఘం ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా రాజమహేంద్రవరానికి చెందిన బండారు రాజేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు నియామకపత్రాన్ని సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నుంచి అందుకున్నట్టు రాజేశ్వరరావు తెలిపారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్, ఫోరమ్ అధ్యక్షుడు భిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ వరప్రసాద్ యాదవ్, జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జా కృష్ణల సమక్షంలో తనను నియమించారని చెప్పారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు పర్యటించి కమిటీలు వేస్తానని తెలిపారు.



బండారుకు నియామక పత్రాన్ని అందజేస్తున్న ఆర్.కృష్ణయ్య

'శివరామసుబ్రహ్మణ్యం వెంటే మేము'

రాజమహేంద్రవరం సిటీ: ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం వెంటే తాము వైసీపీలోకి వెళ్తున్నామని అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ కొల్లిమళ్ల రఘు, చిన్న వర్తకుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు అడపారాజు తెలిపారు. ఈ మేరకు శివరామసుబ్రహ్మణ్యాన్ని శుక్రవారం ఆయన నివాసంలో కలసి మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీకి తాము రాజీనామా చేస్తున్నామన్నారు.



శివరామ సుబ్రహ్మణ్యానికి మద్దతు తెలుపుతున్న దృశ్యం

నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు - ఇద్దరికి జైలు శిక్ష

రాజమహేంద్రవరం సిటీ: నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ డీఎస్పీ వైవీ రమణకుమార్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. సీఐలు చింతాసూరిబాబు, బాజీలాల్ నిర్వహించిన తనిఖీలో 14మంది మద్యంమత్తులో వాహనాలు నడుపుతున్నట్టుగా గుర్తించారు. వారిని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. వీరిలో 12మందికి ఒక్కొక్కరికీ రూ.2వేల చొప్పున జరిమానా విధించారు. ఇన్నీస్‌పేటకు చెందిన ఆటోడ్రైవర్ పి.సత్యనారాయణ, గణేష్ నగర్‌కు చెందిన యువకుడు క్రాంతికిరణ్‌లకు రెండురోజుల జైలుశిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి గరిమెళ్ల నరసింహారావు తీర్పునిచ్చారు. నిందితులు ఇద్దరినీ సెంట్రల్ జైలుకు తరలించారు.

● మినీ ఇంటర్వ్యూ



ముఖ్యమంత్రి ఆరోగ్యకేంద్రంలో మెరుగైన వైద్యసేవలు

కె.ప్రియాంక, రమ మెడికల్ ఆఫీసర్, సీఎం ఆరోగ్యకేంద్రం, మోరంపూడి

ప్రశ్న: మీ ఆరోగ్యకేంద్రంలో రోజుకు ఎంత మంది రోగులు వస్తున్నారు?

రోజుకు 80మంది రోగులు వస్తున్నారు.

ప్రశ్న: మీ ఆరోగ్యకేంద్రం పనివేళలు?

ఉదయం 8గంటల నుంచి 12గంటల వరకు సాయంత్రం 4గంటల నుంచి 8గంటల వరకు వైద్యసేవలందిస్తున్నాం. ఆదివారం కూడా తెరిచి ఉంటుంది.

ప్రశ్న: మీ కేంద్రంలో అందించే వైద్యసేవలు తెలపండి?

కిడ్నీ, లివర్ పరీక్షలు, లిపిడ్ ప్రొఫైల్, మలేరియా,యూపిటీ, షుగర్, సీబీపీతో 25రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నాం. అవసరమైన పేషెంట్‌లకు టెలీ మెడిసిన్ ద్వారా వైద్యసేవలతో పాటు మెరుగైన వైద్యసేవలందిస్తున్నాం.

ప్రశ్న: మీ కేంద్రంలో సిబ్బంది వివరాలు తెలపండి?

టెలీమెడిసిన్ కోఆర్డినేటర్, ఇద్దరు ఏఎన్ఎంలు, ల్యాబ్‌టెక్నీషియన్, క్లినికల్ అసిస్టెంట్, ఇతర సిబ్బందితో కలిసి 8మంది ఉన్నారు.

● రాజమహేంద్రవరం అర్బన్

'దళితులంతా ఐక్యంగా పోరాడాలి'

దేవీచౌక్: అంబేద్కర్ ఏదైతే కలలు కన్నారో దళిత రాజ్యాధికారం కోసం దళితులంతా ఏకమై పోరాడాలని మాలమహానాడు, బీసీ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షుడు తొర్లపాటి షీతల్ అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులను మంత్రి ఆదినారాయణరెడ్డి కించపరచడం బాధాకరమన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ ఐడియాలజీని విస్మరించారన్నారు. నలుపు కండువాలు ధరించి ఎవరిపై నిరసన తెలుపుతున్నారో తెలియడం లేదని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు కలగా మిగిలిన రాజ్యాధికారం కోసం అందరూ కలిసి ఉద్యమం చేయాలని చెప్పారు.

● నూతన కమిటీ నియమకం.. నూతనంగా నియమించిన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు షీత్ అందజేశారు. రూరల్ అధ్యక్షుడిగా ఆరే రాము, ఉపాధ్యక్షుడిగా బండి నాగేంద్ర, వెంకటనగరం గ్రామ అధ్యక్షుడిగా కొల్లపు ప్రసాద్‌లను నియమించారు.



నియామక పత్రాలు అందజేస్తున్న దృశ్యం

యూకే వైద్యనిపుణుడితో సాయి ఆస్పత్రి ఎంవోయూ



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఫిల్ హిస్ట్

గోదావరి సిటీ: భారతదేశంలోని ఆస్పత్రులు అంతర్జాతీయ ప్రమాణాలతో ఉన్నాయని యుకేకి చెందిన కీళ్ల మార్పిడి వైద్య నిపుణుడు డాక్టర్ ఫిల్ హిస్ట్ తెలిపారు. రాజమహేంద్రవరంలోని సాయి మల్టీ సూపర్ స్పెషాలిటీ అధినేత డాక్టర్ కురుకూరి విజయ్‌కుమార్, యుకే వైద్యనిపుణుడు డాక్టర్ ఫిల్ హిస్ట్‌తో ఎంవోయూ కుదుర్చుకున్న సందర్భంగా సాయి హాస్పటల్‌లో డాక్టర్ ఫిల్ హిస్ట్ మాట్లాడుతూ యుకేలో అత్యుత్తమ ప్రమాణాలతో ఆస్పత్రులు, ఆపరేషన్ థియేటర్లు ఉన్నాయని, ఇక్కడ కూడా అలాంటి అత్యుత్తమైన ఆస్పత్రులు, థియేటర్లు తాను చూస్తున్నానన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో రాజమహేంద్రవరం వంటి నగరంలో సాయి ఆసుపత్రి ఇలాంటి అత్యుత్తమ ఆపరేషన్ థియేటర్లను నిర్వహించడం ఆనందాన్ని కలిగించిందన్నారు. తాను భారతదేశం వచ్చి ఇక్కడ వైద్యులకు కీళ్ల మార్పిడి ఆపరేషన్లలోని మెలుకువలను నేర్పిస్తున్నపప్పుడు కొన్ని సార్లు తానే కొత్త విషయాలను నేర్చుకుంటున్నట్టు డాక్టర్ ఫిల్ హిస్ట్ చెప్పారు.

● ఆపరేషన్లకు రూ.2లక్షల వరకు రుణ సౌకర్యం

ఖరీదైన ఆపరేషన్లు చేయించుకునేందుకు పేద, మధ్య తరగతి ప్రజలు కూడా వెనుకాడాల్సిన అవసరం లేకుండా రుణసౌకర్యాన్ని కల్పించే కొత్త కార్యక్రమాన్ని సాయి మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి శ్రీకారం చుడుతోందని సాయి ఆసుపత్రి ఎండీ డాక్టర్ విజయకుమార్ తెలిపారు. శుక్రవారం యుకే దేశానికి చెందిన కీళ్ల మార్పిడి సర్జరీల నిపుణుడు డాక్టర్ ఫిల్ హిస్ట్‌తో సాయి ఆస్పత్రి ఎంవోయూ కుదుర్చుకున్న సందర్భంగా ఆస్పత్రిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముంబయికి చెందిన ఆరోగ్య అనే సంస్థతో కలిసి ఆపరేషన్లకు రుణసౌకర్యాన్ని కల్పించే కార్యక్రమాన్ని త్వరలో చేపట్టనున్నామన్నారు. ఈ రుణంలో 25శాతం ముందుగా సమకూర్చుకోవాలని, 75శాతం మొత్తాన్ని రూ.2 లక్షలు మించకుండా ఆరోగ్య సంస్థ సమకూరుస్తుందని తెలిపారు. ఏడాదిలోపు రుణాన్ని పూర్తిగా తిరిగి చెల్లిస్తే ఎలాంటి వడ్డీని చెల్లించనవసరం లేదన్నారు. ఈ సందర్భంగా యుకే వైద్య నిపుణుడు డాక్టర్ ఫిల్ హిస్ట్‌ను సాయి ఆసుపత్రి ఎండీ డాక్టర్ విజయకుమార్ సత్కరించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సీఈఓ నాగేంద్ర పాల్గొన్నారు.

నేడు శలాకకు ప్రతిభా పురస్కారం

గోదావరి సిటీ: తెలుగురథం ఆధ్యాత్మిక సాంస్కృతిక సంస్థ శ్రీఉపాసన ఆధ్యాత్మిక మాసపత్రిక సంయుక్త ఆధ్వర్యంలో 'భారత భారతి' ప్రాచార్య శలాక రఘునాథశర్మకు శ్రీఉపాసన సప్తశ్రీ విశిష్ట ప్రతిభా పురస్కారాన్ని అందజేయనున్నట్లు తెలుగురథం అధ్యక్షుడు కొంపెల్ల శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం మధ్యాహ్నం 3గంటలకు రామకృష్ణమఠంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

● సినిమా గైడ్

అశోక	నేనే రాజు నేనే మంత్రి
స్వామి	జయజానకి నాయక
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	ప్రతిక్షణం
శ్రీ శివజ్యోతి	జయజానకి నాయక..
రంభ	ఆనందోబ్రహ్మ
ఊర్వశి	ఆనబెల్ క్రియేషన్
మేనక	నిన్ను కోరి
అనూశ్రీ(సాయికృష్ణ)	లై
సూర్యప్యాలెస్	నేనే రాజు నేనే మంత్రి
సూర్యమినీ	ఆనబెల్ క్రియేషన్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	ఆనందోబ్రహ్మ

రైతుల సొమ్ము కొట్టేశాడు..

● ప్రియురాలికి నగలు, డ్రస్‌లు ● నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు ● రూ.లక్షా70వేలు స్వాధీనం

గుంటూరు: మడత మంచాల లాడ్జిలో రైతుల సొమ్ము కొట్టేసి ప్రియురాలితో కలిసి జల్సా చేస్తున్న యువకుడిని కొత్తపేట పోలీసులు అరెస్ట్ చేశారు. రైతుల సొమ్ము కొట్టేసి ఆ మొత్తంతో తన ప్రియురాలికి బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్‌లు, వాచీ, డ్రస్, ఎల్‌ఈడీ టీవీ, హోం థియేటర్, డీవీడీ ప్లేయర్ వంటివి కొనుగోలు చేసిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి ఆ మొత్తం స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం సీసీఎస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అర్బన్ ఎస్పీ విజయరావు రాజమహేంద్రవరానికి చెందిన నిందితుడు కోయ సంతోష్‌కుమార్‌ను మీడియా ఎదుట హాజరు పరిచి వివరాలు వెల్లడించారు. ఎస్పీ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.

బొల్లాపల్లి మండలం గరికపాడుకు చెందిన దాచినేని రామకృష్ణ, మరో రైతు కలిసి గుంటూరులో మిర్చిని విక్రయించారు. ఈ సందర్భంగా వచ్చిన రూ.6లక్షల17వేల 110తో ఈనెల 9న కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని బృందావనం మడతమంచాల లాడ్జికి వచ్చారు. లాడ్జిలో వారు డబ్బులు లెక్కించుకుని లాకర్‌లో పెట్టుకుని తాళం వేయకుండా బాత్‌రూమ్‌కు వెళ్లి వచ్చారు. ఆ తర్వాత చూసుకోగా నగదు సంచి కనిపించలేదు. దీంతో కొత్తపేట పోలీస్‌స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి సీఐ శ్రీకాంత్‌బాబు దర్యాప్తు ప్రారంభించారు. అర్బన్ ఎస్పీ విజయరావు ఆదేశాల మేరకు సీసీఎస్ సీఐ రత్నస్వామి, లాలాపేట ఎస్ఐ కృష్ణారెడ్డి, కొత్తపేట హెడ్‌కానిస్టేబుల్ మధుసూదనరావు, శ్రీనివాసరావు, ఇందిర, గోవింద్, సీసీఎస్ కానిస్టేబుల్ ప్రసాద్, ఐటీకోర్ బాలాజీ తదితరులు రంగంలోకి దిగి సీసీ కెమెరాల పుటేజ్ ఆధారంగా నిందితుడిని గుర్తించారు. నిందితుడు చాకచక్యంగా పోలీసులకు దొరకకుండా పారిపోయాడు.

ప్రియురాలికి నగలు, డ్రస్‌లు

నిందితుడిని రాజమహేంద్రవరానికి చెందిన కోయ సంతోష్‌కుమార్‌గా గుర్తించారు. నిందితుడు మడత మంచాల లాడ్జిలో ఉంటూ లీలామహల్ థియేటర్ సమీపంలో టీ మాస్టర్‌గా పని చేస్తుంటాడని గుర్తించిన పోలీసులు అతడికోసం గాలింపు ప్రారంభించారు. నిందితుడు విశాఖపట్నంలోని తాడిచెట్లపాలెంలోగల తన ప్రియురాలు సంధ్యకు మూడు బంగారపు ఉంగరాలు, బ్రాస్‌లెట్, చైను, వాచీ, ఖరీదైన సెల్‌ఫోన్, మూడు జతల బంగారపు చెవికమ్మలు, నెక్లెస్, ఆమెకు మూడు జతల డ్రెస్‌లు, నిందితుడు రెండుజతల దుస్తులు కొనుగోలు చేశాడు. తన తల్లిదండ్రులు దుబాయ్‌లో ఉంటున్నారని, అక్కడినుంచి పెద్ద మొత్తంలో డబ్బు పంపారని సంధ్యకు చెప్పాడు. లాడ్జిలో డబ్బు అపహరించిన తర్వాత నిందితుడు సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. పోలీసులు ఆ నెంబరు ఆధారంగా ప్రియురాలి నెంబర్‌ను గుర్తించి తాడిచెట్లపాలెంలోని ఆమె ఇంట్లో నిందితుడు సంతోష్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుంచి రూ.లక్షా70వేల నగదుతో పాటు బంగారు ఆభరణాలు, టీవీ, సెల్‌ఫోన్, దుస్తులు స్వాధీనం చేసుకున్నారు. వాటి ఖరీదు రూ.ఆరు లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

సెల్‌ఫోన్ చోరీ

రైతుల సొమ్ముతో ఉడాయించి పట్టుపడిన సంతోష్‌కుమార్‌ను విచారించిన పోలీసులకు మరో సెల్‌ఫోన్ చోరీ కేసు వెలుగు చూసింది. ఇటీవల సంతోష్‌కుమార్ కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ ఇంటికి వెళ్లి తాను కేబుల్ ఆపరేటర్‌ని అని చెప్పి ఇంట్లో వారు వంట గదిలోకి వెళ్లిన సమయంలో అదును చూసి రూ.50వేల ఖరీదైన సెల్‌ఫోన్‌ను అపహరించుకుపోయాడు. ఈ మేరకు సంతోష్‌కుమార్ నుంచి ఆ ఫోన్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నిందితుడు దేశదిమ్మరి

చోరీ కేసులో పట్టుపడిన సంతోష్‌కుమార్‌ది రాజమహేంద్రవరం ప్రాంతం కాగా చిన్నతనంలోనే తల్లి చనిపోయింది. తండ్రి వదిలేసి వెళ్లిపోయాడు. అప్పటి నుంచి సంతోష్‌కుమార్ దేశదిమ్మరిగా మారి ఊళ్ల వెంబడి తిరగడం అలవాటు చేసుకున్నాడు. ఈ క్రమంలో గుంటూరులోని మడతమంచాలా లాడ్జిలో ఉంటూ టీ మాస్టర్‌గా జీవనం సాగిస్తున్నాడు.

అధికారులు, సిబ్బందికి రివార్డులు

చోరీ కేసు చేదించిన అధికారులు, సిబ్బందికి రివార్డులు ఇవ్వనున్నట్లు అర్బన్ ఎస్పీ విజయరావు తెలిపారు. విలేకరుల సమావేశంలో అదనపు ఎస్పీ తిరుపాల్, సీసీఎస్ డిఎస్పీలు శ్రీనివాస్, మల్లికార్జునరావు, ఈస్ట్ డిఎస్పీ కండే శ్రీనివాసులు, కొత్తపేట సీఐ ఎన్ శ్రీకాంత్‌బాబు, సీసీఎస్ సీఐ రత్నస్వామి, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

18-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	21-00
టమాట	42-00
వంకాయలు (నలుపు, గులాబి)	28-00
తెల్ల వంకాయలు	30-00
దొమ్మేరు వంకాయలు	36-00
పచ్చిమిర్చి	18-00
బెండకాయలు	20-00
కాకరకాయలు	20-00
బీరకాయలు	14-00
క్యాబేజీ	18-00
క్యారెట్	28-00
దొండకాయలు	22-00
బంగాళాదుంపలు	12-00
గోరుచిక్కుడు	22-00
దోసకాయలు	12-00
ఆనబకాయ	13-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	68-00
చేమదుంపలు	28-00
చిలకడదుంపలు	32-00
పెండలం	22 --00
కంద	20-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	28-00
కీర దోస	22-00
బీన్స్ కాయలు	54-00
బీన్స్ గింజలు	42-00
బొబ్బర్లు	26-00
అల్లం	48-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	50-00
కొత్తిమీర కట్ట (హైబ్రిడ్)	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

అంతర్వేది: శ్రావణమాసం సందర్భంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం కిటకిటలాడింది. వేకువజాము నుంచి స్వామివారికి నిత్యం జరిగే కైంకర్యాలు, సుదర్శన హోమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పూజలు చేశారు. పరిసర ప్రాంతాల్లో ఉన్న శివాలయం, వశిష్ఠాశ్రమం, సాగర సంగమ తీరాల్లో పలువురు సందడి చేశారు.



స్మార్ట్‌విలేజ్‌గా తీర్చిదిద్దేందుకు సహకరించాలి

మలికిపురం: రాజోలు నియోజకవర్గం లోని 64 గ్రామాలను స్మార్ట్‌విలేజ్ గ్రామాలుగా గుర్తిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న దృష్ట్యా జిల్లాలోని అధికారులు, స్మార్ట్‌విలేజ్ బృందం తీసుకునే కార్యక్రమాలకు సహకారం అందించాల్సిందిగా జిల్లా జాయింట్ కలెక్టర్ మల్లిఖార్జున కోరారు. శుక్రవారం మోరిపోడు రివర్‌సైడ్ ప్రాంగణంలో జిల్లాస్థాయి అధికారుల బృందం స్మార్ట్‌విలేజ్ టీమ్ బృందంతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయా శాఖలు ఏవిధంగా స్మార్ట్ గ్రామాల అభివృద్ధికి సహకరించగలుదురో ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రొఫెసర్ సాల్మన్‌డార్విన్ నేతృత్వంలో వారి బృందం చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. స్మార్ట్ బృందానికి చెందిన శ్రేయ మాట్లాడుతూ తాము గ్రామాల్లో తమ బృంద సభ్యులతో సర్వేచేసి గ్రామంలోని సమస్యలను గుర్తించి వారికి టెక్నాలజీ పరంగా ఉద్యోగకల్పన, ఆదాయం, వాణిజ్య అభివృద్ధి తదితర అంశాలపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తాము స్మార్ట్‌విలేజ్ బృందం చేపట్టే కార్యక్రమాలకు సహకారం అందిస్తామని, ఇప్పటికే ఆర్డీవో పి.గణేష్‌కుమార్ నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్నారని జేసీ తెలిపారు. సమావేశంలో డీపీవో కుమార్, డీఆర్‌డీఏ పీడీ మల్లిబాబు, వ్యవసాయశాఖ జేడీ ప్రసాద్, డీఈవో అబ్రహాంలతో పాటు జిల్లాస్థాయికి చెందిన పలువురు అధికారులు, ఆర్డీవో గణేష్‌కుమార్, తహసీల్దార్లు డీజే సుధాకరరాజు, శేషగిరిరావు, లక్ష్మీపతి, ఎంపీడీవోలు ప్రసాద్, చంద్రశేఖర్, ఎంపీపీలు గంగాభవానీ, లక్ష్మీనరసవ్వతి, మలికిపురం జడ్పీటీసీ భూదేవి లతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



స్మార్ట్‌విలేజ్ బృందం చెప్పున్న విషయాలు వింటున్న జేసీ మల్లిఖార్జున



సమావేశంలో మాట్లాడుతున్న రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు

పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

మలికిపురం: సమన్వయ కమిటీ సభ్యులు గ్రామాల్లో పర్యటించి పార్టీ అభివృద్ధికి పాటుపడాలని రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు అన్నారు. ఆయన ఇంటి వద్ద జరిగిన పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గృహనిర్మాణాలు వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. సెప్టెంబరు 2 నుంచి జరిగే ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమాన్ని భారీ స్థాయిలో జరగడానికి చర్యలు తీసుకోవాలన్నారు. రాజోలు నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు అందిస్తున్న సహకారంపట్ల కృతజ్ఞత తెలుపుతూ తీర్మానించారు. రాజోలు నియోజకవర్గంలో కాల్వలు కట్టిన 60రోజుల్లో 128 పనులను విజయవంతంగా చేసినట్టు ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో సెంట్రల్ డెల్టా చైర్మన్ భూపతిరాజు సాయిబాబారాజు, ఎంపీపీలు గంగాభవానీ, లక్ష్మీనరసవ్వతి, సునీత, పలువురు జడ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ ఎన్నికలకు ఎమ్మెల్యే గొల్లపల్లి పయనం

మలికిపురం: కాకినాడ ఎన్నికలకు రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావును పరిశీలక బృందంలో నియమించడంతో ఆయన తన అనుచరగణంతో శుక్రవారం కాకినాడ బయలుదేరారు. రాజోలు నియోజకవర్గ నాయకులకు 34, 35 డివిజన్లు కేటాయించారని, ఆ డివిజన్‌లో రాజోలు నియోజకవర్గానికి చెందిన నాయకులు ప్రచారంలో పాల్గొననున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే గొల్లపల్లి, గోరంట్ల బుచ్చయ్య చౌదరిలను పరిశీలక బృందంలో నియమించారని, కాకినాడలోని అన్ని డివిజన్‌లో తాను పాల్గొననున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట డీసీ భూపతిరాజు సాయిబాబారాజు, అనుచారి పురుషోత్తమ్, చింతా వీరభద్రేశ్వరరావు, మట్టా రాజబాబు, మంగెన నానిలు వెళ్లారు.





రాజోలు శివాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాల్లో పాల్గొన్న మహిళలు. పక్క చిత్రంలో అంతర్వేదిలో పూజల్లో పాల్గొన్న మహిళలు

ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

రాజోలు: రాజోలు శివాలయం మహన్యాస మండపంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ఈసందర్భంగా 53 మంది మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కోశాధికారి నూలు శ్యామల, నార్కెడుమిల్లి రాధ, శ్రీఘాకోళపు లలిత, కాసు సత్య, పెదమల్లు దేవి తదితరులు పాల్గొన్నారు.

అంతర్వేదిలో: శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా రాజ్యలక్ష్మీ అమ్మవారి ఆలయం వద్ద అర్చకస్వాముల సారధ్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. సుమారు 500 మందికి పైగా భక్తులు అమ్మవారికి పూజలు చేశారు. ధూప, దీప నైవేద్యాల అనంతరం కుంకుమ పూజలు చేశారు. దాతల సహకారంతో ఆలయ అధికారులు అందించిన ఉచిత పూజాసామగ్రితో వ్రతాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి అన్నదానంలో అధిక సంఖ్యలో భక్తులు ప్రసాదం స్వీకరించారు.

బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

అంతర్వేది: బ్యాంకింగ్ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కేశవదాసుపాలెం ఆంధ్రాబ్యాంకు మేనేజర్ కె.ప్రసాదరావు అన్నారు. కేశవదాసుపాలెం హైస్కూలు వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రాబ్యాంకులో 80శాతం ఆధార్‌సీడింగ్ పూర్తయిందన్నారు. బ్యాంకు కార్యాలయంలో అన్ని కార్పొరేషన్లకు సంబంధించి 263 దరఖాస్తులు వచ్చాయని, శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెల్లంకొండ నారాయణరావు, యెనుమల సత్యనారాయణ, సీహెచ్ కేశవ, ఎస్.ముత్యం, మాజీ ఎంపీటీసీ రావి ఆంజనేయులు, యెనుమల రమణ, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆంధ్రాబ్యాంకు మేనేజర్ ప్రసాదరావు

హైస్కూలుకు బీరువా బహూకరణ

రాజోలు: శివకోడు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ గతనెలలో ఉద్యోగ విరమణ చేసిన మంగళంపల్లి రామచంద్రరావు రూ.20వేలు విలువచేసే బీరువాను హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలు దీవెన కుమారికి అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ హైస్కూలులో 13 సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించానని తెలిపారు. హైస్కూలుకు బీరువాను బహూకరించిన విశ్రాంత ఉపాధ్యాయుడు రామచంద్రరావును సర్పంచ్ కసుకుర్తి రామకృష్ణ, ఎంపీటీసీ చాగంటి శిరీష అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రంధి శ్రీనివాస్, గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.



హైస్కూలుకు బీరువాను బహూకరిస్తున్న విశ్రాంత ఉపాధ్యాయుడు రామచంద్రరావు

సోంపల్లిలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ర్యాలీ

రాజోలు: రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పచ్చదనం-పరిశుభ్రతపై సోంపల్లిలో శుక్రవారం ర్యాలి నిర్వహించారు. ఇందిరకాలనీలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, అంబేద్కర్ కమ్యూనిటీ హాలు పరిసర ప్రాంతాల్లో మొక్కలను శుభ్రం చేశారు. ప్రజలకు పారిశుధ్యం, అంటురోగాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె.పెద్దిరాజు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ పోలమూరి శ్యామ్‌బాబు, జి.శ్రీనివాసరావు, బత్తుల మురళీకృష్ణ, కె.గోపీరామ్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.



సోంపల్లిలో మాట్లాడుతున్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్

● సినిమా గైడ్

మలికిపురం:

వెంకటనారాయణ	ఆనందో బ్రహ్మ
శంకర్	నేనే రాజు నేనే మంత్రి
పద్మజ	జయ జానకి నాయక
సత్యజ్యోతి	ఫిదా ప్రేమ

లక్కవరం:

వేణుగోపాల	జయ జానకి నాయక

జేసీకి పలువురు రైతులు వినతిపత్రం

మలికిపురం: గ్రామాల్లోని పంట భూములను రొయ్యల చెరువులుగా మారుస్తున్నారని జాయింట్ కలెక్టర్ మల్లిఖార్జునకు పలువురు రైతులు వినతిపత్రం సమర్పించారు. దీనిపై తగు చర్యలు తీసుకుంటామని జేసీ వారికి హామీనిచ్చారు.

కాపు రుణాలకు ఇంటర్వ్యూలు

మలికిపురం: మండల పరిషత్ కార్యాలయంలో కాపు కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగాభవానీ, ఎస్‌బీఐ ఫీల్డు ఆఫీసర్ ఏడుకొండలు, కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాస్, కడలి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు తుని డిగ్రీ కళాశాలలో మినీజాబ్ మేళా

తునిరూరల్: స్థానిక డిగ్రీ కళాశాల ప్రాంగణంలో యనమల ఫౌండేషన్, వికాస విద్యాసంస్థ ఆధ్వర్యంలో శనివారం మినీ జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు నిర్వాహకులు ఒకప్రకటనలో పేర్కొన్నారు. ఈ జాబ్‌మేళాలో పేటీఎం, ఐక్యాగ్లోబల్ కంపెనీలలో టీమ్ లీడర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, డేటా అనలిస్ట్ ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ, ఎంబీఏ చదివి 28ఏళ్ల లోపు అభ్యర్థులు అర్హులన్నారు. ఎంపికైన వారికి అదే రోజు రూ.10,000 నుంచి 15,000 జీతంతో నియామక పత్రాలు అందజేస్తారని తెలిపారు.

● మినీ ఇంటర్వ్యూ



హోమియో మందులతో సీజనల్ వ్యాధులకు చెక్

● డాక్టర్ కెజియా పరిమి
హోమియో వైద్యాధికారి

●సీజనల్ వ్యాధులు రాకుండా హోమియో మందులు ఉపయోగపడతాయా?
సీజనల్ వ్యాధుల నివారణకు హోమియో మందులు అద్భుతంగా పనిచేస్తాయి.

●స్వైన్ ఫ్లూ నివారణకు హోమియో మందులు ఉన్నాయా?
స్వైన్‌ఫ్లూ రాకుండా నివారణకు హోమియో లో మంచి మందులు ఉన్నాయి.

●తీర ప్రాంత గ్రామాల్లో ప్రజలు ముఖ్యంగా ఏ వ్యాధుల బారిన పడుతున్నారు?
కీళ్ల నొప్పులు, చర్మ, నేత్ర వ్యాధులు అధికంగా ఉన్నాయి. వాటికి సరైన మందులు హోమియోలో ఉన్నాయి.

●ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారా?
ఇప్పటికే హోమియో విధానంపై ప్రజల్లో అవగాహన కలిగింది. శిబిరాలు నిర్వహించి విద్యార్థులకూ అవగాహన కల్పిస్తున్నాం.

● తొండంగి రూరల్

త్రిపుల్ ఐటీ కళాశాల స్థల పరిశీలన

● కేటాయించిన స్థలం పరిశీలనకు త్రిసభ్య కమిటీ
● నివేదిక రూపకల్పనలో యంత్రాంగం
● ఆరేళ్ల తర్వాత మళ్లీకదలిక

తొండంగి అర్బన్: తొండంగి మండలంలో ట్రిపుల్ ఐటీ కళాశాల నిర్మాణంపై అధికారుల్లో మళ్లీ కదలిక వచ్చింది. గతంలో సుమారు ఐదేళ్ల క్రితం నాటి ప్రభుత్వం తొండంగి మండలం దానవాయిపేట పంచాయతీ గ్రామాలైన దానవాయిపేట, నర్సిపేట, ఒడ ముసలయ్యపేట గ్రామాల పరిధిలో ప్రభుత్వం ట్రిపుల్ ఐటీ నిర్మించాలని నిర్ణయించింది. అందులో భాగంగా ఆయా గ్రామాలను ఆనుకుని సముద్ర తీరంలో సుమారు వంద ఎకరాల భూమిని కేటాయించింది. ఆ తర్వాత ఆ ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. ఇపుడు తెలుగుదేశం ప్రభుత్వం మళ్లీ పాత ప్రతిపాదనల బూజు దులపాలని నిర్ణయించింది. అటకెక్కిన ప్రతిపాదనలను తిరిగి తీసి పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతోంది.

ట్రిపుల్ఐటీ నిర్మాణంపై ప్రభుత్వం త్రిసభ్య కమిటీ

గతంలో ప్రభుత్వం చేసిన ప్రతిపాదనల ప్రకారం తిరిగి అక్కడే ట్రిపుల్ ఐటీ నిర్మించేందుకు నిర్ణయించింది. అందుకనుగుణంగా అధికారులతో కలిసి త్రిసభ్య కమిటీని నియమించింది. రాష్ట్ర సాంకేతికవిద్యాశాఖ సంయుక్త సంచాలకులు ఎస్వీ శ్రీకాంత్, కేశవరావు, కాకినాడ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు సత్యనారాయణతోపాటు కాకినాడ జేఎన్‌టీయూ ప్రొఫెసర్‌తో కలిసి ఆబృందం సభ్యులు శుక్రవారం దానవాయిపేట పంచాయతీలోని స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వం కేటాయించిన భూమి ఎలా ఉంది? ఎవరి ఆధీనంలోనైనా ఉందా? నేల స్వభావం.. భవన నిర్మాణాలకు అనుకూలంగా ఉంటుందా అనేది పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని వారు చెప్పారు. పరిసర ప్రజల అభిప్రాయాలనుకూడా అడిగి తెలుసుకున్నారు. తహసీల్దారు టీవీ సూర్యనారాయణతో పాటు అధికారులు, ప్రజలు కూడా ట్రిపుల్ ఐటీ నిర్మించాలన్నది అక్కడి ప్రజల సుదీర్ఘకాల వాంఛ అని ప్రజల ఆశలకనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సర్వేయరు కృష్ణమాచార్యులు తదితరులు అధికారుల ఆయన వెంట ఉన్నారు.


స్థలం పటాన్ని సరిపోల్చుకుంటున్న అధికారులు

పాడు పడిన బోరుబావులపై సర్వే

వినియోగంలో లేని వాటిని తక్షణమే మూసివేయాలి: ఎంపీడీవో

తొండంగి అర్బన్: మండలంలోని పాడు పడిన బోరుబావులపై సర్వే నిర్వహించాలని ఎంపీడీవో భమిడి శివమూర్తి సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో మండలంలోని పలు ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న బోరుబావులు వాటి స్థితిగతులపై వివరాలు నమోదు జేయాలన్నారు. వినిమోగంలో ఉన్న, వినియోగించుకునే అవకాశం ఉన్నవాటికి రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా వినియోగించుకునే అవకాశం లేనివాటిని తక్షణమే మూసివేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ, రెవెన్యూ, పంచాయతీ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాలు పంచుకోవాలన్నారు. ఇకపై ఎవరైనా బోరుబావులు తవ్వుకోవాలంటే వాల్టా చట్టాన్ని పాటించాలన్నారు. రెవెన్యూ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. వాల్టా చట్టం ప్రకారం అన్ని అనుమతులు తీసుకుంటేనే బోరుబావులు తవ్వుకోవాలన్నారు. లేదంటే సంబంధిత అధికారులు నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. భూగర్భ జలాల సంరక్షణకు నియమనిబంధనలు తప్పని సరన్నారు. చెట్లు నరకడానికి ఇకపై అనుమతి తీసుకోవాల్సిందేనన్నారు. అదే విధంగా భూములను కాపాడుకోవడంకూడా ముఖ్యమని గుర్తించాలన్నారు. వాల్టా చట్టం నీరు, భూమి, చెట్లను సంరంక్షించడానికి ఉద్దేశించిందన్నారు. సూపరింటెండెంట్ సత్యనారాయణ, ఉపాధి ఏపీవో బి.చిరంజీవిరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో సమీక్షిస్తున్న ఎంపీడీఓ భమిడి శివమూర్తి

పర్యావరణాన్ని కాపాడండి

కోటనందూరు: పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీడీపీ సీనియర్ నేత సుర్ల అప్పలనాయుడు అన్నారు. తాటిపాక గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంను శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాలంటే ప్రతి ఇంటి వద్ద మొక్కలు నాటాలని గ్రామస్థులను కోరారు. చెట్లను నరకడం వల్ల కాలుష్యం పెరిగి వాతావరణం కలుషితం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యావరణాన్ని కాపాడే లక్ష్యంతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. గురించి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుర్ల లింగబాబు, సుర్ల నాని, సుర్ల జగ్గనాయుడు, భవాని, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

78 మందికి బీసీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు

కోటనందూరు: మండలంలో భీమవరపుకోట సిండికేట్ బ్యాంక్‌లో బీసీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు నిర్వహించామని మేనేజర్ శివ ప్రసాద్ అన్నారు. శుక్రవారం బ్యాంక్ ఆవరణలో దత్తత గ్రామాలు అయిన భీమవరపుకోట, జగన్నాథపురం, ఎస్ఆర్ పేట, బిళ్ళనందూరు, ఇందుగపల్లి గ్రామాలకు చెందిన 78మందికి ఇంటర్వ్యూలు నిర్వహించగా కేవలం 33మందిని ఎంపికచేయడం జరిగింది. ఈ నివేదికలను జిల్లా అధికారులకు నివేదికలు పంపుతామని ఈశ్వరుడు తెలిపారు.

షెడ్డు నిర్మాణానికి అనుమతినివ్వాలి

కార్యదర్శికి తాపీ మేస్త్రిల సంఘం సభ్యుల వినతి

అన్నవరం: గ్రామంలో ఇరవై సంవత్సరాలుగా ఉన్న సత్యదేవా తాపీమేస్త్రీల సంఘంలో సభ్యుల కష్టనష్టాలు తెలుసుకునేందుకు రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న స్థలాన్ని షెడ్డు నిర్మాణం కోసం అనుమతి నివ్వాలని సంఘం అధ్యక్షుడు పచ్చిరెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు పంచాయతీ కార్యదర్శి బి.రాంశ్రీనివాస్‌కు శుక్రవారం వినతి పత్రం అందించారు. ప్రతినెలా ఒకటో తేదిన సమావేశమయ్యే తమకు నిలువ నీడలేదని పంచాయతీ డ్రైనే జేని ఆనుకుని షెడ్డు నిర్మించుకుంటామని భవిష్యత్తులో అభ్యంతరం వచ్చినప్పుడు తొలగించేందుకు తాము సిద్ధమని లిఖితపూర్వకంగా విజ్ఞాపన పత్రం అందజేశారు. కార్యక్రమంలో లింగంపల్లి శ్రీనివాస్, ఉమ్మిడి వీరరామన, తాతారావు, నాగేశ్వరరావు తది తరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో సమస్యలు దూరం

సత్యదేవుని వ్రతకల్ప పుస్తకావిష్కరణలో అక్కువైస్ ఛాన్సలర్ ముత్యాలనాయుడు


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ముత్యాలనాయుడు

అన్నవరం: ప్రజలను ఆధ్యాత్మిక వైపునడిపిస్తే సగం సమస్యలు దూరమవుతాయని ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం రత్నగిరిపై శ్రీపావని సేవా సమితి ఆధ్వర్యంలో రచించిన శ్రీసత్యనారాయణస్వామివారి వ్రత కల్పము పుస్తకాన్ని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. శ్రీపావని సేవా సమితి ఆధ్వర్యంలో అనేక ఆధ్యాత్మిక గ్రంథాలను రచిస్తున్నట్టు ముత్యాలనాయుడు తెలిపారు. సేవా సమితి ప్రధాన కార్యదర్శి అయిన ఆయన మాట్లాడుతూ గతంలోరామాయణ గ్రంథాన్ని రచించగా తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురించిందన్నారు. హిందూ గ్రంథాలతోపాటు బైబిల్, కురాన్ వంటి గ్రంథాలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. సత్యనారాయణ స్వామివ్రత కల్పము పుస్తకాన్ని అన్నవరం దేవస్థానానికి అంకితం చేస్తున్నామన్నారు. అనంతరం పుస్తకాలను అర్చకులు, పూజారులు, పండితులకు అందజేశారు. కార్యక్రమంలో ఈవో జగన్నాథరావు, ఏఈవో ప్రసాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మూర్తి, దేవస్థానం వేద పండితులు కపిలవాయి రామశాస్త్రి, అధ్యాపకులు వై.అప్పారావు సంస్థసభ్యులు డాక్టర్ కాశి తదితరులు పాల్గొన్నారు.

వర్షంతో రైతుల్లో హర్షం

తొండంగి రూరల్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా శుక్రవారం ఉదయం నుంచి వర్షం కురవడంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. వర్షాభావ పరిస్థితులకు తోడు ఇటీవల ఉష్ణోగ్రతలు పెరగడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో అల్పపీడనం ఏర్పడి కాలం చల్లబడింది. వర్షాలు కూడా కురవడంతో మెట్ట పంటలకు మేలు చేకూరుతుందని రైతులు భావిస్తున్నారు. ఇప్పటికే వరినాట్లు వేడసిన పొలాలకు, ఇంకా నాట్లు వేయని నారుమళ్ళకు కూడా వర్షం ఉపయోగకరంగా ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు. పత్తి, అరటి, నువ్వు తదితర పంటలతో పాటు కూరగాయల పంటలకు కూడా ఇది మేలు చేకూరుస్తుందన్నారు.


మబ్బులతో కూడిన వర్షం (18తుని 20)

డ్రైనేజీపై అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలి


పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం ఇస్తున్న వైసీపీ నాయకులు

అన్నవరం: గ్రామంలో డ్రైనేజీపై తాపీ మేస్త్రిల సంఘ సభ్యులు నిర్మిస్తున్న షెడ్డు నిర్మాణాన్ని అడ్డుకోవాలని స్థానిక వైసీపీ నాయకులు పంచాయతీ కార్యదర్శి బి.రాంశ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ నిర్మాణం చేపట్టినట్లయితే ప్రధాన వీధులగుండా మురుగు నీరు నిలిచిపోతుందన్నారు. డ్రైనేజీల గుండా ప్రవహించే వీలులేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దానివల్ల అంటువ్యాధులు ప్రబలే ప్రమాదముందని పేర్కొన్నారు. కార్యక్రమంలో శెట్టిబత్తుల కుమార్‌రాజా, సరమర్ల మేషేరావు, తాటిపాక కృష్ణ, బత్తుల రవికుమార్, ప్రసాద్ తదితరులున్నారు.

● సినిమా గైడ్

తుని:	
వీర్రాజు	ఫిదా
శ్రీనివాస	నక్షత్రం
పాయకరావుపేట:	
గౌతమ్	దర్శకుడు
సాయిమహల్	గౌతమ్
సూర్యమహల్	నక్షత్రం
శ్రీ శ్రీలక్ష్మి	ఫిదా




తునిలో కురుస్తున్న వర్షం


కోటనందూరు: మెట్టలో వరినాట్లు వేస్తున్న దృశ్యం


తొండంగి రూరల్‌లో పనుల్లో నిమగ్నమైన రైతు

మెట్టలో వర్షం

- ఊపందుకున్న వరినాట్లు
- పనుల్లో నిమగ్నమైన అన్నదాతలు
- హర్షం వ్యక్తం చేస్తున్నరైతులు

తుని: వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా మెట్టలో శుక్రవారం వర్షం కురిసింది. ఇటీవల కురిసిన వర్షాలకు మెట్టలో ఎగువ ప్రాంతాల్లో వరినాట్లు వేసేందుకు రైతులు సర్వసిద్ధం చేసుకుని నాట్లు ప్రారంభించారు. వ్యవసాయశాఖ సబ్ డివిజన్ తుని, కోటనందూరు, రౌతులపూడి, తొండంగి, శంఖవరం మండలాల్లో ఈవర్షాలకు వరినాట్లుపూర్తి చేసేందుకు రైతులు సమాయత్తమై వ్యవసాయ పనులు ముమ్మరంగా చేపట్టారు. ఇప్పటికే వ్యవసాయబోర్లు, చెరువుల కిందపొలాల్లో వరినాట్లు పూర్తయ్యాయి. అయితే ఈ వర్షాలకు మెట్టలో మిగిలిన ప్రాంతాలన్నింటిలో నాట్లు పూర్తవుతాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే శుక్రవారం మధ్యాహ్నం నుంచి వాతావరణం చల్లబడి మోస్తరు వర్షం కురవడంతో రైతులు మరింత హర్షం వ్యక్తం చేశారు.

కోటనందూరులో..

వాతావరణం అనుకూలించడంతో మెట్ట ప్రాంతమైన కోటనందూరు మండలంలో జోరుగా వరినాట్లు వేస్తున్నారు. మండలంలో తాండవ రిజర్వాయర్ పరిధిలో సుమారు 15వేల ఎకరాలలో వరినాట్లు వేయడానికి సిద్ధమయ్యారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల మండలంలో చెరువులు, వాగులు, గెడ్డలు, క్రింద నాట్లు జోరుగా సాగుతున్నాయి. మండలంలో అలిపూడి, కోటనందూరు, జగన్నాథపురం, ఎల్‌డీ పేట, కేఎ మల్లవరం, బొద్దవరం, కొట్టాం గ్రామాల్లో 50శాతం నాట్లు పడ్డాయి. అలాగే ఎస్‌ఆర్‌పేట, అప్పలరాజుపేట, ఇండుగపల్లి, బిళ్ళనందూరు గ్రామాల్లో ఇంకా వరినాట్లు మొదలు పెట్టలేదు. ప్రస్తుతం తాండవ రిజర్వాయర్ విడుదల చేయడం వాతావరణం అనుకూలించి వర్షాలు పడడంతో ముమ్మరంగా వరి నాట్లు వేస్తున్నారు. ఒకవైపు కూలీలు దొరక్క రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఖరీఫ్‌లో పూర్తిస్థాయిలో వాతావరనం అనుకూలించితే రైతులు కష్టాలు తీరుతాయన్నారు. మెట్ట ప్రాంతంలో గత మూడేళ్ళ నుంచి వర్షాలు సంవృద్ధిగా పడడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

తొండంగి రూరల్‌లో..

పుష్కర కాల్వకు నీరు విడుదల చేయడంతో పలు గ్రామాల్లో వరినాట్లు జోరుగా సాగుతున్నాయి. పోలవరం కాల్వకు సమాంతరంగా ఉన్న పుష్కర కాల్వ మండలంలో రావికంపాడు, పీఈ చిన్నయ్యపాలెం, బెండపూడిమీదుగా శంఖవరం మండలంలోని ప్రవేశిస్తుంది. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పుష్కర ఎత్తిపోతల నీటిని విడుదల చేస్తే వరినాట్లు వేయడంతో పాటు వేసిన వాటికి ఢోకా ఉండదని రైతులు భావించారు. ఈ నేపథ్యంలో ఈనెల 15నుంచి పుష్కరకు నీటిని విడుదల చేయడంతో ప్రస్తుతం బెండపూడి కాల్వకు నీరందుతోంది. దీంతో ముమ్మరంగా రైతులు వరినాట్లు వేసే పనిలో నిమగ్నమయ్యారు. నీరు విడుదలైతే మొత్తం విస్తీర్ణంలో నాట్లు వేసేందుకు రైతులు నిమగ్నమైఉన్నారు.

ముద్రగడకు కాపుల సంఘీభావం


ఎస్.అన్నవరంలో వాహనాలు ఆపి తనిఖీలు చేపడుతున్న పోలీసులు

తునిరూరల్: కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా ఎస్.అన్నవరం కాపు జేఏసీ ఆధ్వర్యంలో వాహనాల్లో ర్యాలీగా వెళ్లేందుకు పలువురు కాపులు శుక్రవారం సన్నద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆ ర్యాలీని అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య వాదన జరగడంతో టెన్షన్ వాతావరణం నెలకొంది. విషయాన్ని ఓఎస్‌డీకి తెలియపర్చడంతో శాంతి యుతంగా తరలివెళ్లేందుకు పోలీసులు అనుమతిచ్చారు. దీంతో వారు కిర్లంపూడిలోని ముద్రగడ పద్మనాభ నివాసానికి పయనమయ్యారు. కాపు జేఏసీ నాయకులు సకురు నాగేంద్ర నెహ్రూ, నరిశే శివాజీలు మాట్లాడుతూ సుమారు 500మంది కాపులు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభానికి మద్దతు తెలియజేశామని చెప్పారు.

ఆలయాలకు శ్రావణ శోభ


తిమ్మాపురం శ్రీమహావిష్ణువు ఆలయంలో భక్తులు

తునిరూరల్: మండలంలోని పలు ఆలయాల్లో శ్రావణ శోభ సంతరించుకుంది. మండలంలో ఎస్.అన్నవరం గ్రామాల్లోని శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరశ్వరస్వామివారి ఆలయంలో శుక్రవారం శ్రీమహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారు దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. కొత్తసూరవరం గ్రామంలో పరదేశమ్మ ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. తిమ్మాపురం శ్రీమహావిష్ణువు ఆలయంలో శ్రీమహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.

పాఠశాల్లో ఎంఈవో ఆకస్మిక తనిఖీ


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో షేక్ బాజ్జి

తొండంగి రూరల్: పాఠశాల ప్రార్థన సమయానికి విద్యార్థులంతా హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని ఎంఈవో షేక్ బాజ్జి సూచించారు. శుక్రవారం ఆయన రావికంపాడులోని పలు పాఠశాలల్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు వచ్చిన వెంటనే బయోమెట్రిక్ ద్వారా తమ హాజరు నమోదు చేయాలని సూచించారు. విద్యార్థులంతా తప్పని సరిగా ప్రార్థన సమావేశానికి హాజరు కావాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన రీతిలో అన్ని అంశాలలో ప్రార్థనా సమావేశం నిర్వహించాలన్నారు. సంబంధిత అంశాలను రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. తరగతి వారీగా ఉపాధ్యాయుల పిల్లల హాజరుకు బాధ్యత వహించాలన్నారు. ప్రార్థనా సమావేశంలో ఆయన పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని, రికార్డులను తనిఖీ చేశారు. గుడ్ల నిమిత్తం స్టాకు రిజిస్టర్ నిర్వహించాలన్నారు. తీసుకునే సమయంలో గుడ్ల నాణ్యత పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు జయరాజ్, రెడ్డి, రాజు తదితరులున్నారు.

గవరపేట శివాలయంలో అభిషేకాలు

తుని: శ్రావణమాసం ఆఖరి శుక్రవారం కావడంతో గవరపేట శివాలయంలో కాలభైరవునికి ఘనంగా అభిషేకాలు చేశారు. అర్చకుడు కొండవీటి రాంబాబు ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు చండీహోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు అధికంగా పాల్గొన్నారు.



వ్యవసాయశాఖ అధికారి భవనం ప్రారంభం


పునః ప్రారంభమైన ఏవో కార్యాలయంలో అధికారులు

తునిరూరల్: తుని పట్టణంలో ఎల్ఐసీ ఆఫీసు ఎదురుగా గల వ్యవసాయశాఖ అధికారి భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో తాత్కాలికంగా స్థానిక మార్కెట్ యార్డులో సముదాయ భవనంలో విధులు నిర్వహించేవారు అయితే ప్రభుత్వం చొరవచూపి శిథిలావస్థకు చేరుకున్న కార్యాలయాన్ని ఆధునికీకరించి కొత్త హంగులు రూపు దిద్దడంతో శుక్రవారం వ్యవసాయశాఖ అధికారులు పునః ప్రారంభించారు. కార్యక్రమంలో ఏడీఏ మల్లికార్జునరావు, ఏవో అరుణ్‌కుమార్, ఏఈవో వాణి, సౌజన్య, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డుల్లో అక్రమార్కుల ఆగడాలు

తొండంగి అర్బన్: ఒకపుడు పోలవరం కాలువ గట్లు అంటే ప్రత్యేక కొండల్లా కనబడేవి. కాని నేడు అవి తరిగిపోతున్నాయి. వాటిపై అక్రమార్కుల కన్ను పడింది. దీంతో పదేళ్ళలో కాల్వ గట్ల గ్రావెల్ మాయమై సన్నగా తయారయ్యాయి. పదేళ్ళ క్రితం మెట్టలో పోలవరం ప్రధాన ఎడమ కాలువ తవ్వకం పనులు పూర్తి చేశారు. వచ్చిన మట్టిని కొన్ని చోట్ల కాలువకు అటు, ఇటు గట్లుగా వేయగా మరికొన్ని చోట్ల ప్రత్యేకించి భూమిని సేకరించి డంపింగ్ యార్డులుగా మార్చి అందులో వేశారు. అయితే వాటిని అక్రమార్కులు తరలించి సొమ్ము చేసుకున్నారు. కాలువలు, రోడ్ల నిర్మాణానికి అవసరమైన గ్రావెల్‌ను ప్రభుత్వ, ప్రైవేటు పనులకు విక్రయించి సొమ్ము చేసుకున్నారు. నాణ్యతలేకపోయినా ఇప్పటికీ ఆగకుండా దాన్నే వాడుతుండడం విశేషం. దీంతో పెద్దగుట్టలు, కాలువగట్లు బలహీనపడ్డాయి. ఇప్పటికయినా గ్రావెల్ అక్రమ తరలింపును ఆపకపోతే ఆ గుట్టలు కూడా మిగలేలా లేవని స్థానిక ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.


అక్రమ తవ్వకాలతో తరిగిపోతున్న పోలవరం గ్రావెల్ దిబ్బలు

ఆంధ్రజ్యోతి
12
రాజమహేంద్రవరం రూరల్
శనివారం 19/8/2017
రాజమహేంద్రవరం రూరల్ । ధవళేశ్వరం । కడియం

ఉపాధ్యాయులకు సత్కారం

కడియం: వీరవరం నెం-2 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు శుక్రవారం సత్కారసభ జరిగింది. ఈ పాఠశాలలో పనిచేసిన హెచ్ఎం వైఢూర్యకుమారి, లక్ష్మిలు ఇటీవల వేరే పాఠశాలకు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులకు సత్కారసభ ఏర్పాటు చేశారు. వారు పాఠశాల విద్యాభివృద్ధికి చేసిన కృషిని అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ పడమటి భాగ్యవతి, ఎంపీటీసీ తోట పాప, పట్టాభి పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు సత్కారం చేస్తున్న దృశ్యం

● మినీ ఇంటర్వ్యూ



సోలార్ విద్యుత్‌కు కనెక్షన్లు ఇస్తున్నాం

జి.చంద్రశేఖర్, అసిస్టెంట్ ఇంజనీర్, ఏపీఈపీడీసీఎల్, మురమండ సెక్షన్, కడియం

● ఎంతమందికి సోలార్ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారు?

మురమండ సెక్షను పరిధిలో సోలార్ విద్యుత్‌కుగాను 130మంది సొమ్ములు చెల్లించాం. 82మందికి కనెక్షన్లు ఇచ్చాం. మిగిలిన వారికి త్వరలో ఇస్తాం.

● ఉచిత విద్యుత్ కనెక్షన్లు ఎన్ని ఉన్నాయి?

వ్యవసాయ కనెక్షన్లు 1100, ఉద్యానవన కనెక్షన్లు 512ఉన్నాయి. ఈ కనెక్షన్లు కలిగిన రైతులంతా ఉచిత విద్యుత్ కింద ఇప్పటివరకు ఆరు నెలలకుగాను రూ.180 చెల్లించే వారు.

● కొత్తగా మీటర్లు వేస్తున్నారా?

హార్టికల్చర్ సెక్టార్‌కింద 512 నర్సరీలకుగాను మీటర్లు వేయమనిఉన్నతాధికారుల ఆదేశాలు వచ్చాయి. రైతుల నుంచి వ్యతిరేకత వస్తోంది.

● మీటర్లు వేస్తేబిల్లులలో మార్పు ఉంటుందా?

కొత్తగా మీటర్లు వేసిన రైతులంతా యూనిట్‌కు రూ.3-70పై. చెల్లించాల్సి ఉంటుంది.

● కడియం

ఇంటి పన్నుల వసూళ్లలో జాప్యం



బొమ్మూరు పంచాయతీ కార్యాలయం

పంచాయతీ నిర్వహణ బిల్డింగ్ ఫీజులపైనే
20 శాతం వసూలు కాని పన్నులు
పట్టించుకోని డీపీవో, డీఎల్‌పీవో, ఎంపీడీవోలు

రాజమహేంద్రవరంరూరల్: మండల పరిధిలోని అన్ని గ్రా మాల కంటే ముందుగానే బొమ్మూరు గ్రామంలో పన్నులు వసూలు చేసేవారు. స్వచ్ఛందంగా గ్రామస్థులు పంచాయతీ కార్యాలయానికి వచ్చి మరీ పన్నులు కట్టి రశీదులు పొందేవారు. అలాంటిది ప్రస్తుతం ఇంటి పన్నుల వసూళ్లలో మండలంలోనే ఆఖరిస్థానంలో ఉంది. 2016-17కి సంబంధిత 20శాతం కూడా అధికారులు పన్నులు వసూళ్లు చేయలేకపోయారంటే అక్కడ అధికారుల పనితీరు, ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఎలా ఉందో అర్థమవుతుంది. ఇంటి పన్నుల మదింపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగానే ప్రతి ఇంటికి, వ్యాపార సముదాయాలకు, పన్నులు పెరిగాయి. జిల్లావ్యాప్తంగా ఆయా గ్రామాల్లో ప్రభుత్వ రిజిస్ట్రార్ విలువ ప్రకారం పన్నులు విధించారు.

రాజమహేంద్రవరం రూరల్ మండల పరిధిలోని బొమ్మూరు పంచాయతీ ఆదర్శ గ్రామంగా ఎంపికై రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు అందుకున్న గ్రామం. ఈగ్రామంలో పంచాయతీ సిబ్బంది ఇంటి పన్నుల డిమాండ్ పంచడమే తరువాయి స్వచ్ఛందంగా పంచాయతీ కార్యాలయానికివచ్చి పన్నులు చెల్లించేవారు. అలాంటిది పంచాయతీ అధికారుల నిర్లక్ష్య ధోరణితో ఇంటి పన్నులు చెల్లించం అనే పరిస్థితికి తీసుకొచ్చారు. గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి ఇంటి పన్నుల మదింపు కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ విలువ రూ.6వేలు ఉన్న దానిని రూ.8 వేలుగా చూపించారు. దీంతో ఇంటి పన్నులు విపరీతంగా పెరిగాయి. ఇంటిపన్నుల మదింపుపై గ్రామస్థులు ఆందోళనలు కూడా నిర్వహించారు. దీనిపై డీఎల్‌పీవో వరప్రసాద్, ఎంపీడీవో రమణారెడ్డిలు గ్రామసభలు నిర్వహించి అధికారులు చేసిన తప్పిదాన్ని సరిచేస్తామంటూ హామీ ఇచ్చి, ఎక్కడైతే తప్పు జరిగిందో అక్కడే సవరిస్తామని గ్రామస్థులకు తెలిపారు. ఇదంతా జరిగి సుమారు 8నెలలు దాటినా నేటికీ అమలుకాలేదు. అప్పటి నుంచి పంచాయతీ అధికారులు పన్నులు చెల్లించాలని గ్రామస్థులను కోరడం లేదు. గ్రామస్థులు పన్నులు చెల్లించడం మానేశారు.

వసూలు చేయాల్సింది సుమారు రూ.కోటీ 70లక్షలు

బొమ్మూరు గ్రామంలో అధికారుల లెక్కల ప్రకారం సుమారు రూ.కోటీ70లక్షలు ఇంటి పన్నులు, నీటి పన్నులు వసూలు చేయాల్సి ఉంది. నేటికి సుమారు రూ.35లక్షలు వసూలు చేశారు. గ్రామస్థులు ఎంత ఇంటిపన్ను చెల్లించాలో నేటికి డిమాండ్ నోటీసులు చాలామందికి అందజేయలేదని తెలుస్తోంది. దీంతో పంచాయతీ అధికారులను వివరణ కోరగా బిల్లులు ప్రింటింగ్ అవుతున్నాయి. వచ్చేనెలలో డిమాండ్ నోటీసులు అందజేస్తామని చెబుతున్నారు. అంటే 2016-17, 2017-18 సంవత్సరాలకు సంబంధించి ఒకేసారి చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడనుంది.

పంచాయతీ నిర్వహణ అంతా బిల్డింగ్ ఫీజులపైనే

బొమ్మూరు గ్రామ పంచాయతీకి జీతాల రూపేణా సుమారు రూ.6లక్షలు, విద్యుత్ బిల్లులు సుమారు రూ.2లక్షలు ఇతరత్రా ఖర్చులుంటాయి. వీటన్నింటినీ కలుపుకొని రూ.8లక్షల పైచిలుకు ప్రతినెలా చెల్లించాల్సి వస్తోంది. బిల్డింగ్ ఫీజుల వసూళ్ల నిమిత్తం మాకు వచ్చే ఆదాయం, రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం కలిపి రూ.18లక్షలు నిల్వఉన్నట్టు తెలుస్తోంది. ఈనెల జీతాలతోపాటు సెప్టెంబరు నెలాఖరు వరకు ఢోకా లేకుండా చెల్లించవచ్చు. ఆ తరువాత పరిస్థితి ఏమిటీ అనేది పంచాయతీ అధికారులు డీపీవో, డీఎల్‌పీవో, ఎంపీడీవోలు ఆలోచించకపోవడం విశేషం. గతంలో పన్నుల వసూళ్లపై టార్గెట్‌లు విధించిన ఉన్నతాధికారులు బొమ్మూరు గ్రామంపై దృష్టి సారించకపోవడం విశేషం.

విజిటింగ్ ప్రొఫెసర్లలా అధికారులు

గ్రామ ప్రత్యేకాధికారి మొదలు, ప్రస్తుత ఇన్‌చార్జి కార్యదర్శి విజిటింగ్ ప్రొఫెసర్లలా ఉన్నారని గ్రామంలో విద్యావంతులు చెబుతున్నారు. వారిరువురు ఎప్పుడు వస్తారో తెలియని పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. గ్రామంలో ఉన్న మెయిన్ రోడ్లకు ఇరువైపులా ముగ్గువేసి ఊరుకుంటున్నారని వాపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వానంగా తయారైందని, వీధి లైట్లు వెలగని పరిస్థితి కూడా ఉందని, టీడీపీ నాయకులే చెప్పడం విశేషం. ఇప్పటికైనా అధికారులు స్పందించి రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలని కోరుతున్నారు.

21నుంచి ఎల్ఎల్‌బీ రెండో సెమిస్టర్ పరీక్షలు

రాజమహేంద్రవరం రూరల్/కడియం: ఆదికవి నన్నయ యూనివర్శిటీ పరిధిలో న్యాయశాస్త్రం కోర్సు విద్యనభ్యసించే విద్యార్థులకు రెండో సెమిస్టర్ పరీక్షలు ఈనెల 21 నుంచి 26 వరకు జరుగుతాయని రాజమహేంద్రవరం వీరవల్లి న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ పి. సత్యనారాయణ తెలిపారు. 5 సంవత్సరాల కోర్సు చది వే విద్యార్థులకు 21న జనరల్ ఇంగ్లీష్-2పరీక్ష, 22న పొలిటికల్ సైన్సు-2 పరీక్ష, 23న సోషియాలజీ-2 పరీక్ష, 24న స్పెషల్ కాంట్రాక్ట్స్ పరీక్షలు జరుగుతాయని వీరు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్షలు రాయాల్సి ఉంటుందని ప్రిన్సిపాల్ పి.సత్యనారాయణ తెలిపారు. 3 సంవత్సరాల కోర్సు చదివే విద్యార్థులకు 21న స్పెషల్ కాంట్రాక్ట్, 22న కానిస్టిట్యూషనల్ లా-2 పరీక్ష, 23న ఎన్విరాన్‌మెంటల్ లా, 24న జూరిస్‌ప్రూడెన్స్, 26న ఫ్యామిలీలా-2 పరీక్షలు ఉంటాయని వీరంతా మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటలవరకు పరీక్షలు రాయాల్సి ఉంటుందని ప్రిన్సిపాల్ పి. సత్యనారాయణ తెలిపారు.

● సినిమా గైడ్

వీఎస్ మహాల్	ఫిదా
శ్రీవిజయాటాకీస్	జయ జానకి నాయక
శ్రీవెంకటసూర్య	నేనే రాజు నేనే మంత్రి
మురళీకృష్ణ	నేనే రాజు నేనే మంత్రి

సీఎం చంద్రబాబును కలిసిన నర్సరీ సంఘం అధ్యక్షుడు

కడియం: విజయవాడలో సీఎం చంద్రబాబునాయుడును సర్ ఆర్ధర్‌కాటన్ నర్సరీ సంఘం అధ్యక్షుడు పుల్లా సత్యనారాయణ(చంటి) కలిశారు. విజయవాడ సిద్దార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ఆవరణలో మూడురోజుల పాటు జరిగిన ఆర్గానిక్ కం నర్సరీ ఎక్స్‌ఫో ముగింపు సభలో పాల్గొన్న సీఎం చంద్రబాబును నర్సరీ సంఘం అధ్యక్షుడు పుల్లా సత్యనారాయణ (చంటి) కలిసి మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సరీ డైరెక్టర్ సింగంశెట్టి శ్రీను, నర్సరీరైతులు ఉన్నారు.



సఎం చంద్రబాబుకు మొక్కను అందజేస్తున్న నర్సరీ సంఘం అధ్యక్షుడు చంటి







సీఎం చంద్రబాబు నుంచి అవార్డు అందుకుంటున్న వెంకటేష్, దూలం రాజ్‌కుమార్, పుల్లా వీరవెంకట్రావు

కడియం నర్సరీ రైతులకు అవార్డుల పంట

కడియం: కడియం నర్సరీ రైతులకు సీఎం చంద్రబాబునాయుడు ప్రశంసలు జల్లు కురింపించారు. విజయవాడ సిద్దార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ఆవరణలో మూడు రోజులపాటు ఆర్గానిక్ కం నర్సరీ ఎక్స్‌ఫో నిర్వహించారు. ఈ నర్సరీ ఎక్స్‌ఫోలో కడియం నర్సరీ రైతులు స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఎక్స్‌ఫో ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు స్టాల్స్‌ను సందర్శించి నర్సరీ రైతుల కృషిని అభినందించారు.

ప్రథమ బహుమతిని పల్ల వెంకన్న నర్సరీ దక్కించుకుంది. సీఎంచంద్రబాబునాయుడు నుంచి నర్సరీ యువ రైతు పల్ల వెంకటేష్ ప్రశంసాపత్రం, మెమెంటో, రూ.7,500 నగదు పారితోషికాన్ని అందుకున్నారు. రెండో బహుమతి రాజ్‌కుమార్ నర్సరీకి దక్కింది. సీఎం చంద్రబాబునాయుడు నుంచి రాజ్‌కుమార్‌కు ప్రశంసాపత్రం, మెమెంటో, రూ. 5వేల నగదు పారితోషికాన్ని అందజేశారు. మూడో బహుమతిని సత్యదేవ నర్సరీ దక్కించుకుంది. సీఎం చంద్రబాబు నుంచి నర్సరీరైతు, ఐఎన్‌ఏ ప్రధాన కార్యదర్శి పుల్లా వీరవెంకట్రావు రూ.3వేల నగదు, ప్రశంసాపత్రం, మెమెంటోను అందుకున్నారు. కార్యక్రమంలో నర్సరీసంఘం అధ్యక్షుడు పుల్లా సత్యనారాయణ(చంటి), ఐఎన్‌ఏ అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యం, తాడాల వీరాస్వామి, పాటంశెట్టి చినమహాలక్ష్మినాయుడు ఉన్నారు.

మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మ దహనం

ధవళేశ్వరం: దళితులను కించపరిచే విధంగా మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిని వెంటనే మంత్రివర్గం నుంచి తొలగించాలని, దళితులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ధవళేశ్వరంలోని దళిత నాయకులు డిమండ్ చేశారు. శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌వద్ద ప్రభుత్వానికి మంత్రి ఆదినారాయణరెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రధాన రహదారిపై మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వానికి దళితులంటే చులకనగా ఉందని, తరచూ దళితులకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం పరిపాటిగా మారిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వి.శేఖర్, రేగుళ్ళ రఘు, ఎలీష్ జగన్, మిరపా రమేష్, గోడి అనిల్, కెవి.రావు పాల్గొన్నారు.

నిరసన ప్రదర్శనతో ప్రజల ఇబ్బందులు

పోలీస్‌స్టేషన్‌కు సమీపంలోని ప్రధాన రహదారిపై నిరసన తెలిపి మంత్రి దిష్టిబొమ్మను దహనం చేసిన సందర్భంలో రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ నిలిచి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పోలీస్‌స్టేషన్‌కు సమీపంలోనే నిరసన జరుగుతున్నా పోలీసులు ఎవరూ ఆ ప్రాంతంలో కానరాలేదు. దీంతో ట్రాఫిక్ నిలిచి ప్రజలు ఇబ్బందులు పడ్డారు.



మంత్రి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

దోసకాయలపల్లిలో ఆటల పోటీలు

కోరుకొండ: మండలంలోని దోసకాయలపల్లి గ్రామంలో వరల్డ్‌విజన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆటలు పోటీలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కర్రి సూర్యకుమారి నాగేశ్వరరావు ఆటలపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లోక్రీడలపట్ల ఆశక్తిని పెంపొందించేందుకు ఈ పోటీలు ఉపయోగపడతాయన్నారు.

ఎక్సైజ్ దాడుల్లో సారా స్వాధీనం

కోరుకొండ: కోరుకొండ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అధికారులు నిర్వహించిన దాడుల్లో ముగ్గురు వ్యక్తులను అరెస్టుచేసి 70లీటర్లసారా, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సిఐ కె.నాగార్జున తెలిపారు. ఈదాడులు తిరుమలాయపాలెంలో జరిగాయన్నారు. నాటుసారాను రవాణా చేస్తుండగా పట్టుకున్నామన్నారు.

'అభివృద్ధిని అడ్డుకోవడం తగదు'

కడియం: గ్రామాభివృద్ధిని అడ్డుకోవడానికి కొంత మంది ప్రయత్నించడం సరికాదని పొట్టిలంక టీడీపీ ఎంపీటీసీ సభ్యురాలు కొత్తపల్లి భాగ్యలక్ష్మి, టీడీపీ బీసీ నాయకులు కలిదిండి సత్యనారాయణలు తెలిపారు. రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి సహకారంతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేశారన్నారు. తమ గ్రామాన్ని దత్తత గ్రామంగా తీసుకుని ఎంపీపీ మార్గాని లక్ష్మి, ఆమె భర్త మండల టీడీపీ అధ్యక్షుడు మార్గాని సత్యనారాయణలు గ్రామాభివృద్ధికి పాటు పడుతున్నారన్నారు. అటువంటి తరుణంలో రజకులకు ఉపయోగపడే విధంగా పార్కును కట్టేందుకు రూ.2లక్షల నిధులు మంజూరయ్యాయని, దాంతో అభివృద్ధి పనులు జరుగుతుంటే వాటిపై ఆరోపణలు చేయడం మానుకోవాలని వారు తెలిపారు. గ్రామాభివృద్ధికి అంతా కలిసికట్టుగా కృషిచేయాలే తప్ప ఆరోపణలు చేయడం సరికాదని వారు తెలిపారు. ప్రస్తుతం ఆరోపణలు చేస్తున్న వారు గ్రామంలో శ్మశానవాటిక అభివృద్ధిని, రేవుల అభివృద్ధిని అడ్డుకున్నారని వారు ఆరోపించారు.

నంద్యాల ప్రచారానికి వైసీపీ నేతలు

కడియం: నంద్యాల ఉప ఎన్నికలో భాగంగా వైసీపీ అభ్యర్థి తరుపున ప్రచారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ నాయకులు నంద్యాల తరలివెళ్ళారు. వైసీపీ రాజమహేంద్రవరం గ్రేటర్ ఇన్‌చార్జి కందుల దుర్గేష్, రాష్ట్ర కార్యదర్శి రావిపాటి రామచంద్రరావు, మాజీ సర్పంచ్‌లు గట్టి నర్సయ్య, సాపిరెడ్డి సూరిబా బు, నరాల గణపతిరావు, బడగు చిన్ని, విప్పర్థి ఫణి, చిక్కాల బాబులు, యడ్ల మహేష్, రాజా రమేష్ వట్టికూటి అచ్చారావు నంద్యాల వెళ్లిన వారిలో ఉన్నారు.



నంద్యాల ప్రచారానికి బయలుదేరుతున్న వైసీపీ నేతలు



పల్ల వెంకన్న నర్సరీని సందర్శించిన ఉద్యానవన విద్యార్థుల బృందం

పల్ల వెంకన్న నర్సరీని సందర్శించిన

ఉద్యానవన విద్యార్థుల బృందం

కడియం: కడియపులంక పల్ల వెంకన్న నర్సరీని శుక్రవారం కడప జిల్లా అనంత రాజుపేటకు చెందిన డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ విద్యార్థుల బృందం సందర్శించింది. ఎడ్యుకేషన్ టూర్‌లో భాగంగా ఈ నర్సరీని సందర్శించినట్లు వారు తెలిపారు. నర్సరీలో తిరుగుతూ వివిధ జాతుల మొక్కలు ఉత్పత్తి, పోషణ, పెంపకం తదితర విషయాలను అధ్యయనం చేశారు. విద్యార్థుల బృందానికి పల్ల సత్తిబాబు, సుబ్రహ్మణ్యం, గణపతిలు మొక్కల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తనూజప్రియ, డాక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు



లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరంరూరల్: బీసీ, ఎస్సీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్‌ల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీతో కూడిని రుణాల మంజూరు కోసం గురువారం ఆయా బ్యాంకుల్లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. రాజమహేంద్రవరంరూరల్ మండల పరిధిలోని ధవళేశ్వరం ఆంధ్రాబ్యాంక్, బొమ్మూరు పంచాయతీ పరిధిలో బాలాజీపేట ఎస్‌బీఐ బ్యాంక్, కొలమూరు ఎస్‌బీఐ బ్యాంకుల్లో శుక్రవారం బ్యాంక్ అధికారులు, ఎంపీడీవో సమక్షంలో లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మూడు బ్యాంకులకు సంబంధించి 108 యూనిట్లు టార్గెట్‌గా నిర్ణయించగా 178మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరైనట్లు ఎంపీడీవో రమణారెడ్డి తెలిపారు. వీరిలో ఎవర్ని ఎంపిక చేయనున్నది ఎమ్మెల్యే గోరంట్ల సమక్షంలో ఎంపిక చేస్తారని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో వీవీఆర్ చౌదరి, తుమ్మల తాతారావు పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో పౌష్టికాహార దినోత్సవం

రాజమహేంద్రవరంరూరల్: రాజమహేంద్రవరం రూరల్ మండలం హుకుంపేట పరిధిలోని సావిత్రి నగర్‌లోగల రవీంద్రభారతి స్కూల్‌లో పౌష్టికాహార దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గౌసియా బేగం మాట్లాడుతూ విద్యార్థి దశలో పౌష్టికాహారమే కీలకమైంది అని అన్నారు. పండ్ల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ప్రతిరోజు ఒక అరటిపండు తినాలని దీనిలో అనేక పోషకాలు ఉంటాయని , కేలరీస్‌తోపాటు విటమిన్ బి6, కార్బొహైడ్రేట్ వంటివి ఉంటాయని తెలిపారు.

చిన్నారులకు తల్లిదండ్రులు పండ్లను ఖచ్చితంగా తినేలా చూడాల్నారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పౌష్టికాహారం కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

శ్మశాన వాటికలే

కంపోస్టు యార్డులు

● అధికారులకు పట్టని ప్రజల అవస్థలు

● పట్టించుకోని పంచాయతీ

రాజానగరం: మండల కేంద్రాల్లోనే కాదు, మారుమూల గ్రామాల్లో ఎక్కడచూసినా చెత్తకుప్పలే దర్శనమిస్తున్నాయి. రాజానగరంతో పాటు మారుమూరు గ్రామాల్లోని శ్మశాన వాటికలు సైతం చెత్తకుప్పలకు నిలయాలుగా మారుతున్నాయి. పంచాయతీ పారిశుధ్య కార్మికులు ఆయా గ్రామాల్లో సేకరించిన చెత్తను గ్రామశివారుల్లో రహదారుల వెంబడి, శ్మశాన వాటికల్లో వేయడంతో ఈప్రాంతాల్లో చెత్తకుప్పలు కొండలను తలపిస్తున్నాయి. దీంతో దహన సంస్కారాలు సమయంలో ప్రజలు శ్మశాన వాటికల చెంతకు వెళ్లాలంటే హడలెత్తిపోతున్నారు. చెత్తకుప్పలతో పాటుగా దట్టమైన పొదలతో నిండి ఉండటంతో విష సర్పాల సంచారం కూడా అధికమైంది. ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో శ్మశాన వాటికల్లో తుప్పలు తొలగించినప్పటికీ మళ్లీ యథాస్థితికి చేరుకుని చిట్టడవిని తలపిస్తున్నాయి. మరికొన్ని గ్రామాల్లోని శ్మశాన వాటికలు ఇప్పటికే ఆక్రమణల కోరల్లో చిక్కుకుని కొట్టుమిట్టాడుతున్నా అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. అప్పటికైనా అధికారులు స్పందించి శ్మశాన వాటికల పరిరక్షణతో పాటుగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



హైస్కూల్ సమీపంలో డ్రెన్‌లో దర్శనమిస్తున్న చెత్త



రావులచెరువు గట్టున శ్మశాన వాటిక సమీపంలో దర్శనమిస్తున్న చెత్త కుప్పలు

పేరుకుపోతున్న డ్రెనేజీలు

నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలోని హైస్కూల్ సమీపంలో ఉన్న డ్రైనేజీ చెత్త, చెదారాలో నిండిపోయింది. ఎగువ ప్రాంతాల్లోని వ్యాపారులు, ప్రజలు ఇష్టానుసారం డ్రైన్‌లో విసిరేయడంతో మురుగు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. దీంతో పందులు స్వైర విహారం చేస్తూ సమీపంలోని వారికి కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయని పలువురు వాపోతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి ఈప్రాంతంలో పూడుకు పోయిన చెత్తను తొలగించే దిశగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

మట్టి వినాయకుడినే పూజిద్దాం

కడియం: మట్టి వినాయకుడిని పూజించాలని కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో విభూతిబ్రదర్స్ కల్చరల్ ఆర్గనైజేషన్ వారు శుక్రవారం కడియంలో కళాజాత పేరిట వీధి నాటకాన్ని ప్రదర్శించారు. మట్టి వినాయకుడిని వాడటం వలన కలిగే లాభాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కరగని రంగులు, ఇనుము, క్రోమియం, పాదరసం, లెడ్ వంటి విషపూరిత పదార్థాలతో తయారుచేసే రంగురంగుల వినాయక విగ్రహాల వలన కలిగే నష్టాల గురించి వివరించారు. మనుషులకు, జీవరాశులకు రంగు విగ్రహాల వలన ఎంతో నష్టం కలుగుతుందన్నారు. మట్టి వినాయకుడిని పూజించాలని, రంగువినాయక విగ్రహాల వాడకాన్ని తగ్గించాలని వారు తెలిపారు. జిల్లా కాలుష్య నియంత్రణ మండలి మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయించి విక్రయిస్తున్నారని కళాబృందం సభ్యులు తెలిపారు.



మట్టి వినాయకులను పూజించాలని కళాప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం